

RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

కరీంనగర్ | సంపుటి : 16 | సంచిక : 358 | ఎడిటర్ : బి. వెంకటేశం | శనివారం, ఏప్రిల్, 5, 2025 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-



17 వ వసంతంలోకి దిగ్విజయంగా

అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను..

తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణపత్రిక" కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 8919586239


## వక్ఫ్ సవరణ బిల్లు-2025పై సుప్రీంను ఆశ్రయించిన కాంగ్రెస్, మజ్లిస్

- సుప్రీంకోర్టును ఆశ్రయించిన కాంగ్రెస్ ఎంపీ, మజ్లిస్ అధినేత అసదుద్దీన్
- ఈ బిల్లు వక్ఫ్ ఆస్తులు, వాటి నిర్వహణపై ఏకపక్షంగా ఉందన్న ఎంపీలు
- ముస్లిం సమాజానికి చెందిన మతపరమైన స్వయంప్రతిపత్తిని దెబ్బతీస్తుందని పేర్కొన్న ఎంపీలు...



న్యూఢిల్లీ,ఏప్రిల్,4: వక్ఫ్ (సవరణ) బిల్లు-2025ను సవాల్ చేస్తూ కాంగ్రెస్, మజ్లిస్ పార్టీలు సుప్రీంకోర్టును ఆశ్రయించాయి. పార్లమెంటు ఉభయ సభల్లో వక్ఫ్(సవరణ) బిల్లు-2025 ఆమోదంపొందిన విషయం విదితమే. ఈ బిల్లును కాంగ్రెస్ ఎంపీ మహమ్మద్ జావేద్, మజ్లిస్ అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. ఈ బిల్లు (సవరణ) లోని నిబంధనలు ముస్లిం సమాజం యొక్కప్రాథమిక హక్కులను ఉల్లంఘించే విధంగా ఉన్నాయని వారు పిటిషన్‌లో పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఈ బిల్లు వక్ఫ్ ఆస్తులు, వాటి నిర్వహణపై ఏకపక్షంగా ఉందని, ముస్లిం సమాజానికి చెందిన మతపరమైన స్వయంప్రతిపత్తిని దెబ్బతీస్తుందని పిటిషన్‌లో ఆరోపించారు. ఇదిలా ఉండగా, వక్ఫ్ (సవరణ) బిల్లు-2025 పార్లమెంటు ఉభయ సభల్లో ఆమోదం పొందిన నేపథ్యంలో కోల్‌కతా, చెన్నై, అహ్మదాబాద్‌లలోని పలు ప్రాంతాల్లో ముస్లింలు నిరసనలు తెలిపారు.

## 13 ఏళ్ల లోపు పిల్లలు సోషల్ మీడియా వినియోగంపై బ్యాన్..

- పిటిషన్‌ని విచారించేందుకు

## నో చెప్పిన సుప్రీం

- విధానపరమైన విషయమని కామెంట్స్..



**న్యూఢిల్లీ,ఏప్రిల్ 04:13 ఏళ్లలోపు పిల్లలు సోషల్ మీడియా ఉపయోగించ కుండా నిషేధించాలనే పిటిషన్‌ని సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. ఈ పిటిషన్‌ని విచారించేందుకు నో చెప్పింది. ఇది విధానపరమైన విషయమని, మీరు పార్లమెంట్ చట్టం చేయాలని అడగాలని ధర్మాసనం పిటిషనర్‌ని ఉద్దేశించి వ్యాఖ్యానించింది. జస్టిస్ బీఆర్ గవాయ్, అగస్టిన్ జార్జ్ మాసిహ్‌లతో కూడిన ధర్మాసనం, దీనిపై సంబంధిత అధికార యంత్రాంగానికి రిప్రజెంటేషన్ ఇవ్వడానికి స్వేచ్ఛని ఇచ్చింది.**
సోషల్ మీడియా పిల్లల మనస్సులపై చూసే తీవ్రమైన శారీరక, మానసిన ఆరోగ్యంపై ప్రభావం చూపిస్తుందని పిటిషన్ ప్రస్తావించింది. సోషల్ మీడియా ప్లాట్‌ఫారామ్స్ పిల్లలకు యాక్సెస్ నియంత్రించేందుకు బయోమెట్రిక్ ప్రామాణీకరణ, వయసు ధ్రువీకరణ వ్యవస్థను ప్రవేశపెట్టాలని సుప్రీంకోర్టు ఆదేశించాలని పిటిషన్ కోరింది. "ఇది విధానపరమైన విషయమని, మీరు పార్లమెంట్ చట్టం రూ పొందించాలని అడగాలి" అని సుప్రీంకోర్టు పిటిషనర్ న్యాయవాదికి తెలిపింది. సంబంధిత అథారిటీకి రిప్రజెంటేషన్ ఇచ్చే స్వేచ్ఛ ఇస్తూనే, పిటిషనర్ రిప్రజెంటేషన్ ఇస్తే, అది 8 వారాల్లో పరిగణించబడుతుందని అని కోర్టు తెలిపింది. జెప్ ఫౌండేషన్ దాఖలు చేసిన పిటిషన్, 13- 18 సంవత్సరాల మధ్య వయస్సు గల పిల్లలకు తప్పనిసరి తల్లిదండ్రుల నియంత్రణల నిబంధనలను, రియల్-టైమ్ పర్యవేక్షణ సాధనాలు, కఠినమైన వయస్సు ధృవీకరణ, కంటెంట్ పరిమితులను డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ రూల్స్‌లో చేర్చాలని కేంద్రం, ఇతరులకు ఆదేశాలు కోరింది.

## వాట్ పో బౌద్ధ ఆలయాన్ని సందర్శించిన మోదీ



బ్యాంగ్‌కాక్: ప్రధాని మోదీ థాయ్‌ల్యాండ్ పర్యటనలో ఉన్న విషయం తెలిసిందే. బిమ్స్‌టెక్ శిఖరాగ సదస్సులో పాల్గొనేందుకు ఆయన అక్కడకు వెళ్లారు. అయితే ఇవాళ బ్యాంగ్‌కాక్‌లో ఉన్న వాట్ పో బౌద్ధ ఆలయాన్నిఆయన సందర్శించారు. బౌద్ధ మత గురువులు ఆయనకు స్వాగతం పలికారు. థాయ్‌ల్యాండ్‌లో ఉన్న బౌద్ధ ఆలయాల్లో వాట్ పో చాలా ప్రసిద్ధి చెందినది. బౌద్ధ మత పెద్దలు ప్రధాని చేత అక్కడ ప్రార్థనలు చేయించారు. థాయ్‌ల్యాండ్ ప్రధాని పెటంగ్‌టార్న్ షినావత్రా కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## స్టాలిన్ సర్కార్‌కు ఎదురుదెబ్బ నీట్ వ్యతిరేక బిల్లు తిరస్కరణ



చెన్నై,ఏప్రిల్ 04:తమిళనాడులో స్టాలిన్ ప్రభుత్వానికి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. నీట్ ప్రవేశ పరీక్ష నుంచి తమిళనాడును మినహాయించాలంటూ పంపిన వ్యతిరేక బిల్లును రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తిరస్కరించారు. ఈ మేరకు అసెంబ్లీలో ముఖ్యమంత్రి స్టాలిన్ వెల్లడించారు. 2021, 2022లో రాష్ట్ర శాసనసభ రెండుసార్లు నీట్ వ్యతిరేక బిల్లును ఆమోదించి కేంద్రానికి పంపించింది. అప్పటి నుంచి పెండింగ్‌లోనే ఉంది. తాజాగా శాసనసభలో స్టాలిన్ మాట్లాడుతూ.. నీట్ వ్యతిరేక బిల్లును రాష్ట్రపతి తిరస్కరించినట్లు చెప్పారు.అన్ని ఆధారాలతో కేంద్రానికి పంపించినట్లు స్టాలిన్ తెలిపారు.



## తమిళనాడు బీజేపీ కొత్త చీఫ్‌గా తమిళిసై..?

చెన్నై,ఏప్రిల్ 04:తమిళనాడు బీజేపీ అధ్యక్షుడు అన్నామలై సంచలన ప్రకటన చేశారు. తాను బీజేపీ అధ్యక్ష రేసులో లేనని చెప్పడం సంచలనంగా మారింది. వచ్చే ఏడాది, తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు రాబోతున్న నేపథ్యంలో అన్నామలై నిర్ణయం షాక్‌కి గురిచేసింది. అన్నాడీఎంకే, బీజేపీ మధ్య పొత్తు చిగురిస్తున్న నేపథ్యంలో ఈ ప్రకటన వచ్చింది. గత వారం అన్నాడీఎంకే చీఫ్ పళని స్వామి, పార్టీ ముఖ్య నేతలు ఢిల్లీలో అమిత్ షాతో భేటీ అయ్యారు. పొత్తు నేపథ్యంలోనే అన్నామలై పార్టీ అధ్యక్ష ఎన్నికలకు దూరంగా ఉంటున్నట్లు సమాచారం.ఇదిలా ఉంటే, తమిళనాడు బీజేపీ కొత్త అధ్యక్షులు ఎవరనే దానిపై సస్పెన్స్ నెలకొంది. ఈ నేపథ్యంలో తమిళిసై సౌందర్‌రాజన్ పేరు ప్రధానంగా వినిపిస్తుంది. గతంలో ఈమె తెలంగాణ గవర్నర్‌గా కూడా పనిచేశారు. మహిళ కావడం, ఎన్నికల్లో మహిళా ఓట్లు కీలకం కావడంతో పార్టీ ఈమెను అధ్యక్షురాలిగా చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

## ట్రంప్ దెబ్బకు ఫార్మా ఇండస్ట్రీ విలవిల



న్యూఢిల్లీ,ఏప్రిల్ 04:డొనాల్డ్ ట్రంప్ అధ్యక్షతన అమెరికా 'అమెరికా ఫస్ట్' అనే విధానాన్ని అనుసరించింది. అందులో భాగంగా ఇతర దేశాల ఉత్పత్తులపై అధిక సుంకాలు విధించడంతో, వాణిజ్య రంగంలో అనేక మార్పులు చోటు చేసుకున్నాయి. గతంలో చైనా, భారత్, మెక్సికో, యూరప్ దేశాల ఉత్పత్తులపై అదనపు పన్నులు విధించిన ట్రంప్.. తాజాగా ఫార్మా ఉత్పత్తులు, సెమీ కండక్టర్లపై టారిఫ్ విధించాలని నిర్ణయించారు.

# హెచ్‌సీయూ వివాదానికి చెక్ పెట్టేందుకు ప్రభుత్వం ప్లాన్..!

### కోర్టు తీర్పులను పరిగణలోకి తీసుకుంటామన్న ప్రభుత్వం
### అనుమానాలు, ఆందోళనలకు చెక్ పెట్టేవిధంగా ప్రణాళికలు



**హైదరాబాద్,ఏప్రిల్ 04:** హెచ్‌సీయూ వివాదానికి చెక్ పెట్టేందుకు ప్రభుత్వం ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. ఇప్పటికే డిప్యూటీ సీఎం భట్టి, శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాసరెడ్డిలతో కమిటీ ఏర్పాటు చేశారు. కోర్టు తీర్పులను పరిగణలోకి తీసుకుంటామని ప్రభుత్వం ప్రకటించింది. హెచ్‌సీయూ కార్యవర్గం, స్టూడెంట్ యూనియన్స్, మేధావులు, పర్యావరణ వేత్తలతో సంప్రదింపుల యోచనలో కమిటీ ఉంది. అపోహాలు, అనుమానాలు, ఆందోళనలకు చెక్ పెట్టేవిధంగా ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ప్రతిపక్షాల ఎత్తులను చిత్తు చేసేలా సర్కార్ సరికొత్త ఆలోచనలు చేయనుంది. సమస్య సద్దుమణిగాక కంచ గచ్చిబౌలి భూములలో కొత్త ప్రాజెక్టుకు సర్కారు ప్లాన్ చేస్తోంది. కాగా.. ఇదే అంశంపై నేడు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సీఎస్‌తో సమావేశమయ్యారు. ఇదిలా ఉండగా.. కంచ గచ్చిబౌలి భూ వివాదాన్ని పరిష్కరించేందుకు ప్రభుత్వం ముగ్గురు మంత్రులతో కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం (హెచ్‌సీయూ) ఎగ్జిక్యూటివ్ కమిటీ, విద్యార్థుల ప్రతినిధులు, జాయింట్ యాక్షన్ కమిటీ, సివిల్ సొసైటీ గ్రూపులు సహా భాగస్వాములైన ప్రతి ఒక్కరితో చర్చిస్తుంది. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గురువారం రాత్రి ప్రకటించారు. కమిటీలో ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి సభ్యులుగా ఉన్నారు. కంచ గచ్చిబౌలిలో 400 ఎకరాల భూమిని టీజీఐఐసీకి ప్రభుత్వం అప్పగించగా.. అక్కడ అభివృద్ధి పనులకు టీజీఐఐసీ శ్రీకారం చుట్టిన నేపథ్యంలో విద్యార్థులు ఆందోళనలు ప్రారంభించారు. దీనిపై ప్రభుత్వం ఇప్పటికే వివరణ ఇచ్చింది. "1975లో హెచ్‌సీయూకు కంచ గచ్చిబౌలిలో ప్రభుత్వ భూమిని కేటాయించారు. కానీ భూ యాజమాన్య హక్కులు వర్సిటీకి బదిలీ చేయలేదు.



## "వక్ఫ్ బిల్లు"పై సభలో రాహుల్ మౌనం.. ప్రియాంకా గైర్హాజరు..!

**న్యూఢిల్లీ,ఏప్రిల్ 04:**బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం ఎట్టకేలకు "వక్ఫ్ సవరణ బిల్లు-2025"ని నెగ్గించుకుంది. పార్లమెంట్‌లోని ఉభయసభల్లో మెజారిటీ సభ్యులు దీనికి ఆమోదం తెలిపారు. కాంగ్రెస్ సహా సమాజ్‌వాదీ పార్టీ, తృణమూల్ కాంగ్రెస్, ఆప్, డీఎంకే, వామపక్షాలు, ఎంఐఎం వంటి పార్టీలు మాత్రం బిల్లును తీవ్రంగా వ్యతిరేకించాయి. ఆయా పార్టీల ఎంపీలు బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేశారు.

## నటుడు మనోజ్ కుమార్ కన్నుమూత



ముంబయి,ఏప్రిల్ 04:ఉపకార్', 'పూరబ్ ఔర్ పశ్చిమ్', 'రోటీ కపడా ఔర్ మకాన్' వం టి చిత్రాల్లో 'భారత్' వంటి పాత్రలు పోషిం చి ప్రజల విశేష అభిమానాలు అందుకున్న నటుడు, దర్శకుడు మనోజ్ కుమార్ శుక్రవారం తెల్లవారు జామున ముం బయిలోని ఒక ఆసుపత్రిలో కన్నుమూ శారు. ఆయన వయస్సు 87 సంవత్సరాలు. కొంత కాలంగా అస్వస్థ తతో ఉన్న మనోజ్ కుమార్ వయస్సు సంబంధిత సమస్యలతో శుక్రవారం తెల్లవారు జామున సుమారు 3.30 గంటలకు కోకిలాబెన్ అంబానీ ఆసుపత్రిలో కన్నుమూశారు. తన తండ్రి పలు ఆరోగ్య సమస్యలతో బాధ పడుతున్నారని, కొన్ని సంవత్సరాలుగా మంచం పట్టారని ఆయన కుమారు కునాల్ 'పిటిఐ'తో చెప్పారు.

## సర్కారు బడికి వాస్తు "దోష" మట..?!

### కుసుమ రామయ్య జిల్లా పరిషత్ పాఠశాలలో మేకపోతుబలికి యత్నం జిల్లాలో కలకలం రేపుతున్న ఘటన

సిరిసిల్లబ్యూరో,ఏప్రిల్ 4 (తెలంగాణ పత్రిక): శాస్త్రీయ బావలను పెంపొందించాల్సిన ప్రభుత్వ పాఠశాలలో మూఢనమ్మకాలు రాజ్య వేలుతున్న పరిస్థితి. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని కుసుమరామయ్య ప్రభుత్వం పాఠశాలలో క్షుద్ర పూజలు కలకలం రేపాయి..
ఆ సంఘటన బుధవారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే... రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని కుసుమరామయ్య ప్రభుత్వ పాఠశాలలో రికార్డ్ అసిస్టెంట్ వెంకటేశం బుధవారం తెల్లవారుజామున రికార్డు అసిస్టెంట్ వెంకటేశం స్కూల్ గెట్ తీసి మేకపోతును బలిచ్చేప్రయత్నం చేశారు.
ఈ క్రమంలో నిలదీసిన ప్రజలకు స్కూలుకు వాస్తు బాగోలేదంటూ తప్పించుకునే ప్రయత్నం చేసినట్లు సమాచారం. క్షుద్ర పూజల వ్యవహారం జిల్లాలో చర్చలు మారింది. ఈ విషయంలో ఎంఈఓ రఘుపతి విచారణ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఏది ఏమైనా ఇలాంటి మూఢనమ్మకాలను పాటించడంపై సర్వత్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

# ఉద్యోగాల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉంది

- రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాలలో నైపుణ్య శిక్షణ కేంద్రాల ఏర్పాటుకు కృషి
- పెట్టుబడులు, పరిశ్రమల రాకతో లక్షలాది మంది యువతకు ఉపాధి అవకాశాలు
- వేలాది మంది యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు మెగా జాబ్ మేళా ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డికి అభినందనలు - రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, పురపాలక శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు - పరకాలలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళా కు విశేష స్పందన

12లో..





ఉమ్మడి వరంగల్ జిల్లా ఏప్రిల్ 04 (తెలంగాణపత్రిక) హనుమకొండ: రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలను గుర్తించి దశలవారీగా భర్తీ చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు,పురపాలక శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా పరకాలలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో పరకాల నియోజకవర్గ యువతీ యువకులకు వివిధ కంపెనీలలో ఉద్యోగావకాశాల కల్పనకు మెగా జాబ్ మేళాను నిర్వహించారు. ఈ మెగా జాబ్ మేళా ను రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, పురపాలక శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ముఖ్య అతిథిగా హాజరై, పరకాల, భూపాలపల్లి ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాష్ రెడ్డి, గండ్ర సత్యనారాయణ రావు, కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద, తదితరులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ముందుగా వివిధ కంపెనీలు జాబ్ మేళాలో నిర్వహిస్తున్న ఇంటర్వ్యూలను మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే లు, కలెక్టర్లు పరిశీలించారు.

### ముదిరాజ్ జాతిపట్ల

# వివక్ష చూపుతున్న రేవంత్ రెడ్డి

## - మేనిఫెస్టో హామీని అటకెక్కించిన రేవంత్ రెడ్డి- డిఎల్ పాండు ముదిరాజ్ సుప్రీంకోర్టు అడ్వకేట్

చిన్నకోడూరు, ఏప్రిల్ 04, (తెలంగాణ పత్రిక): రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో ముదిరాజులపైన వివక్ష కొనసాగుతుందని సుప్రీంకోర్టు అడ్వకేట్ డిఎల్ పాండు ముదిరాజ్ అన్నారు. శుక్రవారం ముస్తాబాద్ లో జరిగే ముదిరాజ్ సమావేశానికి వెళ్తున్న డిఎల్ పాండును సిద్దిపేట ముదిరాజులు కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్, యూత్ అధ్యక్షులుపడిగె ప్రశాంత్, జిల్లా నాయకులు వెంకటేశం, పొన్నాల శ్రీనివాస్ లతో కలిసి మాట్లాడుతూ రేవంత్ రెడ్డి టీపీసీసీ అధ్యక్షునిగా ముదిరాజులకు ప్రత్యేక హామీ ఇస్తూ ముదిరాజులను బిసి'డి' నుండి బీసీ'ఏ' లోకి మారుస్తామని వారి యొక్క మేనిఫెస్టోలో పొందుపరిచి తీరా బాధ్యతలు చేపట్టినాక ముదిరాజుల అంశం మరిచిపోయి ముదిరాజుల ఊసే ఎత్తడం లేదని, ఇవాళ ముదిరాజులు ఎంతో ఇబ్బంది పడుతున్నారని, గత ప్రభుత్వంలో కనీసం మత్స్యకారులను ఆదుకోవడానికి ఉచిత చేప పిల్లలు సబ్సిడీ ఇచ్చారని, రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయినాక అది కూడా మర్చిపోయాడని, పేరుకే కార్పొరేషన్ ప్రకటించి నేటికి కూడా ఒక రూపాయి కేటాయించలేదని, మొన్న బడ్జెట్లో



కూడా మత్స్యవృత్తికి ప్రాధాన్యత లేదని, అందుకనే ముదిరాజు మత్స్యకారులు న్యాయస్థానాలను ఆశ్రయించే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. ఇకనైనా ముదిరాజుల పట్ల ఆలోచన చేసి ముదిరాజులను బిసి'ఏ'లోకి చేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డిఎల్ పాండు ముదిరాజ్ తో ముదిరాజ్ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్, రాష్ట్ర యూత్ అధ్యక్షుడు పడిగె ప్రశాంత్, మాజీ సర్పంచ్ లు మేడికాయల వెంకటేశం, పొన్నాల శ్రీనివాస్, బరిగెల సాయి తదితరులు ఉన్నారు.

### కొండపాక మండలంలో

# రెండోరోజు కొనసాగిన సంవిధాన్ యాత్ర

## పాల్గొన్న కోఆర్డినేటర్ రెడ్డమైన రవీందర్, వాసరి లింగా రావు

కొండపాక, ఏప్రిల్ 04,(తెలంగాణ పత్రిక): రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని కాంగ్రెస్ సీనియర్ నాయకులు రెడ్డమైన రవీందర్ అన్నారు. శుక్రవారం కొండపాక మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ అనే నినాదంతో భారత రాజ్యాంగ పరిరక్షణ- మనందరి బాధ్యత,దేశ ప్రజలందరూ భారత రాజ్యాంగ పరిరక్షణలో భాగస్వాములు కావాలని కోరుతూ కొండపాక మండలంలోని దుద్దెడ, రవీంద్రనగర్ గ్రామాలలో జై బాపు జై భీమ్,జై సంవిధాన్ అనే నినాదంతో భారత రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర చేపట్టారు. కొండపాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాసరి లింగారావు, కొండపాక మండల ఇన్చార్జి కోఆర్డినేటర్ రెడ్డమైన రవీందర్ ఆధ్వర్యంలో దుద్దెడ, రవీంద్రనగర్ గ్రామాలలో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర కొనసాగింది. ఈ పాదయాత్రను ఉద్దేశించి మండల ఇన్చార్జి రెడ్డమైన రవీందర్,మండల అధ్యక్షులు వాసరి లింగారావు మాట్లాడుతూ కాంగ్రెస్ ఆల్ ఇండియా కమిటీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జునఖర్గే, రాహుల్ గాంధీ పిలుపుమేరకు జై బాపు, జై భీమ్ జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర ప్రారంభించామన్నారు. ఈ పాదయాత్ర ప్రధాన ఉద్దేశం దేశంలో బిజెపి ప్రభుత్వం చేస్తున్న దమనకాండ కు వ్యతిరేకంగా, దేశంలో మనుధర్మాన్ని, చాతుర్వర్ణ వ్యవస్థను అమలు చేస్తున్నటువంటి బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా, రిజర్వేషన్లు కాపాడుకోవడం కోసం, బడుగు బలహీన వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించడం కోసం, రాజ్యాంగ ఫలాలను బడుగు బలహీన వర్గాలకు ప్రజలను చైతన్యవంతం చేస్తూ, గ్రామ గ్రామాన పాదయాత్ర లు నిర్వహించడం జరుగుతుందన్నారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని అస్థిరపరిచి, రిజర్వేషన్లు



రద్దు చేయాలని కుట్ర పన్నుతుందన్నారు. రాజ్యాంగం స్థానంలో మనుధర్మాన్ని, మనుధర్మ శాస్త్రాన్ని దేశంలో అమలు చేయాలని కుటిల ప్రయత్నం బిజెపి ప్రభుత్వం చేస్తుందన్నారు. దీనిని తిప్పి కొట్టడం కోసమే ప్రజలను చైతన్యం చేయడం కోసమే దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన పిలుపుమేరకు పాదయాత్రలు కొనసాగిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేషన్ చైర్మన్ మడుపు భూంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కొయ్యడ వెంకటేశం, మండల సీనియర్ నాయకులు బట్ట పరశురాములు, మండల ఎస్సీ సెల్ప్రెసిడెంట్ మల్లికార్జున మాదిగ, మాజీఎంపీపీ అనసూయ కనకరాములు, కొండపాక యూత్ ప్రెసిడెంట్ బాబు, డైరెక్టర్ సురేందర్ రావు, యూత్ వైస్ ప్రెసిడెంట్ మెరుగు ప్రభాస్, మాజీ ఉప సర్పంచ్ ఎర్రోల్లరమేష్, దర్గా, బందారం, అంకిరెడ్డిపల్లి గ్రామ అధ్యక్షులు చంద్రశేఖర్, తాళ్లపల్లి అంజయ్య, బట్ట వెంకటేశం మండలంలోని సీనియర్ నాయకులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, అన్ని గ్రామశాఖ ల అధ్యక్షులు గ్రామంలోని గంగాధర్, రేపాక స్వామి, జానీ, రాశుల నరేందర్, లక్ష్మణ్, నాగరాజు, సంజు, యూత్ నరేష్, సభ్యులందరూ పాల్గొని జై బాపు జై భీమ్ జై సంవిధాన్ అనే నినాదంతో భారత రాజ్యాంగాన్ని పరిరక్షణ పాదయాత్రను మొదటి రోజు దిగ్విజయంగా పూర్తి చేయడం జరిగిందని తెలిపారు.

### కుకునూరుపల్లి మండలంలో

# రెండోరోజు కొనసాగిన సంవిధాన్ యాత్ర



కుకునూరుపల్లి, ఏప్రిల్ 04,(తెలంగాణ పత్రిక):కుకునూరుపల్లి మండలంలో రెండో రోజు జై భీమ్ జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర కొనసాగింది. మండల అధ్యక్షులు విరుపాక శ్రీనివాస్ రెడ్డి, మండల ఇన్చార్జి కోఆర్డినేటర్ గజవెల్లి సుదర్శన్ ఆధ్వర్యంలో శుక్రవారం చిన్న కిష్టాపూర్, రామచంద్రాపూర్, ముద్దాపూర్ గ్రామాలలో పాదయాత్ర కొనసాగింది. ఈ పాదయాత్రను ఉద్దేశించి మండల అధ్యక్షులు విరుపాక శ్రీనివాస్ రెడ్డి , ఇన్చార్జి కోఆర్డినేటర్ గజవెల్లి సుదర్శన్ మాట్లాడుతూ మహాత్మ గాంధీ కాంగ్రెస్ పార్టీకి అధ్యక్షునిగా పనిచేసి 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా శాంతి, అహింసా మార్గాలలో గాంధీ చూపిన దారిలో దేశంలో ఉన్న పౌరులందరూ సమాన హక్కులు ఉండాలన్నారు. అన్ని మతాలనుసమానత్వంతో చూడాలని, భిన్నత్వంలో ఏకత్వం మన దేశం నినాదం అని బాపు చూపిన బాటలో నడవాలని పిలుపునిచ్చారు. కేంద్రంలో ఉన్న బిజెపి భారత రాజ్యాంగాన్ని విచ్చిన్నం చేసి, రిజర్వేషన్లు రద్దు చేయాలని కుట్ర పన్నుతుందన్నారు. దేశంలో మనుధర్మాన్ని, చాతుర్వర్ణ వ్యవస్థను దేశంలో ఉన్న ప్రజల మీద రుద్దాలని ప్రయత్నం చేస్తుందన్నారు. రాజ్యాంగాన్ని విచ్చినం చేయాలని కుటిల ప్రయత్నం జరుగుతుంది కావున రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రలో ప్రజలను ఏకం చేయడం కోసం పాదయాత్ర నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల అధ్యక్షులు, సీనియర్ నాయకులు, మండల నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఎక్కువ సంఖ్యలో పాల్గొని పాదయాత్రను విజవంతం చేసినందుకు నిర్వహణ బాధ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# లైంగిక వీడియో ఫార్వర్డ్ చేసిన వ్యక్తి రిమాండ్

## - సోషల్ మీడియాను మంచికి వినియోగించుకోవాలి. - చెడుకు వినియోగిస్తే కఠిన చర్యలు తప్పవు. - దుబ్బాక సీఐ శ్రీనివాస్



దుబ్బాక ప్రతినిధి, ఏప్రిల్04 (తెలంగాణ పత్రిక): మైనర్స్, సెక్స్ అసహజ, లైంగిక వీడియో సోషల్ మీడియాలో ఫార్వర్డ్ చేసిన వ్యక్తిని శుక్రవారం అరెస్ట్ చేసి జ్యుడీషియల్ రిమాండ్ కు పంపినట్లు దుబ్బాక సీఐ శ్రీనివాస్ తెలిపారు. సీఐ శ్రీనివాస్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి దుబ్బాక నియోజకవర్గం అక్బర్ పేట భూంపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని మిరుదొడ్డి మండలం లక్ష్మినగర్ గ్రామానికి చెందిన పుట్ట అనిల్ (22) కొద్ది రోజుల క్రితం తన ఫోన్ ద్వారా మైనర్ సెక్స్ వీడియోలు చూస్తూ అసహజ లైంగిక వీడియోను సామాజిక మాధ్యమాలలో ఫార్వర్డ్ చెయ్యడం జరిగిందని సైబర్ సెక్యూరిటీ అధికారులు ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించి నిందితుడిని అదుపులోకి తీసుకుని విచారించారు నిందితుడు నేరం ఒప్పుకున్నాడు. నిందితుడిని నుండి మొబైల్ ఫోన్, సిమ్ కార్డు, డివిడి స్వాధీనం చేసుకొని నిందితుడిని అరెస్ట్ చేసి జ్యుడీషియల్ రిమాండ్ కు పంపినట్లు దుబ్బాక సీఐ శ్రీనివాస్ తెలిపారు. ఈసందర్భంగా సీఐ శ్రీనివాస్ మాట్లాడుతూ సామాజిక మాధ్యమాలను మంచికి ఉపయోగించుకొవాలని... దానివల్ల ఎన్నో లాభాలు ఉన్నాయన్నాయని తెలిపారు. ఎవరైనా సామాజిక మాధ్యమాలను చెడుకు ఉపయోగించే వారిపై... చెడును సామాజిక మాధ్యమాలలో పోస్ట్ చేసే వారిపై నిఘా ఉన్నదని... అలాంటి వారిని గుర్తించి కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు.

### ఆయిల్పామ్ పంట సాగుతో

# రైతులకు అధిక దిగుబడి, ఆర్థిక ప్రయోజనం

## - పంట పొలాన్ని పరిశీలించి కోత ప్రారంభించిన చైర్మన్ మద్దూరి మల్లారెడ్డి -గజ్వేల్ ఏడిఏ బాబు నాయక్

గజ్వేల్ రూరల్, ఏప్రిల్ 04, (తెలంగాణ పత్రిక):ఆయిల్పామ్ పంట సాగుతో రైతులకు అధిక దిగుబడి, ఆర్థిక ప్రయోజనం ఉంటుందని గజ్వేల్ ఏడిఏ బాబు నాయక్, గజ్వేల్ డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ మద్దూరి మల్లారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం సిద్దిపేట జిల్లా అక్కారం శివారులోని రైతు లక్ష్మణ్ సాగు చేసిన ఆయిల్పామ్ పంట మొదటి కోతను ఆత్మ కమిటీ చైర్మన్ మద్దూరి మల్లారెడ్డితో కలిసి కోసిన సందర్భంగా వారు మాట్లాడారు. పంట సాగు చేసి నాలుగేండ్లు పూర్తయిన సందర్భంగా మొదటి కోత ప్రారంభించగా, మార్కెట్లో రూ 20 వేలకుపైగా మద్దతు ధర రానున్నట్లు స్పష్టం చేశారు. ఈ పంట రైతులకు మంచి లాభదాయక పంట కాగా, ప్రభుత్వం నుండి మొక్కలకు, డ్రిప్ పరికరాలకు, నాలుగేళ్ల పాటు పంట యాజమాన్య పద్దతులపై అవగాహన, ఇతర సబ్సిడీ ప్రభుత్వం అందిస్తున్నట్లు తెలిపారు. ఆయిల్పామ్ పంట సాగులో అంతర పంటలు సాగు చేసి లాభం పొందవచ్చుని, అలాగే ఇతర నూనె గింజల పంటలు సాగుతో పోల్చితే తక్కువ భూమిలో ఎక్కువ దిగుబడి, నూనె ఉత్పత్తి పొందవచ్చని చెప్పారు. ముఖ్యంగా ఆయిల్పామ్ పంట సాగు రైతులకు గణనీయమైన ఆదాయం అందించనుండగా,



దేశవ్యాప్తంగా నూనె అవసరాలను తీర్చడానికి ఎంతో దోహదపడుతుందని అన్నారు. ఆయిల్పామ్ పంట సాగుకు మన నేలలు అనుకూలంకాగా, పంటలు జీవవైద్యాన్ని కూడా పెంచుతాయని అన్నారు. ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా ఆయిల్పామ్ పంట సాగుపై రైతులకు అవగాహన కల్పిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎఈఓలు జ్యోతి, మాధవి, ఫిల్డ్ అసిస్టెంట్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులందరికీ సన్న బియ్యం పంపిణీ

## తాజా మాజీ సర్పంచ్ సలహాదారుడు వలంపట్ల ప్రవీణ్

తెలంగాణ పత్రిక,వేములపల్లి ఏప్రిల్ 4:ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలనే లక్ష్యంతో ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టిందని,ఈ సన్న బియ్యాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తాజా మాజీ సర్పంచ్ సలహాదారుడు వల్లంపట్ల ప్రవీణ్ తెలిపారు. వేములపల్లి మండలం ఆమనగల్లు గ్రామంలోని రేషన్ షాపులో సన్న బియ్యం కార్యక్రమాన్ని తహసీల్దార్ పుష్పలతతో కలిసి శుక్రవారం ప్రారంభించారు.గ్రామంలో లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. మహిళలకు ఉచిత బస్సు పథకం, 200 యూనిట్లు ఉచిత కరెంటు, సన్నవడ్ల కు రూ.500లు, రూ.500లకు గ్యాస్, ఇలాంటి ఎన్నో ఆకర్షనీయమైన పథకాలతో పాటు ఇప్పుడు పేదలకు సన్నబియ్యం కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు. దీని ద్వారా పేద ప్రజలకు మేలు కల్గుతుందన్నారు.దశలవారీగా కాంగ్రెస్ ప్రభుత్వం హామీలన్నీ అమలు చేస్తుంది.అర్హులైన పేదప్రజలకు ప్రభుత్వం నేరుగా అందిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్



పుష్పలత,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కోల మల్లయ్య, వల్లంపట్ల కోటయ్య, ఓబీసీ సెల్ మండల అధ్యక్షులు కోల పెద్ద సైదులు, గురువయ్య,అవిరెండ్ల సతీష్,మెరుగు నర్సయ్య, వాకిటి బిక్షం,అశోక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ కుటుంబ ప్రయోజన పథకమును వెంటనే అమలు చేయాలి



తుర్కపల్లి, ఏప్రిల్ 4( తెలంగాణ పత్రిక)జాతీయ కుటుంబ ప్రయోజన పథకమును వెంటనే అమలు చేయాలని సభల ఒంటరి మహిళ సమాఖ్య అధ్యక్షురాలు ఆర్. పావని అన్నారు. శుక్రవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని పిలుపు కార్యాలయము నుండి తహసిల్దార్ కార్యాలయం వరకు ప్రభుత్వం ఒంటరి మహిళలు ఆదుకోవాలని నినాదాలు చేసుకుంటూ ర్యాలీగా వెళ్లి తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ దేశ్య నాయక్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఒంటరి మహిళలకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద 20 వేల రూపాయలు వెంటనే మంజూరు చేయాలని అన్నారు . ఒంటరి మహిళలకు ఆసరా పెన్షన్ మంజూరు చేయాలని అన్నారు .ఈ కార్యక్రమంలో పిలుపు సంస్థ వ్యవస్థాపకులు జనార్ధన్, డైరెక్టర్ అమరేందర్ రెడ్డి, సిబ్బంది లక్ష్మి, ఫాతిమా, స్వప్న, కృష్ణ, రైతు స్వరాజ్య వేదిక సిబ్బంది కొండల్ రెడ్డి, నాగార్జున, ఒంటరి మహిళలు పాల్గొన్నారు.

# ఈనెల 12 న జరిగే వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

## జిల్లా ప్రధాన కార్యదర్శి ధనుంజయ నాయుడు విజ్ఞప్తి

నేరేడుచర్ల తెలంగాణ పత్రిక ఏప్రిల్ 4 ఈనెల 12వ తేదీన అనంతగిరి మండల కేంద్రంలో జరగనున్న తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నాలుగవ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ్ల ధనుంజయ నాయుడు విజ్ఞప్తి చేశారు శుక్రవారం నాడు ఆయన పెన్ పహాడ్ మండల కేంద్రంలో రైతు సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు మూరగుండ్ల లక్ష్మయ్య, గీతా పరివారాల సంఘం జిల్లా సహాయ కార్యదర్శి తోట్ల ప్రభాకర్, బీసీ హక్కుల సాధన సమితి జిల్లా నాయకులు ఖమ్మం పాటి రాముతో కలిసి పాత్రికేయులతో మాట్లాడుతూ దేశం మొత్తంలో అత్యంత దయనీయ స్థితి లో జీవించేది ఉపాధి కూలీలు మాత్రమేనని, వారికి జీవిత భద్రత కల్పించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని సంవత్సరానికి 200 రోజుల పని కల్పించి రోజుకు 700 రూపాయల వేతనం కల్పించాలని వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా అనేక ఉద్యమాలు నిర్వహిస్తున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వానికి చీమకుట్టినట్టయినా లేదని ఇటీవల కాలంలో కేవలం ?7 రూపాయల కూలి పెంచి ఉపాధి కూలీలను అవమానపరిచారని వారు అన్నారు. పార్లమెంటు సభ్యుల.... మాజీ పార్లమెంట్ సభ్యుల జీతభత్యాలను వేలాది రూపాయలుగా పెంచి లక్షలాది రూపాయలు ప్రజాధనాన్ని జీతం రూపంలో ఇతర అలవెన్స్ రూపంలో అందుకుంటున్నారని కానీ ఉపాధి కూలీలకు మాత్రం మొండి చెయ్యి చూపుతున్నారని, ఉపాధి కూలీలు పని చేసే చోట అన్ని రకాలు సౌకర్యాలు కల్పించాల్సి ఉన్నప్పటికీ ఎలాంటి సౌకర్యాలు లేకుండా పని చేయిస్తున్నారని



ఇంటి వద్ద నుంచి పని ప్రదేశానికి ప్రయాణం ఖర్చులు ప్రభుత్వమే భరించాలని వారికి అవసరమైన పనిముట్లు నీళ్లు ఓఆర్ఎస్ ప్యాకెట్లు మెడికల్ కిట్టు అందుబాటులో ఉంచాలని వారు డిమాండ్ చేశారు వ్యవసాయ కార్మికులు మరియు ఉపాధి కూలీలు అనుభవిస్తున్న ఈతి బాధలను మహాసభలో చర్చించి పోరాట కార్యక్రమాలు రూపొందించనున్నట్లు వారు తెలిపారు 12న అనంతగిరిలో జరిగే మహాసభకు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కలకొండ కాంతయ్య సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు హాజరవుతారని ఆయన తెలియజేశారు.

# అకాల వర్షంతో నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం అందించాలి

తుర్కపల్లి ,ఏప్రిల్ 4 (తెలంగాణ పత్రిక):అకాల వర్షంతో నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించాలని బిజెపి జిల్లా అధ్యక్షులు ఊట్కూరి అశోక్ గౌడ్ అన్నారు. శుక్రవారం తుర్కపల్లి మండలం లో అకాల వర్షంతో దెబ్బతిన్న పంట పొలాలను, మామిడి తోటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వము, ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వము కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫసల్ బీమా యోజన పథకాన్ని రాష్ట్రంలో ఇంప్లిమెంట్ చేయకపోవడం వల్లనే రైతులు నష్టపోయిన నష్టపరిహారం కోసం చూడవలసి వస్తుందని అన్నారు. ఇప్పటికైనా రైతులను దృష్టిలో ఉంచుకొని ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పడాల శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షుడు బానోతు శత్రు నాయక్, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు పకీరు రాజేందర్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి మేకల శ్రీనివాస్, కోక్కొండ లక్ష్మీనారాయణ,నాయకులు పాల్గొన్నారు.



# సంపాదకీయం

## యువత ఉసురు తీస్తున్న బెట్టింగ్

ఆన్‌లైన్ బెట్టింగులలో కాసినో యాప్‌ల నుండి పోకర్, రౌలెట్, బ్లాక్ జాక్, జంగ్లీ, రమ్మీ వంటి వాటితో పాటు లాటరీ యాప్‌లు%ఔ%ఇలా చెప్పుకుంటూ పోతే కోకొల్లలు. ఇవన్నీ ఎక్కడో విదేశాల నుండి నడిపిస్తున్నా మన రాష్ట్రాల్లో మరింత ప్రభావం చూపిస్తున్నాయి. ఇటీవల హైదరాబాద్ మెట్రో రైల్లో ఓ బెట్టింగ్ యాప్‌ను అడ్వర్టైజ్ చేసినప్పుడు పెద్ద ఎత్తున వ్యతిరేకత రావడంతో తొలగించాల్సి వచ్చింది. ఈ బెట్టింగ్ యాప్‌లను సినీ, క్రీడా స్టార్లు ప్రమోట్ చేయడంతో ఈ మోజులో సామాన్యులూ పడుతున్నారు. వీటికి తోడు గంజాయి, ఇతర మాదకద్రవ్యాల చెలామణీ విపరీతంగా పెరిగింది. పెద్ద పెద్ద సెలబ్రెటీలు, సినిమా స్టార్లు, రాజకీయ నాయకుల పిల్లలు దొరికిపోవడం చూస్తున్నాం. ఇక సంక్రాంతి వచ్చిందంటే చాలు. కోడి పందేలు పెద్దఎత్తున జరుగుతాయి. కోర్టులు వీటిని నిషేధించినా రాజకీయ నాయకులే దగ్గరుండి మరీ కోడిపందేలు ఆడించడం చూస్తున్నాం. యువతతో పాటు స్కూల్ పిల్లలు సైతం వారి తల్లిదండ్రుల ఫోన్లలో ఈ యాప్‌లను డౌన్‌లోడ్ చేయడం, ఫోన్ నుండే యుపిఐ ల ద్వారా లక్షల్లో డబ్బులు పోగొట్టుకున్న ఘటనలు మన కళ్ల ముందే కనబడుతున్నాయి. నిర్దిష్టంగా లెక్కలు లేకపోయినా వీటి పర్యవసానంగా ఆత్మహత్యలు చేసుకున్నవారు, తమ ఆస్తులను అమ్ముకున్నవాళ్లు కూడా ఉన్నారు. ఆర్థికంగా అనేక కుటుంబాలు చితికిపోయాయి. వీటి కోసం హత్యలు కూడా జరిగినట్టు వార్తలు. ఈ బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేస్తున్న సెలబ్రెటీలు, యూట్యూబర్లు కొంతమంది%ఔ%ఇవి నిషేధించినవని, వీటి తీవ్రత ఈ స్థాయిలో ఉంటుందని తెలియక ప్రమోట్ చేశామని తప్పించుకుంటున్నారు. ఇదే బెట్టింగ్ క్రీడలో వందల కోట్ల రూపాయలు కాజేసిన వారిపై ఇక్కడ కేసులు నమోదు కావడంతో దుబారు లాంటి దేశాలకు పారిపోయినా ప్రభుత్వాలు కళ్లప్పగించి చూస్తున్నాయి. ఈ బెట్టింగ్ యాప్‌లపై 'పబ్లిక్ గేంబ్లింగ్ యాక్ట్ 1867' వచ్చినా, అనంతర కాలంలో వీటిపై నిర్ణయాధికారం ఆ యా రాష్ట్రాలకు వదిలేయడంతో అడ్డూఅదుపూ లేకుండా పోయింది. మన రాష్ట్రంలో 1974లో ఎ.పి. గేంబ్లింగ్ యాక్ట్ వచ్చినా గోవా, సిక్కిం తదితర రాష్ట్రాల్లో ఉండడంతో ఇక్కడ నియంత్రణ సాధ్యం కాలేదు. ఈ బెట్టింగ్ ఆటల ప్రభావం మరింత పెరగడంతో 2023లో 174 యాప్‌లను నిషేధించినా ఇంకా అనేక యాప్‌లకు అనుమతులు ఉండడం, మరికొన్నిటిని విదేశాల నుండి నిర్వహిస్తుండడంతో ఈ జూదం మోజు మన దేశంలో కూడా తీవ్రంగా ఉంది. ఈ ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లపై 28 శాతం జి.ఎస్.టి వసూలు చేస్తున్న మన ప్రభుత్వానికి ఏడాదికి 7 వేల కోట్లు ఆదాయం వస్తున్నది. వచ్చే ఏడాది 14 వేల కోట్లు జిఎస్‌టి వసూళ్ల టార్గెట్‌గా పెట్టుకున్నట్లు కేంద్ర రెవెన్యూ సెక్రటరీయే ప్రకటించారంటే దీని ఆదాయంపై ప్రభుత్వానికి ఎంత శ్రద్ధ వున్నదో అర్థమౌతోంది. ప్రజలు ఎలా పోయినా పరవాలేదు. మా ప్రభుత్వానికి ఆదాయం రావాలనే ధోరణి ఇక్కడ స్పష్టంగా కనిపిస్తోంది. అంటే సులభంగా ఆదాయం రావడమనేది ప్రజలకే కాదు, ప్రభుత్వాలకు కూడా అలవాటయ్యిందనే వాదనలకు బలం చేకూర్చినట్లయ్యింది. పన్నుల రూపంలో ఆదాయం వస్తుందనే పేరుతో దీనిపై నియంత్రణ చేయకపోవడం దుర్మార్గం. ఈ ఆన్‌లైన్ జూదానికి యువత బానిసలు అవుతుంటే%ఔ%విలాసాల కోసమో, సులువుగా డబ్బు సంపాదించేయాలనే యావతోనో మోసపోతుంటే%ఔ% అది ప్రమాదమని తెలిసి, తప్పు అని గ్రహించినా ప్రభుత్వాలు ఎందుకని ఎటువంటి నియంత్రణ చర్యలు తీసుకోవడం లేదు? సాంఘికంగా ఇంతటి ప్రభావాన్ని చూపుతున్నవాటిని ఎందుకు నిషేధించలేకపోతున్నవి? కేవలం వీటి ద్వారా ప్రభుత్వాలకు వచ్చే ఆదాయమే కొలమానమా? ఇది పెద్ద మాఫియాగా మారడం, హవాలా రూపంలో డబ్బును చలామణీ చేయడం, ఇవి ప్రభుత్వాలనే శాసించే స్థాయికి వెళ్లాయంటే దీని వెనుక ఉన్న సూత్రధారులు ఎంత బలమైనవారో ఊహించవచ్చు! కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి దేశభక్తి గురించి నిత్యం వల్లె వేస్తూ వుంటుంది. అనంతర కాలంలో వీటిపై నిర్ణయాధికారం ఆ యా రాష్ట్రాలకు వదిలేయడంతో అడ్డూఅదుపూ లేకుండా పోయింది. మన రాష్ట్రంలో 1974లో ఎ.పి. గేంబ్లింగ్ యాక్ట్ వచ్చినా గోవా, సిక్కిం తదితర రాష్ట్రాల్లో ఉండడంతో ఇక్కడ నియంత్రణ సాధ్యం కాలేదు. ఈ బెట్టింగ్ ఆటల ప్రభావం మరింత పెరగడంతో 2023లో 174 యాప్‌లను నిషేధించినా ఇంకా అనేక యాప్‌లకు అనుమతులు ఉండడం, మరికొన్నిటిని విదేశాల నుండి నిర్వహిస్తుండడంతో ఈ జూదం మోజు మన దేశంలో కూడా తీవ్రంగా ఉంది. ఈ ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లపై 28 శాతం జి.ఎస్.టి వసూలు చేస్తున్న మన ప్రభుత్వానికి ఏడాదికి 7 వేల కోట్లు ఆదాయం వస్తున్నది. వచ్చే ఏడాది 14 వేల కోట్లు జిఎస్‌టి వసూళ్ల టార్గెట్‌గా పెట్టుకున్నట్లు కేంద్ర రెవెన్యూ సెక్రటరీయే ప్రకటించారంటే దీని ఆదాయంపై ప్రభుత్వానికి ఎంత శ్రద్ధ వున్నదో అర్థమౌతోంది. ప్రజలు ఎలా పోయినా పరవాలేదు. మా ప్రభుత్వానికి ఆదాయం రావాలనే ధోరణి ఇక్కడ స్పష్టంగా కనిపిస్తోంది. అంటే సులభంగా ఆదాయం రావడమనేది ప్రజలకే కాదు, ప్రభుత్వాలకు కూడా అలవాటయ్యిందనే వాదనలకు బలం చేకూర్చినట్లయ్యింది. పన్నుల రూపంలో ఆదాయం వస్తుందనే పేరుతో దీనిపై నియంత్రణ చేయకపోవడం దుర్మార్గం. మరి యువత ఈ బెట్టింగ్, జూదం యాప్‌ల ద్వారా నాశనమైపోతుంటే పట్టనట్లుండడం ఏం దేశభక్తి? ఇటువంటి వాటిని నిషేధించవద్దని ఎవరూ చెప్పలేదు. మరి ఎందుకు నిషేధించడం లేదు? అనేక దేశాల్లో 1949 లోనే ఇటువంటి బెట్టింగ్, జూదాలను సంఘ విద్రోహ చర్యలుగా పరిగణించి నిషేధించాయి. మన దేశంలో కూడా దేశవ్యాప్తంగా ఒకే చట్టం రావాలి. వీటిని అడ్డగోలుగా ప్రమోట్ చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. వీటి సూత్రధారులను, మోసగించి విదేశాలకు పారిపోయిన వారిని దేశంలోకి రప్పించి అరెస్టు చేసి శిక్షించాలి. యువత బెట్టింగ్, జూదం, మాదక ద్రవ్యాలకు బానిసలు కాకుండా కౌన్సిలింగ్ సెంటర్ల ద్వారా పరివర్తన కలిగించాలి. యువతకు ఉపాధి కల్పనపై ఇచ్చిన హామీలను ప్రభుత్వాలు అమలు చేయాలి. కుటుంబాల్లో కూడా ఇటువంటి జూదాల జోలికి వెళ్లకుండా రెగ్యులర్‌గా కనిపెట్టుకుంటూ ఉండాలి. అప్పుడే యువతను ఈ బెట్టింగుల నుండి కాపాడుకోగలం.

# రేషన్ దుకాణాలకు సన్న బియ్యం రవాణా,పంపిణీని వేగవంతం చేయాలి :: మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 04 రేషన్ దుకాణాలకు సన్న బియ్యం రవాణా,పంపిణీని వేగవంతం చేయాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సూచించారు.శుక్రవారం హైదరాబాద్ సచివాలయం నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారితో కలిసి రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సన్న బియ్యం సరఫరాపై అన్ని జిల్లాల కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు.రీసైక్లింగ్ ద్వారా కోళ్ల ఫారాలకు, ఇతర అవసరాలకు తరలి వెళ్లేదని మంత్రి పేర్కొన్నారు.రాష్ట్రంలో అత్యధిక జనాభా దొడ్డు బియ్యం తినడం ఆపేశారని,దీన్ని గమనించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యాన్ని 84 శాతం జనాభాకు ఉచితంగా సరఫరా చేసే కార్యక్రమం చేపట్టామన్నారు.సన్న బియ్యం సరఫరా పంపిణీ విజయవంతం అవుతుందని, 84 శాతం జనాభా ఆహార భద్రతకు సుస్థిరత ఏర్పడిందన్నారు.రేషన్ దుకాణాలకు సన్న బియ్యం సరఫరా రవాణాను వేగవంతం చేయాలని మంత్రి అధికారులకు సూచించారు.రవాణా కాంట్రాక్టర్లతో సమావేశం నిర్వహించి,సన్న బియ్యం రవాణాపై కలెక్టర్ లు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.జిల్లా స్థాయిలో కూడా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు,ఎంపీలు, ప్రజాప్రతినిధులు,కలెక్టర్లు,ఇతర ఉన్నతాధికారులు పేదలతో కలిసి ప్రభుత్వం సరఫరా చేస్తోన్న సన్న బియ్యంతో భోజనం చేయాలని మంత్రి సూచించారు.13 వేల కోట్లు ఖర్చు చేసి, 30 లక్షల మెట్రిక్ టన్నుల సన్న బియ్యాన్ని ఆహార భద్రత కార్డుదారులకు ఉచితంగా పంపిణీ చేస్తున్నామని,ఈ మేరకు ప్రభుత్వానికి మంచి పేరు వచ్చేలా చూడాలన్నారు.అనంతరం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ.. సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా విజయవంతంగా ప్రారంభించామని,దీనికి కృషి చేసిన అధికారులకు,సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.సన్న బియ్యం పంపిణీ కారణంగా రేషన్ దుకాణాల



వద్ద ఒకేసారి డిమాండ్ పెరిగిపోతున్నందున బియ్యం రవాణాను వేగవంతం చేయాలని, రేషన్ దుకాణాల వద్ద అవసరమైన మేర బియ్యం అందుబాటులో ఉండాలని సూచించారు. సంచుల కొరత ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకు రావాలని, సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.సన్న బియ్యం పంపిణీపై ప్రభుత్వ చిత్తశుద్ధి చాటేలా విస్తృత ప్రచారం కల్పించాలన్నారు.నూతన ఆహార భద్రత కార్డుల దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను త్వరితగతిన పూర్తిచేయాలన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ హనుమంత రావు,రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి,సివిల్ సప్లై మేనేజర్ శ్రీనివాస్,అసిస్టెంట్ సివిల్ సప్లై అధికారి రోజా రాణి సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# గులాబీ రంగు పూలతో కనువిందు చేస్తున్న చెట్టు...



నంగునూరు ఏప్రిల్ 04(తెలంగాణ పత్రిక): ఆకాశం లేత నీలం రంగులో మెరిసిపోతోంది, అక్కడక్కడ తెల్లటి మేఘాలు తేలియాడుతున్నాయి, నేలపై రాలిన లేత గులాబీ రంగు పూలతో వీధి చాలా అందంగా ఉంది. ఈ సమ్మోహన దృశ్యం సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలం గట్లమల్యాలలో చోటు చేసుకుంది. గత కేసీఆర్ ప్రభుత్వంలో నాటిన మొక్క నేడు వృక్షంగా మారి గులాబి పువ్వులతో ఒక ప్రత్యేకమైన అందాన్ని ఇస్తోంది. ఒక పెద్ద చెట్టు గులాబీ రంగు పూలతో పూర్తిగా నిండిపోయి అందరినీ ఆకర్షిస్తోంది. ఈ చెట్టు నిండా పూసిన అందమైన పుష్పాలు నేలంతా రాలి పరుచుకొని ఒక రమణీయమైన దృశ్యాన్ని సృష్టిస్తున్నాయి. ఈ చెట్టు ప్రస్తుతం ఆ ప్రాంతానికి ఒక ప్రత్యేకమైన అందాన్ని తెచ్చింది. ఇంత అందమైన చెట్టును ఇంతకు ముందు ఎప్పుడూ చూడలేదని స్థానికులు చెపుతున్నారు. చాలా మంది దీని ముందు నిలబడి ఫోటోలు దిగి ఆనందిస్తున్నారు. ఈ అరుదైన అందం కొద్ది రోజులు మాత్రమే ఉంటుందని భావిస్తున్నారు. ఈ చిత్రం ప్రకృతి యొక్క అందాన్ని, అద్భుతాలు దానిని ఆస్వాదించే మనుషుల యొక్క స్వచ్ఛమైన ఆనందాన్ని తెలియజేసే చక్కటి ఉదాహరణ.

# భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా సెక్రెటరీగా శివలింగ కృష్ణ



గజ్వేల్ టౌన్, ఏప్రిల్ 04, (తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా సెక్రటరీగా శివలింగ కృష్ణ శుక్రవారం నియామకం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూసిద్దిపేట జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా రెండవ మహాసభలలో ఏఐటియుసి సిద్దిపేట జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా సెక్రెటరీగా ఎంపిక చేసిన భవన నిర్మాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మార్కెట్ ప్రవీణ్ కుమార్, సిపిఐ పార్టీ సిద్దిపేట జిల్లా కార్యదర్శి మంద పవన్, ఏఐటియుసి యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కిష్టపురం లక్ష్మన్ లకు ధన్యవాదాలు తెలిపారు. జిల్లాలో భవన నిర్మాణ కార్మికులు ఎదుర్కొంటున్నటువంటి సమస్య లపై తనవంతు కృషి చేస్తానని వారికి ఎల్లవేళలాఅందుబాటులో ఉండి సేవలను అందిస్తానని పేర్కొన్నారు.

# వక్ఫ్ సవరణ బిల్లును వెంటనే వెనక్కి తీసుకో వాలని ముస్లిం ల భారీ ర్యాలీ నిరసన రాస్తారోకో

## - మోదీ చంద్రబాబు నితీష్ కుమార్ ల దిష్టి బొమ్మ దగ్ధం- వక్ఫ్ బోర్డు వ్యతిరేక బిల్లు వెనక్కి తీసుకునే వరకు పోరాటం ఆగదు- అల్టీమేటం జారీ చేసిన ముస్లిం సంఘాలు





యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 04 వక్ఫ్ సవరణ బిల్లు ను వెనక్కి తీసుకోవాలని భువనగిరి పట్టణం లోని అంబేద్కర్ చౌరాస్తా వద్ద ముస్లిం లు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది.ఈ సందర్బంగా ముస్లిం నాయ కులు,ఎండీ అతహర్ వక్ఫ్ ప్రొటెక్షన్ కమెటీ యాదాద్రి జిల్లా,అధ్యక్షులు ఎండీ ఇంతియాజ్,అంజుమన్ ఇస్లాహుల్ ముస్లిమీన్ అధ్యక్షులు,ఎం ఏ రహీం, గ్రంధాలయ చైర్మన్ అవేస్, నాయకులు ప్రమోద్ కుమార్, బర్రె జహంగీర్,మత పెద్ద మౌలానా ఫెరోజ్ మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వ కేవలం ముస్లిం,సమాజాన్ని టార్గెట్ చేస్తూ ముస్లిం ల మత స్వేచ్ఛ హక్కులను హరించే విధంగా వక్ఫ్ సవరణ బిల్లును అర్ధ రాత్రి దాటిన తర్వాత ఉభయ సభలలో పాస్ చేయడం దురదృష్టకరమని ఇది ఎన్డిఏ ప్రభుత్వం అహంకార చర్య అని హెచ్చరించారు.ముస్లిం ల ఓట్ల తో గద్దెనెక్కిన ఆంధ్రప్రదేశ్ లో చంద్రబాబు నాయడు బీహార్ లో నితీష్ కుమార్ లు,ఇట్టి బిల్లు కు మద్దత్తు ఇచ్చి ముస్లిం లను మోసం చేశారని దమ్ముంటే వారు ముఖ్యమంత్రి పదవులకు రాజీనామా చేసి మళ్ళీ ఎన్నికలకు వెళ్లి గెలిచి చూపించాలని అన్నారు. ఇది కేవలం,వక్ఫ్ బిల్లు పోరాటం కాకుండా,రాజ్యాంగ రక్షణ కోసం జరుగుతున్న యుద్ధమని స్పష్టం చేసారు. సిక్కులు,క్రైస్తవులు,దళితులు సహా పలు వర్గాలు మద్దతు ఇస్తున్నాయని,ఇది మత పరమైన పోరాటం కాదని, ప్రభుత్వ అణచివేతకు వ్యతిరేకంగా చేపట్టిన పోరాటమని ఈ పోరాటానికి అందరు ఐక్యంగా నిలవాలని పిలుపునిచ్చారు.రాబోయే రోజుల్లో మరిన్ని నిరసన కార్యక్రమాలకు కార్యాచరణ రూపొందించి ముందుకు వెళతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శేక్ మీరా, సలాఉద్దీన్,లయిక్ అహ్మద్ ఆబెద్ అలీ,ఎండీ ఇస్తి యాక్ అహ్మద్ రఫివుద్దీన్ గోరి అమానతుల్లా,బుర్హాన్ షరీఫ్ షకీల్,జహీద్ ఖలీల్ వాహిద్ సల్మాన్ అన్వార్ ఆరిఫ్ యునుస్ జుబైర్ రియాజ్ అహ్మద్,ఇమ్రాన్ ఖాన్ అక్రమ్ నేహాల్ హాఫీజ్,జకీర్ నాయకులు ప్రదీప్,కృష్ణా రెడ్డి శివ తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన మాజీ సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు సతీష్

తెలంగాణ పత్రిక ఏప్రిల్ 04 రాయికోడ్ మండలంలోని కుస్నూర్ గ్రామంలో శుక్రవారం సీసీ రోడ్డు పనులను మాజీ సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు సతీష్ ప్రారంభించారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి దామోదర్ రాజనర్సింహ సహకారంతో సిసి రోడ్డు పనులకు నిధులు మంజూరు చేశారని తెలిపారు.ప్రభుత్వం గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో , గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఘనంగా బీఆర్ఎస్ నేత జన్మదిన వేడుకలు



సదాశివపేట, ఏప్రిల్ 4, (తెలంగాణ పత్రిక ): సదాశివపేట పట్టణంలో బి ఆర్ ఎస్ పార్టీ మాజీ చైర్పర్సన్ అపర్ణ శివరాజ్ పాటిల్, మాజీ వైస్ చైర్మన్ చింత గోపాల్ ఆధ్వర్యంలో 19వ వార్డు ఇంచార్జ్ బరాడి శివ మరియు బిఆర్ఎస్ నేత ఆంజనేయులు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్పర్సన్, మరియు వైస్ చైర్మన్లు మాట్లాడుతూ మాట్లాడుతూ యువత రాజకీయాల్లో రాణించాలని, నేటి యువత చేతిలోనే రేపటి దేశ భవిష్యత్తు ఉంటుందన్నారు. జన్మదినాని జరుపుకుంటున్న బరాడి శివ మాట్లాడుతూ నా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, పృధ్వీరాజ్, తులసి, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# నష్టపోయిన రైతులను ఆదుకుంటాం

## జిల్లా కలెక్టర్ హనుమంతరావు



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 04 జిల్లాలో గురువారం కురిసిన అకాల వర్షం,ఈదురు గాలులు,వడగళ్ల వానతో, నష్టపోయిన రైతులను ఆదుకుంటామని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు.శుక్రవారం తుర్కపల్లి మండలంలోని తుర్కపల్లి మరియు దయ్యం బండ తండాలో నిన్న కురిసిన అకాల వర్షాలు,ఈదురు గాలులు,వడగళ్ల వానకు వరి చేనులు,మామిడి తోటలు కాయగూరల పంటలు,మిర్చి వంటి కొన్ని రకాల పంటలు వేసినందున్న చేతికి వచ్చిన పంటలు రైతులు నష్టపోవడంతో యాదాద్రి భువనగిరి జిల్లాలో కొన్ని ఎకరాల పంటలు నష్టపోవడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. నష్టపోయిన పంట పొలాలు,తోటలను రైతులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..రైతులు ఎంతో కష్టపడి పండించిన వరి పంటలు అకాల వర్షాల వల్ల రైతులు ఎన్నో ఎకరాలు నష్టపోయారని దానికి అనుగుణంగా జిల్లా యంత్రాంగం మొత్తం గ్రామాలలో క్షేత్రస్థాయిలో పంటలను,తోటలను పరిశీలిస్తున్నారని అన్నారు. క్షేత్రస్థాయిలో పరిశీలించిన అనంతరం నష్ట పోయిన ప్రతి రైతు యొక్క వివరాలు నమోదు చేసుకొని ఆ నివేదికను ప్రభుత్వానికి పంపించే విధంగా చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.నష్టపోయిన ఏ ఒక్క రైతు కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రభుత్వం అన్ని రకాలుగా అండగా ఉంటుందని కలెక్టర్ రైతులకు భరోసానిచ్చారు.కార్యక్రమంలో తహసిల్దార్ దేశ్యనాయక్ , హార్టికల్చర్ అధికారి సుభాషిణి,యం పి డి ఓ, సంబందిత అధికారులు పాల్గొన్నారు.

# తహసీల్దార్ కు ప్రధాని చిత్రపటాన్ని అందించిన బీజేపీ నాయకులు

కుకునూరుపల్లి, ఏప్రిల్ 04,(తెలంగాణ పత్రిక): భారతీయ జనతా పార్టీ కుకునూరుపల్లి మండల అధ్యక్షులు అనుముల సంపత్ రెడ్డి ఆధ్వర్యంలో భారత దేశ ప్రధానమంత్రి నరేంద్రమోదీ చిత్రపటాన్ని శుక్రవారం తహసీల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ సుజాతకు బీజేపీ నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా కౌన్సిల్ మెంబర్ గౌరారంకృష్ణ, జనరల్ సెక్రెటరీ దాసరి స్వామి, ఉపాధ్యక్షులు బోనాల రాజు, యువ మోర్చా అధ్యక్షులు ఈసాల నవీన్, కోశాధికారి మల్లిపెద్ది రమేష్, బూత్ అధ్యక్షులు కొక్కొండ రాజు, కాగిత బాలనర్సు, దొంతి సత్తయ్య, చిన్నగారి రాజయ్య, మందరాజు, దొంతి నర్సింలు, రెడ్డమైన లింగం, ఎలగారి ఆంజనేయులు, బోనగిరి చందు, లస్కరి శ్రావణ్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.



# నష్టపోయిన బాధితులను ఆదుకుంటాం. ప్రభుత్వ విప్





తుర్కపల్లి, ఏప్రిల్ 4 (తెలంగాణ పత్రిక)అకాల వర్షంతో పంట పొలాలు, మామిడి తోటలు నష్టపోయిన బాధిత కుటుంబాలను ఆదుకుంటామని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. శుక్రవారం తుర్కపల్లి మండల కేంద్రముతో పాటు మంచి రోని మామిండ్లు, దయ్యం బండ తండా గ్రామాల్లో అకాల వర్షంతో నష్టపోయిన పంట పొలాలను, తుర్కపల్లి మండల కేంద్రంలో మహమ్మద్ షరీఫ్ మామిడి తోటను పరిశీలించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అకాల వర్షంతో నష్టపో యిన పంటలను అధికారులు అంచనా వేసి ప్రభుత్వానికి రిపోర్ట్ అందించాలని సెల్ఫోన్ ద్వారా కలెక్టర్‌తో మాట్లాడారు. ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లి నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. నష్టపోయిన రైతు కుటుంబాలను ఓదార్చితాను అండగాఉంటామని, నష్టపోయిన బాధితులు అధైర్య పడద్దని ప్రభుత్వపరంగా నష్టపరిహారం అందజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మదర్ డైరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి ,ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయిన చైతన్య మహేందర్రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్, రెడ్డి తాసిల్దార్ దేశ్య నాయక్, ఎంపీడీవో ఝాన్సీ లక్ష్మీబాయి, మండల వ్యవసాయ అధికారి ఉమాశ్రీ ,నాయకులు బోరెడ్డి రాం రెడ్డి, పడాల చంద్రం, సోమొల్ల వెంకటేశం ,బోరెడ్డి మహిపాల్ రెడ్డి, రామగోని వెంకటేష్ గౌడ్ ,ఎండి యాకూబ్ ,వల్లపు రమేష్, రైతులు పాల్గొన్నారు.

# పాలిటెక్నిక్ కోర్సులతో ఎంతో ప్రయోజనం

## - విద్యార్థులకు సదవకాశం - ఇంజనీరింగ్, వ్యవసాయ, పశువైద్య, ఉద్యానవన కోర్సులకు ఉమ్మడి పరీక్ష - మే 13న టీజీ పాలిసెట్ పరీక్ష...



అలుగోజు గోవర్ధన్, ప్రధానాచార్యుడు, ప్రభుత్వ పాలిటెక్నిక్, రాజగోపాలపేట



నంగునూరు, ఏప్రిల్ 04 (తెలంగాణ పత్రిక): పదో తరగతి పరీక్షలు ముగిశాయి. తాము ఏయే కళాశాలలో చేరాలి. ఏయే కోర్సులు చేయాలనే విషయంపై విద్యార్థుల్లో అయోమయం నెలకొని ఉంటుంది. శాస్త్ర సాంకేతిక రంగాల్లో రాణించేందుకు డిప్లొమా కోర్సులు ఓ వరం. పాలిసెట్ రాసి ర్యాంకు సాధిస్తే తక్కువ ఖర్చుతో సాంకేతిక నైపుణ్యాలను పొందవచ్చు. నాలుగేళ్లలో ఉద్యోగ అవకాశాలకు బాటలు వేసుకోవచ్చు. డిప్లొమా కోర్సు చదివిన అనంతరం నేరుగా ఇంజినీరింగ్ కోర్సు బీటెక్ ద్వితీయ సంవత్సరంలో ప్రవేశం పొంది చదువుకునేందుకు అవకాశాలు ఉంటాయి. పదో తరగతి విద్యార్థులు ఇప్పటినుంచే తమ లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందుకెళ్తే సత్ఫలితాలు సాధించవచ్చు.పదో తరగతి తర్వాత ఇంజనీరింగ్, టెక్నికల్ కోర్సుల్లో చేరి సత్వర ఉపాధి పొందేందుకు పాలిటెక్నిక్ డిప్లొమా చక్కటి మార్గం. ఆయా డిప్లొమా కోర్సులు పూర్తయ్యాక సంబంధిత రంగాల్లో ఉపాధి అవకాశాలు సొంతం చేసుకోవచ్చు. అంతేకాకుండా ఈసెట్ ద్వారా నేరుగా బీటెక్ రెండో సంవత్సరంలో ప్రవేశము పొందొచ్చు. దీంతో పదో తరగతి తర్వాత ఎక్కువ మంది పొలిటెక్నిక్ కోర్సులను ఎంచుకుంటారు. తాజాగా తెలంగాణలో పాలిటెక్నిక్ ఉమ్మడి ప్రవేశ పరీక్ష టీజీ పాలిసెట్-2025 (పాలిటెక్నిక్స్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్) నోటిఫికేషన్ విడుదలైంది. ఈ నేపథ్యంలో.. టీజీ పాలిసెట్ వివరాలు, పరీక్ష విధానం, డిప్లొమా కోర్సులు, ఉన్నత విద్య, ఉద్యోగావకాశాలపై ప్రత్యేక కథనం..

పాలిటెక్నిక్ తో ఉజ్వల భవిత....

తాజాగా 2025 విద్యా సంవత్సరానికి సంబంధించి తెలంగాణ రాష్ట్రంలోని పాలిటెక్నిక్ లలో డిప్లొమా కోర్సుల్లో ప్రవేశానికి పాలిసెట్ నోటిఫికేషన్ విడుదలైంది. పాలిసెట్ లో వచ్చే ర్యాంకు ఆధారంగా మూడేళ్లు, రెండేళ్ల వ్యవధిలోని వివిధ డిప్లొమా కోర్సుల్లో చేరవచ్చు.

ఇంజనీరింగ్ డిప్లొమా కోర్సులు....

ఇంజనీరింగ్, టెక్నికల్ విభాగాల్లో ఆయా బ్రాంచ్ లలో మూడేళ్ల డిప్లొమా కోర్సులు అందుబాటులో ఉన్నాయి. పాలిసెట్ లో ర్యాంక్ ఆధారంగా వీటిలో ప్రవేశం కల్పిస్తారు. ఈ కోర్సుల్లో సివిల్, ఆర్కిటెక్చరల్ అసిస్టెన్స్ షిప్, మెకానికల్, ఆటోమొబైల్, ఈఈఈ, ఈసీఈ. ఈఐఈ, సీఎస్ఈ, మైనింగ్, కమర్షియల్ అండ్ కంప్యూటర్ ప్రాక్టీస్, హోమ్ సైన్స్, మెటలర్జికల్, కెమికల్, ప్రింటింగ్, ప్యాకేజింగ్, ఏఐ-ఎంఎల్, క్లౌడ్ కంప్యూటింగ్ అండ్ బిగ్ డేటా, సైబర్ ఫిజికల్ సిస్టమ్స్ అండ్ సెక్యూరిటీ, ఎంబెడెడ్ సిస్టమ్స్, ఎలక్ట్రానిక్స్ అండ్ వీడియో ఇంజనీరింగ్, బయోమెడికల్ ఇంజనీరింగ్, లెదర్ అండ్ ఫ్యాషన్ టెక్నాలజీ, లెదర్ అండ్ ఫుట్వేర్ టెక్నాలజీ, టెక్స్టైల్ టెక్నాలజీలలో డిప్లొమా కోర్సులు ఉన్నాయి.

**వ్యవసాయ డిప్లొమా:** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలో అగ్రికల్చర్ డిప్లొమా,ఆర్గానిక్ అగ్రికల్చర్ డిప్లొమాల్లో రెండేళ్ల వ్యవధి కోర్సులతో పాటు, డిప్లొమా ఇన్ ఆగ్రికల్చరల్ ఇంజనీరింగ్ మూడేళ్ల వ్యవధి కోర్సులో పాలిసెట్ ఆధారంగా ప్రవేశం



కల్పిస్తారు.

**పశువైద్య డిప్లొమా...** పీవీ నరసింహారావు తెలంగాణ వెటర్నరీ యూనివర్సిటీ పరిధిలోని రెండేళ్ల ఎనిమల్ హజ్బెండరీ పాలిటెక్నిక్ కోర్సులో పాలిసెట్ ర్యాంకు ఆధారంగానే ప్రవేశాలు కల్పిస్తారు

**ఉద్యానవన డిప్లొమా...** కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం పరిధిలోని రెండేళ్ల డిప్లొమా ఇన్ హార్టికల్చర్ కోర్సుల్లో సీట్ల భర్తీకి కూడా పాలిసెట్ ర్యాంకునే పరిగణనలోకి తీసుకుంటారు.

**విద్యార్హతలు....** పదో తరగతి ఉత్తీర్ణులవ్వాలి. 2025లో పదో తరగతి పరీక్షలు రాస్తున్న వారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు.

**వయోపరిమితి....** వ్యవసాయ(అగ్రికల్చర్), ఉద్యానవన(హార్టి కల్చర్), పశు వైద్య(వెటర్నరీ) డిప్లొమా కోర్సులకు అభ్యర్థుల వయసు 2025, డిసెంబర్ 31 నాటికి 15-22 ఏళ్ల మధ్య ఉండాలి.

**150 మార్కులకు పరీక్ష....** తెలంగాణ పాలిసెట్ ను నాలుగు విభాగాల్లో నిర్వహిస్తారు. గణితం(60 ప్రశ్నలకు 60 మార్కులు), భౌతిక శాస్త్రం(30 ప్రశ్నలకు 30 మార్కులు), రసాయన శాస్త్రం(30 ప్రశ్నలకు 30 మార్కులు), జీవశాస్త్రం(30 ప్రశ్నలకు 30 మార్కులు) నుంచి ప్రశ్నలు వస్తాయి. అన్ని బహుళైచ్ఛిక సమాధాన ప్రశ్నలు ఉంటాయి. ఆయన సమాధానాన్ని గుర్తించాలి. మొత్తం 150 ప్రశ్నలకు(150 మార్కులు) రెండున్నర గంటల వ్యవధిలో పరీక్ష జరుగుతుంది. ఈ పరీక్షను పెన్-పేపర్ విధానంలో నిర్వహిస్తారు.

**వీటికి బాలాజీ తప్పనిసరి...** వ్యవసాయ అనుబంధ కోర్సులైన వ్యవసాయ డిప్లొమా, పశువైద్య డిప్లొమా, ఉద్యానవన డిప్లొమా కోర్సుల్లో చేరాలనుకునే వారికి బయాలజీ విభాగంలో అదనంగా పరీక్ష ఉంటుంది. బయాలజీ విభాగంలో పరీక్ష రాయకపోతే వ్యవసాయ అనుబంధ కోర్సుల్లో ప్రవేశానికి అనుమతి ఉండదు.

వేరు వేరుగా ర్యాంకులు..

ఫలితాల ప్రకటనలో ఎంపీసీ ర్యాంకు, ఎంబైపీసీ ర్యాంకులు రెండింటిని వేర్వేరుగా ప్రకటిస్తారు.ఇంజనీరింగ్ కోర్సుల్లో ప్రవేశానికి పరీక్ష రాసిన వారికి ఎంపీసీ ర్యాంకులను, ఇంజనీరింగ్, వ్యవసాయ అనుబంధ కోర్సుల అభ్యర్థులకు ఎంబైపీసీ ర్యాంకులను కేటాయిస్తారు.

ఫీజు వివరాలు....

ఎస్సీ, ఎస్టీలకు : రూ.250లు

బీసీ, జనరల్ కేటగిరీకి : రూ.500లు

దరఖాస్తు విధానం...

ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలి. ఎలాంటి ఆలస్య రుసుము లేకుండా ఆన్లైన్ దరఖాస్తుకు చివరి తేదీ 2025 ఏప్రిల్ 19.

రూ.100ల ఆలస్య రుసుంతో ఏప్రిల్ 21 వరకు, రూ.300ల ఆలస్య రుసుంతో ఏప్రిల్ 23 వరకు గడువు ఉంది. టీజీ పాలిసెట్ పరీక్ష 2025 మే 13వ తేదీన నిర్వహిస్తారు.

ఉపాధి అవకాశాలు...

ఇంజినీరింగ్, రోడ్డు భవనాలు, ఎయిర్లైన్స్, మెట్రో, రవాణాశాఖ, ఆర్టీసీ, ట్రాన్స్ కో, జెన్ కో, డిస్కం, బీహెచ్ఈఎల్, ఎన్టీపీసీ, ఆర్మీ, నేవీ, సింగరేణి, కార్పొరేట్ సంస్థలతోపాటు సాఫ్ట్వేర్ సంస్థల్లో ఉద్యోగ అవకాశాలు ఉంటాయి. పరిశ్రమల్లో సూపర్వైజర్ స్థాయిలో నెలకు రూ.20 వేల వరకు వేతనంతో కొలువులు సిద్దంగా ఉంటాయి.

ఉన్నత విద్య అవకాశాలు..

ఈ-సెట్ ర్యాంకు ఆధారంగా నేరుగా బీటెక్ ద్వితీయ సంవత్సరంలో ప్రవేశం పొందవచ్చు.

పాలిసెట్ లో మంచి ర్యాంకు సాదించడానికి అభ్యర్థులు నాలుగు విభాగాల్లోని కీలకాంశాలపై దృష్టి సారించాలి.

గణితం:

పదో తరగతి పాఠ్య పుస్తకాల్లోని ప్రతి అధ్యాయాన్ని చదివి, వాటికి సంబంధించిన సమస్యలను సాధన చేయాలి. సంఖ్యా వ్యవస్థ, బీజగణితం, నిరూపక జ్యామితి, రేఖా గణితం, క్షేత్రమితి, త్రికోణమితి, సంభావ్యత, సాంఖ్యకశాస్త్రంపై పట్టు సాధించాలి. పాఠ్య పుస్తకంలోని ప్రతి అధ్యాయం చివరన ఇచ్చే సమస్యలను ప్రాక్టీస్ చేయాలి. గ్రాఫ్, నిర్మాణాత్మక సమస్యలకు సమాధానాలు కనుగొనేందుకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాలి. వాస్తవ సంఖ్యలు, సమితులు, బహుపదులు, రెండు చర రాశులలోని రేఖీయ సమీకరణాల జత ఆధ్యాయాలలో గ్రాఫ్ ఆధారిత సమస్యలు, సంభావ్యత, సాంఖ్యక శాస్త్రం, త్రికోణమితి, క్షేత్రమితిలోని ముఖ్యమైన సమస్యలపై పట్టు సాధించాలి. ముఖ్యమైన నిర్వచనాలు, సూత్రాలను నోట్స్ రూపంలో రాసుకుంటే రివిజన్ సమయంలో ఉపయుక్తంగా ఉంటుంది.

**రసాయన శాస్త్రం:** ఆమ్లాలు, క్షారాలు, లవణాలు, రమాణు నిర్మాణం. పి-బ్లాక్ ఎలిమెంట్స్, పీరియాడిక్ టేబుల్(మూలకాల ఆవర్తన పట్టిక), మూలకాల వర్గీకరణ, అయోనైజేషన్ ఎనర్జీ, ఎలక్ట్రోనెగెటివిటీ, మెటాలిక్, నాన్-మెటా లిక్ ప్రాపర్టీస్, కెమికల్ బాండింగ్, ప్రిన్సిపుల్స్ ఆఫ్ మెటలర్జీ, కార్బన్ కాంపౌండ్స్ తదితర ముఖ్యమైన యూనిట్లలోనిఅంశాలను చదవాలి.

**భౌతిక శాస్త్రం:** ఈ సబ్జెక్టుకు సంబంధించి కాంతి పరావర్తనం, కాంతి వక్రీభవనం, విద్యుత్ ప్రవాహం, రసాయన బంధం, పరమాణు నిర్మాణం, కర్బన సమ్మేళనాలపై దృష్టి పెట్టాలి. అదే విధంగా మూలకాల ధర్మాలు-వర్గీకరణ, రసాయన సమీకరణాలను బాగా ప్రాక్టీస్ చేయాలి.

జీవశాస్త్రం: ఈ సబ్జెక్ట్ లో మంచి మార్కుల కోసం అన్వయ దృక్పథం పెంచుకోవాలి. పదో తరగతి అధ్యాయాల్లోని ప్రయోగ నిర్వహణ ప్రక్రియపై అవగాహన పెంచుకోవాలి. ఆయా అధ్యాయాలలో పేర్కొన్న అభ్యాసాలకు సంబంధించి విశ్లేషణ, కారణాలు, పోలికలు, భేదాలు తెలుసుకుంటూ చదవాలి.

**టీఎస్ పాలిసెట్ ముఖ్యాంశాలు ....** మూడేళ్ల ఇంజనీరింగ్ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశానికి పాలిసెట్ పరీక్షను ప్రభుత్వం నిర్వహిస్తోంది. వ్యవసాయ, అనుబంధ డిప్లొమాలకు కూడా పాలిసెట్ ర్యాంకే ప్రామాణికం. తెలంగాణ రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ ఇప్పటికే పాలీసెట్-2025 ప్రకటన విడుదల చేసింది. ఏప్రి ల్ 19 వరకు దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించింది.

**డిప్లొమా కోర్సులకు మంచి డిమాండ్...** (రాజగోపాల్ పేట ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్.. అలుగోజు గోవర్ధన్) పాలిటెక్నిక్ కోర్సులకు డిమాండ్ ఉంది. కోర్సులు పూర్తి చేస్తే మంచి ఉద్యో గాలు సాధించవచ్చు. పదో తరగతి పూర్తయిన వెంటనే అదే సిలబస్ కష్టపడి చదివితే సులభంగా పాలిటెక్నిక్ లో సీటు పొందడానికి అవకాశం ఉంటుంది. ఉన్నత చదువులకు అవకాశం లేని యువత డిప్లొమా పూర్తి చేసి ఏదైనా ఉద్యోగం చేయడానికి మార్గాలు ఉంటాయి. ఉద్యోగం చేస్తూనే ఇంజనీరింగ్ కోర్సును పూర్తి చేయవచ్చు.

---

## సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ



దుబ్బాక ప్రతినిధి, ఏప్రిల్04 (తెలంగాణ పత్రిక): దుబ్బాక మున్సిపల్ పరిధిలోని చెల్లపూర్ రెండవ వార్డ్ లో దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం తాజా మాజి కౌన్సిలర్ గోనేపల్లి దేవలక్ష్మి సంజీవరెడ్డి వార్డుకు చెందిన తొగుట వైష్ణవి చెక్కును వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా మాజి కౌన్సిలర్ మాట్లాడుతూ పేదలకు సీఎంఆర్ఎఫ్ పథకం ఎంతో ఉపయోగకరం అని ఓ వరం అన్నారు. ఈ కార్యక్రమంలో తొగుట గాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ షాపుల వద్ద ప్రధాని చిత్రపటం ఏర్పాటు చేయాలి బిజెపి నాయకుల డిమాండ్



వెల్దుర్తి, ఏప్రిల్ 04, (తెలంగాణ పత్రిక):తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రేషన్ షాప్ ల వద్ద ప్రధానమంత్రి చిత్రపటాన్ని ఏర్పాటు చేయాలని బిజెపి నాయకులు డిమాండ్ చేశారు. వెల్దుర్తి మండల బిజెపి అధ్యక్షులు పడిగే దాస్ ఆధ్వర్యంలో నాయకులు శుక్రవారం తహసిల్దార్ కృష్ణకు వినతి పత్రం సమర్పించారు. కేంద్ర ప్రభుత్వం ఐదు కిలోల బియ్యం ఇస్తుందని, రాష్ట్రం కేవలం ఒక్క కిలో మాత్రమే బియ్యం ఇస్తూ గొప్పలు చెప్పుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రోటోకాల్ ప్రకారం ప్రధానమంత్రి చిత్రపటాన్ని రేషన్ షాప్ ల వద్ద ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు అంగడిపేట శ్రీనివాస్ గౌడ్, మండల ఉపాధ్యక్షుడు బాలకిషన్, గడ్డం నాగరాజు, కర్రె వెంకటేశం, శివరాములు, యాదగిరి, విక్రమ్, మల్లేష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు

## పేదలకు సమృద్ధిగా సన్న బియ్యం పంపిణీ: ప్రభుత్వ లక్ష్యం

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం ఏప్రిల్ 04.వలిగొండ ప్రభుత్వం చేపట్టిన రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం మండల పరిధిలోని ఎదుళ్లగూడెం. వెలువర్తి.గోపరాజుపల్లి. గ్రామాలలో రేషన్ డీలర్లు మునుకుంట్ల వెంకులు, వల్లమాల రత్నయ్య, కడవేరి నరసింహ, ప్రతి రేషన్ షాపును తోరణాలతో అలంకరించి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని రేషన్ షాపులలో తెల్లకార్డు దారులకు ఇక నుంచి ప్రతి నెలా సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఉక్కుర్తి స్వామి,,కొంతం శ్రీనివాస్ గూడూరు వెంకట్ రెడ్డి కొంతం లావణ్య ములుపోజు మాలతి సలిగంజి బిక్షపతి స్వామి మల్లారెడ్డి రమేష్ గోపాల్ స్వామి పృధ్వి పద్మా రెడ్డి నవనీత నానమాల ఉప్పలయ్య ఎడవల్లి యాదయ్య అంజయ్య వెంకటేశం తదితరులు పాల్గొన్నారు

## యాదగిరిగుట్ట భక్తులకు అల్పాహారం అందించడం అభినందనీయం

### ఆర్యవైశ్యుల నుండి ప్రశంసలు అందుకుంటున్న శ్రీ ఆర్యవైశ్య నిత్యాన్న సత్ర సంఘం

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 04 యాదగిరిగుట్ట లోని 40 సంవత్సరాల చరిత్ర గల శ్రీ కన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్య నిత్యాన్న సత్ర సంఘం భక్తులకు ఉచితంగా అల్పాహారం అందించడం అభినందనీయమని రెండు రాష్ట్రాల ఆర్యవైశ్య భక్తులు ప్రశంసిస్తున్నారు. తెలుగు సంవత్సరాది ఉగాది రోజున ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య చేతుల మీదుగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించగా, పాలకవర్గ సభ్యులు ఆర్యవైశ్య నాయకులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మొదటగా శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఉగాది పచ్చడి పంపిణీ తర్వాత.అల్పాహార కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆర్యవైశ్యుల సేవలు వెలకట్టలేనివని యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దర్శనానికి విచ్చేస్తున్న ఆర్యవైశ్య భక్తులకు అల్పాహారం అందజేయడం సంతోషకరమన్నారు. యాదగిరిగుట్ట శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్య నిత్యాన సత్ర సంఘం 40 సంవత్సరాలుగా చేస్తున్న సేవలు ఆదర్శంగా ఉన్నాయని బీర్ల ఐలయ్య కొనియాడారు. ఈ సందర్భంగా సత్రం ప్రధాన కార్యదర్శి బెజగం వెంకట నరసయ్య ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యను సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బెజగం వెంకట నరసయ్య,కార్యదర్శి ఉప్పల రమేష్, సంయుక్త కార్యదర్శి ఇమ్మడి శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు బెజగం శివకుమార్, భూపతి రాజు, కాచారం ఆలయ అర్చక స్వాములు డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి,లంకలపల్లి శ్రీనివాసులు,రాజయ్య తదితరులున్నారు.



## సుప్రీంకోర్టు తీర్పు కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంపపెట్టు : పల్లె సంతోష్ గౌడ్



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 04:హెచ్ సి యూ భూముల్లో చెట్ల నరికివేత పై సుప్రీంకోర్టు స్టే ఇవ్వడం ఆహ్వానించదగ్గ పరిణామమని, దుందుడుకు చర్యలకు పాల్పడుతున్న రేవంత్ సర్కార్ కు చెంప పెట్టు లాంటిదని రాజాపేట టిఆర్ఎస్ మండల పార్టీ యువజన అధ్యక్షులు పల్లె సంతోష్ గౌడ్ విమర్శించారు. శుక్రవారం రాజపేటలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వం వైఫల్యం చెందినప్పుడు న్యాయస్థానం మార్గదర్శకంగా ఉండడం శుభపరిణామని,రాష్ట్ర ప్రభుత్వం రాజ్యాంగానికి చట్టానికి అతీతంగా పనిచేస్తుందని ఇప్పటికైనా తమ మొండి వైఖరిని వీడి అక్కడి జీవవైవిద్యాన్ని కాపాడాలన్నారు. హెచ్ సి యు భూములను కాపాడుకోవడానికి ఎంతగానో పోరాటం చేసిన విద్యార్థులకు అధ్యాపకులకు పర్యావరణ పరిరక్షణ సంఘాలకు మద్దతు తెలిపిన రాజకీయ పక్షాలకు,తెలం గాణ సమాజానికి ఈ సందర్భంగా పల్లె సంతోష్ అభినందనలు తెలిపారు.

## లింగరాజుపల్లి గ్రామంలో శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవానికి తరలి రండి

### తెలంగాణ ఉద్యమకారుల ఫోరం సభ్యులు గంధ మల్ల బాలయ్య మల్లమ్మ గౌడ్.

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం ఏప్రిల్ 4. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని లింగరాజు పల్లి గ్రామంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు గంధ మల్ల బాలయ్య గౌడ్ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి నల్లగొండ జిల్లా మహిళ విభాగం అధ్యక్షురాలు,గంధమల్ల మల్లమ్మ మీడియాతో మాట్లాడుతూ, ఈనెల 6వ తారీఖున లింగరాజు పెల్లి గ్రామంలో శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా జరుగునని, కావున భక్తులంతా విచ్చేసి కళ్యాణ మహోత్సవము తిలకించి, స్వామివారి మహా ప్రసాదం స్వీకరించి స్వామివారి ఆశీస్సులు పొందగలరని మీడియాతో గ్రామ ప్రజలను కోరుతూ మాట్లాడినారు.




## బలగం సినిమా దర్శకులు వేణు ఎల్దండి హాల్ చల్



పాలకుర్తి ఏప్రిల్ 04 (తెలంగాణ పత్రిక):తెలుగు చిత్రపరిశ్రమను ఉర్రూతలూగించిన బలగం సినిమా దర్శకులు జబర్దస్త్ ఫేం వేణు ఎల్దండి ప్రస్తుతం నిర్మించబోయే నితిన్ హీరోగా, సాయిపల్లవి హీరోయిన్ గా నిర్మించబోయే ఎల్లమ్మ సినిమా లొకేషన్స్ కోసం పాలకుర్తి పరిసర గ్రామాలను పరిశీలించారు, పద్మశ్రీ గడ్డం సమ్మయ్య ఆయన నివాసంలో సన్మానించి, ఆయనతో పాటు సింధు యక్షగాన కళాకారులతో నాటకాలు వేయించి, సెలక్షన్స్ నిర్వహించారు, సినిమాల పట్ల ఆకర్షణ ఉన్న, అనుభవం ఉన్న యువతి,యువకులకు అవకాశం ఇస్తున్నట్లు పేర్కొన్నారు, కాసేపు పాలకుర్తి చౌరస్తాలో ప్రజలతో ముచ్చటించారు, ఆయనతో పాటు రచయిత తిరుపతి ( వకీల్ సాబ్ ) సినిమా బృందం మరియు ప్రొడక్షన్ మేనేజర్ డాక్టర్ మేడారపు సుధాకర్ లు పాల్గొన్నారు



## అరూరు గ్రామంలో ఉచిత సన్న బియ్యం పంపిణీ ప్రారంభించిన గ్రామ పెద్దలు



తెలంగాణ పత్రిక వలిగొండ మండలం ఏప్రిల్ 4. తెలంగాణ రాష్ట్ర ప్రభు త్వం ఇచ్చే సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం)ఆరూరు గ్రామం వలిగొండ మండలం యాదాద్రి భువనగిరి జిల్లా,శుక్రవారం రోజున సన్న బియ్యంకార్యక్రమం ప్రారంభించి పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జినుకలదానయ్య అరూరు పాల సొసైటీ చైర్మన్ రెబ్బస్ సత్యనారాయణ సింగిల్ విండో డైరెక్టర్ఆవుల స్వామి మండల ఓబీసీ సెల్ అధ్యక్షులు చిలకమర్రి కనకాచారి సిపిఐ వలిగొండ మండల కార్యదర్శి పోలేపాక యాదయ్య మాజీ సర్పంచ్ చెమ్మయ్య గౌడ సంఘం అధ్యక్షులు కళ్లెం బాల శంకర్ తుమ్మల సంతోష్ కుమార్ మత్స్యగిరి గుట్ట డైరెక్టర్ బండి రవికుమార్ సింగల్ విండోఆవుల స్వామి గడ్డల నరసింహ ఆవుల అంజయ్య జినుకలఉదేశ్గడ్డల ఎలిమినేటి పెంటయ్య పూదూరుమల్లేశం రేషన్ షాప్ డీలరు పురుమ అంజయ్య మరియు మహిళలు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమీషన్ చైర్మెన్ ను మర్యాదపూర్వకంగా కలిసిన కలెక్టర్



వేములవాడ, ఏప్రిల్ 03 (తెలంగాణ పత్రిక) :రాజన్న సిరిసిల్ల జిల్లా పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమీషన్ చైర్మెన్ బక్కి వెంకటయ్య, సభ్యులు కుస్రం నీలా దేవి, కొంకటి లక్ష్మీనారాయణ, రేణికుంట ప్రవీణ్ లు జిల్లా పర్యటనకు రాగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. కమిషన్ చైర్మన్, సభ్యులు వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ గెస్ట్ హౌస్ కు చేరుకోగా, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అదనపు కలెక్టర్ ఎన్. ఖీమ్యా నాయక్ వారికి పుష్పగుచ్ఛం అందజేశారు. శుక్రవారం ఉదయం శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని దర్శించుకున్న అనంతరం రాజన్న సిరిసిల్ల సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో జిల్లా అధికారులతో ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్, సభ్యులు సమీక్ష నిర్వహించనున్నారు. ఇక్కడ అదనపు కలెక్టర్ ఎన్. ఖీమ్యా నాయక్, వేములవాడ ఆర్డీఓ రాజేశ్వర్, ఆలయ ఈఓ వినోద్ రెడ్డి, ఎస్సీ అభివృద్ధి అధికారి రాజమనోహర్ రావు, తహశీల్దార్ విజయ ప్రకాష్ రావు, ప్రోటోకాల్ ఏఈఓ జి అశోక్ కుమార్ తదితరులు ఉన్నారు.

# హెచ్‌సియు భూములను అమ్మితే సహించేది లేదు....

**- ప్రజల పట్ల నిర్లక్ష్యం, నిరసనలు, నిర్బంధాలు.... మూసీ ప్రక్షాళన, హైడ్రా,లగచర్ల పేర్లతో కాలయాపన.....బీ ఆర్ఎస్ ను టార్గెట్ చేయడమే తప్ప,పాలనపై సోయి లేదు.... మాజీ ప్రభుత్వ విప్,ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి**



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి తెలంగాణ పత్రిక ఏప్రిల్ 04 గచ్చిబౌలిలోని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను అమ్మితే సహించేది లేదు అని మాజీ ప్రభుత్వ విప్,ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి హెచ్చరించారు. ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక రహదారి బంగ్లాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శుక్రవారం ఆమె మాట్లాడారు.తెలంగాణ రాష్ట్రంలో 16 నెలల కాంగ్రెస్ పాలనలో ఏ రంగం తీసుకున్న రైతులు,ఉద్యోగులు,విద్యార్థులు కుదేలవుతుండటం బాధాకరమన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మూర?త్వపు ఆలోచనలతో రాష్ట్ర ప్రజలు అసహనంతో ఉన్నారని ఆమె మండిపడ్డారు.ప్రజల పట్ల నిర్లక్ష్యం చూపిస్తే ,నిరసనలు తెలిపితే, ప్రజలను నిర్బంధించడం,కేసులు పెట్టడం,భయభ్రాంతులకు గురి చేయడం రేవంత్ రెడ్డి సర్కారుకు అలవాటుగా మారిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం,నిరసనలు నిర్బంధాలతో కొనసాగించడం విడ్డూరంగా ఉందన్నారు.గత పది సంవత్సరాల పాలనలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనిస్తే,కాంగ్రెస్ ప్రభుత్వం తిరోగమన రీతిగా వ్యవహరించి రాష్ట్ర పరిపాలనను భ్రష్టుపట్టించిందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములలో రాత్రికి రాత్రే బుల్డోజర్లను దింపి,పచ్చని చెట్లను కూల్చడమే కాకుండా, అందులో ఉన్న వన్యప్రాణులను కూడా అడవి నుండి తరిమివేయడం అప్రాజస్వామిక మని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రం పచ్చగా ఉండాలని సంకల్పంతో మాజీ సీఎం కేసీఆర్ హరితహారం పథకాన్ని ప్రవేశపెట్టి వేలకోట్ల రూపాయలు వెచ్చించి,తెలంగాణ రాష్ట్రాన్ని పచ్చగా చేస్తే,ఆనాడు ప్రపంచ స్థాయి, పార్లమెంట్ సభ ముఖముగా తెలంగాణ రాష్ట్రాన్ని అభినందించారని ఆమె గుర్తు చేశారు.రేవంత్ రెడ్డి ఏది ముట్టుకున్న బూడిద, నష్టం కల్పించడం తప్ప తెలంగాణ ప్రజలకు చేసింది ఏం లేదని పేర్కొన్నారు. కొంతకాలం మూసి ప్రక్షాళన,హైడ్రా, లగచర్ల పేర్లతో కాలయాపన చేస్తూ ప్రజలకు పాలన అందించడంలో పూర్తిగా విఫలమైందని వైఖరి స్పష్టం చేశారు. హెచ్ సి యు భూముల్లో పని ఆపాలని సుప్రీంకోర్టు స్టే విధిస్తే,విద్యార్థులు సంబరాలు చేసుకుంటుంటే అందులో గుంట నక్కలు ఉన్నాయి అని రేవంత్ రెడ్డి చెప్పడం ఆయన పరిపాలనకు పరాకాష్టగా నిలుస్తుందని అన్నారు.దేశంలో అద్వాన పాలన కొనసాగుతున్న రాష్ట్రం ఏదైనా ఉన్నదంటే తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ పాలన అని చెప్పారు. హెచ్ సి యు భూముల జోలికి వచ్చిన,భూములను అమ్మిన ఊరుకునే ప్రసక్తే లేదని బిఆర్ఎస్ పార్టీ పక్షాన ఆమె స్పష్టం చేశారు. వివిధ సంఘాల ఆలోచనలను,మేధావుల ఆలోచనలను పరిగణలోకి తీసుకోకుండా మూర?త్వంగా పాలనను కొనసాగించడం రేవంత్ రెడ్డికే దక్కిందని అన్నారు.బీఆర్ఎస్ ను టార్గెట్ చేయడమే తప్ప , రాష్ట్ర ప్రజలకు స్వచ్ఛమైన పాలన అందిస్తామని సోయిలేని ముఖ్యమంత్రి రాష్ట్రంలో ఉండటం,ఈ రాష్ట్ర ప్రజల దురదృష్టకరమని పేర్కొన్నారు. కెసిఆర్, కేటీఆర్ లా పైన అసత్యపరచారాలు చేస్తూ ఫోన్ ట్యాపింగ్ కానీ,ఈ రేస్ కార్లు,కాళేశ్వరం తదితర వాటిపైన ఈడీ విచారణ వరకు తీసుకెళ్లగలిగిన,సత్య నిరూపణ చేయలేక,అసత్య ప్రచారంగానే మిగిలిపోయిందని ఆమె గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మాజీ మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య,పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేశంగౌడ్,మాజీ పట్టణ అధ్యక్షుడు మోరిగాడి వెంకటేష్ గౌడ్,బీ ఆర్ఎస్ నాయకులు కొలుపుల హరినాథ్,ఆడెపు బాలస్వామి, బేతి రాములు,బింగి రవి, మాజీ సర్పంచ్ ఏసి రెడ్డి మహేందర్ రెడ్డి, పాషికంటి శ్రీనివాస్, రచ్చ రామ్ నరసయ్య,చిమ్మి శివమల్లు,బాసాని ప్రశాంత్, ఎండి ఫయాజ్ నారాయణసిద్ధులు చింతకింది సిద్ధులు బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బంచరాయితండ రోడ్డుపై తండావాసుల ఆగ్రహ జ్వాలలు...

**- 80 లక్షల నిధులు ఎక్కడ? తక్షణమే బీటీ రోడ్డు పనులను ప్రారంభించాలి- కాంట్రాక్టర్ కు మద్దతు తెలుపుతున్న అధికారులు నాయకులు..- ఎన్నిసార్లు మొరపెట్టుకున్న బంచరాయితండ బీటీ రోడ్డు సమస్యను పరిష్కరించరా? భానోత్ దేవేందర్ ఆవేదన.- సమస్యను పరిష్కరించకుంటే ఉద్యమానికి సిద్ధం అవుతామని హెచ్చరిక.- బంచరాయితండ గ్రామస్తుల మీద సవితి తల్లి ప్రేమ ఎమ్మెల్యే రామచంద్రనాయక్.- తండ గ్రామవాసులు బానోత్ దేవేందర్, మాలోత్ సుధాకర్ ఆవేదన. - 80 లక్షల బీటీ రోడ్డు పనులు గుత్తేదారి నిర్లక్ష్యంతో అర్థాంతరంగా నిలిచిపోయాయి..**







డోర్నకల్ ఏప్రిల్ 03(తెలంగాణ పత్రిక) కురవి మండలంలోని కొత్తూరు జి శివారు బంచరాయితండ గ్రామస్తులు తీవ్ర ఆగ్రహంతో ఉగ్రముద్ర ధరించారు. 2023–24 సంవత్సరానికి ఎస్ డి ఎఫ్ నిధుల ద్వారా మంజూరైన 80 లక్షల బీటీ రోడ్డు నిర్మాణం పూర్తికాకపోవడం, అధికారుల స్పందన లేకపోవడం ప్రజలను ఆగ్రహానికి గురిచేస్తోంది. గుత్తేదారు గార్లపాటి వెంకటరెడ్డి నిర్లక్ష్య ధోరణితో రోడ్డు పనులు ప్రారంభమైనప్పటికీ తాత్కాలికంగా చేపట్టి ఆపై పూర్తి స్థాయిలో నిలిపివేయడం తండా ప్రజలకు తీవ్ర నిరాశ కలిగించింది.

– "పేపర్లలో వార్తలు రాసినా స్పందించని అధికారులు – నిద్ర లేవని ప్రజాప్రతినిధులు!"

గ్రామస్థులు ఎన్నిసార్లు అధికారులను, ప్రజా ప్రతినిధులను కోరినా ఇప్పటికీ పనులు పూర్తవ్వలేదు. బొడ్రాయి నుండి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు వరకు రోడ్డు నిర్మాణం జరగాల్సి ఉండగా, ప్రాథమిక స్థాయిలో కొంత భూసంస్కరణ చేసి అక్కడే వదిలేశారు. ఈ రోడ్డును వర్షాకాలంలో రైతులు, గ్రామస్థులు ఉపయోగించలేని స్థితికి తీసుకువచ్చారు. మొన్నే పేపర్లలో సమస్య ప్రచురితమైనా కూడా అధికారులు నిద్రలేచే పరిస్థితి లేదు. ఎమ్మెల్యే, ఎంపీ, స్థానిక అధికారులు పట్టించుకోకపోవడంతో తండా ప్రజలు వీరంగం సృష్టించేందుకు సిద్ధమవుతున్నారు. "రోడ్డు పనులు తక్షణమే ప్రారంభించాలి లేకపోతే ఎమ్మెల్యే కార్యాలయాన్ని ముట్టడిస్తాం!"

తండా ప్రజల అసహనం రోజురోజుకు పెరుగుతోంది. స్థానిక నాయకులు భానోత్ దేవేందర్, మాలోత్ సుధాకర్, లూనావత్ వీరన్న లు తీవ్రంగా స్పందిస్తూ, "అధికారులు గడప దాటి రాని నాయకులు వీళ్లు ప్రజాసేవకులా? ఎన్నికల సమయంలో ఓట్లు వేయించుకునేందుకు తండాకు పరుగులు తీసే నాయకులు, ఇప్పుడు మా బాధలు పట్టించుకోరా?" అంటూ మండిపడ్డారు. గ్రామస్తుల సహనం కరిగిపోయిందని, వెంటనే రోడ్డు పనులు తిరిగి ప్రారంభించకపోతే, ఎమ్మెల్యే ఇంటిని ముట్టడిస్తామని, సంబంధిత అధికారుల కార్యాలయాలను ముట్టడిస్తామని తెలిపారు.

"వర్షం పడితే బురద... రైతుల బాధలు అధికం"

ఈ రోడ్డుపై వర్షం పడితే కాల్లు మోకాళ్ల వరకూ బురదలో కూరుకుపోతున్నాం. రైతన్నలు పొలాలకు వెళ్లేందుకు యూరియా, ఇతర ఎరువులు తీసుకెళ్లడం కష్టమైంది. మట్టి సరిగా వేయకుండా, స్థిరమైన భూమి తయారు చేయకుండా గుత్తేదారు తమ కమీషన్ల కోసం తాత్కాలికంగా పనులు చేసి చేతులు దులుపుకున్నారని ఆరోపిస్తున్నారు.

"ఎన్నికల ముందు వచ్చిన ఎమ్మెల్యే రామచంద్రనాయక్ మా సమస్యలను పరిష్కరించడానికి కనపడరా?" ఎన్నికల సమయంలో ఎమ్మెల్యే రామచంద్రనాయక్ గ్రామంలో వచ్చి రైతన్నల సమస్యలు వింటానని, అన్నీ పరిష్కరిస్తానని హామీలు గుప్పించారని, ఇప్పుడు మాత్రం తండా గ్రామాన్ని పూర్తిగా మర్చిపోయారని గ్రామస్థులు తీవ్రంగా మండిపడుతున్నారు. "ఓట్ల కోసం పరుగు తీసిన నాయకులు, ఇప్పుడు మా రోడ్డు పని చూసే సమయం కూడా లేదా?" అని నిలదీశారు.

"ప్రభుత్వ నిధుల దుర్వినియోగం – విచారణ జరిపించాలి"

80 లక్షల నిధులు కేటాయించాక కూడా పనులు పూర్తి కాకపోవడం అనేక అనుమానాలకు తావిస్తోంది. నిధులు ఎటూ పోయాయో, ఎవరి ఖాతాల్లోకి వెళ్లాయో తేల్చాలని, గుత్తేదారిపై విచారణ జరిపించి కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. "పనులు చేయకుండా బిల్లులు ఎత్తేసిన దళారీ వ్యవస్థను బహిర్గతం చేయాలని" ప్రజలు కోరుతున్నారు.

"ప్రజల సహనం ఇక కరిగిపోయింది – తక్షణమే స్పందించకపోతే తీవ్ర పరిణామాలు"

అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించకపోతే తండా ప్రజలు పెద్ద ఎత్తున ఉద్యమానికి సిద్ధమవుతున్నారు. ఎమ్మెల్యే కార్యాలయం, సంబంధిత అధికారుల ఇండ్లను ముట్టడించి నిరసన వ్యక్తం చేస్తామని హెచ్చరించారు. "ఇక మేము మాటలు వినే పరిస్థితిలో లేం. చర్యలు తీసుకోకపోతే ఉద్యమాన్ని పెనుగులాటగా మార్చుతాం" అంటూ గ్రామస్తులు ఉద్యమానికి సిద్ధమయ్యారు.

## రంగాపురం గ్రామంలో రేషన్ షాపులో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు..

జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ ,4 (తెలంగాణ పత్రిక) జయ శంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళ పల్లి మండలం రంగాపురం గ్రామం లో సన్న బియ్యం గురువారం రోజున కాంగ్రెస్ నాయకులు పంపిణీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ సన్నబియ్యం ను లబ్ధి దారులు అందరూ వినియోగించి కావాలని సన్నబియ్యం పేదల ఆహార భద్రతకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద పిట వేసిందని గతంలో రేషన్ బియ్యం మాఫియా తో కొందరు అధికారులు కుమ్మక్కై పక్క రాష్ట్ర లకు తరలించారు. బియ్యం మాఫియాను అరికట్టడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రధాన లక్ష్యమని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో సునీత. కాంగ్రెస్ పీసీసీ అధికార ప్రతినిధి గాజర్ల అశోక్. కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు.పోలినేని లింగారావు. కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఆకుతోట కుమార్ స్వామి. జిల్లనాయకులు తక్కళ్ళపల్లీ రాజు. కత్తి సంతోష్.మాజీ వైస్ ఎం పిపి పొలినేని రాజేశ్వరరావు. మొగుళ్ళపల్లి కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు క్యాథరాజు రమేష్. కాంగ్రెస్ నాయకులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ దయాకర్ బర్త్ డే.. అద్దంకి యువసేన పండ్లు పంపిణి.



(తెలంగాణ పత్రిక) నెల్లికుదురు ఏప్రిల్ 4: సామాజిక ఉద్యమ నేత, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ జన్మదినం పురస్కరించుకుని జాతీయ మాల మహానాడు అద్దంకి యువసేన మండల అధ్యక్షులు బాణాల సంజీవ ఆధ్వర్యంలో శుక్రవారం నెల్లికుదురు పీహెచ్సీలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంజీవ మాట్లాడుతూ..ప్రజా సమస్యలపై అలుపెరగని పోరాటం చేసే అద్దంకి దయాకర్ మరెన్నో పదవులు సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలోమండల ఉపాధ్యక్షులు రాంబాబు,బూరుగుల రజని కుమార్, బేత మల్ల వెంకటయ్య,బింగి వెంకన్న,గుంటూరు సతీష్,బాణాల వీరన్న,గార అనిల్,గార వెంకన్న,బింగి యాదగిరి,బేత మల్ల గణేష్ పాల్గొన్నారు.

## ఏప్రిల్ 8న ఇందిరాపార్క్ వద్ద జరిగే ధర్నానువిజయప్రదం చేయండి

**- సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పిలుపు**



నల్లబెల్లి ఏప్రిల్ 04 (తెలంగాణ పత్రిక): కేంద్రంలో మూడోసారి బిజెపి ఆర్ఎస్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దేశ ప్రజలప్రయోజనాలను కార్పొరేట్ శక్తులకు తాకట్టు పెడుతున్నాయని అందులో భాగంగానే ఆపరేషన్ కగారు పేరుతోటి చత్తీస్గఢ్ లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి నరి మేధాని సృష్టిస్తున్నాయని అందులో భాగంగానే ఆదివాసి ప్రజలపై అణచివేత దోపిడీ, బూటకపు ఎన్కౌంటున్న పేరు తోటి వందలాది ఆదివాసి ప్రజలను చంపేస్తూ బార్డర్లో ఉండాల్సిన ఒకటి సైన్యాన్ని చత్తీస్గఢ్ ప్రాంతంలో దించి అక్కడి ఆదివాసి ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ విచ్చలవిడిగా ఎన్కౌంటర్లకు పాల్పడుతున్నారని దీనిని నిరసిస్తూ తక్షణమే ఆపరేషన్ కాగలరు నిలిపివేయాలని ఆదివాసి ప్రజల హరణాన్ని నిలిపివేయాలని కోరుతూ ఏప్రిల్ 8న సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో హైదరాబాదులోని ఇందిరాపార్క్ వద్ద ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రజలని ప్రజాస్వామ్యత వాదాన్ని కోరడం జరుగుతాం ఇటువంటి హత్యాకాండలు ఐక్య ఉద్యమాల ద్వారానే అడ్డుకోగలుగుతామని హిందుత్వ ఫాస్సిశక్తుల ప్రయోజనాలకు వ్యతిరేకంగా ప్రజాస్వాముఖ శక్తులు విప్లవ పార్టీలు ఐక్యంగా పోరాడాల్సిన సమయం ఆసన్నమైందని సిపిఐ మన న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఎలకంటి రాజేందర్ గంగుల దయాకర్లు పిలుపునిచ్చారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆపరేషన్ కగారి పేరిట భారతదేశంలోని మధ్య భారతంలో ఆదివాసి జాతి అనడానికి బీజేపీకి చెందిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెడితే గాని విధంగా హత్యకాండ కు పాల్పడుతున్నాయని వారు ఆరోపించారు ప్రత్యేకించి ఆదివాసి జాతి ని స్వదేశీ విదేశీ కార్పొరేట్ కంపెనీల ప్రయోజనాల కోసం హతమార్చా హత్యలకు పూనుకుంటున్నాడని అన్నారు కేంద్ర హోం శాఖ మంత్రిగా ఉన్నటువంటి నరహంతక అమిత్ షా 2026 మార్చి నెలాఖరికి దేశంలో నక్సలైట్ల నిర్మూలనే ఏకైక ఏజెండాగా నక్సలిదాన్ని మావోయి దాన్ని లేకుండా చేస్తామంటూ హిందుత్వ ఆశిస్తూ తరహాలో ప్రకటనలు ఇస్తున్నారు కేవలం శాంతిభద్రతల సమస్యగా పరిగణించరాదని అది ఒక రాజకీయ ఆర్థిక సామాజిక సమస్యగా చూడాలని కోరారు ఇందుకు సంబంధించిన వాల్పోస్టర్లను నల్లబెల్లి మండలంలోని మురళి నగర్ కొండాపూర్ తదితర గ్రామాలలో ఆవిష్కరణ చేసి ఈ సందర్భంగా మాట్లాడటం జరిగింది ఈ కార్యక్రమంలో పార్టీ ప్రజాసంఘాల నాయకులు భీమ గాని మల్లయ్య శ్రీధర్ నరేష్ మల్లయ్య విజయ్ తదితరులు పాల్గొన్నారు

## పేదలకు వరం సన్నబియ్యం.. కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు డ్యగ రమేష్.



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి,ఏప్రిల్,4(తెలంగాణ పత్రిక):జయ శంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళ పల్లి మండలం మొట్లపల్లి గ్రామంలో ఎం ఎల్ ఏ గండ్ర సత్య నారాయణరావు. ఆదేశాల మేరకు గురువారం రోజున సన్న బియ్యం కార్యక్రమాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు డ్య గ రమేష్.మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు .వారు మాట్లాడుతు.రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నీ హమాలు చేస్తూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి పాటు పడుతున్నారని.సన్న బియ్యం పంపిణీ చేయడం ఘనత దేశంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కే దక్కుతుందని సన్న బియ్యం లబ్దిదారులు అందరూ వినియోగించు కావాలని పేదల ఆహార భద్రతకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద పిట వేసిందని అర్హు లైన ప్రతి ఒక్కరూ నాణ్యమైన సన్నబియ్యం ప్రభుత్వం అందిస్తుందని ఇలాంటి సంక్షేమ పథకం ద్వారా పేదలకు కడుపు నిండా భోజనం దొరుకు తుందని.గతం లో రేషన్ బియ్యం మాఫియాతో కొందరు అధికారులు కుమ్మకై వ్యవహరించడం వల్ల పక్క రాష్ట్ర లకు తరలించి సొమ్ము చేసుకున్నారని బియ్యం మాఫియాను నిర్మూ లించడం కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలు కురి దేవేందర్ రెడ్డి.తోకల నాగరాజు.తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ గురుకుల సెట్ లో లిటిల్ ఫ్లవర్ స్కూల్ ప్రభంజనం



నర్సంపేట ఏప్రిల్ 04 (తెలంగాణ పత్రిక) దుగ్గొండి మండలం రేకంపల్లి లిటిల్ ఫ్లవర్ స్కూల్లో 18 మంది సీట్లు సాధించారు వీరిలో జిల్లా ఎస్సీ విభాగంలో సెకండ్ ర్యాంకు సాధించిన దామెర హవీలా బాలుర బీసీ విభాగంలో జిల్లా నాలుగవ ర్యాంకు సాధించిన మహేశ్వర్ మిగతా విద్యార్థులు బీసీ జనరల్ విభాగంలో సీట్లు సాధించారు వీరిని పాఠశాల కరస్పాండెంట్ గట్టుకుప్పుల విజేందర్ అనిత పాఠశా లా ఉపాధ్యాయ బృందం అభినందించారు కష్టపడి చదివితే అనుకున్నది సాధించవచ్చు అని అన్నారు 16 సంవత్సరాల నుండి ఎంతోమంది నిరుపేద విద్యార్థులు లిటిల్ ఫ్లవర్ స్కూల్లో లబ్ధి పొందుతున్నారు


## చౌకగా ప్రభుత్వ సన్నబియ్యం పేదలకు పంపిణి

జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ ,4 (తెలంగాణ పత్రిక): జయ శంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళ పల్లి మండలంలోని ముల్కల పల్లి గ్రామంలోని చౌక ధరల దుకాణంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ఆదేశాలతో. కాంగ్రెస్ పార్టీ మొగుళ్ళ పల్లి మండల కమిటీ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఓనపాకల ప్రసాద్. రేషన్ షాపులో అర్హులకు సన్న బియ్యం పంపిణీ చేశారు. చౌక ధరల దుకాణం నుండి చౌకగా పేదల ఇండ్లకు చేరిన సంపన్నుల సన్నబియ్య మని ఓనపాకాల ప్రసాద్ ఆనందం వ్యక్తం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రైతుల ద్వారా సన్న వడ్లను కొనుగోలు చేసి క్వింటాకు 500 బోనస్ ఇవ్వడంతో పాటు రేషన్ కార్డు దారులు అందరికీ సన్న బియ్యం పంపిణీ చేస్తామని అన్నారు ముఖ్యమంత్రి అన్న మాట ప్రకారం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో రైతుల వద్ద సన్న ధాన్యాన్ని 500 బోనస్ చెల్లించి కొనుగోలు చేసిన ధాన్యాన్ని మర ఆడించి రాష్ట్రంలోని చౌక దరల దుకాణం ద్వారా అర్హులైన వారికి 6 కిలోల చొప్పున1.81.686 మెట్రిక్ టన్నుల బియ్యం ప్రతినెల ప్రభుత్వం ద్వారా సరఫరా జరగనుందని రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో వ్యయ ప్రయాసాలకు ఓర్చి సన్న బియ్యం పంపిణీ చేస్తుందని రేషన్ డీలర్లు పౌరసరఫరాల రెవెన్యూ శాఖ అధికారులు సమన్వయంతో. సన్న బియ్యం సంక్షేమ పథకాన్ని విజయవంతం చేయాలని అధికారులను వేడుకున్నారు. సన్న బియ్యం పంపిణిలో డీలర్లతో పాటు ప్రజలు పాల్గొన్నారు.



## సకల గుణాభిరాముడు..రఘువీరుడు

# గ్రామ గ్రామాన సీతారాముల కళ్యాణం..



(తెలంగాణ పత్రిక) ఏప్రిల్ ఇనుగుర్తి /నెల్లికుదురు 'రామా'అనే రమ్యమైన రెండక్షరాలు సర్వకాల సర్వావస్థలలో ప్రతిధ్వనిస్తున్నదనడంలో సందేహమే లేదు.మానవుడు ఈ భవసాగరాన్ని తరించడానికి శుభదాయకమైన పలుకని జిహ్వా –జిహ్వే కాదు.తరతరాలుగా యుగయుగాలుగా భక్తుల గుండెల్లో కొలువై,సుందర సుమధుర చైతన్య రూపమై, కోట్లాదిమంది భక్తుల పూజలందుకుంటున్నాడు శ్రీరామచంద్రుడు.

గ్రామ గ్రామాన సీతారాముల కళ్యాణం:

శ్రీరామనవమి పండుగ భారతీయులందరూ పరమ పవిత్రమైనదిగా భావిస్తారు.శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని అతి వైభవంగా ప్రతి పట్టణంలో, గ్రామ గ్రామాన, పల్లె పల్లెనా రమణీయంగా జరుపుకుంటారు. ఇక భద్రాచలంలో లక్షలాదిమంది రాముని కళ్యాణం కనులారా తిలకించి పరవశించి పోతారు.శ్రీరాముని సేవలో తరించి ముక్తిని పొందుతారు. సీతారామ కళ్యాణం లోక జీవన హేతుకం,సకల దోష నివారణం. సర్వ సంపదలకు నిలయం సకల జనలోక సంరక్షణమే శ్రీరామనవమి పండుగ పరమార్థం.

రామచరిత్ర సూర్యచంద్రులు ఉన్నంత వరకు:

యుగాలు మారినా, తరాలు మారినా సూర్య చంద్రులు ఈ భూమి మీద ఉన్నంతకాలం శ్రీ సీతారామ కథ ఈ ప్రపంచంలో నిలిచి ఉంటుందని సంస్కృత ఆదికవి వాల్మీకి మహర్షి శ్రీరామకతను చెబుతూ తానే స్వయంగా "యావత్ సూర్యశ్చ చంద్రశ్చ యావత్తిష్ఠతి మీదినీ" అన్నారు. శ్రీరామ నామము సకల పాపాలను పోగొడుతుందని సకల శాస్త్రాలు చెబుతున్నాయి.

నవమి నాడే జననం,నవమి నాడే కళ్యాణం:

చైత్ర శుద్ధ నవమి నాడు పునర్వసు నక్షత్రంలో కర్కాటక లగ్నంలో మధ్యాహ్నం 12 గంటలకు అభిజిత్ ముహూర్తంలో శ్రీరాముడు దశరధుని కుమారునిగా జన్మించినట్లు మనకు వాల్మీకి రామాయణం ద్వారా తెలుస్తోంది.

భక్త రామదాసు చెరసాలలో ఉండిపోయిన కారణంగా పూర్వం సీతారాముల కళ్యాణము మార్గశిర శుద్ధ పంచమినాడు జరిగినట్లుగా,అయితే తాను చెరసాల నుండి తిరిగి వచ్చాక చైత్ర శుద్ధ నవమి నాడు శ్రీరామచంద్రుని పుట్టినరోజు వేడుకలు,కళ్యాణ వేడుకలు ఒకేసారి జరిపించారు.అదే ఈ నాటికి ఆనవాయితీగా వస్తోంది.

పల్లె పల్లెనా రాముని కోవెలలు:

శ్రీ సీతారామ కళ్యాణము,రాముడు రావణుని సంహరించి అయోధ్యకు తిరిగి వచ్చింది శ్రీరామనవమి నాడే. ఆ మరునాడు దశమి శ్రీరామ పట్టాభిషేకం రామునికి జరిగింది. సకల లోకాల దేవతలకు శ్రీరామచంద్రుని దివ్య దర్శనం మహనీయంగా నేత్రపర్వంగా పట్టాభిషేక సమయాన తిలకించి పులకితులవుతారట. ఆంజనేయుని వేద భక్తికి మెచ్చి,హనుమ గుండెల్లో కొలువైన శ్రీ రాముని భక్త పోషణ అనన్యమైనదై పల్లె పల్లెన,గ్రామ గ్రామాన రామాలయాలు నెలకొని ఉన్నాయి.

ధర్మాన్ని ప్రబోధించేదే రామావతారం:

శ్రీరాముడు,శ్రీకృష్ణుడు ఇద్దరు పరమాత్మ యొక్క పరిపూర్ణావతారాలు. శ్రీరాముడు సత్యపాలకుడు, ధర్మాచరణతప్పనివాడు,ఏకపత్నివ్రతుడు,పితృ,మాతృ,భాతృ,సదాచారం,నిగ్రహం, సర్వసద్గుణాలు మూర్తిభవించిన దయార్ద్ర హృదయుడు.శ్రీరాముని లోని సత్య సద్గుణాలన్నీ మానవులందరూ నిత్యజీవితంలో అలవర్చుకోవాలన్న సత్య ధర్మాన్ని, ఆదర్శ జీవన సత్యాన్ని, ధర్మాన్ని ప్రబోధించేదే శ్రీరామచంద్రమూర్తి అవతారం.శ్రీరామనవమి రోజున సీతారాముని,లక్ష్మణ,భరత, శత్రుఘ్న,ఆంజనేయ సమేతముగా ఆరాధించి, వడపప్పు, పానకము నైవేద్యముగా సమర్పించాలి. శ్రీరామ పట్టాభిషేక కథను ఈ పుణ్యకాలంలో పారాయణం చేసినట్లయితే సర్వశుభాలు, సుఖాలు కలుగుతాయని, శ్రీరామనవమి పర్వదినం పునర్వసు నక్షత్రంలో కలిసి వస్తే మహా పుణ్య దినం. ఆ రోజు రాత్రి జాగరణ చేసి రాత్రంతా శ్రీరామ నామ జపం చేసి, లేదా వాల్మీకి రామాయణాన్ని పారాయణం చేసినచో శ్రీరామానుగ్రహం కలిగి సర్వ గ్రహదోషాలు తొలగిపోతాయని శాస్త్రోక్తి.త్యాగయ్య,భక్త పోతన, కబీర్ దాసు, అన్నమయ్య వంటి ఎందరో మహానుభావులు, వాగ్గేయకారులు శ్రీరామ సుధను తనివి తీర ఆలపించి గ్రోలి జన్మ సార్థకం చేసుకున్నారు.తమ జన్మ సార్థకత చెందినదిగా భావించారు.



రాముడు ఆచరించిన ధర్మాన్ని పాటిద్దాం:

"రక్షిత జీవలోకస్య ధర్మస్య పరిరక్షి తా.. రక్షితా స్వస్య ధర్మస్య సృజనస్యచ రక్షితా" ధర్మమును తెలిసినవాడు. దానిని అనుష్టించిన వాడు శ్రీరాముడు. ఏ ధర్మాన్ని శ్రీరాముడు నియమంతో పాలించి ధర్మ స్వరూపుడైనాడో, ఆ ధర్మాన్ని మనము పాటిద్దాం! అనుసరించి తరిద్దాం!! అప్పుడేకుట్రలు, కుతంత్రాలు, దోపిడి,బలాత్కారాలు,దుర్మార్గాలు, దౌర్జన్యాలు,దురాక్రమణలు లేని సర్వ శ్రేష్ట రామరాజ్యం సాక్షాత్కరిస్తుంది. సాక్షాత్ విష్ణు స్వరూపుడైన శ్రీ రామచంద్రుడు మూర్తిభవించిన కారుణ్యం, అంతటి శ్రీరామచంద్రుని కరుణ సాగరంలో పునీతులమవుదాం.

**(జర్నలిస్టు పంజాల వాసుదేవ)**

---

# ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవడానికి రాహుల్ గాంధీ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పాదయాత్ర

### - గట్లకానిపర్తిలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పాదయాత్రలో ఎమ్మెల్యే జీఎస్సార్..- అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు..- గట్లకానిపర్తి లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే..

జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి,ఏప్రిల్,4 (తెలంగాణ పత్రిక): రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యమని, ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవడానికి రాహుల్ గాంధీ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదానికి పిలుపు ఇచ్చినట్లు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శుక్రవారం భూపాలపల్లి నియోజకవర్గ పరిధిలోని గట్లకానిపర్తి గ్రామంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పాదయాత్రలో ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు గారు పాల్గొన్నారు. ముందుగా గ్రామంలోని రైస్ మిల్లు నుండి అంబేద్కర్ కూడలి వరకు పాదయాత్రగా చేరుకున్నారు. అనంతరం అక్కడ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి, అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... మన దేశ రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. నేడు పేద, బలహీన వర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవేరటం లేదని, ప్రధానికి పేద ప్రజల కంటే బడా బాబులు ముఖ్యమన్నారు. రాజ్యాంగం కేవలం ఒక పుస్తకం కాదని, అంబేద్కర్, గాంధీ, పూలే లాంటి గొప్ప వాళ్ళ ఆలోచనలతో కూడిన ఒక పవిత్ర గ్రంథమన్నారు. పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగాన్ని బీజేపీ పార్టీ అనగదొక్కాలని చూస్తుందన్నారు. అమిత్ షా అంబెద్కర్ ను పార్లమెంట్ సాక్షిగా అవమానించారన్నారు. గ్రామ, మండల స్థాయిలో ఈ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కోరారు. గాంధీ అంబెద్కర్ ఆశయాలను సిద్ధాంతాలను దేశంలో అమలు చేయాల్సిన సమయం వచ్చిందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజా



ప్రభుత్వంలో అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లను ఇస్తామని ఎమ్మెల్యే జీఎస్సార్ అన్నారు. గట్లకానిపర్తి గ్రామంలో ఎమ్మెల్యే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు కాంగ్రెస్ నేతలు, అధికారులతో కలిసి భూమిపూజ, శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ%ఆ% ప్రజా ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పథకాలలో ఒకటి ఇందిరమ్మ ఇండ్లు అని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇంటి స్థలం ఉన్నవారికి ఇందిరమ్మ ఇండ్ల ద్వారా రూ.5 లక్షలు ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఇండ్లు లేని నిరుపేదలకు, అర్హులైన ప్రతి ఒక్కరూ పథకం ఉపయోగించుకోవాలని అన్నారు. గతంలో కూడా కాంగ్రెస్ హయాంలోనే ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం జరిగిందన్నారు. గత పదేళ్ల నుండి నిరుపేదలకు గత ప్రభుత్వం ఇళ్లను ఇవ్వకుండా మోసం చేసిందని ఎమ్మెల్యే ఆరోపించారు. ఈ కార్యక్రమాలల్లో ఎమ్మెల్యే వెంట వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# జగ్గయ్యపేటలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పాదయాత్ర

### - ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే జీఎస్సార్..- దమ్మన్నపేట లో పెద్దమ్మ తల్లిని దర్శించుకున్న ఎమ్మెల్యే..

జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్, 4( తెలంగాణపత్రిక): రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యమని, ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవడానికి రాహుల్ గాంధీ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదానికి పిలుపు ఇచ్చినట్లు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శుక్రవారం భూపాలపల్లి నియోజకవర్గ పరిధిలోని కొత్తపల్లిగోరి మండలం జగ్గయ్యపేట గ్రామంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పాదయాత్రలో ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు.కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి తో కలిసి పాల్గొన్నారు. ముందుగా గ్రామ ముఖ ద్వారం బస్టాండ్ సెంటర్ వరకు పాదయాత్రగా చేరుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... మన దేశ రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. నేడు పేద, బలహీన వర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవేరటం లేదని, ప్రధానికి పేద ప్రజల కంటే బడా బాబులు ముఖ్యమన్నారు. రాజ్యాంగం కేవలం ఒక పుస్తకం కాదని, అంబేద్కర్, గాంధీ, పూలే లాంటి గొప్ప వాళ్ళ ఆలోచనలతో కూడిన ఒక పవిత్ర గ్రంథమన్నారు. పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగాన్ని బీజేపీ పార్టీ అనగదొక్కాలని చూస్తుందన్నారు. అమిత్ షా అంబెద్కర్ ను పార్లమెంట్ సాక్షిగా అవమానించారన్నారు. గ్రామ, మండల స్థాయిలో ఈ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కోరారు. గాంధీ అంబెద్కర్ ఆశయాలను సిద్ధాంతాలను దేశంలో అమలు చేయాల్సిన సమయం వచ్చిందన్నారు. ప్రజా ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పథకాలలో ఒకటి ఇందిరమ్మ ఇండ్లు అని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇంటి స్థలం ఉన్నవారికి ఇందిరమ్మ ఇండ్ల ద్వారా రూ.5 లక్షలు ప్రభుత్వం



అందిస్తుందన్నారు. ఇండ్లు లేని నిరుపేదలకు, అర్హులైన ప్రతి ఒక్కరూ పథకం ఉపయోగించుకోవాలని అన్నారు. గతంలో కూడా కాంగ్రెస్ హయాంలోనే ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం జరిగిందన్నారు. గత పదేళ్ల నుండి నిరుపేదలకు గత ప్రభుత్వం ఇళ్లను ఇవ్వకుండా మోసం చేసిందని ఎమ్మెల్యే ఆరోపించారు. కొత్తపల్లిగోరి మండలం జగ్గయ్యపేట గ్రామంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పాదయాత్ర అనంతరం రేగొండ మండలంలోని దమ్మన్నపేట గ్రామంలోని శ్రీ పెద్దమ్మ తల్లిని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు స్థానిక కాంగ్రెస్ నేతలతో కలిసి దర్శించుకున్నారు. ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠ జరిగి పదేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆ గ్రామంలో ఏర్పాటు చేసిన దశాబ్ది ఉత్సవాల్లో ఎమ్మెల్యే పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పెద్దమ్మతల్లి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమాలల్లో ఎమ్మెల్యే వెంట వివిధ పలువురు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..

## మరిపెడ అంగన్వాడి బీసీ 2 సెంటర్ లో చిన్నారులకు అన్నప్రాసన

డోర్నకల్ ఏప్రిల్ 04(తెలంగాణ పత్రిక)అంగన్‌వాడీ కేంద్రాల్లో తల్లులు, పిల్లలకు అందిస్తున్న సేవలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని అంగన్వాడి టీచర్ షహెదా అన్నారు. శుక్రవారం మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని బిసి2 అంగన్ వాడి సెంటర్ లో చిన్నారులకు అన్న ప్రాసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షహెదా మాట్లాడుతూ చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రాలకు పంపించి, పిల్లల ద్వారా అందించే పోషకాహారాన్ని తీసుకొని ఆరోగ్యవంతులుగా ఉండాలన్నారు. అంగన్వాడి కేంద్రంలో మంచి ఆహారంతో పాటు విద్యనందించడం జరుగుతుందన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో అందించే పౌష్టికాహారం చిన్నారుల్లో ఐరన్ లోపాన్ని నివారిస్తుందన్నారు.గర్భిణులుబా లింతలు,చిన్నారులు పోషకాహారాన్ని తీసుకోవాలని, ప్రతి నెలా పిల్లల బరువు చూపించుకోవాలని సూచించారు.గర్భి ణులు ఆకుకూరలు, గుడ్లు, పోషకాహారం తీసుకుంటేనే పిల్లలు ఆరోగ్యంగా జన్మిస్తారని అన్నారు.ఆరోగ్య సంరక్షణకు మహిళలు, తల్లులు, గర్భిణులు తీసుకోవాల్సిన



జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలోఆశ వర్కర్ సునీత, ఆయా మహబూబీ, ఎం.అనిత, ఎం. శ్రీకాంత్, టి. ఉమా, ఎం. అనూష, మంగమ్మ, గర్భిణీలు ,బాలింతలు,చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మతల్లి విగ్రహా ప్రతిష్ట కార్యక్రమంలోపాల్గొన్న ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు మాజీ జెడ్పిటిసిజోరుక సదయ్య .

జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి,ఏప్రిల్,4(తెలంగాణ పత్రిక):మొగుళ్ళ పల్లి మండలంలోని బంగ్లా పల్లె గ్రామంలో పెద్దమ్మ తల్లి మరియు శివుని విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని, పాడిపంటలతో రైతులందరూ మరియు ముదిరాజ్ సోదరులు, దేవుని అనుగ్రహంతో ఆర్థికంగా బలపడాలని కోరుకున్న ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్య క్షులు మొగుళ్ళ పల్లి మాజీ జడ్పిటిసి జోరుక సదయ్య.అనంతరం రేగొండ మండలంలోని దమ్మన్నపేట గ్రామంలో పెద్దమ్మ తల్లి 10 సంవత్సరాల కొలుపులో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ జిల్లా యూత్ అధ్యక్షులు ధనుంజయ్, రేగొండ యూత్ అధ్యక్షులు భద్రయ్య, మాది జెడ్పిటిసి మనోహర్రావు, గ్రామ అధ్యక్షులు మహమ్మద్ యాకుబ్, సంఘం నాయకులు గోనెల సదయ్య, కుమార్ స్వామి తదితరులు పాల్గొన్నారు



## అధికారులు క్షేత్ర స్థాయిలో అంకితభావంతో పని చేయాలి

### జాతీయ ఎస్టీ కమిషన్ మెంబర్ జాటోత్ హుస్సేన్ నాయక్

మహబూబాబాద్ ఏప్రిల్ 4 (తెలంగాణ పత్రిక) శుక్రవారం జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, అధ్యక్షతన జిల్లా స్థాయి అభివృద్ధి సంక్షేమ పథకాలపై సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన జాతీయ ఎస్టీ కమిషన్ మెంబర్ జాటోత్ హుస్సేన్ నాయక్,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో క్షేత్ర స్థాయిలో అధికారులు అంకితభావంతో పనిచేసి గిరిజన, పేద బడుగు, బలహీన వర్గాల వారందరికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించాలని సూచించారు.ఐటీడీఏ ఏటూరునాగారం పరిధిలో మహబూబాబాద్ జిల్లా ప్రాంతం భాగస్వామ్యం ఉన్నందున గిరిజన గ్రామాల భూసమస్య వెంటనే పరిష్కరించాలన్నారు. జిల్లాలో నేషనల్ గ్రీన్ ఫీల్డ్ హైవే పనులు త్వరగా పూర్తి చేయాలని సూచించారు. దంతాలపల్లి గ్రామంలో డంపింగ్ యార్డు సమస్యను అధికారులు పరిచింలించి తగు చర్యలు తీసుకోవాలన్నారు.నెల్లికుదురు మండలంలో వరదలు, భారీ వర్షాల నేపథ్యంలో చెరువులు కట్టలు తెగిపోయాయని వాటి మరమ్మత్తులు నిర్మాణాలకు ప్రతిపాదనలు పెండింగ్లో ఉన్నాయని వాటి యొక్క స్థితిగతులను తెలుసుకొని వెంటనే పరిశీలించి రైతులకు మేలు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.గూడూరు మండలంలోని పలు గ్రామాల్లో ఫారెస్ట్, భూ సమస్యలు అధికంగా ఉన్నాయని వాటి పరిష్కారం కోసం సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు.అధికారులు మారిన ప్రభుత్వ పరంగా శాఖల పరంగా జరిగే పనులను ఎలాంటి ఆటంకాలు లేకుండా నిర్వహించాలని అందుకు జిల్లా కలెక్టర్ స్థాయి నుండి గ్రామ స్థాయిలో పంచాయతీ కార్యదర్శి వరకు పూర్తి స్థాయిలో విధులు నిర్వహించాలన్నారు.



కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతోపాటు దాతల ద్వారా గ్రామాలు అభివృద్ధికి కృషి చేసుకోవాలని సూచించారు.ఈ సమీక్ష సమావేశంలో జిల్లా ఎస్పీ సుదీర్ రామ్నాథ్ కేకన్, ఐటిడిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ చిత్ర మిశ్రా, అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, (రెవెన్యూ) కె.వీర బ్రహ్మాచారి,ఎన్పీడీసీఎల్ ఎస్ఈ నరేష్, ఎక్సైజ్ సూపర్డెంట్ కిరణ్ కుమార్, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, డీఎస్పీ తిరుపతిరావు, తొర్రూరు, మహబూబాబాద్ రెవిన్యూ డివిజనల్ అధికారులు గణేష్, కృష్ణవేణి, ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ సంక్షేమ శాఖ అధికారులు నరసింహస్వామి, దేశి రామ్ శ్రీనివాస్, డి సి ఓ వెంకటేశ్వర్లు, జిల్లా అధికారులు డాక్టర్ కిరణ్ కుమార్, మరియన్న, వేముల సురేష్, ప్రేమ్ కుమార్, ఏ రవీందర్ రెడ్డి, ఎంపీడీవోలు, తహసీల్దారులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## క్షుద్ర పూజల పై జన విజ్ఞాన వేదిక అవగాహన సదస్సు




పాలకుర్తి,ఏప్రిల్ 04(తెలంగాణ పత్రిక):పాలకుర్తి దర్దేపల్లి గ్రామాల మధ్య ఉన్న వాగులో ఇటీవల క్షుద్ర పూజలు చేశారని వచ్చిన వార్త కథనాలపై పాలకుర్తి పోలీసు వారిచే జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో గురువారం రాత్రి 6 గంటల నుండి 9 గంటల వరకు ప్రజలకు మూఢనమ్మకాలపై అవగాహన కలిగించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ కల్నల్ బిక్షపతి పాల్గొని ప్రజల యొక్క భయాన్ని క్షుద్ర పూజలు చేసేవారు వాడుకుంటున్నారని, ప్రజలలో ఉన్న భయమే దీనికి కారణమని వారి యొక్క బలహీనతలను ఆసరాగా చేసుకుని ఇలాంటివి చేస్తారని నేడు స్పేస్ లోకి వెళ్తున్న మానవుడు ఇప్పుడు ఉన్నటువంటి టెక్నాలజీ ఉపయోగించుకోవాలని ఎలాంటి జబ్బులు వచ్చిన డాక్టర్లను సంప్రదించాలని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో పాలకుర్తి సబ్ ఇన్స్పెక్టర్స్ దూలం పవన్ కుమార్, లింగారెడ్డి పోలీసు సిబ్బంది మరియు జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు కే లక్ష్మారెడ్డి ,రాష్ట్ర కార్యదర్శి ఆకుల శ్రీనివాస్ రావు జనగామ జిల్లా అధ్యక్షులు బానోత్ రవీందర్ ,కార్యదర్శి ఏ. ఉమ మరియు వరంగల్ జిల్లా జనవిజ్ఞాన వేదిక సభ్యులు మ్యాజిక్ చేసిన చంద్రయ్య పోతుగంటి నరసయ్య ఎంఈఓ ,వీరమల్ల బాబయ్య, మర్రెడ్డి, కృష్ణ, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.



# జగిత్యాల జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ శాఖ వారి పత్రిక ప్రకటన

ఏప్రిల్ 4 తెలంగాణ పత్రిక జగిత్యాల జిల్లా/కోరుట్లతెలంగాణ రాష్ట్ర ప్రొహిబిషన్ %ఆ% ఎక్సైజ్ కమీషనర్, తెలంగాణ ఎక్సైజ్ (గ్రాంట్ ఆఫ్ లైసెన్స్ ఆఫ్ సెల్లింగ్ బై బార్ అండ్ కండీషన్స్ ఆఫ్ లైసెన్స్) రూల్స్ 2005 ప్రకారం డిఫంక్ట్ ( రిన్యూవల్ కాని ) మొత్తం 25 బార్ల స్థానంలో కొత్త వాటిని ఏర్పాటు చేయు నిమిత్తం ప్రియర్ క్లియరెన్స్ మంజూరు కొరకు ఆసక్తి గల వ్యక్తుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.ఇందులో మన జగిత్యాల జిల్లాలోని కోరుట్ల మునిసిపాలిటికి గాను (01)బార్ నోటిఫైచేయబడింది.అందుకుగాను ఆసక్తి కలిగిన వ్యక్తులనుండి దరఖాస్తులు ఆహ్వానించడం జరిగింది. దరఖాస్తు రుసుము 1,00,000=00 (అక్షరాల ఒక లక్ష రూపాయలు %-% నాన్ రిఫండేబుల్). దరఖాస్తుదారులు ఫారం-1ఏ ద్వారా తమ దరఖాస్తులను జిల్లా మద్యనిషేధ %ఆ% ఎక్సైజ్ అధికారి కార్యాలయం, జగిత్యాల యందుగానీ, మద్యనిషేధ %ఆ% ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్ కార్యాలయం కరీంనగర్ యందుగానీ, రాష్ట్ర ఎక్సైజ్ కార్యాలయం హైదరాబాద్ యందుగాని తేది 26-04-2025 వరకు సమర్పించవచ్చును, ఒక వ్యక్తి ఒకటి కంటే ఎక్కువ దరఖాస్తులు సమర్పించవచ్చు. కార్యాలయ పని దినములలో మాత్రమే ఉదయం 10.30 నుండి సాయంత్రం 05.00 గంటల వరకు ) దరఖాస్తుతో పాటుగా దరఖాస్తు రుసుము చలానా / డి.డి(డిస్ట్. ప్రోహ్ %ఆ% ఎక్సైజ్ ఆఫీసర్, జగిత్యాల పేరు పై తీయబడినది), లేటెస్ట్ (3) పాస్పోర్ట్ సైజు కలర్ ఫోటోలు మరియు



దరఖాస్తుదారుని ఆధార్ కార్డు, పాన్ కార్డు జిరాక్స్ కాపి జతచేయవలెను.తేది 29-04-2025 రోజున జగిత్యాల జిల్లా కలెక్టర్ అధ్వర్యంలో లాటరి పద్దతిలో నూతన లైసెన్స్ దారుడిని ఎన్నుకోబడును .మరిన్ని వివరాలకు ఎచ్ టి టి పి://టిజిబిసిఎల్.తెలంగాణ.గవ్.ఇన్/ వెబ్ సైట్ లో గానీ, జిల్లా మద్యనిషేధ %ఆ% ఎక్సైజ్ అధికారి కార్యాలయం, జగిత్యాల యందు సంప్రదించగలరని ఏ సత్యనారాయణ, జిల్లా ప్రోహిబిషన్ %ఆ% ఎక్సైజ్ అధికారి, జగిత్యాల వారు తెలిపారు.మరిన్ని వివరాలకొరకు స్టేషన్ హౌస్ ఆఫీసర్, మెట్పల్లి 8712658826 మరియు జిల్లా ప్రొహిబిషన్ %ఆ% ఎక్సైజ్ అధికారి 8712658821 లను సంప్ర దించగలరు.

# రేషన్ దుకాణాల్లో సన్న బియ్యం పంపిణీ భారత దేశంలో తెలంగాణలోనే ప్రథమం

భీమరం తెలంగాణ పత్రిక ఏప్రిల్ 4.అన్ని వర్గాల సంక్షేమ లక్ష్యంగా పథకాల అమలుప్రభుత్వ విప్,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు మరియు సింగిరెడ్డి నరేష్ రెడ్డి ఆద్వర్యంలో భీమారం మండలంలోని గోవిందారం,రాజలింగంపేట, రత్నలపల్లె గ్రామాలలో సన్నబియ్యం పంపిణీని ప్రారంభించిన టిపిసిసి గల్ఫ్ కన్వీనర్, భీమరం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి .అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని అన్ని రేషన్ దుకాణాల్లో సన్న బియ్యం పంపిణీ దేశంలోనే ప్రథమమని అన్నారు.అలాగే దేశంలో ఎక్కడా లేనివిధంగా మొట్ట మొదటిసారిగా రాష్ట్రంలోని రేషన్ లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉగాది రోజున ప్రారంభించారని గుర్తు చేశారు. ఇచ్చిన హామీ మేరకు పథకాన్ని అమలు చేస్తున్నామని పేర్కొన్నారు రాష్ట్రంలోని 17,263 రేషన్ దుకాణాల్లో రెండు లక్షల 91 కుటుంబాలకు సన్న బియ్యం పంపిణీ చేయనున్నామని తెలిపారు.ప్రతి లబ్ధిదారుడు సన్న బియ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమ లక్ష్యంగా వివిధ పథకాలు అమలు చేస్తుందని వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నీరటి మల్లేశం, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు తోకల నర్సయ్య,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఉమ్మడి రవి,గ్రామ శాఖ అధ్యక్షులు నల్లపు శేఖర్,గుగ్గిళ్ల గంగారాం, సీనియర్ నాయకులు పుల్లూరి దేవయ్య,మండల అధికార ప్రతినిధి ఏనుగంటి హరీష్,





మాజీ సర్పంచులు లచ్చానాయక్,దుంపెట నర్సయ్య,మార్కెట్ కమిటీ సభ్యులు దాసరి గణేష్,ఏలేటి మహేష్,పోతరాజు సత్తయ్య,నేరెళ్ల రవి,నేరెళ్ల నారాయణ,బొమ్మ శంకర్,సుంకపాక రాజు,ప్యాట వెంకటేష్,సిహెచ్ లింగయ్య కుంట వెంకటేష్,రాజం గంగాధర్,సురేష్,కుమ్మరి స్వామి,అంబటి భుమయ్య,జడ నడిపి గంగారాం,నేరెళ్ల మల్లేశం,మహేష్,శివనూరి నారాయణ తదితరులు పాల్గొన్నారు..

# రాజన్న ను దర్శించుకున్న తెలంగాణ ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ మరియు సభ్యులు





వేములవాడ,ఏప్రిల్,4, తెలంగాణ పత్రిక. రాజన్న సిరిసిల్ల జిల్లా లో పర్యటన నేపథ్యంలో వేములవాడ రాజన్న ను దర్శించుకునేందుకు వచ్చిన తెలంగాణ రాష్ట్ర ఎస్సి ఎస్టీ కమిషన్ చైర్మన్ శ్రీ బక్కి వెంకటయ్య, మరియు సభ్యులు కుస్రం నీలాదేవి, రాంబాబూ నాయక్ ,కొంకటి లక్ష్మీనారాయణ,జిల్లా శంకర్,రేణికుంట్ల ప్రవీణ్ లకు ఆలయ సంప్రదాయం ప్రకారం గా అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికినారు, స్వామి వారిని దర్శించుకున్న అనంతరం కళ్యాణమడపంలో ఆలయ ఈఓ కె వినోద్ శేష వస్త్రం కప్పి లడ్డు ప్రసాదం అందజేశారు. వీరి వెంట స్థానిక తాసిల్దార్ విజయ ప్రకాష్ రావు, టౌన్ సీఐ వీరప్రసాద్, ఏ ఈ ఓ లు బ్రహ్మన్న గారి శ్రీనివాస్, జి అశోక్ కుమార్, పర్యవేక్షకులు వారి నరసయ్య ఆలయ ఇన్స్పెక్టర్ నువ్వురి నరేందర్, మరియు ఆలయ సిబ్బంది పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పాదయాత్ర




చొప్పదండి, తెలంగాణ పత్రిక, ఏప్రిల్ 04. మండలంలోని సాంబయ్య పల్లి గ్రామంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పాదయాత్ర నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్నప్పటికీ ఇప్పుడు రాజ్యాంగంపై బిజెపి నాయకులు చేస్తున్న దాడిని ఖండిస్తూ అఖిల భారత కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులు పాదయాత్ర నిర్వహిస్తున్నారన్నారు. రాబోవు రోజుల్లో బిజెపి పార్టీని గద్దె దించాలని లేకుంటే ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు నిజానపురం చందు, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు పురం రాజేశం, నాయకులు ముద్దసాని రంగన్న, మునిగాల సుధాకర్ గౌడ్, పెరుమాండ్ల గంగయ్య గౌడ్, ముద్దం తిరుపతి, వల్లాల కృష్ణహరి, మునిగాల చందు, తాళ్ళపెల్లి శ్రీనివాస్ గౌడ్, గుర్రం రాజేందర్ రెడ్డి, గుర్రం రమేష్ గౌడ్, కదారి శంకర్, మావురపు రాములు, కట్టెకోల లక్ష్మణ్, కొత్తపల్లి నవీన్, పెరుక శ్రీనివాస్, లింగంపల్లి మల్లయ్య, చుప్ప శ్రీనివాస్, గన్ను సంతోష్ రెడ్డి, పత్తిపాక నరేష్, మారం శ్రీనివాస్ యాదవ్, జక్కుల అనిల్ కుమార్, గడమల్ల గంగారాం, ఈర్ల స్వామి, కూకట్ల రాజేష్, నల్లాల అఖిల్, లింగంపల్లి మల్లయ్య, కొత్తపల్లి కరుణాకర్, మాచర్ల జగన్, లింగంపల్లి శ్రీనివాస్, సందవేణి తిరుపతి, ఆవుల కనకయ్య, శశి, శ్రవణ్, తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ రాజన్న ఆలయంలో సీతారాముల కళ్యాణం నేపథ్యంలో ప్రత్యేక పూజలు



వేములవాడ,ఏప్రిల్,4, తెలంగాణ పత్రిక దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి సన్నిధానంలో ప్రతి సంవత్సరం సీతారాముల కళ్యాణం ఘనంగా జరుగుతుంది. శ్రీరామనవరాత్రి ఉత్సవంలో భాగంగా రోజు శ్రీ లక్ష్మీ సమేత అనంతపద్మనాభ స్వామివారికి పంచోపనిషద్ ద్వారా మహాభిషేక పూజ, శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి వారికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేక పూజ, పుణ్యావచనం అంకురార్పణ యాగశాల ప్రవేశం, మూలమంత్ర హవనం కార్యక్రమాలు చేసినట్లు అర్చకులు తెలిపారు.రాత్రి ప్రదోషకాల పూజ, గ్రామ సేవ కార్యక్రమాలు ఉంటాయని చెప్పారు.

# ప్రపంచ ప్రఖ్యాతి పొందిన శృంగేరి శారద పీఠం

## - 75వ జన్మదినోత్సవం సందర్భంగా శృంగేరి పీఠంలో

## - వేములవాడ శ్రీ రాజరాజేశ్వర వాసవి సత్రం అధ్యక్షులులి

వేములవాడ ఏప్రిల్ 04 తెలంగాణ దినపత్రికశృంగేరి లో జరుగుతున్న 75 వ మహా స్వామీజీ జన్మదినోత్సవం అత్యంత వైభవంగా 12 రోజులపాటు శ్రీ సూక్తం మన్య సూక్తం చండీ హెూమము వేలమంది వేద పండితులతో అద్భుతంగా పారాయణులు అనేక రకమైన కార్యక్రమాలు అత్యంత వైభవంగా జరుగుచున్నవి ఈరోజు మన శ్రీ రాజరాజేశ్వర క్షేత్ర లోని వేద పండితులతో పాటు శ్రీ రాజరాజేశ్వర క్షేత్ర ఆర్యవైశ్య వాసవి నిత్యాన్న సత్ర సంఘం అధ్యక్షులు కృషిరత్న బుస్సా శ్రీనివాస్ అలాగే కార్యవర్గ సభ్యులు బొమ్మ శ్రీధర్ ఫుడ్ కమిటీ సభ్యులు దైత సతీష్ అలాగే సూపర్వైజర్ రేగురి లక్ష్మణ్ రాంప్రసాద్ వీరు కూడా ఈ వజ్రోత్సవ వేడుకల్లో పాల్గొనడం జరిగింది ఆ శారదా మాత అనుగ్రహానికి గురుదేవుల ఆశీస్సులు తీసుకోవడం జరిగింది ఎంతో చాలా చాలా సంతోషం ఈరోజు కార్యక్రమాలు ఇంత వైభవంగా జరగడం చాలా చాలా ఆనందకరంగా ఉంది పరికి బిక్ష వందనం గురుపూజ కార్యక్రమం పాదపూజ కార్యక్రమం లాంటి చేసుకోవడం మా జీవితం ధన్యమైందని తెలియజేస్తూ ఆ భగవంతుని అనుగ్రహానికి భక్తులందరూ కూడా పాత్ర అవుతున్నారు ఈ 12 రోజుల



కార్యక్రమంలో పాల్గొన్నటువంటి ప్రతి ఒక్క బంధువులకు మిత్రులకు శ్రేయోభిలాషులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ శ్రీశ్రీశ్రీ భారతి తీర్థ మహా స్వామిజి వారికి అలాగే శ్రీశ్రీశ్రీ విధిశేఖర భారతి వాళ్లకు సాష్టాంగ ప్రణామాలు సమర్పిస్తూ జై బోలో శారదా మాతాకీ జై

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, మార్చి, 04)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను గురువారం రోజు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, చేతుల మీద అందజేయడం జరిగింది అలాగే ఈ రోజు కోరేం గ్రామానికి చెందిన జుట్టు ధీరజ్,కి ముఖ్యమంత్రి సహా నిధి చెక్కు 18 వేల రూపాయల. చెక్కు చొప్పదండి నియోజకవర్గం శాసనసభ్యులు మేడిపల్లి సత్యం, ఆదేశాల మేరకువారి కుటుంబ సభ్యులకు అందజేశాము ఈ కార్యక్రమంలో కోరేం కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు



# అంగన్వాడీ కేంద్రాల్లో గర్భిణీస్త్రీలకు సీమంతాం

రాయికల్ ఏప్రిల్ 4(తెలంగాణ ప్రతిక ): జగిత్యాల జిల్లా రాయికల్ మండలం వడ్డెర కాలనీ గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో రాయికల్ సెక్టర్ సూపర్వైజర్ పద్మావతి ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు సీమంతాం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లలకు బరువులు, ఎత్తులు, జబ్బ కొలతలు చేయడంతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత, మరియు పరిసరాల పరిశుభ్రత గురించి వివరిస్తూ, పోషకాహారం గురించి చిరుధాన్యాలు, ఆకుకూరలు, పాలు ,పండ్లు, మిల్లెట్స్ గూర్చి వాటి యొక్క ప్రాముఖ్యత, పోషక విలువల గూర్చి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ బియ్యని సుజాత, ఆయా లక్మి, పిల్లల తల్లులు తదితరులు పాల్గొన్నారు.



# కేంద్ర గృహ నిర్మాణశాఖ కార్యదర్శినీ కలిసిన ఎంఎల్ఏ సంజయ్

ఏప్రిల్ 4 (తెలంగాణ పత్రిక)జగిత్యాల పట్టణం కేంద్ర పట్టణాభివృద్ధి గృహ నిర్మాణ శాఖ కార్యదర్శి శ్రీనివాస్ ఐఎఎస్ కార్యాలయంలో నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ తో కలిసిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ఈ సందర్భంగా జగిత్యాల పట్టణ అభివృద్ధి పనులపై చర్చించారు.జగిత్యాల పట్టణం జిల్లాగా ఏర్పడ్డ తర్వాత జిల్లా కేంద్రం త్వరితగతిన నలువైపులా అబివృద్ధి చెందుతూ విస్తరిస్తుందని జగిత్యాల పట్టణానికి భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ అత్యంత ఆవశ్యకం గా ఉందని మరియు మురుగునీటి శుద్ధి ప్లాంటు అవసరం కూడా ఉందని 400 కోట్ల అంచనా తో డిపిఆర్ తయారు చేయడం జరిగిందనియుఐడిఎఫ్ పథకం కింద అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ఎస్టిపి సీవరేజ్ ప్లాంటు కు నిధులు మంజూరు చేయాలని,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఇప్పటికే ప్రతిపాదనలు పంపడం జరిగిందని నిధులు



మంజూరుకు వినతి పత్రాన్ని అందజేశారు.పట్టణాభివృద్ధి గృహ నిర్మాణ శాఖ కార్యదర్శి శ్రీనివాస్ నిధుల మంజూరుకు సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి, అధికారులు పాల్గొన్నారు.

# గర్భవతులకు శ్రీమంతాలు పిల్లలకు అన్నప్రన్న కార్యక్రమం

గొల్లపల్లి ఎప్రిల్ 04 (తెలంగాణ పత్రిక )గొల్లపల్లి మండలం ఇబ్రహీం నగర్ సెక్టార్ లోని రాఘవపట్నం, రాపల్లి, శంకర్రావుపేట, వేణుగుమట్ల ఇబ్రహీం నగర్, ఇశ్రాజపల్లి, బొంకూరు, బి బి రాజుపల్లి అంగన్వాడి సెంటర్లలో గర్భవతులకు శ్రీమంతాలు పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహించారు ఇట్టి కార్యక్రమంలో సిడిపిఓ మేడం వీరలక్ష్మి మాట్లాడుతూ తల్లులకు సరైన పోషణ పోషకాహారం గురించి తగు సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది పిల్లలకు ఆరు నెలలు నిండిన తర్వాత అనుబంధ పోషకాహారం అందించాలని తల్లులకు వివరించారు ప్రతినెల అంగన్వాడి కేంద్రానికి పిల్లలను తీసుకొని వచ్చి పిల్లల బరువులను ఎత్తులను చూపించుకోవాలని తల్లులకు వివరించి ఇట్టి కార్యక్రమంలో సిడిపిఓ మేడం వీరలక్ష్మి , సూపర్వైజర్ జ్యోతి, అంగన్వాడీ టీచర్లు వి. రమాదేవి, ఎస్ రమాదేవి, జలజ, స్వప్న ,రాజేశ్వరి, లక్ష్మి, టి రమాదేవి ,హేమలత ,పద్మ, సత్యమ్మ, విజయ, సాయి లత,సునీత, శాంత, శ్యామలత తల్లులు పిల్లలు పాల్గొన్నారు

## ప్రభుత్వ విప్ అడ్లూరి ఆధ్వర్యంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పాదయాత్ర



వెల్గటూర్ ఏప్రిల్ 04(తెలంగాణ పత్రిక) ఉమ్మడి వెల్గటూర్ మండలంలో జై బాపు– జై భీమ్ –జై సంవిధాన్ పాదయాత్రలో భాగంగా ఎండపెల్లి మండలం ఎండపెల్లి నుండి రాజారాంపల్లి చౌరస్తా వరకు నిర్వహించిన పాదయాత్రలో ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్,ఇంచార్జి,రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ రియాజ్ తో కలిసి పాల్గొన్నారు.అనంతరం ఎండపెల్లి మండల కేంద్రానికి చెందిన శరణ్య ఫుడ్ బాల్ పోటీలో జాతీయ స్థాయిలో సెలెక్ట్ అయిన సందర్భంగా మండల పార్టీ కార్యక్రమంలో శరణ్యను సన్మానించి భినందించారు.అనంతరం ఆర్థికంగా ఎటువంటి సహాయ, సహకారాలు అవసరం ఉన్న అందిస్తామని లక్ష్మణ్ కుమార్ తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు శైలందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ గోపిక, యూత్ అధ్యక్షులు పుదారి రమేష్,అనుమల మంజులా, సోంశెట్టి రమేష్, గాజుల విజయ్, గెల్లు శ్రీనివాస్, నేరెళ్ళ రమేష్, పంజాల తిరుపతి, కుసా లక్ష్మణ్, రాజయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు శ్రీనివాస్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.



## గ్రీన్ వుడ్ హైస్కూల్ ఘనంగా ముందస్తు శ్రీరామనవమి వేడుకలు



రాయికల్ ఏప్రిల్ 4 (తెలంగాణ ప్రతిక):రాయికల్ మండల కేంద్రంలోని శ్రీ గ్రీన్ వుడ్ హైస్కూల్లో ముందస్తు శ్రీరామనవమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు వేషధారణలో సంస్కృతిగా కార్యక్రమాలతో అలరించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ మిట్టపల్లి మహేష్ రెడ్డి మాట్లాడుతూ రాముని జీవితం అందరికీ ఆదర్శమని రామాయణం అందరు విద్యార్థులు చదవదగ్గ గొప్ప మహా కావ్యమని భారతదేశం లోని అన్ని భాషల యందు, అన్ని ప్రాంతాలనందు ఈ కావ్యం ఎంతో ఆదరణీయం, పూజనీయం.24,000 శ్లోకాలతో కూడిన రామాయణం భారతదేశంలో, హిందూ ధర్మం చరిత్ర, సంస్కృతి, నడవడిక, నమ్మకాలు, ఆచారాలపై అనితరమైన ప్రభావం కలిగిఉంది. రామాయణంలో శ్రీ సీతారాముల పవిత్ర చరిత్ర వర్ణింపబడింది. తండ్రీకొడుకులు, భార్యాభర్తలు, అన్నదమ్ములు, యజమాని–సేవకులు, మిత్రులు, రాజు–ప్రజలు, భగవంతుడు–భక్తుడు – వీరందరి మధ్య గల సంబంధబాంధవ్యములు, ప్రవర్తనా విధానములు రామాయణములో చెప్పబడినవి. చాలా మంది అభిప్రాయములో రామాయణములోని పాత్రలు ఆదర్శ జీవనమునకు ప్రమాణముగా స్వీకరిస్తార అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, యజ్ఞశ్రీ, అనిత, ప్రధానోపాధ్యాయులు రాజేష్, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయునీలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అత్యవసర సమయంలో వృద్ధురాలికి రక్త దానం చేసిన యువకుడు



కథలాపూర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 4రక్తదానంతోనే ప్రాణదానం ఈరోజు కథలాపూర్ మండల్ సిరికొండ గ్రామంలోని వృద్ధురాలికి అత్యవసరంగా కాలు శస్త్ర చికిత్స ఆపరేషన్ నిమిత్తం రక్తం అవసరమనగా వెంటనే స్పందించి బిఆర్ఎస్ యువజన నాయకుడు ముంజ నవీన్ గౌడ్ ..6 వ సారి రక్త దానం చేశారు... ప్రతీ ఒక్కరూ అత్యవసరం ఉన్నప్పుడు రక్త దానం చెయ్యాలి అని తెలిపారు...రక్త దానం – మహా దానం ఆయన అన్నారురక్త దానం చేసినందుకు యువకుడుని వృద్ధురాలు బంధువులు ధన్యవాదాలు తెలిపారు

# రేషన్ షాపులకు సన్న బియ్యం రవాణా - పంపిణీ వేగవంతం చేయాలి

### - రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి







సిరిసిల్ల, ఏప్రిల్ 04,(తెలంగాణ పత్రిక) రేషన్ షాపులకు సన్న బియ్యం రవాణా %ు% పంపిణీ వేగవంతం చేయాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి సన్న బియ్యం సరఫరా పై రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి లతో కలిసి జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి 40 రూపాయలు పైగా కిలో బియ్యానికి వెచ్చించి ప్రజలకు ఉచితంగా సరఫరా చేశామని, చాలా పెద్ద మొత్తంలో నిధులు ఖర్చు చేసి ప్రజలకు బియ్యం సరఫరా చేస్తున్నప్పటికీ 70 నుంచి 80% వరకు ఆ బియ్యాన్ని ప్రజలు తినేవారు కాదని, రీసైక్లింగ్ ద్వారా కోళ్ల ఫారాలకు, ఇతర అవసరాలకు తరలి వెళ్లేదని మంత్రి తెలిపారు. మన రాష్ట్రంలో అత్యధిక జనాభా దొడ్డు బియ్యం తినడం ఆపేసారని, దీనిని గమనించి రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం 84 శాతం జనాభాకు ఉచితంగా సరఫరా చేసే కార్యక్రమం చేపట్టామని అన్నారు. సన్న బియ్యం సరఫరా పంపిణీ విజయవంతం అవుతుందని, పేదలు, ప్రజలు సన్న బియ్యం సంతోషంతో స్వీకరిస్తున్నారని, 84 శాతం జనాభా ఆహార భద్రతకు సుస్థిరత ఏర్పడిందని అన్నారు.రేషన్ షాపులకు సన్న బియ్యం సరఫరా రవాణా వేగవంతం చేయాలని మంత్రి అధికారులకు సూచించారు. రవాణా కాంట్రాక్టర్లతో సమావేశం నిర్వహించి సన్న బియ్యం రవాణా పై కలెక్టర్ లు ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. ఏప్రిల్ 6న శ్రీరాం నవమి సందర్భంగా సీఎం భద్రాచలం వస్తారని, సన్న బియ్యం స్వీకరించిన దళిత గిరిజన కుటుంబాలతో కలిసి భోజనం చేస్తారని మంత్రి తెలిపారు. జిల్లా స్థాయిలో సైతం ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, ప్రజా ప్రతినిధులు, కలెక్టర్లు, ఇతర ఉన్నతాధికారులు పేదలతో కలిసి ప్రభుత్వం సరఫరా చేస్తున్న సన్న బియ్యంతో భోజనం చేయాలని మంత్రి సూచించారు.ఈ కార్యక్రమానికి అవసరమైన మీడియా కవరేజ్ ఉండేలా చూడాలని మంత్రి తెలిపారు. 13 వేల కోట్లు ఖర్చు చేసి 30 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని రేషన్ కార్డుదారులకు ఉచితంగా పంపిణీ చేస్తున్నామని, ప్రభుత్వానికి మంచి పేరు వచ్చేలా చూడాలని అన్నారు. సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ, సన్న బియ్యం సరఫరా కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా విజయవంతంగా ప్రారంభించడం జరిగిందని, దీనికి కృషి చేసిన అధికారులకు, సిబ్బందికి ప్రత్యేక అభినందనలు. సన్న బియ్యం పంపిణీ కారణంగా రేషన్ షాపుల వద్ద ఒకేసారి డిమాండ్ పెరిగి పోతున్నందున బియ్యం రవాణా వేగవంతం చేయాలని, రేషన్ షాపుల వద్ద అవసరమైన మేర బియ్యం అందుబాటులో పెట్టాలని అన్నారు.సన్న రకం బియ్యం సరఫరా పై ప్రభుత్వ చిత్తశుద్ధి చాటేలా ప్రచారం కల్పించాలని అన్నారు. పేదల ఇంటికి సన్న బియ్యం సరఫరా అతి గొప్ప విజయమని అన్నారు.నూతన రేషన్ కార్డుల దరఖాస్తుల స్క్రూటిని వేగవంతం చేయాలని అన్నారు. 3275 మెట్రిక్ టన్నుల పంపిణీ జిల్లాలో మొత్తం 345 రేషన్ దుకాణాలు ఉన్నాయని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. మొత్తం 1,73,578 రేషన్ కార్డులు ఉండగా, 5,02,714 మంది లబ్ధిదారులు ఉన్నారని వివరించారు. వీరందరికీ మొత్తం 3275 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం పంపిణీ చేస్తున్నట్లు వెల్లడించారు. బియ్యం పంపిణీ పై ప్రత్యేక శ్రద్ధ పెట్టామని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి వసంత లక్ష్మి, డీఎం రజిత తదితరులు పాల్గొన్నారు.

# సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో సమీక్షించిన రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమీషన్ చైర్మన్

### - షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు::రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య






సిరిసిల్ల, ఏప్రిల్ 04,(తెలంగాణ పత్రిక)రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల జిల్లాలో షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు.శుక్రవారం రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝు, ఎస్పీ మహేష్ బి గితే, ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు రాంబాబు నాయక్, కొంకటి లక్ష్మీనారాయణ, కుశ్రము నీలాదేవి, రేణిగుంట్ల ప్రవీణ్, జిల్లా శంకర్ లతో కలిసి జిల్లా అధికారులతో సమీక్షించారు. రాజన్న సిరిసిల్ల జిల్లాకు వచ్చిన ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ , సభ్యులు ఉదయము మేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దర్శించుకున్నారు.ఐ.డి.ఓ.సి వద్ద కలెక్టర్ సాదరంగా స్వాగతించారు. పోలీసు వారి చే గౌరవ వందనం స్వీకరించారు.అనంతరం జిల్లాలో వివిధ శాఖల ద్వారా అమలు చేస్తున్న ప్రభుత్వ కార్యక్రమాల వివరాలను, విద్య, వైద్యం సంక్షేమ రంగంలో ఎస్సీ, ఎస్టీ వర్గాల ప్రజలకు అందిస్తున్న సదుపాయాలను కలెక్టర్ వివరించారు. రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ, సిరిసిల్ల జిల్లాలో 4 వేల 313 ఎకరాలకు సంబంధించి 6029 మంది రైతులు పోడు పట్టాల కోసం దరఖాస్తు చేసుకోగా 1614 మంది రైతులకు 2860 ఎకరాలను పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. పెండింగ్ ఆర్.ఓ.ఎఫ్.ఆర్ సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని, అర్హులైన ఎస్టీ రైతులందరికీ పట్టాలు అందాలని 10 రోజులలో సమస్య పరిష్కారం కాకపోతే సంబంధిత అటవీ శాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలని సిఫార్సు చేస్తామని ఆయన పేర్కొన్నారు. జిల్లాలో అమ్మ ఆదర్శ పాఠశాలకు సంబంధించి చేపట్టిన పనులకు 1 కోటి 8 లక్షల నిధులను మంజూరు కోసం సింగరేణికి రాసామని అధికారులు తెలుపగా, సంబంధిత వివరాలు అందిస్తే సింగరేణి సి.ఎం.డి తో మాట్లాడి ఆ నిధులు వెంటనే మంజూరు అయ్యేలా కృషి చేస్తానని ఎస్సీ ఎస్టీ చైర్మన్ హామీ ఇచ్చారు. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు పక్కదారి పట్టడానికి వీలు లేదని ఆయన స్పష్టం చేశారు. పంచాయతీ రాజ్, రోడ్డు భవనాలు, ముఖ్య ప్రణాళిక అధికారి పరిధిలో ఎట్టి పరిస్థితుల్లో నిధులు పక్క దారి పట్ట వద్దని , ఎక్కడైనా నిధులు దుర్వినియోగం జరిగితే కఠిన చర్యలు తీసుకుంటానని పేర్కొన్నారు. సబ్సిడీ కింద ప్రభుత్వం మంజూరు చేసే మొత్తం సద్వినియోగం జరిగి యూనిట్లకు గ్రౌండ్ అయ్యే విధంగా ప్రత్యేక చోరువ చూపాలని అన్నారు. సీ.ఎం.ఓ. కార్యాలయం లో సిరిసిల్ల జిల్లా కలెక్టర్ మరియు జిల్లా అధికారులు బాగా పనిచేస్తున్నారని మంచి పేరు ఉందని, ఆ పేరు కాపాడుకోవాలని అన్నారు.ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య గణనీయంగా పెరిగిందని, ఎటువంటి మరణాలు లేకుండా మాతా శిశు ఆసుపత్రిలో ప్రసవాలను విజయవంతంగా నిర్వహిస్తున్న వైద్య బృందానికి ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ అభినందనలు తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఎస్సీ ఎస్టీల సంక్షేమానికి జిల్లా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ వహించి చర్యలు తీసుకుంటున్నారని ఆయన అభినందించారు. ప్రభుత్వ పాఠశాలలు, హాస్టల్స్ లలో విద్యార్థిని విద్యార్థుల రక్షణ కై, కుక్కలు, కోతుల సమస్య పరిష్కారం కోసం కు సోలార్ ప్యానల్ ఫెన్సింగ్ ఏర్పాటు ప్రతిపాదనలు 7 రోజుల్లో సిద్ధం చేయాలని, అవసరమైన నిధులు ప్రభుత్వం నుంచి విడుదల అయ్యేలా కృషి చేస్తామని అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో గత మూడు సంవత్సరాలుగా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ పై 233 ఫిర్యాదులు రాగా 233 ఎఫ్.ఐ.ఆర్ లు నమోదు చేశామని, 136 చార్జి షిట్ దాఖలు చేయడం జరిగిందని అన్నారు. జిల్లాలో పెండింగ్ ఉన్న ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. కోర్టులలో పెండింగ్ ఉన్న కేసులు శిక్ష వచ్చేలా సాక్ష్యాలను ప్రవేశ పెట్టాలని అన్నారు. ఎస్సీ ఎస్టీ సమస్యలను పరిష్కరించి బాధితులకు సత్వరమే న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులలో ఎఫ్.ఐ.ఆర్ నమోదైన కేసులో 116 మందికి, చార్జి షిట్ దశలో 57 మందికి మొత్తం కోటి 28 లక్షల 87 వేల 500 రూపాయల పరిహారం చెల్లించడం జరిగిందని, మిగిలిన 194 బాధితులకు చెల్లించాల్సిన కోటి 45 లక్షల 30 వేల రూపాయలు త్వరగా మంజూరు చేసేలా జిల్లా ఉన్నతాధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. పోలీస్ కేసులకు సంబంధించి కుల ధ్రువీకరణ పత్రాలు మంజూరు కొరకు తహసిల్దార్ ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. జాతీయ ఉపాధి హామీ పథకం క్రింద ఎస్సీ ఎస్టీలకు 100% పని దినాలు కల్పించాలని, వేసవి దృష్ట్యా పని ప్రదేశాలలో చల్లని త్రాగునీరు, నీడ, ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండేలా చూడాలని అన్నారు.ఎస్సీ,ఎస్టీ గురుకులాలు, సంక్షేమ హాస్టల్స్ లలో ప్రభుత్వం రూపొందించిన డైట్ మెన్యూ ను తూచ తప్పకుండా పాటించాలని అన్నారు. స్టడీ సర్కిల్ లో విద్యార్థులకు అవసరమైన వస్తువులు కల్పించాలని అన్నారు. స్వయం ఉపాధి కల్పన పథకం కింద రాజీవ్ వికాసం ద్వారా ఎస్సీ ఎస్టీ యువతకు అర్హత మేరకు రుణాలు అందేలా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ శాఖలలో ఎస్సీ,ఎస్టీ అధికారులకు రోస్టర్ పాయింట్ ప్రకారం పదోన్నతులు సజావుగా పారదర్శకంగా వచ్చేలా వ్యవహరించాలని కోరారు. ప్రభుత్వ కార్యాలయాల్లో నియామకాలలో సైతం 15% ఎస్సీలకు రిజర్వేషన్ అమలు చేయాలని అన్నారు. ఎస్సీ ఎస్టీ స్టడీ సర్కిల్ కోసం అవసరమైన నిధుల మంజూరుకు కృషి చేస్తామని తెలిపారు.జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝు మాట్లాడుతూ, ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్, సభ్యుల సూచనలు, ఆదేశాలను అధికారులు తూచా తప్పకుండా పాటించాలని అన్నారు. సభ్యులు వివిధ అంశాల పై కోరిన సమాచారాన్ని, ప్రతిపాదనలను నిర్దిష్ట సమయంలో అందించాలని అన్నారు.ఎస్సీ,స్టడీ సర్కిల్ కోసం భూమి కేటాయింపు చేయడం జరిగిందని, అక్కడ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కొరారు. అనంతరం రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ , సభ్యులను జిల్లా అధికారులు, ఉద్యోగులు, వివిధ వర్గాల ప్రజలు ఘనంగా సన్మానించారు. ప్రజల నుండి వారి సమస్యలపై వినతి పత్రాలను స్వీకరించారు.ఈ కార్యక్రమంలో వేములవాడ ఏ.ఎస్పీ. శేషాద్రిని రెడ్డి, రెవెన్యూ డివిజన్ అధికారీ రాధా భాయి, డి.ఎస్పీ. చంద్ర శేఖర్ రెడ్డి,జిల్లా అధికారులు, ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు,వివిధ కుల సంఘాల నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యాబోధన

### - గురుకులంలో మెరిసిన కొల్లమద్ది ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు
### - జిల్లాస్థాయిలో 28వ ర్యాంకు సాధించిన చిన్న పిడుగు విశ్వాని



గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఏప్రిల్ 4రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం కోళ్లమద్ది గ్రామం లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 4వ తరగతి చదువుతున్న విద్యార్థులు ఇటీవల నిర్వహించిన 5వ తరగతి ప్రవేశాలకు నిన్నటి రోజున ప్రకటించిన ఫలితాలలో 15 మంది విద్యార్థులు మొదటి జాబితాలో నే ఎంపిక కావడం జరిగింది ప్రభుత్వ పాఠశాల నుండి ఒకే తరగతి లోని 15మంది విద్యార్థులు ఎంపిక కావడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు తోట్ల కుమార్ ఉపాధ్యాయ బృందం మరియు తల్లిదండ్రులు ఆనందం వ్యక్తపరిచారు ప్రధానోపాధ్యాయులు తోట్ల కుమార్ మాట్లాడుతూ పాఠశాలలో కేవలం విద్యాబోధనే కాకుండా వివిధ ఉత్సవాలను మరియు వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తూ ఆటపాటలతో ప్లే వే విధానంలో విద్యాభోధన కొనసాగడం జరుగుతుంది. ఇటీవలే పాఠశాల నుండి వరంగల్ కి విహారయాత్ర కి కూడా తీసుకెళ్లడం జరిగింది. ప్రైవేటు పాఠశాల కి ధీటుగా అన్ని రకాలుగా విద్యార్థుల అభివృద్ధి కి విద్యార్థుల తల్లిదండ్రుల సహకారం తో ఉపాధ్యాయులు వినూత్న భోధన తోనే సాధ్యం అయిందని పాఠశాలలోని చిన్నపిడుగు విశ్వాణి అనే 4వ తరగతి విద్యార్థిని జిల్లా స్థాయి లో 28 ర్యాంక్ సాధించడం జరిగింది అని తెలిపారు

# పేదలకు సన్నబియ్యం అందిచడం ప్రజా ప్రభుత్వం తోనే సాధ్యమైంది

**- నిరుపేదల మనస్సులో చిరకాలం నిలిచిపోయేలా సన్న బియ్యం పథకం**
**- ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు బోయినిపల్లి మండలంలో సన్నాబియ్యం పంపిణ**

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, మార్చి, 04)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం లో ఈరోజు కోరేం గ్రామంలో మన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకం రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి మరియు. చొప్పదండి నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ మేడిపల్లి సత్యం, ఆదేశాల మేరకు రేషన్ దుకాణంలో సన్న బియ్యం కార్యక్రమాన్ని రేషన్ షాప్ లో లబ్ధిదారులకు సన్న బియ్యం పంచడం జరిగింది.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు,ప్రజాప్రతినిధులు, ప్రజలు, పాల్గొన్నారు.కొత్తపేట గ్రామంలో సన్న బియ్యం పంపిణి కొత్తపేట గ్రామంలో మన రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్న బియ్యం కార్యక్రమాన్ని మన ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి, చొప్పదండి నియోజకవర్గం ఎమ్మెల్యే మేడిపల్లి సత్య%శీ%, ఆదేశాల మేరకు ప్రవేశపెట్టిన సన్న బియ్యం పంచినాము ఈ కార్యక్రమం లో కొత్తపేట కాంగ్రెస్ పార్టీ సభ్యులు డీలర్ కాంగ్రెస్ పార్టీ మండల్ సేవాదళ్ అధ్యక్షుడు పాల్గొన్నారు.నర్సింగాపూర్ గ్రామంలో సన్న బియ్యం పంపిణి నర్సింపూర్ గ్రామంలో ఈ రోజు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మరియు. చొప్పదండి నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ మేడిపల్లి సత్యం, ఆదేశాల మేరకు సన్న బియ్యం కార్యక్రమాన్ని రేషన్ షాప్ లో లబ్ధిదారులకు సన్న బియ్యం పంచడం జరిగిందిఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, డీలర్,ప్రజలు, పాల్గొన్నారుమనువాడ గ్రామంలో సన్న బియ్యం పంపిణిబోయినపలి మండలం లోని మానువాడ గ్రామంలో చొప్పదండి శాసనసభ్యులు డాక్టర్ మేడిపల్లి సత్యం, ఆదేశాల మేరకు ప్రజా ప్రభుత్వం ఏర్పాటు చేసిన సన్నబియ్యం పథకాన్ని మానవాడ కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రారంభించడం జరిగినది ఇట్టి కార్యక్రమంలో ఎస్ సి సి ఎల్ అధ్యక్షుడు దేవయ్య, యూత్ కాంగ్రెస్ నాయకుడు బత్తిని శేఖర్, బత్తిని సంపత్, ఎలగందుల వేణు, మండలమహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఐరెడ్డి రాజ్యలక్ష్మి, మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.మల్కాపూర్ గ్రామంలో సన్న బియ్యం పంపిణిబోయినిపల్లి మండలం మాల్కపూర్ గ్రామంలో మన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మరియు. చొప్పదండి నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ మేడిపల్లి సత్యం, ఆదేశాల మేరకు సన్న బియ్యం కార్యక్రమాన్ని రేషన్ షాప్ లో లబ్ధిదారులకు సన్న బియ్యం పంచడం జరిగింది.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు, పాల్గొన్నారుఅనంతపల్లి గ్రామంలో సన్న బియ్యం పంపిణిబోయినిపల్లి మండలం అనంతపల్లి గ్రామంలో మన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్



రెడ్డి, మరియు. చొప్పదండి నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ మేడిపల్లి సత్యం, ఆదేశాల మేరకు సన్న బియ్యం కార్యక్రమాన్ని రేషన్ షాప్ లో లబ్ధిదారులకు సన్న బియ్యం పంచడం జరిగిందిలి ఈ కార్యక్రమంలో అనంతపల్లి కాంగ్రెస్ నాయకులు ప్రజాప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## రాజన్న ను దర్శించుకున్నఅనంతపురం శృంగేరి విరూపాక్ష మఠం పీఠాధిపతి



వేములవాడ,ఏప్రిల్,4, తెలంగాణ పత్రిక. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని దర్శించుకున్న శృంగేరి విరూపాక్ష మఠం పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ విద్యా నృసింహ భారతి స్వామి.స్వామి వారిని దర్శించుకున్న అనంతరం పీఠాధిపతికి స్వామివారి కల్యాణ మండపంలో ఆలయ అర్చకులు పాదపూజ చేసి ఆశీర్వచనం పొందారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ లు బ్రహ్మన్న గారి శ్రీనివాస్, జి అశోక్ కుమార్, పర్యవేక్షకులు శ్రీకాంత్ చార్యులు, ఇతర ఉద్యోగులు ఉన్నారు.

## రాజన్న ఆలయంలో రాములోరి కళ్యాణం కు ఏర్పాట్లను పరిశీలించిన వేములవాడ అడిషనల్ ఎస్పీ

వేములవాడ,ఏప్రిల్,4, తెలంగాణ పత్రిక. వేములవాడ తేదీ 06- 04- 2025 రోజున శ్రీరామనవమి సందర్భంగా రాజన్న ఆలయంలో శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దివ్య కళ్యాణం మహోత్సవమునకు భక్తులు అధిక సంఖ్యలో వచ్చు సందర్భంలో ఏర్పాట్లను వేములవాడ అడిషనల్ ఎస్పీ శేషాద్రిని రెడ్డి ఆలయ ఈఓ వినోద్ లతో కలిసి పరిశీలించారు ఈ సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తొక్కిసలాంటివి జరగకుండా చూడాలని స్థానిక సీఐ కి సూచించారు పటిష్టమైన బారికేడ్లు ఏర్పాటు చేయాలని ఆలయ ఈవో వినోద్ ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశించారు వీరి



వెంట స్థానిక సీఐ వీరప్రసాద్ ఆలయ డి ఈ మహిపాల్ రెడ్డి ఏఈ రామకృష్ణారావు, ఏఈఓ జి అశోక్ కుమార్ ఉన్నారు.

## బీసీ రిజర్వేషన్ బిల్లు అమలులో రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్షల నేతలు సమన్వయంతో ముందుకు వెళ్లాలి



వేములవాడ,ఏప్రిల్,4, తెలంగాణ పత్రిక.వేములవాడ ఉమ్మడి జిల్లా బీసీ సాధికారత సంఘం కన్వీనర్ పొలాస నరేందర్ ఈరోజు వేములవాడ పట్టణంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మాట్లాడుతూ. బీసీలకు స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్లు కల్పించుటకుగాను అసెంబ్లీలో ఏకగ్రీవంగా చేసిన తీర్మానం పార్లమెంట్లో ఆమోదం పొందాలని, రాజ్యాంగంలోని తొమ్మిదో షెడ్యూల్లో చేర్చాలని అప్పుడే బీసీ రిజర్వేషన్ బిల్లులకు చట్టబద్ధత ఏర్పడుతుందని కొన్ని పార్టీల నేతలు అంటున్నారని ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు పొలాస నరేందర్ అన్నారు.అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఆమోదం పొందిన బీసీ రిజర్వేషన్ బిల్లులు తోమ్మిదో షెడ్యూల్ లో బిల్లు చెర్చాలంటే , ముందుగా రాష్ట్ర గవర్నర్ ఆమోదం అవసరం అని, గతంలో తమిళనాడు బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదంకై, గవర్నర్ ఆమోదంతోనే పార్లమెంటుకు పంపించారని, అలా పంపితేనే బిల్లు చట్టబద్ధంగా, శాస్త్రీయంగా ఆమోదం లభిస్తుందని మరి కొంత మంది రాష్ట్ర పార్టీ నేతలు అంటున్నారని నరేందర్ తెలిపారు. బీసీ రిజర్వేషన్ బిల్లులు కేంద్ర ప్రభుత్వం ఆమోదం అవసరం లేదని ,రాష్ట్రాలకే అధికారం ఉందని, రాజ్యాంగంలోని ఆర్టికల్ 15(4), 16(4) ప్రకారం రాష్ట్ర ప్రభుత్వాలకు తొమ్మిదో షెడ్యూల్ తో సంబంధం లేకుండా, రిజర్వేషన్లు అమలు చేసుకునే పూర్తి అధికారం రాష్ట్ర ప్రభుత్వంకు ఉన్నదని మరి కొంతమంది రాష్ట్ర పార్టీల నేతలు ప్రకటనలు చేస్తున్నారని, బీసీ రిజర్వేషన్ల బిల్లులు అమలులో రాష్ట్ర ప్రభుత్వం, అఖిలపక్ష నేతలు సమన్వయంతో ముందుకు వెళ్లాలని నరేందర్ విజ్ఞప్తి చేశారు.

## రాష్ట్రస్థాయి ప్రశంస పత్రాన్ని అందుకున్న కమిషనర్ అయాజ్

**- ఆస్తి పన్నుల వసూళ్లలో మొదటి స్థానంలో నిలిచిన జమ్మికుంట.**
**- మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్.**

హుజురాబాద్ /జమ్మికుంట ఏప్రిల్ 04 (తెలంగాణ పత్రిక)జమ్మికుంట రాష్ట్ర స్థాయి కమిషనర్ లతో సి. డి. ఎం. ఏ. శ్రీదేవి అధ్యక్షతన ఏం. సి. ఆర్ , హెచ్. ఆర్. డి. హైద్రాబాద్ లో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశ అనంతరం రాష్ట్ర స్థాయిలో ఆస్తి పన్నుల వసూళ్లలో మొదటి స్థానంలో నిలిచిన జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ కు సి.డి. ఎం. ఏ. టి కె శ్రీదేవి చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని, మరియు ఎల్లప్పుడు ఉత్తమా ప్రతిభ కనబరుస్తున్నందున అవార్డ్ (కాన్సిస్టెంట్ అచీవర్ అవార్డు) గురువారం అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ అయాజ్ మాట్లాడుతూ జమ్మికుంట మున్సిపాలిటీ




పరిధిలోని మా మున్సిపల్ సిబ్బంది, ప్రజలు, ప్రజా ప్రతినిధులు, సామాజిక సంఘాల నేతల సహకారంతో ఇంత గొప్ప ప్రశంస పత్రాన్ని అందుకోగలిగామని, దీనికి సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## పోతిరెడ్డిపల్లి,లస్మక్కపల్లి అంగన్వాడి సెంటర్లో అలరించిన ప్రీస్కూల్ మేళ..

**- పౌష్టికాహారం తోనే పిల్లలకు ఆరోగ్యం..**

తెలంగాణ పత్రిక ప్రతినిధి, వీణవంక, ఏప్రిల్ 4.వీణవంక మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలోని అంగన్వాడి సెంటర్ -1, అంగన్వాడి సెంటర్ -2,లస్మక్కపల్లి గ్రామ అంగన్వాడి సెంటర్లలో శుక్రవారం ప్రీ స్కూల్ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులను ఉద్దేశించి అంగన్వాడి టీచర్లు.. పద్మావతి, సంధ్య, మల్లీశ్వరి లు మాట్లాడుతూ.. అంగన్వాడి కేంద్రాలు మహిళల పాలిట వరంగా మారాయని, అంగన్వాడి కేంద్రాల ద్వారా గర్భిణీలకు, బాలింతలకు, ప్రీస్కూల్ గుడ్లు, పాలు, బాలామృతం, కురుకురేలు లాంటి పౌష్టికాహారం అందిస్తూ, పిల్లల్లో ఆరోగ్య పరిరక్షణ కొరకై, నెలవారీగా ఆర్ బి ఎస్ కే వారి ఆధ్వర్యంలో ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, గర్భిణీలు, బాలింతలు ఆకుకూరలు, గుడ్లు, పాలు ఎక్కువ తీసుకోవాలని, వీటివల్ల రక్తహీనతను అధిగమించవచ్చునని, పౌష్టికాహార వాడకం వల్ల అంగన్వాడి పిల్లలలో గణనీయమైన మార్పులు వచ్చాయని, ప్రీ స్కూల్ పిల్లల సంరక్షణ కేంద్రాలుగా అంగన్వాడి కేంద్రాలు పనిచేస్తున్నారు. ప్రీస్కూల్ పిల్లలకు అసెస్మెంట్ కార్డులు ఆయా సెంటర్ల అంగన్వాడి టీచర్లు అందజేయడం




జరిగింది. ఈ కార్యక్రమంలో పోతిరెడ్డిపల్లి, లస్మక్కపల్లి గ్రామాల పరిధి అంగన్వాడి టీచర్లు,ఆయాలు సరోజన, లక్ష్మి , గర్భిణీలు, బాలింతలు, ప్రీస్కూల్ పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ చేతుల మీదిగా స్టేట్ లెవెల్ పురస్కారాన్ని అందుకున్న యువ చైతన్య దీపం ఫౌండేషన్ అధ్యక్షులు

వేములవాడ,ఏప్రిల్,4, తెలంగాణ పత్రిక.రాజన్న సిరిసిల్ల జిల్లా యువ చైతన్య దీపం ఫౌండేషన్ శేఖర్ సేనాపతి 12 సంవత్సరాల సేవా ప్రయాణానికి ఈ ప్రజా పాలనలో గౌరవ వేములవాడ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ శ్రీ ఆది శ్రీనివాస్ చేతుల మీదుగా ఈ యొక్క గౌరవ పురస్కారాన్ని ఈ రోజు వేములవాడ పట్టణంలో ఈ పురస్కారాన్ని అందుకోవడం జరిగింది. ఈ పురస్కారం జై భీమ్ ఫౌండేషన్ తరపున హైదరాబాద్ రవీంద్ర భారతి లో శేఖర్ సేనాపతి అందుకోవాల్సింది. కానీ కొన్ని కారణాలవల్ల ఆయన వెళ్లలేక ఈ పురస్కారం పోస్టులో, పంపడం జరిగింది. ఈరోజు ప్రభుత్వ విప్ చేతుల మీదుగా యువచైతన్య దీపం వ్యవస్థాపకులు శేఖర్ సేనాపతి తీసుకున్నారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు వేములవాడ



నియోజకవర్గ అధ్యక్షులు కాసర్ల భాస్కర్ అలాగే అర్బన్ అధ్యక్షులు జడల రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## తెల్ల రేషన్ కార్డు కలిగిన పేదలకు సన్న బియ్యం

**- పేదల లబ్ది కోసమే సన్నబియ్యం పంపిణి**
**- చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**



కొడిమ్యాల, ఏప్రిల్ 04 (తెలంగాణ పత్రిక) :ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందని ఎన్నికలలో ఇచ్చిన హామీల మేరకు సన్న బియ్యం పథకాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తెలిపారు. గురువారం కొడిమ్యాల మండల కేంద్రంలో సన్న బియ్యం పంపిణి కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని, గత 10 సంవత్సరాలలో లేని అభివృద్ధి పనులు ఏడాది కాలంలో చేపట్టామని, మీ ఆశీర్వదాలు ఉంటే రాబోవు 4 సంవత్సరాలలో మరింత అభివృద్ధి సాధిస్తామని, సాగు నీరు ఇబ్బంది కాకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజా సంక్షేమం కోసం ఎలాంటి షరతులు లేకుండా ప్రజా క్షేత్రంలో పనిచేస్తున్నామన్నారు. తరువాత కొండాపూర్ గ్రామానికి చెందిన గుండు బాబుకు చెందిన ఆవు గతంలో పెద్దపులి దాడిలో గాయపడి చనిపోయిన ఆవు యజమాని అయినా గుండు బాబుకి అటవీ శాఖ తరపున రూ.35,000 నష్టపరిహారం చెక్కు అందజేశారు. అలాగే కళ్యాణలక్ష్మి, షాది ముబారక్ రూ. 30,03,480 విలువగల 30 చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, సన్న బియ్యం లబ్ధిదారులు.మహిళలు పాల్గొన్నారు.

## సన్న బియ్యం పంపిణీ చేసిన ఘనత రేవంత్‌రెడ్డికే దక్కుతుంది..

**- మార్కెట్ కమిటీ చైర్మన్ కొమిరిశెట్టి విజయ తిరుపతి**

గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఏప్రిల్ 4రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం మల్లారెడ్డిపేట గ్రామంలో రేషన్ షాప్ లో సన్న బియ్యం పథకాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ కొమిరిశెట్టి విజయ తిరుపతి తహసీల్దార్ మారుతీ రెడ్డి కలిసి ప్రారంభించినారు ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్ కొమిరిశెట్టి విజయ మాట్లాడుతూ దేశంలో మొట్టమొదటి సారిగా సన్న బియ్యం పథకాన్ని తెలంగాణ రాష్ట్రంలో ప్రారంభించిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దక్కుతుందని తెలిపారు దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయని విధంగా తెలంగాణ రాష్ట్రంలో పేద కుటుంబాలకు సన్న బియ్యం తెలంగాణ ప్రభుత్వం అందజేస్తున్నదని తెలుపుతూ గత ప్రభుత్వం పది సంవత్సరాల కాలంలో పేదల అభివృద్ధికి కృషి చేయలేదన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ పాతూరి అంజిరెడ్డి. కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు



కొమిరిశెట్టి తిరుపతి, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు సతీష్ రెడ్డి,కాంగ్రెస్ ఎస్సీ సెల్ గ్రామ అధ్యక్షుడు కొంపెల్లి ఆంజనేయులు, రేషన్ డీలర్ కొండం ఎల్లం, నాయకులు శెట్టి రవి, బుచ్చల రాజీ రెడ్డి, పాతూరి రాజీ రెడ్డి, రమేష్ రెడ్డి, సుల్తాని ఎల్లారెడ్డి,బిచ్చల వెంకటరెడ్డి,జీవన్,చంద్రారెడ్డి,గుమ్మడి శ్రీనివాస్,జింక రాజం, లింగయ్య, కొండం బాలయ్య ,మేకల శ్రీనివాస్, మంజుల, మొగులాల దేవరాజ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన గందె కల్పన



కరీంనగర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 4 :మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశానుసారం కాంగ్రెస్ నాయకురాలు గందె కల్పన శుక్రవారం పలువురికి సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేశారు. ఆర్థిక స్తోమత అంతంత మాత్రంగానే ఉన్న బాధితులు అత్యవసర చికిత్సలకై సాయం కోసం సీఎంఆర్ఎఫ్ అభ్యర్థిస్తూ ఉంటారు , వారికి ఖరీదైన వైద్యం అవసరమయ్యే విధంగా స్థానిక ప్రజా ప్రతినిధులు సిఫారసు మేరకు మన ప్రభుత్వము సాయం అందిస్తుంది . అందులో భాగంగా చెక్కులు పొందిన వారు ఆనందం వ్యక్తం చేస్తూ సీఎం రేవంత్ రెడ్డి కి , అలాగే మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజ్ కుమార్ , శ్రీవాణి పాల్గొన్నారు.

## ఆయిల్ పామ్ రైతులకు అవగాహన సదస్సు



సారంగాపూర్ (తెలంగాణ దినపత్రిక)ఏప్రిల్ 4సారంగాపూర్ మండలంలో రేచపల్లి గ్రామంలో ఆయిల్ ఫామ్ సాగు ప్రోత్సహించడానికి వ్యవసాయ శాఖ లోహియా ఎడబుల్ ప్రైవేట్ లిమిటెడ్ వారి సహకారంతో ఆయిల్ ఫామ్ పంట మీద అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా మండల వ్యవసాయ అధికారి ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ. ఇదివరకే సారంగాపూర్ మండలంలో 200 ఎకరాలలో ఆయిల్ ఫామ్ సాగు చేపట్టడం జరిగింది. కొత్తగా ఆయిల్ ఫామ్ పంట సాగు చేయడానికి వచ్చే రైతులకు చెట్లకు 90 శాతం సబ్సిడీపై ఇవ్వడం జరుగుతుంది. ప్రస్తుతం ఆయిల్ పామ్ టన్ను ధర ఇరవై ఒక్క వెయ్యి ఉందని చెప్పారు. వారికి ప్రత్యాయపంటగా ఆయిల్ ఫామ్ చేపట్టాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ వెంకటేష్. రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రామాలయం ఆలయానికి చంద్రప్రభ వాహనం వితరణ చేసిన నాంపల్లి గౌడ్



గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఏప్రిల్ 4రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని అతి పురాతన శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయానికి సాయబు గారి రేణుక నాంపల్లి గౌడ్ దంపతులు 1లక్ష 21వేల రూపాయల విలువగల చంద్రప్రభ వాహనాన్ని విరాళంగా అందించారు చాలాకాలం నుండి రామాలయంలో చంద్రప్రభ వాహనం లోటును ఈ వాహన వితరణ వల్ల తీరిందని ఆలయ పునర్నిర్మాణ కమిటీ చైర్మన్ మల్లు గారి నరసయ్య గౌడ్ ఆలయ కమిటీ సభ్యులు భక్తులు ఆనందం వ్యక్తం చేశారు. అడగగానే స్పందించి చంద్రప్రభ వాహనాన్ని వితరణ చేసినందుకు నాంపల్లి గౌడ్ దంపతులకు ఆలయ కమిటీ తరపున కృతజ్ఞతలు తెలియజేశారు

## బీబీకే ఆధ్వర్యంలో శిల్పాదీదీ పోస్టర్ ఆవిష్కరణ

**- గొల్లపల్లి ఎస్ఐ, సిహెచ్ సతీశ్**

గొల్లపల్లి ఎప్రిల్ 04 (తెలంగాణ పత్రిక)దైవభక్తి కలిగి ఉండి సనాతన ధర్మాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని గొల్లపల్లి ఎస్సై సతీశ్ అన్నారు. గొల్లపల్లి మండలం భీంరాజ్‌పల్లిలో శ్రీరామనవమి సందర్భంగా బీబీకే ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను శుక్రవారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ, బీబీకే ట్రస్ట్ చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమన్నారు. అందులో భాగంగా డాక్టర్ శిల్పాదీదీ ప్రవచనాలు మారుమూల ప్రాంతాలకు విస్తరించేలా చేయడం భక్తులను సువర్ణ అవకాశమన్నారు. ఈ కార్యక్రమంలో బీబీకే ట్రస్ట్ అధినేత బొమ్మెన కుమార్, బీజేపీ మండల అధ్యక్షుడు కట్ట మహేశ్, లీడ్ ఇండియా శిక్షణ సమన్వయ కర్త తాడూరి శ్రీనివాస్, సత్యనారాయణ, వంశీకష్ణ, విశాల్‌రావు, రాజశేఖర్, నవీన్, ప్రశాంత్‌గౌడ్, మహేశ్ పాల్గొన్నారు.

# జై బాపు,జై భీమ్,జై సంవిదాన్ అభియాన్....

**- మహనీయుల ఆశయాలను కాపాడటంతో ప్రజలకు స్వేచ్ఛను ప్రసాదించిన రాజ్యాంగం.**
**- పాదయాత్ర ద్వారా రాజ్యాంగ గొప్పతనాన్ని ప్రజలకి తెలియజేయడం.**



హుజురాబాద్ ఏప్రిల్ 04 (తెలంగాణ పత్రిక)ఎఐసిసి మరియు టిపిసిసి పిలుపు మేరకు శుక్రవారం రోజు హుజురాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ దిశా నిర్దేశం తో జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరి రమేష్ ఆధ్వర్యంలో జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ధర్మారం లో ఒకటో వార్డు రెండో వార్డు లో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర చేపట్టడం జరిగింది. అనంతరం నాయకులు మాట్లాడుతూ అహింసా పద్ధతిలో పోరాటం చేస్తూ ప్రపంచానికి ఆదర్శంగా నిలిచి స్వాతంత్రం సిద్ధింపచేసిన మహాత్మా గాంధీతో పాటు ప్రజల స్వేచ్ఛ సమానత్వం కోసం రాజ్యాంగం రచించిన అంబేద్కర్ లను బిజెపి ఆర్ఎస్ఎస్ అవమాన పరుస్తున్నాయని మండిపడ్డారు. పార్లమెంట్ సాక్షిగా కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా అంబేద్కర్ కు వ్యతిరేకంగా చేసిన వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనం అన్నారు.. మహనీయుల ఆశయాలను కాపాడటంతో పాటు ప్రజలకు స్వేచ్ఛను ప్రసాదించిన రాజ్యాంగాన్ని పరిరక్షించడానికి కాంగ్రెస్ అగ్రనేత లోకసభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ అభియాన్ ర్యాలీ నిర్వహిస్తుందన్నారు. రాజ్యాంగ విలువలను కాపాడడానికి ప్రజల హక్కులను పరిరక్షించడానికి దేశవ్యాప్తంగా అన్ని పట్టణాలు గ్రామాలలో సామాజిక న్యాయం ఐక్యత కల్పించే ప్రధాన ఉద్దేశంతో రాజ్యాంగ పరిరక్షణ రాష్ట్రీయ పాదయాత్ర చేస్తున్నామని అన్నారు. ఈ పాదయాత్ర ద్వారా రాజ్యాంగ గొప్పతనాన్ని ప్రజలకి తెలియజేయడంతో పాటు మహనీయులను స్మరించేందుకు వారు చేసిన సేవలోను నేటి తరానికి తెలియజేయపరిచే ఉద్దేశంతో ఈ బృహత్తర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి ఇల్లంతకుంట దేవస్థాన మాజీ చైర్మన్ దేశిని కోటి, మాజీ కౌన్సిలర్లు బొంగోని వీరన్న, మారేపల్లి బిక్షపతి, పొనగంటి మల్లయ్య తో పాటు మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పూదరి రేణుక శివకుమార్, గౌడ్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బుడిగ శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాత సత్యం, ఎండి సలీం, పోతుల శ్రీనివాస్, ఎండి సంజు, పాతకాల అనిల్, పంజాల అజయ్, దొడ్డే నవీన్, రాజకుమార్, మైస మహేందర్, మేడి మహేందర్,



విజయ్, మారేపల్లి ఆంజనేయులు, దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

# ఓగులాపూర్ కళాకారుల కృషి అభినందనీయం...

**- కళాకారుల సంఘం అధ్యక్షులు బోల్ల కొమురయ్య**

కరీంనగర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 4: గ్రామీణ ప్రాంతాలలో అంతరించిపోతున్న కలలను నేటి తరానికి తెలియజేసేందుకు కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ఓగులాపూర్ గ్రామానికి చెందిన కళాకారుల కృషి అభినందనీయమని కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బోల్ల కొమురయ్య తెలిపారు. గత మూడు రోజులుగా ఓగులాపూర్ గ్రామంలో శ్రీ రామాంజనేయ భక్త భజన మండలి కళాకారుల ఆధ్వర్యంలో శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి జీవిత చరిత్ర నాటికను ప్రదర్శించారు కళాకారులనుఅభినందించడానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కొమురయ్య మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులో లేని సమయంలో పూర్వం గ్రామాలలో వివిధ వర్గాల వారికి చెందిన వారు వచ్చి గ్రామాల్లో నాటకాలు ప్రదర్శించే వారని, తెలియని చరిత్రను నేటి తరాలకు తెలియజేసేందుకు గ్రామీణ ప్రాంతాలలోని కళాకారులంతా ఐక్యమై చిరుతల రామాయణం, మహాభారతం,ఎల్లమ్మ కథ, శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి జీవిత చరిత్ర లాంటి నాటకాలను ప్రదర్శిస్తూ నేటితరం వారికి తెలియజేయడం శుభసూచికమని, రోజురోజుకు అంతరించిపోతున్న కళలను,కళాకారులను పాలక ప్రభుత్వాలు ప్రోత్సహించాలని, అందుకు ప్రభుత్వం తోడ్పాటును అందించాల్సిన అవసరం ఉందని



అన్నారు. ఓగులాపూర్ గ్రామంలో గతంలో చిరుతల రామాయణం నేడు వీరబ్రహ్మేంద్రస్వామి నాటక ప్రదర్శన చేయడం శ్రీ రామాంజనేయ భజన భక్త మండలి బృందం కృషి అభినందనీయమని ఓగులాపూర్ కళాకారులకు భవిష్యత్తులో కళాకారుల రాష్ట్ర కమిటీ ఎల్లవేళలా తోడ్పాటును అందిస్తామని కొమురయ్య అన్నారు. నాటక ప్రదర్శనకు సహకరిస్తూ కళాకారులను ప్రోత్సహించడానికి వారి కార్యక్రమానికి ఆర్థిక తోడ్పాటు అందించిన గ్రామ తాజా మాజీ సర్పంచ్, ఉప సర్పంచ్ బోయిని శ్రీనివాస్, కోమటిరెడ్డి శ్రీనివాస్ రెడ్డిలను అభినందిస్తున్నామని కళాకారుల కళలను అభినందిస్తూ వారిని మరింత ఉత్సాహ పరచడానికి



కళాకారులందరికీ మెమొంటోలు జ్ఞాపికలు బహుకరించిన బూడిద శైలజ,సదాశివ దంపతులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు కొమరయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాకారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి అందే స్వామి రాష్ట్ర, జిల్లా నాయకులు పెనుకుల తిరుపతి,అన్నాడి మల్లారెడ్డి, గట్టు మొగిలి,గోకులకొండ రవి,సంపత్ గౌడ్,సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు బూడిద సదాశివ,గ్రామ మాజీ సర్పంచ్ బోయిని శ్రీనివాస్,ఉప సర్పంచ్ కోమటి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కళాకారుల గ్రామ కమిటీ ఆఫీసు బేరర్స్ ఇల్లందుల రాజయ్య,కోమటి రెడ్డి ముత్యం రెడ్డి,శంకర శ్రీనివాస్, ఎంద్ర నారాయణ తదితరులు పాల్గొన్నారు

# బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఏప్రిల్ 6 నుండి 12 వరకు

**- చేపట్టాల్సిన 9 కార్యక్రమాలపై బిజెపి శ్రేణులకు దిశా నిర్దేశం చేస్తూ ప్రకటన విడుదల చేసిన మాజీ ఎమ్మెల్యే, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు..**

కరీంనగర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 4 :భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల లో భాగంగా ఈనెల 6 నుండి 12 వరకు కరీంనగర్ బిజెపి శ్రేణులు చేపట్టాల్సిన 9 అభియాన్ ప్రోగ్రాం వివరాలను తెలియజేస్తూ మాజీ ఎమ్మెల్యే, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు శుక్రవారం రోజున ప్రకటన విడుదల చేశారు. ఏప్రిల్ 6 పార్టీ ఆవిర్భావ దినోత్సవం రోజున జిల్లాలోని అన్ని పార్టీ కార్యాలయాల్లో , (మండలాలు, గ్రామాలు, పోలింగ్ బూత్ కేంద్రాలు ) కార్యకర్తల ఇళ్లలో పార్టీ జెండాను ఎగురవేసి, ఫోటోలు సెల్ఫీలు సోషల్ మీడియాలో పోస్ట్ చేయాలని సూచించారు. 6 నుండి 12వ తేదీ వరకు పార్టీ సూచించిన 9 అభియాన్ కార్యక్రమాలను విజయవంతంగా చేపట్టాలన్నారు. 1)దేవాలయం ,ఆస్పత్రులు, పాఠశాలలు లేదా వీధులలో స్వచ్ఛత అభియాన్ .2) వివిధ కేంద్ర ప్రభుత్వ పథకాలకు చెందిన పదిమంది లబ్ధిదారుల నివాసాలను సందర్శించి , సంభాషించడం, 3) అంగన్వాడీ కేంద్రం, పాఠశాల, పశు వైద్యశాల , ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పంచాయతీ



కార్యాలయం లేదా ఏదైనా ఇతర ప్రభుత్వ కార్యాలయాలను సందర్శించడం 4) సరస్సులు, చెరువులు, కుంటలు వంటి నీటి వనరుల్లో పరిశుభ్రత కార్యక్రమాలు 5) బిజెపి జెండాలు పట్టుకుని పార్టీ కార్యకర్తలతో కలిసి అన్ని వీధుల్లో ఊరేగింపు 6) కుల పెద్దల ఇళ్ళ సందర్శన 7) సీనియర్ బిజెపి కార్యకర్తలు, ఎమర్జెన్సీ కాలంలో అరెస్ట్ అయిన వాళ్లకు, కర సేవకులకు సన్మానాలు 8) బూత్ కమిటీ సమావేశం 9) గ్రామస్తులు లేదా బస్తీ వాసులతో సాయంత్రం రచ్చబండ కార్యక్రమాలు చేపట్టాలని సంకినేని వెంకటేశ్వరరావు సూచించారు.

# ఎస్సీ,ఎస్టీ వర్గాల అభివృద్ధికి అధికారులు మానవియ కోణంలో స్పందించి వారి అభ్యున్నతికి కృషి చేయాలి

**- రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య**

జగిత్యాల జిల్లా, ఏప్రిల్ 04 (తెలంగాణ పత్రిక) :జగిత్యాల కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో ఎస్సి, ఎస్టి అభివృద్ధి సంక్షేమ పథకాలపై తెలంగాణ రాష్ట్ర ఎస్సి, ఎస్టి కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, కమిషన్ సభ్యులు నీలాదేవి, శంకర్, రాంబాబు నాయక్, లక్ష్మి నారాయణలతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఎస్టీ కమిషన్ చైర్మన్, సభ్యులకు ఐడిఓసి వద్ద అడిషనల్ కలెక్టర్ బి.ఎస్. లత సాదరంగా స్వాగతించారు. పోలీసు వారిచే గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం జిల్లాలో వివిధ శాఖల ద్వారా అమలు చేస్తున్న ప్రభుత్వ కార్యక్రమాల వివరాలను, విద్య, వైద్య, సంక్షేమ రంగంలో ఎస్సీ, ఎస్టీ వర్గాల ప్రజలకు అందిస్తున్న సదుపాయాలను అడిషనల్ కలెక్టర్ వివరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ వెంకటయ్య మాట్లాడుతూ జిల్లాలో ఎస్సి, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు పూర్తిగా వారికే కేటాయించాలని, నిధులు పక్కదారి పడకుండా చూడాలని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగాల్లో రూల్ అఫ్ రిజర్వేషన్ తప్పకుండ పాటించాలని అన్నారు. ఎస్సి, ఎస్టీల అభ్యున్నతికి అధికారులు ప్రత్యేక ద్రుష్టి సారించాలని అన్నారు. ఎస్సి, ఎస్టి సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకి ఎలాంటి ఇబ్బందులు లేకుండా మౌళిక వసతులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఎస్సి,



ఎస్టిలకి సంబదించిన భూములపై కేస్లు త్వరగా పరిష్కరించాలని తెలిపారు. ఎస్సి, ఎస్టి అట్రాసిటీ చట్టంపై అధికారులు ప్రజలకి అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రతినెల చివరి రోజున ఖచ్చితంగా పౌర హక్కుల దినోత్సవం జరిగేలా చూడాలని, హెడ్ కానిస్టేబుల్, ఆర్ ల ద్వారా నిర్వహిస్తున్నారని అలా చేయకుండా తహసీల్దార్, ఎస్ఐలు పౌరహక్కుల దినోత్సవంకి హాజరు అయి ప్రజలకి చట్టంపై అవగాహన కల్పించాలని సూచించారు. ధర్మపురి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అడ్లురి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూవిద్యా హక్కు చట్టాన్ని అమలుకు కమిషన్ తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. గదేపల్లి పరిధిలో ప్రభుత్వ భూములను కొంతమంది ఆక్రమించారాని, ఆ భూములను పరిరక్షించాలని కోరారు. మాజీ



ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూవిద్యా చట్టాన్ని తూచ తప్పకుండ పాటించాలని కోరారు. ప్రయివేట్ విద్యా సంస్థలలో పేదలకు 25 శాతం సీట్లను ఖచ్చితంగా కేటాయించాలని అన్నారు. అనంతరం రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్, సభ్యులను జిల్లా అధికారులు, ఉద్యోగులు, వివిధ దళిత వర్గాల నాయకులు, ప్రజలు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, ఆర్డివోలు మధు సుధన్, జివాకర్ రెడ్డి, శ్రీనివాస్, జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి రాజ్ కుమార్, డీఎస్పీలు రఘు చందర్, రాములు, జిల్లా అధికారులు, తహసీల్దారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న సిరిసిల్ల పట్టణంలోని నారాయణ



రాజన్న సిరిసిల్ల,ఏప్రిల్ 4 (తెలంగాణ పత్రిక) పాఠశాలలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే సంబరాలు గురువారం రాజన్న సిరిసిల్ల జిల్లాలోని నారాయణ పాఠశాలలో గ్రాడ్యుయేషన్ వేడుకలు ఘనంగా జరిపారు ఇందులో భాగంగా ఈ కిడ్స్ విద్యార్థినీ విద్యార్థులతో పాటు ఈ చాంప్స్ విద్యార్థులు ఉన్నారు ప్రతి విద్యార్థికి కాన్వకేషన్ సర్టిఫికెట్స్ ముఖ్యఅతిథిలా చేతుల మీదుగా అందించారు అనంతరం విద్యార్థులు ఆటపాటలతో పాటు నాట్యాలు చేశారు ఈ కార్యక్రమంలో జి ఎం గోపాల్ రెడ్డి గారు డీజీఎం వెంకటరమణారెడ్డి గారు ఏజిఎం చైతన్య రావు గారు ఆర్ఐ సత్యం రావు గారు ప్రిన్సిపాల్ జిమోల్ గారు కోఆర్డినేటర్స్ శ్రావణి మేడం రవళి ప్రియ గారు అకాడమిక్ డీన్ మహేష్ గారు ఏవో రాజేశం గారు వైస్ ప్రిన్సిపల్ రజిత మేడం చైతన్య మేడం ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# పదోన్నతి పొందిన భాష పండితులకు శిక్షణ




సిరిసిల్ల టౌన్ ఏప్రిల్ 4(తెలంగాణ పత్రిక)రాజన్న సిరిసిల్ల జిల్లా లోని తెలుగు , హిందీ పాఠశాల సహాయకులు 190 మందికి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గీత నగర్ లో ఒకరోజు శిక్షణ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నూతనంగా ప్రమోషన్ పొందిన ఉపాధ్యాయులు అందరికీ, శిక్షణ అందించిన ఆర్పి లకు 200 మంది ఉపాధ్యాయులకు రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ ఆర్ యు పి పి జిల్లా అధ్యక్షుడు గోనే బాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి చైతన్య లు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు గోనె బాల్రెడ్డి మాట్లాడుతూ పేద విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులందరికీ భాషా కౌశలాలను శక్తివంచన లేకుండా నేర్పించి వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలని కోరారు. ఉన్నత ఫలితాలు సాధించేలా విద్యార్థినీ విద్యార్థులను తీర్చి దిద్దాలన్నారు. ఈ కార్యక్రమంలో తమ వంతు సహకారంగా ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా భాషలను బోధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు గుర్రం అంజయ్య, కార్యదర్శి చంద్రం, జిల్లా ఉపాధ్యక్షులు న్యాత రమేష్, అనుమల మల్లయ్య, నర్రా అంజన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఇందూర్ పట్టణ అభివృద్ధికి సానుకూలంగా స్పందించిన ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ ఐఏఎస్





నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)ఏప్రిల్:-4 ఢిల్లీ నిర్మాణ్ భవన్ లోని కేంద్ర గృహనిర్మాణ అండ్ పట్టణ అభివృద్ధి మంత్రిత్వ శాఖ ప్రధాన కార్యదర్శి కటికితల శ్రీనివాస్ ఐఏఎస్ ని నిజామాబాద్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా ఎంపీ అరవింద్ ధర్మపురి సమక్షంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా నగర సుందరికరణ, రోడ్స్, పార్క్ వంటి నిర్మాణాల అంశాలను చర్చించినట్లు తెలియజేసారు.దీనికి సానుకూలంగా స్పందించిన ప్రధానకార్యదర్శి కటికితల శ్రీనివాస్ ఐఏఎస్ నిజామాబాద్ జిల్లా అభివృద్ధికి కావలిసిన సహాయసహకారాలు ఎల్లప్పుడు ఉంటాయని తెలియజేసారన్నారు.నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గన్ని స్మార్ట్ సిటీ మాదిరిగా అభివృద్ధి చేయడమే తన లక్ష్యంగా పని చేయడం జరుగుతుందని ఎంపీ అరవింద్ ధర్మపురి సహకారంతో ఇందూర్ అర్బన్ అభివృద్ధికి కేంద్రం నుండి నిధులు వచ్చేల కృషి చేస్తానని అని తెలియజేసారు చేసారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు మొరెపల్లి సత్యనారాయణ,జ్యోతి అండ్ లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

# "మహనీయుల విగ్రహావిష్కరణ అభినందనీయం..

### - ఎమ్మెల్యే మదన్ మోహన్ ఎస్సి కార్పొరేషన్ చైర్మెన్ ప్రీతం

ఎల్లారెడ్డి, ఏప్రిల్4(తెలంగాణ పత్రిక ):దేశ ఔన్నత్యాన్ని చాటిన మహనీయులను స్మరిస్తూ విగ్రహాలను ఏర్పాటు చేయటం అభినందనీయమని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ అన్నారు.సదాశివనగర్ మండల కేంద్రంలో రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతంతో కలిసి మౌర్య అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్ ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షులు భాగయ్య సమక్షంలో ఏర్పాటు చేసిన మహనీయుల విగ్రహాన్ని ఆవిష్కరించారు.మొదటగా మండల కేంద్రంలో నంది విగ్రహం నుంచి ర్యాలీగా బయలుదేరి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు.అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ.....మహనీయుల ఆశయ సాధనకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని చెప్పారు.మహనీయుల విగ్రహాలు ఆవిష్కరించడం అభినందనీయమని అన్నారు.మహనీయుల ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం చదువుతోనే సాధ్యపడుతుందన్నారు.ఆధునిక భారతదేశంలో మొట్ట మొదటి సామాజిక ఉద్యమకారులు మహాత్మా జ్యోతిరావుపూలే అని,మహిళలను విద్యా వంతులుగా తీర్చిదిద్దేందుకు తన భార్యను ఉపాధ్యాయురాలుగా తీర్చిన ఘనత పూలేదేనని వారు కొనియాడారు.జ్యోతిభాపూలేని గురువులుగా ప్రకటించుకొని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విద్య,రిజర్వేషన్లు మరియు మహిళల హక్కులకు సంబంధించిన అన్నింటిని రాజ్యాంగంలో పొందుపరిచారని తెలిపారు.మహనీయుల త్యాగాలను స్మరించుకుని ఆ స్ఫూర్తితో ప్రతి బహుజన బిడ్డలు, విద్యార్థులు ముందుకు వెళ్లాలని వారు సూచించారు.మహనీయుల విగ్రహాలు ఆవిష్కరించడం అభినందనీయమని ఎమ్మెల్యే అన్నారు.మహనీయుల ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం చదువుతోనే సాధ్యపడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ప్రముఖవక్త ఉస్మానియా యూనివర్సిటీ ప్రిన్సిపాల్ కాశీం,ఏఎంసి చైర్మెన్ సంగ్యానాయక్,మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగారెడ్డి,సేవాదళ్ జిల్లా అధ్యక్షులు లింగాగౌడ్,ఎస్సి సెల్ మేడ్చల్ అధ్యక్షులు పత్తి



కుమార్,ఎస్సి సెల్ జుక్కల్ అధ్యక్షులు అరవింద్,సీడీసి చైర్మెన్ ఇర్షాద్,ఏఎంసి వైస్ చైర్మెన్ రాజిరెడ్డి,మాజీ వైస్ చైర్మెన్ రాజేందర్,కవీన్,సంపత్ గౌడ్,సురేందర్ రాథోడ్,అన్వేష్ గౌడ్,సదక్ అలీ,గణేష్ నాయక్,రాజయ్య,నాగేశ్వర్ వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

# రోజు రోజుకి ఐపీఎల్ టోర్నీకి క్రీడ ఆదరణ పెరుగుతుంది

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్:-4 టాటా ఐపీఎల్ గతంలో కంటే పెద్దదిగా, వినోదాత్మకంగా, ఉత్తేజకరంగా మారిందని, రోజు రోజుకి క్రికెట్ క్రీడ వీక్షకులు పెరుగుతున్నారని బీసీసీఐ ప్రతినిధి గాజుల మోహన్, నిజామాబాద్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ సెక్రెటరీ వెంకట్ రెడ్డి లు అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఇందూర్ క్రికెట్ ప్రేమికుల కోసం నగరంలోని ఉమెన్స్ కాలేజ్ గ్రౌండ్లో శని ఆదివారలు ఫ్యాన్స్ పార్క్ ఏర్పాటు చేస్తున్నామని క్రీడా ప్రేమికులు ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని కోరారు. ఈలలు, చీర్స్, ఫేస్ పెయింట్, అరుపులు, వెర్రి విన్యాసాలు, ఈసారి అంతా అభిమానుల గురించే! క్రికెట్, క్రీడలు, ఇష్టమైన జట్లు మరిన్నింటిపై అభిమానులు తమ ప్రేమను వ్యక్తం చేయడంతో, ఐపీఎల్ 2025 అభిమానులను ఫ్యాన్ పార్క్లతో తీసుకువస్తున్నదని, దేశంలోని 50 నగరాల్లో అభిమానులను తాకుతూ, ఫ్యాన్ పార్క్ దేశవ్యాప్తంగా ఐపీఎల్ ఫీవర్ను ఆక్రమించుకోనున్నాయన్నారు.ప్రతి వేదిక కూడా ఈ యాక్షన్ను ప్రత్యక్ష ప్రసారం చేస్తుంది, ప్రతి ఉత్కంఠభరితమైన క్షణాన్ని పెద్ద తెరలపై బంధించి, అభిమానులకు స్టేడియం లాంటి అనుభవాన్ని అందిస్తుంది. ప్రవేశం పూర్తిగా ఉచితమని ఐపీఎల్ అధికారిక స్పాన్సర్ల సంగీతం, వస్తువులు, ఆహార దుకాణాలు, పానీయాలు కొన్ని వినోద కార్యక్రమాలతో ఆనందం ఉత్సాహం రెట్టింపు అవుతాయన్నారు. కాబట్టి ఏ అభిమాని కూడా దీన్ని మిస్ చేసుకోవద్దు అన్నారు.ఈ సరదా అంతా చూస్తుంటే, అభిమానులు స్టేడియంలో తమ జట్లను ప్రోత్సహిస్తున్నట్లు అనిపించవచ్చు! థ్రిల్ మరియు ఉత్సాహాన్ని పెంచడానికి, ఫ్యాన్ పార్క్లకు వచ్చే సందర్శకులు తమ అభిమాన జట్టు, ఆటగాడు లేదా క్రికెట్ పట్ల తమ ప్రేమను వ్యక్తపరచడం ద్వారా తమ అభిమానుల క్షణాన్ని ప్రదర్శించడానికి అర్హులన్నారు.ప్రతి సీజన్ మునుపటి కంటే పెద్దదిగా మారుతున్నందున, ఈసారి 10 లక్షలకు పైగా క్రికెట్




అభిమానులు ఫ్యాన్ పార్కుల వద్ద ఈ పిచ్చిని అనుభవించే అవకాశం ఉందన్నారు..ఇందూర్ నగరంలోని ఫ్యాన్ పార్క్లో అభిమానుల సంఘాన్ని సజీవంగా తీసుకురావాలని బౌండరీలు, హ్యాట్రిక్లు స్పిన్ హిట్లను చూడండని విజ్ఞప్తి చేశారు.

# ధాన్యం సేకరణ వివరాలను పక్కాగా నమోదు చేయాలి

### - రైతులకు తప్పనిసరిగా రసీదులు అందించాలి
### - కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)ఏప్రిల్:-4కొనుగోలు కేంద్రాలలో వరి ధాన్యం సేకరణకు సంబంధించిన పూర్తి వివరాలను రిజిష్టర్ లలో నమోదు చేయాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు కేంద్రాల నిర్వాహకులను ఆదేశించారు. రైతుల నుంచి ధాన్యం సేకరించిన వెంటనే వారికి తప్పనిసరిగా రసీదులు అందించాలని అన్నారు. రెంజల్ మండలం దూపల్లి, దండిగుట్ట, రెంజల్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ శుక్రవారం పరిశీలించారు. ప్రతిరోజు ఎంత పరిమాణంలో వరి ధాన్యం సేకరిస్తున్నారు, ఎన్ని లారీల లోడ్ల ధాన్యం రైస్ మిల్లులకు పంపించారు తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. దూపల్లి, దండిగుట్ట కొనుగోలు కేంద్రాలలోని రిజిస్టర్లలో వివరాలు సరిగా నమోదు చేయకపోవడంతో అసంతృప్తి వ్యక్తం చేశారు. రిజిస్టర్లలో విధిగా వివరాలు రాయాలని, రైతులకు కూడా ధాన్యం రకం, ఎంత పరిమాణంలో వారి నుండి ధాన్యం సేకరించారు తదితర వివరాలతో కూడిన రసీదు ఇవ్వాలని ఆదేశించారు. ట్రక్ షీట్లు వచ్చిన వెంటనే ట్యాబ్ ఎంట్రీలు చేయాలని, తద్వారా రైతులకు సకాలంలో బిల్లుల చెల్లింపులు జరుగుతాయని అన్నారు. ప్రతి కేంద్రంలో సరిపడా గన్ని బ్యాగులు, గ్రెయిన్ క్యాలీపర్లు, మాయిశ్చర్





మీటర్లు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సీజన్ లోనే తొలిసారి కొనుగోలు కేంద్రాలను నిర్వహిస్తున్న ఐకేపీ మహిళా సంఘాలకు ధాన్యం సేకరణ ప్రక్రియలో సహకారం అందించాలని సొసైటీల సీఈఓ లకు సూచించారు. ధాన్యం లోడింగ్, అన్ లోడింగ్ త్వరత్వరగా జరగాలని, హమాలీల కొరత, లారీల కొరత తలెత్తకుండా ప్రణాళికాబద్ధంగా పని చేయాలన్నారు. ధాన్యం తూకంలో తేడాలు లేకుండా పారదర్శకత పాటించాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల ఆవరణలో రైతులు ఆరబెట్టిన ధాన్యాన్ని కలెక్టర్ పరిశీలించి, పలు సూచనలు చేశారు. బాగా ఆరబెట్టి, శుభ్రపరిచిన ధాన్యాన్ని కేంద్రాలకు తెచ్చి పూర్తిస్థాయి మద్దతు ధర పొందాలని అన్నారు. రబీ సీజన్ ధాన్యం సేకరణ కోసం ఈసారి జిల్లాలో 700 పైచిలుకు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని, ఇప్పటికే 100 వరకు కేంద్రాలు అందుబాటులోకి వచ్చాయని కలెక్టర్ ఈ సందర్భంగా వెల్లడించారు. వరి కోతలు పూర్తయ్యి, ధాన్యం దిగుబడులు రావడం ప్రారంభం అవుతున్న విధంగా ఆయా ప్రాంతాలలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఈసారి సుమారు యాభై శాతం వరకు కేంద్రాలను ఐకేపీ మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని, ధాన్యం సేకరణలో జాప్యానికి తావు లేకుండా చర్యలు తీసుకున్నామని తెలిపారు. రైతులు తెచ్చిన ధాన్యం నాణ్యతా ప్రమాణాలకు లోబడి ఉన్నట్లయితే, వెంటనే తూకం జరిపి, నిర్దేశిత రైస్ మిల్లులకు పంపడం జరుగుతోందని అన్నారు. కలెక్టర్ వెంట డీఆర్డీఓ సాయాగౌడ్, డీఎస్ఓ అరవింద్ రెడ్డి, డీసీఓ శ్రీనివాస్, డీపీఎం సాయిలు, తహసీల్దార్ శ్రవణ్ కుమార్, ఐకేపీ ఏపీఎం చిన్నయ్య తదితరులు ఉన్నారు.

# ఆయన దళిత జన బాంధ వుడు నేడు బాబు జగ్జీవన్ రామ్ జయంతి...

### - వైద్య.శేషారావు సీనియర్ లెక్చరర్

కామారెడ్డి ఏప్రిల్ 4,(తెలంగాణ దిన పత్రిక జిల్లా ప్రతినిధి)ఆయన భారత రాజకీయాల్లో చెరగనిముద్రవేసినవ్యక్తి.ఆనాటి కాలమాన పరిస్థితుల్లో ఉ న్న సామాజిక అసమానతలు నిర్మూలించేందుకు కృషి చేసి దేశానికి స్వాసంత్ర్యం కోసం పరితపించిన జన నాయకు డు.ధీరోదత్త దేశభక్తి, స్వాతం త్ర్య కాంక్ష,సామాజిక సమన త్వ కాంక్ష తో అలుపెరుగని పోరాటం చెసిన బాబు జగ్జీవన్ రాం 1908 లో ఏప్రిల్ 5 బీహార్ రాష్ట్రంలో ని చాంద్వా భోజ్పూ ర్ జిల్లా బీహార్ రాష్ట్రంలో చ మర్ కులంలో జన్మించారు. కుల సమస్యతో పాటు సహా దేశంలోని అనేక సమస్యలు పరిష్కారం కావాలంటే దేశానికి స్వతంత్రం కావాలని బలంగా నమ్మారు అస్పృశ్యుల ఉద్ధర ణకు 1928లో" రవిదాస్ మహాసభను" ఏర్పాటు చేశా రు హరిజనులు అపరిశుభ్ర మైనవృత్తులను విడనా డాల ని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం,ఆరోగ్యనియమాలను పాటించడం మద్య పానాన్ని మానడం వంటి అం శాలను కార్యకర్తలు చేపట్టే లాగా అవగాహన కార్యక్రమా లు నిర్వహించారు నిరక్షరాస్య తను తొలగించడానికి రాత్రిపూ ట వయోజన పాఠశాలలునిర్వ హించేలా చూశారు. 1934లో బీహార్ లో భూకంపం వచ్చిన ప్పుడు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. దళితులంద రినీ సంఘటితపరచి 1934లో కలకత్తాలోని తొలి అఖిలభార త రవిదాస్ మహాసభనుఏర్పా టు చేశారు. బీహార్ శాసనసభ కు 1935లో జరిగిన ఎన్నికల్లో మొత్తం పదిహేను ఎస్సీ రిజ ర్వుడు స్థానాలకు జగ్జీవన్ రా మ్ నిలిపిన అందరుగెలిచారు. వారిలో 14 మంది ఏకగ్రీవంగా నెగ్గడం మరో విశేషం. 1936 లో బీహార్ శాసనమండలికి నామినేట్ అయ్యారు 1930 లో గాంధీజీ దృష్టిలో పడ్డారు. కాన్పూర్లో జరిగిన "ఆలిండి యా డిప్రెసెడ్ క్లాసెస్ లీగ్" మహాసభలకు అధ్యక్షత వ హించారు ఈ సభలను మహా త్మా గాంధీ ప్రారంభించడం ఒక విశేషం వ్యక్తిగత సత్యాగ్రహం క్విట్ ఇండియా ఉద్యమాల్లో పాల్గొని జైలుకువెళ్లారు.స్వతం త్రం తర్వాత రాజ్యాంగం లో చేర్చిన దళితుల హక్కులను కాపాడడానికి ఎంతగానో కృషి చేశారు. భారతదేశంలో సుదీ ర్ఘకాలం క్యాబినెట్ మంత్రిగా ఉన్న రికార్డ్ ఆయన సొంతం. కేంద్రంలో కార్మిక కమ్యూనికే షన్, రవాణా ,రైల్వే ఉపాధి పునరావాసం, ఆహార' వ్యవ సాయ మంత్రి పదవి నిర్వహిం చారు. ఆయన పేరుకు ముం దు బాబు అనే పదం చేర్చి గౌరవంగా పిలుచుకోవడం చూ స్తే ఆయన ప్రజా జీవితంలో ఎంతగా కలిసిపోయారో అర్థం చేసుకోవచ్చు. అటువంటి మహానుభావుడు 1986 జూలైలో ఆరవ తేదీన తుది శ్వాస విడిచారు. అంతకు ముందు ఏడాది ఆయన జన్మదినోత్సవాన్ని సమతా దివాస్ గా జరుపు కోవడం విశేషం.1974 కరువు సమ యంలో ఆహార సంక్షోభాన్ని నివారించడానికి ప్రత్యేకంగా అదనపు మంత్రిత్వ శాఖను నిర్వహించమని కోరగా సమ్మతి తెలపడం అతని పనితనానికి నిదర్శనం. 1971లో ఇండో పాక్ యుద్ధం జరిగిన సమయంలో బంగ్లా దేశ్ ఏర్పాటుకుసుగమయింది. భారతదేశ వ్యవసాయ విధా నాన్ని హరిత విప్లవానికి ఇతని కృషి చాలా గొప్పది. 1977లో కాంగ్రెస్ పార్టీని విడిచిపెట్టి జన తా పార్టీ లో చేరాడు తర్వాత కాంగ్రెస్ పార్టీ డెమోక్రసీ పార్టీతో పాటు భారత ఉప ప్రధానమం త్రిగా పనిచేశాడు. 1981లో జాతీయ కాంగ్రెస్ జై ను స్థాపిం చాడు అతని మరణం తర్వా త అతను స్వతంత్ర భారత దేశం మొట్టమొదటి క్యాబినె ట్లో చివరిగా జీవించి ఉన్న చివ రి తాత్కాలిక మంత్రి జీవించి ఉన్న చివరి సభ్యుడు.



## ఢిల్లీ అధినేత్రి, ముఖ్యమంత్రి రేఖ గుప్తాను ఎంపీ అరవింద్ ధర్మపురి సమక్షంలో కలిసి అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్



నిజామాబాద్ జిల్లా (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) ఏప్రిల్4: ఢిల్లీ నూతన ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన శ్రీమతి రేఖ గుప్తా ని ఇందూర్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా,ఎంపీ అరవింద్ ధర్మపురి సమక్షంలో ఢిల్లీ సచివాలయంలో కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. బిజెపి ప్రభుత్వం మహిళలకు పెద్ద పిటా వేస్తుంది అనడానికి ఒక సాధారణ కుటుంబం నుండి వచ్చిన రేఖ గుప్తా ని ముఖ్యమంత్రిగా చేయడమే అందుకు నిదర్శనం అన్నారు.బిజెపి పార్టీలో నిబద్ధతతో పని చేస్తే కార్యకర్తలను సైతం పార్టీ అందలం ఎక్కిస్తుందని అలా సంఘ్ నుండి సామాన్య కార్యకర్తగా నేడు ఢిల్లీకి అధినేత్రి గా బాధ్యతలు స్వీకరించిన రేఖ గుప్తా ఆదర్శం అన్నారు. మహిళలను రాజకీయంగా రాణించాలి అనే ఉద్దేశంతోనే బిజెపి మహిళా రిజర్వేషన్ బిల్ కూడా తీసుకురావడం జరిగింది అన్నారు. అవినీతి అప్ ప్రభుత్వా న్ని ఢిల్లీ ప్రజలు చీపురుతో ఊడ్చి చెత్త బుట్టలో వేసారన్నారు. నరేంద్ర మోదీ నాయకత్వాన్ని దేశాప్రజలందరు కోరుకుంటున్నారని డబుల్ ఇంజన్ సర్కార్ తోనే రాష్ట్రాల అభివృద్ధి జరుగుతుందని అన్నారు.ఢిల్లీ లో ఎగిరిన కాషాయ జెండా తెలంగాణలో గల్లీ, గల్లీలో ఎగురుతుందని ధీమా వ్యక్తం చేసారు.

# ఆర్టీసీ కార్మికుల జీవితాలను గాలికి వదిలేసిన ప్రభుత్వాలు

### యాజమాన్యం పనిభారం పెంచి వేధింపులు, కక్ష సాధింపులు చేస్తున్నారు.- చిన్న చిన్న తప్పిదాలకు పనిష్మెంట్లు ఇస్తున్నారు-కార్మికులు మానసిక వేదనతో ఏడుస్తున్నారు -టి.ఎం.యు రాష్ట్ర అధ్యక్షులు ఏ.ఆర్.రెడ్డి





నిర్మల్ జిల్లా (ప్రతినిధి) తెలంగాణ పత్రిక ఏప్రిల్ 04: గత ప్రభుత్వ పాలకుల నిరంకుశ పాలనలో అతలాకుతలమైన ఆర్టీసీ కార్మికుల బ్రతుకులు. ప్రభుత్వాలు మారిన ఆర్టీసీ కార్మికుల బతుకులు మారక పాయె,ముఖ్యమంత్రులు మారిన ఆర్టీసీ కార్మికుల తలరాతలు మారకపాయె. ఎన్నికల్లో హామీలిచ్చిన ప్రస్తుత ముఖ్యమంత్రి ఉలుకు పలుకు లేదాయే, గత ముఖ్యమంత్రి తెచ్చిన విలీన ప్రక్రియ గేజిట్‌కి ఇప్పటి ముఖ్యమంత్రి ఆపాయింట్ డేట్ ఇవ్వక పాయె.. ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు గడుస్తున్న ఆర్టీసీ గురించి ప్రస్తావనే లేదాయే..

అన్ని విధాలుగా ఆర్టీసీ కార్మికులను కాపాడుకుంటామని, ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా జీత బత్యాలు ఇస్తామని ప్రభుత్వ ఉద్యోగికి ఉన్న అన్ని పథకాలు ఆర్టీసీ కార్మికునికి చెందేలా చేస్తామన్నారు. పెండింగ్ లో ఉన్న అన్ని సమస్యలు నెరవేరుస్తామని హామీ ఇచ్చారు.

తెలంగాణ ఉద్యమంలో ఆర్టీసీ కార్మికుల పాత్ర చాలా గొప్పదని ఆర్టీసీని తెలంగాణ ప్రభుత్వం ఈ సమాజం గుర్తిస్తుందని చెప్పి హామీలన్ని తుంగలో తొక్కారు. సం. లు దాటినా సంస్థ గురించిన ప్రస్తావనే లేదాయే..! ఇప్పటికైనా ముఖ్యమంత్రి చొరవ చూపాలి. ఆయనే రంగంలో దిగాలి. పాత డి.ఏ ఏరియర్స్ ఇవ్వాలి. 2017 పేస్కేల్ కు సంబంధించిన ఏరియర్స్ ఇవ్వాలి.

2021 కొత్త పి.ఆర్.సి ఇవ్వాలి. రాష్ట్ర ప్రభుత్వంలో ఆర్టీసీని విలీనం చేసే ఆపాయింట్ డేట్ ప్రకటించాలి. ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా అన్ని సౌకర్యాలు కలిపించాలి. గత 11సం. రాల నుండి ఆర్టీసీ కార్మికుడు కష్టపడి ఏడుస్తూ జీవనం సాగిస్తున్నాడు. యాజమాన్యం పనిబారం పెంచింది. వేధింపులు కక్ష సాధింపులు చేస్తున్నారు. చిన్న చిన్న తప్పిదాలకు పనిష్మెంట్లు ఇస్తున్నారు. యాజమాన్యం కార్మికులకు ఇచ్చే డబ్బులు ఇవ్వకుండా కార్మికుడు రూపాయి, రూపాయి కూడబెట్టుకున్న పి.ఎఫ్, సి.సి.ఎస్ డబ్బులు కాజేస్తుంది. ప్రభుత్వం స్పందించి సి.సి.ఎస్.డబ్బులు పి.ఎఫ్.డబ్బులు ఇప్పించాలి. సంస్థకు 100% ఓ.ఆర్ వస్తుంది. ఇప్పుడు ఇవ్వకుంటే ఎప్పుడిస్తారు. ఇంకా మమ్మల్ని ఏమారుస్తూ మా జీవితాలకి అర్థం లేకుండా చేయకండి. సంస్థ ఎదుగుదల కోసం మేమంతా అహర్నిశలు కష్టపడుతున్నాం. ఇకనైనా మా సమస్యలను గుర్తించండి. అంటూ రాష్ట్ర యూనియన్ అధ్యక్షులు ఎర్ర రాంచంద్రా రెడ్డి మరోమారు ఆర్.టీ.సి కార్మికుల పక్షాన ప్రభుత్వానికి గుర్తు చేశారు.

# గుప్త నిధుల పేరిట హైదరాబాద్ వాసికి 4లక్షల 50వేల టోకరా..

### - మాయ మాటలు నమ్మి మోసపోయిన వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదుతో దుండగుల గుర్తింపు
### - ఇలాంటి విషయాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసుల సూచన




నిర్మల్ జిల్లా (ప్రతినిధి) తెలంగాణ పత్రిక ఏప్రిల్ 03: గుప్త నిధులు ఉన్నాయని ఓవ్యక్తిని నలుగురు దుండగులు నమ్మించి రూ.4 లక్షల 50,000 వేలు కాజేసిన ఘటన నిర్మల్ జిల్లా కడెం మండలం లో చోటుచేసుకుంది. ఈ ఘటనపై నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణ కే ంద్రంలోని పోలీస్ స్టేషన్లో ఏఎస్పి రాజేష్ మీనా విలేకరుల సమా వేశంలో వివరాలు వెల్లడించారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాద్ కి చెందిన మహమ్మద్ అగ్బర్ అనే వ్యక్తిని హైదరాబాద్ లో అక్కడే డ్రైవర్ గా విధులు నిర్వహిస్తున్న ఖానాపూర్ మండలం లోని గోసంపల్లి గ్రామానికి చెందిన నరేష్ అనే వ్యక్తి తమ గ్రామ సమీప ంలో గుప్త నిధులు నుండి తీసిన అరకిలో బంగారం ఉందని నాలుగు లక్షల 20వేలకు మొత్తం ఇస్తామని మాయమాటలు చెప్పి న మ్మించి తమ గ్రామానికి పిలిచి అక్కడే మరో నలుగురు స్నేహితు లతో కలిసి కడెం మండలంలోని కొత్త మద్ది పడగ గ్రామ సమీపంలో ని అటవీ ప్రాంతానికి తీసుకెళ్లారు. అగ్బర్‌ను కొట్టి కత్తితో బెదిరించి రూ.4,50000 వేల నగదును ఎత్తుకొని పారిపోయారు. మోసపోయా నని తేరుకున్నఅగ్బర్ వెంటనే కడెం పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేశాడు. డ్రైవర్ నరేష్అమ్మకు హెల్త్ బాగుండట్లేదని ఇంటి వద్ద బంగారం ఉ ందనిబంగారంతో పాటు పొలంపేపర్లు పెట్టుకోని డబ్బులు ఇవ్వమని అగ్బర్‌కి హైదరాబాదులో మాయమాటలు చెప్పి ఖానాపూర్‌కు తీసుకొచ్చి డబ్బులు కాజేసినట్లు అగ్బర్ఇచ్చిన ఫిర్యా దులో పేర్కొన్నాడు.

దీంతో ఇచ్చిన పిర్యాదు మేరకు పోలీసులు వి చారణ చేపట్టగా ఈ గుప్త నిధుల బంగారం కొరకే డబ్బులు ఇచ్చి మోసపోయిన విషయం వెలుగులోకి రావడంతో. పోలీసులు వెంటనే స్పందించి నిందితులు ముగ్గురిని ఆదుపులోకి తీసుకోని వారివద్ద నుండి 1,47000 స్వాధీనం చేసుకొన్నారు.మిగతా డబ్బుల తోపరా రైన నరేష్ కోసం పోలీసులు గాలిస్తున్నారు.

పట్టుకున్న నిందితులు ముగ్గురు వంశీ,చింటూ, నితిన్‌లను శుక్రవారం రిమాండ్ కి తరలి ంచి నట్లు ఖానాపూర్ సిఐ అజయ్ వెల్లడించారు.

# బంచరాయితండ రోడ్డుపై తండావాసుల ఆగ్రహ జ్వాలలు...

- 80 లక్షల నిధులు ఎక్కడ..? తక్షణమే బీటీ రోడ్డు పనులను ప్రారంభించాలి...
- కాంట్రాక్టర్ కు మద్దతు తెలుపుతున్న అధికారులు నాయకులు.. - ఎన్నిసార్లు మొరపెట్టుకున్న
- బంచరాయితండ బీటీ రోడ్డు సమస్యను పరిష్కరించరా..? భానోత్ దేవేందర్ ఆవేదన.
- సమస్యను పరిష్కరించకుంటే ఉద్యమానికి సిద్ధం అవుతామని హెచ్చరిక.
- బంచరాయితండ గ్రామస్తుల మీద సవితి తల్లి ప్రేమ ఎమ్మెల్యే రామచంద్రనాయక్.
- తండ గ్రామవాసులు బానోత్ దేవేందర్, మాలోత్ సుధాకర్ ఆవేదన.
- 80 లక్షల బీటీ రోడ్డు పనులు గుత్తేదారి నిర్లక్ష్యంతో అర్థాంతరంగా నిలిచిపోయాయి..









డోర్నకల్ ఏప్రిల్ 03(తెలంగాణ పత్రిక) కురవి మండలంలోని కొత్తూరు జి శివారు బంచరాయితండ గ్రామస్తులు తీవ్ర ఆగ్రహంతో ఉగ్రముద్ర ధరించారు. 2023-24 సంవత్సరానికిఎస్‌డి ఎఫ్ నిధుల ద్వారా మంజూరైన 80 లక్షల బీటీ రోడ్డు నిర్మాణం పూర్తికాకపో వడం, అధికారుల స్పందన లేకపోవడం ప్రజలను ఆగ్రహానికి గురిచేస్తోంది.

గుత్తేదారు గార్లపాటి వెంకటరెడ్డి నిర్లక్ష్య ధోరణితో రోడ్డు పనులు ప్రారం భమైనప్పటికీ తాత్కాలికంగా చేపట్టి ఆపై పూర్తి స్థాయిలో నిలిపివేయడం తండా ప్రజలకు తీవ్ర నిరాశ కలిగించింది.

**- "పేపర్లలో వార్తలు రాసినా స్పందించని అధికారులు - నిద్ర లేవని ప్రజాప్రతినిధులు!"**



గ్రామస్థులు ఎన్నిసార్లు అధికారులను, ప్రజా ప్రతినిధులను కోరినా ఇప్పటికీ పనులు పూర్తవ్వలేదు.

బొడ్రాయి నుండి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు వరకు రోడ్డు నిర్మాణం జరగాల్సి ఉండగా, ప్రాథమిక స్థాయిలో కొంత భూసంస్కరణ చేసి అక్కడే వదిలేశారు. ఈ రోడ్డును వర్షాకాలంలో రైతులు, గ్రామస్థులు ఉపయోగించలేని స్థితికి తీసుకువచ్చారు. మొన్నే పేపర్లలో సమస్య ప్రచురితమైనా కూడా అధికారులు నిద్రలేచే పరిస్థితి లేదు. ఎమ్మెల్యే, ఎంపీ, స్థానిక అధికారులు పట్టించుకోకపోవడంతో తండా ప్రజలు వీరంగం సృష్టించేందుకు సిద్ధమవుతున్నారు.

**"రోడ్డు పనులు తక్షణమే ప్రారంభించాలి లేకపోతే ఎమ్మెల్యే కార్యాలయాన్ని ముట్టడిస్తాం!"**

తండా ప్రజల అసహనం రోజురోజుకు పెరుగుతోంది. స్థానిక నాయకులు భానోత్ దేవేందర్, మాలోత్ సుధాకర్, లూనావత్ వీరన్నలు తీవ్రంగా స్పందిస్తూ, "అధికారు లు గడప దాటి రాని నాయకులు వీళ్లు ప్రజాసేవకులా? ఎన్నికల సమయంలో ఓట్లు వేయించుకునేందుకు తండాకు పరుగులు తీసే నాయకులు, ఇప్పుడు మా బాధలు పట్టించుకోరా?" అంటూ మండిపడ్డారు. గ్రామస్తుల సహనం కరిగిపోయిందని, వెంటనే రోడ్డు పనులు తిరిగి ప్రారంభించకపోతే, ఎమ్మెల్యే ఇంటిని ముట్టడిస్తామని, సంబంధిత అధికారుల కార్యాలయాలను ముట్టడిస్తామని తెలిపారు.

**"వర్షం పడితే బురద... రైతుల బాధలు అధికం"**

ఈ రోడ్డుపై వర్షం పడితే కాల్లు మోకాళ్ల వరకూ బురదలో కూరుకుపోతున్నాం. రైతన్నలు పొలాలకు వెళ్లేందుకు యూరియా, ఇతర ఎరువులు తీసుకెళ్లడం కష్టమైంది. మట్టి సరిగా వేయకుండా, స్థిరమైన భూమి తయారు చేయకుండా గుత్తేదారు తమ కమీషన్ల కోసం తాత్కాలికంగా పనులు చేసి చేతులు దులుపుకున్నారని ఆరోపిస్తున్నారు.

**"ఎన్నికల ముందు వచ్చిన ఎమ్మెల్యే రామచంద్రనాయక్ మా సమస్యలను పరిష్కరించడానికి కనపడరా?"**

ఎన్నికల సమయంలో ఎమ్మెల్యే రామచంద్రనాయక్ గ్రామంలో వచ్చి రైతన్నల సమస్యలు వింటానని, అన్నీ పరిష్కరిస్తానని హామీలు గుప్పించారని, ఇప్పుడు మాత్రం తండా గ్రామాన్ని పూర్తిగా మర్చిపోయారని గ్రామస్థులు తీవ్రంగా మండిపడుతున్నారు. "ఓట్ల కోసం పరుగు తీసిన నాయకులు, ఇప్పుడు మా రోడ్డు పని చూసే సమయం కూడా లేదా?" అని నిలదీశారు.


**"ప్రభుత్వ నిధుల దుర్వినియోగం - విచారణ జరిపించాలి"**

80 లక్షల నిధులు కేటాయించాక కూడా పనులు పూర్తి కాకపోవడం అనేక అనుమానాలకు తావిస్తోంది. నిధులు ఎటూ పోయాయో, ఎవరి ఖాతాల్లోకి వెళ్లాయో తేల్చాలని, గుత్తేదారిపై విచారణ జరిపించి కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. "పనులు చేయకుండా బిల్లులు ఎత్తేసిన దళారీ వ్యవస్థను బహిర్గతం చేయాలని" ప్రజలు కోరుతున్నారు.

"ప్రజల సహనం ఇక కరిగిపోయింది-తక్షణమే స్పందించకపోతే తీవ్ర పరిణామాలు" అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించకపోతే తండా ప్రజలు పెద్ద ఎత్తున ఉద్యమానికి సిద్ధమవుతున్నారు. ఎమ్మెల్యే కార్యాలయం, సంబంధిత అధికారుల ఇండ్లను ముట్టడించి నిరసన వ్యక్తం చేస్తామని హెచ్చరించారు. "ఇక మేము మాటలు వినే పరిస్థితిలో లేం. చర్యలు తీసుకోకపోతే ఉద్యమాన్ని పెనుగులాటగా మార్చుతాం" అంటూ గ్రామస్తులు ఉద్యమానికి సిద్ధమయ్యారు.

# మహిళలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలి

### మహిళలను కోటీశ్వరులు చేయాలనే సంకల్పంతో ప్రభుత్వం ముందుకెళ్తుంది - రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు





వరంగల్ జిల్లా ఏప్రిల్ 04 (తెలంగాణ పత్రిక): రాష్ట్రప్రభుత్వం మహిళలకు అందిస్తున్న ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా నిలదొక్కుకోవాలని రాష్ట్ర ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా పరకాల లోని మున్సిపల్ కార్యాలయ ఆవరణలో పరకాల నియోజకవర్గ పరిధిలోని గీసుకొండ, సంగెం, ఆత్మకూర్, దామెర మండలాలకు సంబంధించి కుట్టు శిక్షణ కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథి గా హాజరైన రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదుగా కుట్టు శిక్షణ కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మహిళల ఉపాధి, ఆర్థిక అభివృద్ధికి సంబంధించి మాటల వరకే పరిమిత కాకుండా మహిళా సాధికారత విషయంలో నేనున్నా అంటూ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అండగా ఉంటున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మంత్రులు అందరూ కూడా ఓరుగల్లు పట్టణానికి సంబంధించి అభివృద్ధిపథంలో ముందుకు తీసుకెళ్లుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం మంచి పాలసీ విధానాలతో ప్రజలకు ఉపయోగపడే ప్రగతిశీల కార్యక్రమాలను ఖచ్చితంగా ముందుకు తీసుకెళ్తామన్నారు. ప్రభుత్వము వచ్చిన తర్వాత 57వేల మందికి ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చిన విషయం మీ అందరికీ తెలుసేనని అన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు మహిళలను లక్షాధికారిని చేస్తామన్నప్పుడు కొందరు అవహేళన చేసి మాట్లాడారని పేర్కొన్నారు. కానీ మహిళా వడ్డీ లేని రుణాలను ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నామని అన్నారు. మహిళల జీవితాల్లో మార్పులు తీసుకురావాలనే ఉద్దేశంతో తమ ప్రభుత్వం ఇంకా పెద్ద ఎత్తున ముందుకు తీసుకెళ్లాలి ఆ ప్రయత్నంలోనే మరొక సంకల్పం చేపట్టిందన్నారు. మహిళలను కోటీశ్వరులను చేస్తామని ప్రభుత్వం కృత నిశ్చయంతో ముందుకెళుతుందన్నారు. మహిళలకు ఏదైనా పనిని అప్పగిస్తే విజయవంతంగా ముందుకు తీసుకెళ్తారు అనే గట్టి నమ్మకంతో ముందుకువెళ్తున్నట్లు తెలిపారు. మహిళలకు వడ్డీ లేని రుణాలను అందించడంతో పాటు స్వయం ఉపాధి పథకాలను పెద్ద ఎత్తున తీసుకెళ్దామన్నారు. చిన్నతరహా పరిశ్రమలు ఏర్పాటు చేసుకునేలా ప్రోత్సహిద్దామన్నారు. పదిమంది కలిసి మధ్యస్థాయి పరిశ్రమను ఏర్పాటు చేసుకోవడానికి ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. పరిశ్రమలో సంబంధించిన పారిశ్రామికవేత్తలతో మాట్లాడి శిక్షణ పొందిన వాళ్లు ఉపాధి అవకాశాలు పొందే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి మండలంలో ఒక శిక్షణ కేంద్రం ఏర్పాటు చేయాలన్నారు. ఈ కుట్టు శిక్షణ కేంద్రాలను నడుపుతున్న దాంట్లో నైపుణ్యాన్ని పెంచుకొని ఇక్కడే ఉపాధి పొందే కార్యక్రమాన్ని ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మహిళలకు అండగా నిలుస్తున్నారని అన్నారు. ప్రతి గ్రామంలో మీకు కూడా శిక్షణ కేంద్రాల ఏర్పాటు చేయాలన్నారు. మహిళలు తమ సొంత కాళ్లపై నిలబడేలా ఎమ్మెల్యే కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. రాబోయే కాలంలో స్వయం ఉపాధి పథకాలకు సంబంధించి కూడా పెద్ద ఎత్తున మహిళలను ఆర్థికాభివృద్ధిలో నడిపించే విధంగా ముందుకు తీసుకెళ్లాలని, డె యిరీ పరిశ్రమ ఏర్పాటుచేసి పాల ఉత్పత్తికి సంబంధించిన పరిశ్రమలు పెద్ద ఎత్తున ఏర్పాటు చేయాలనే ఒక సంకల్పంతో ముందుకు వెళ్తామ న్నారు. వీటి ఏర్పాటు ద్వారా పదిమందికి ఉపాధితో పాటు ఆర్థిక పురోగతి సాధించేందుకు దోహదపడుతుందన్నారు. అదేవిధంగా ఇక్కడ ఒక వాణిజ్య కేంద్రాన్ని ఏర్పాటుకు ప్రయత్నం చేయాలని ఎమ్మెల్యే యోచిస్తున్నారని అన్నారు. పరకాల ఒక ప్రధానమైన కేంద్రంగా ఏర్పాటు చేయాలని, వాణిజ్య కేంద్రంగా ఏర్పాటు చేయాలనే సంకల్పంతో ఎమ్మెల్యే ముందుకు వెళుతున్నారని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అందరూ మీ వైపు చూస్తున్నరని, మీరు క్రియాశీలకంగా పని చేస్తారని ఆకాంక్షించారు. మహిళా సాధికారతకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. మనము ఉత్పత్తి చేసే ప్రతి ఒక్క ఉత్పత్తి దేశ, అంతర్జాతీయ స్థాయిలో మార్కెట్ చేయాలని ఉద్దేశంతో ముందుకు వెళ్తున్నట్లు చెప్పారు. పరిశ్రమలకు సంబంధించి వారి ఉద్యోగాలు మాకు కావాలి అన్నప్పుడు వారే మీ దగ్గరికి వచ్చే అవకాశం ఉంటుంది కాబట్టి గ్రామీణ ప్రాంతంలో మీ ఇంటి దగ్గరే ఉద్యోగ అవకాశాలు ద్వారా పదిమందికి మేలు చేయాలన్నారు. కొత్తతరహా పరిశ్రమల ఏర్పాటు చేయాలని ఆలోచనతో ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ముందుకు వెళ్తున్నారని అన్నారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం మరొక పథకం రాజీవ్ యువ వికాసం తీసుకువచ్చిందన్నారు. రాజీవ్ వికాసం పథకానికి సంబంధించి మహిళలు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు.ఈ సమావేశంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ కుట్టు మిషన్ల శిక్షణ కేంద్రం ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు రావడం సంతోషకరంగా ఉందన్నారు. పరకాల నియోజకవర్గానికి సంబంధించిన వివిధ అంశాలలో మంత్రి శ్రీధర్ బాబు సహకరిస్తున్నారని పేర్కొన్నారు.

# ఉద్యోగాల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉంది

మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా మెగా జాబ్ మేళాను ఉద్దేశించి రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, పురపాలకశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ..ప్రజా ప్రభుత్వం ప్రజలకు మేలు చేయాలనే ఆకాంక్ష తో ముఖ్య మంత్రి ఆధ్వర్యంలో ప్రభుత్వం ఉద్యోగ,ఉపాధి అవకాశాలను కల్పించేందుకు కృషి చేస్తుందన్నారు. తమ ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలను గుర్తించి దశల వారీగా 2లక్షల ఉద్యోగాలను కల్పించాలని ఉద్దేశంతో ముందుకెళ్తున్నట్లు తెలిపారు. పదో తరగతి, ఇంటర్మీడియట్, ఐటిఐ, డిప్లొమా, బీటెక్ చదివిన నిరుద్యోగ యువత దాదాపుగా 25 నుంచి 30 లక్షల వరకు ఉంటారని అన్నారు. నిరుద్యోగుల పక్షాన నిలబడాలనే ఉద్దేశంతో మెగా జాబ్ మేళాలను ఎమ్మెల్యేలు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. నిరుద్యోగులకు ప్రైవేట్ రంగం లోనూ ఉద్యోగావకాశాలను కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. వేలాదిమంది నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలను కల్పించేందుకు ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టారని పేర్కొన్నారు. ఎమ్మెల్యేతో పాటు వివిధ శాఖల అధికారులు ఈ మెగా జాబ్ మేళా ను నిర్వహించేందుకు తోడ్పడ్డారని తెలిపారు. ఈ జాబ్ మేళా యువత కెరీర్ కు ఎంతో దోహదపడుతుందని అన్నారు. 50 కి పైగా వివిధ కంపెనీలు జాబ్ మేళాలో పాల్గొని నైపుణ్యాలను బట్టి ఉద్యోగ అవకాశాలను కల్పించేందుకు ముందుకు రావడం అభినందనీయమన్నారు. జాబ్ మేళా ద్వారా ఉద్యోగ అవకాశాలను నిరుద్యోగ యువత అందిపుచ్చుకోవాలన్నారు. ఉద్యోగావకాశాలను అందిపుచ్చుకునేందుకు యువతలో నైపుణ్యాలను పెంపొందించడానికి రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాదులో స్కిల్ యూనివర్సిటీని దేశంలో మరెక్కడా లేని విధంగా రాష్ట్రంలో నెలకొల్పిందన్నారు. అదేవిధంగా రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఒక్క ప్రభుత్వ ఉద్యోగానికి దాదాపు మూడు వేల మంది వరకు పోటీ పడుతున్నారని, మిగతావారు నిరాశ పడుతున్నారని అన్నారు.

ప్రైవేట్ రంగంలోనూ ఉద్యోగ అవకాశాలను కల్పించాల్సిన బాధ్యత తమపై ఉందని భావనతో రాష్ట్రానికి పరిశ్రమలు, పెట్టుబడులు వచ్చినట్లయితే తద్వారా లక్షలాది మందికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు. హైదరాబాదులో పారిశ్రామిక కారిడార్ ఏర్పాటు కోసం ప్రభుత్వం ముందుకెళ్తుంటే కొందరు అడ్డుకోవాలని చూస్తున్నారని అన్నారు. రాష్ట్ర యువత భవిష్యత్తు పట్ల పరిశ్రమలను తీసుకువచ్చి తద్వారా లక్షలాదిమందికి ఉద్యోగ అవకాశాలను కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఉద్యోగ ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకునేందుకు యువత నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు.

Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8341110 143

## కోటగిరిలో వరి దాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



### - ఐకేపి మండల సమాఖ్య ఆధ్వర్యంలో

కోటగిరి తెలంగాణ పత్రిక ఏప్రిల్ 4.కోటగిరి మండల కేంద్రంలోని వరి దాన్యం కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ గాయక్వాడ్ హనుమంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడంతో యాసంగి సీజన్ వడ్లను కొనుగోలు చేయుటకు మండల ఐకేపి సమాఖ్య ఆధ్వర్యంలో కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో రైతులు ధాన్యన్ని విక్రయించాలన్నారు. దళారులను నమ్మి ప్రవేట్ వ్యక్తులకు ధాన్యాన్ని విక్రయించవద్దని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ అనిల్ కులకర్ణి సహకార సంఘ చైర్మన్ కూచి సిద్దూ మండల సమైక్య అధ్యక్షురాలు రజిని కార్యదర్శి శ్రీగంగా కోశాధికారి సావిత్రి అధికారులు... తహసీల్దార్ కాంబ్లె గంగాధర్ ఏపిఎం బస్వంత్ రావు సిసిలు విట్టల్ సాయి బాబా ఐకేపీ సిబ్బంది రాజు శ్రీదేవి గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నిజామాబాద్ పోలీస్ కమిషనర్ ని కలిసిన నిజామాబాద్ జిల్లా ఆర్టీసీ రీజినల్ మేనేజర్ అధికారి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)ఏప్రిల్:-4 నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కార్యాలయం నందు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య, ఐపీఎస్ ని మర్యాద పూర్వకముగా కలసిన నిజామాబాద్ జిల్లా ఆర్టీసీ రీజినల్ మేనేజర్ టి. జోస్నా పువ్వుల మొక్కను అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా ఆర్టీసీ రీజినల్ మేనేజర్ టి. జోస్నా ని స్వాగతిస్తూ అభినందించారు.

## అర్ధరాత్రి దాటిన నిబంధన పాటించకుండా వ్యాపారం కొనసాగిస్తున్న వారిపై కఠిన చర్యలు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)ఏప్రిల్:-4 వ్యాపార సమయం దాటిన తరువాత కూడా తెరిచి ఉంచి వ్యాపారం చేసిన దుకాణాల యజమానులను ఈ రోజు స్పెషల్ సెకండ్ క్లాస్ జడ్జి నిజామాబాదు నూర్జహాన్ ముందర ప్రవేశ పెట్టగా 1). సయ్యద్ తాజముల, గుల్జర్ పాన్ షాప్, 2) నాదీముల్లా ఖాన్ ఓల్డ్ పారడైస్ హొటల్, 3) అమీర్ ఖాన్, పాన్ షాప్, రైల్వేస్టేషన్, 4). షేక్ షాబోద్దీన్, ఎక్సెంట్ హొటల్, రైల్వేస్టేషన్ వీరి అందరికీ రెండు రోజుల జైలు శిక్ష ను విధించారు. దాంతో వారిని జిల్లా జైలుకు పంపటం జరిగింది. ఎవరైనా నిర్నిత సమయం కంటే మించి షాప్ లు తెరిచి వ్యాపారం చేసినట్లయితే వారిపై తగిన చట్టపరమైన చర్యలు తీసుకోబడుతుంది. బి. రఘపతి స్టేషన్ హౌస్ ఆఫీసర్, వన్ టౌన్ టౌన్, నిజామాబాదు.

## బీబీకే ఆధ్వర్యంలో శిల్పాదీదీ పోస్టర్ ఆవిష్కరణ

### -%ఎ% గొల్లపల్లి ఎస్ఐ, సిహెచ్ సతీశ్



గొల్లపల్లి ఎప్రిల్ 04 (తెలంగాణ పత్రిక)దైవభక్తి కలిగి ఉండి సనాతన ధర్మాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని గొల్లపల్లి ఎస్సై సతీశ్ అన్నారు. గొల్లపల్లి మండలం భీంరాజ్‌పల్లిలో శ్రీరామనవమి సందర్భంగా బీబీకే ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను శుక్రవారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ, బీబీకే ట్రస్ట్ చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమన్నారు. అందులో భాగంగా డాక్టర్ శిల్పాదీదీ ప్రవచనాలు మారుమూల ప్రాంతాలకు విస్తరించేలా చేయడం భక్తులను సువర్ణ అవకాశమన్నారు. ఈ కార్యక్రమంలో బీబీకే ట్రస్ట్ అధినేత బొమ్మెన కుమార్, బీజేపీ మండల అధ్యక్షుడు కట్ట మహేశ్, లీడ్ ఇండియా శిక్షణ సమన్వయ కర్త తాడూరి శ్రీనివాస్, సత్యనారాయణ, వంశీకష్ణ, విశాల్‌రావు, రాజశేఖర్, నవీన్, ప్రశాంత్‌గౌడ్, మహేశ్ పాల్గొన్నారు.

# రోజు రోజుకి ఐపీఎల్ టోర్నీకి క్రీడ ఆదరణ పెరుగుతుంది

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్:-4టాటా ఐపీఎల్ గతంలో కంటే పెద్దదిగా, వినోదాత్మకంగా, ఉత్తేజకరంగా మారిందని, రోజు రోజుకి క్రికెట్ క్రీడ వీక్షకులు పెరుగుతున్నారని బీసీసీఐ ప్రతినిధి గాజుల మోహన్, నిజామాబాద్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ సెక్రెటరీ వెంకట్ రెడ్డి లు అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఇందూర్ క్రికెట్ ప్రేమికుల కోసం నగరంలోని ఉమెన్స్ కాలేజ్ గ్రౌండ్లో శని ఆదివారలు ఫ్యాన్స్ పార్క్ ఏర్పాటు చేస్తున్నామని క్రీడా ప్రేమికులు ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని కోరారు. ఈలలు, చీర్స్, ఫేస్ పెయింట్, అరుపులు, వెర్రి విన్యాసాలు, ఈసారి అంతా అభిమానుల గురించే! క్రికెట్, క్రీడలు, ఇష్టమైన జట్లు మరిన్నింటిపై అభిమానులు తమ ప్రేమను వ్యక్తం చేయడంతో, ఐపీఎల్ 2025 అభిమానులను ఫ్యాన్ పార్క్‌లతో తీసుకువస్తున్నదని, దేశంలోని 50 నగరాల్లో అభిమానులను తాకుతూ, ఫ్యాన్ పార్క్స్ దేశవ్యాప్తంగా ఐపీఎల్ ఫీవర్‌ను ఆక్రమించుకోనున్నాయన్నారు.ప్రతి వేదిక కూడా ఈ యాక్షన్‌ను ప్రత్యక్ష ప్రసారం చేస్తుంది, ప్రతి ఉత్కంఠభరితమైన క్షణాన్ని పెద్ద తెరలపై బంధించి, అభిమానులకు స్టేడియం లాంటి అనుభవాన్ని అందిస్తుంది. ప్రవేశం పూర్తిగా ఉచితమని ఐపీఎల్ అధికారిక స్పాన్సర్ల సంగీతం, వస్తువులు, ఆహార దుకాణాలు, పానీయాలు కొన్ని వినోద కార్యక్రమాలతో ఆనందం ఉత్సాహం రెట్టింపు అవుతాయన్నారు. కాబట్టి ఏ అభిమాని కూడా దీన్ని మిస్ చేసుకోవద్దు అన్నారు.ఈ సరదా అంతా చూస్తుంటే, అభిమానులు స్టేడియంలో తమ జట్లను ప్రోత్సహిస్తున్నట్లు అనిపించవచ్చు! థ్రిల్ మరియు ఉత్సాహాన్ని పెంచడానికి, ఫ్యాన్ పార్క్‌లకు వచ్చే సందర్శకులు తమ అభిమాన జట్టు, ఆటగాడు లేదా క్రికెట్ పట్ల తమ ప్రేమను వ్యక్తపరచడం ద్వారా తమ అభిమానుల క్షణాన్ని ప్రదర్శించడానికి అర్హులన్నారు.ప్రతి సీజన్ మునుపటి కంటే పెద్దదిగా మారుతున్నందున, ఈసారి 10 లక్షలకు పైగా క్రికెట్



అభిమానులు ఫ్యాన్ పార్కుల వద్ద ఈ పిచ్చిని అనుభవించే అవకాశం ఉందన్నారు..ఇందూర్ నగరంలోని ఫ్యాన్ పార్క్‌లో అభిమానుల సంఘాన్ని సజీవంగా తీసుకురావాలని బౌండరీలు, హ్యాట్రిక్‌లు

# సన్నబియ్యం పంపిణీనీ పకడ్బందీగా పర్యవేక్షించాలి







**- అక్రమాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి**


**- ప్రతీ నెల సకాలంలో సజావుగా పంపిణీ జరగాలి**

**- కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ లో మంత్రి ఉత్తమ్ కుమార్, సీ.ఎస్ శాంతికుమారి**

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)ఏప్రిల్:-4దేశంలోనే మరెక్కడా లేనివిధంగా తెలంగాణలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సన్నబియ్యం పంపిణీ పథకాన్ని పకడ్బందీగా పర్యవేక్షణ జరపాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సూచించారు. శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎ.శాంతికుమారితో కలిసి మంత్రి ఉత్తమ్ కుమార్ జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సన్నబియ్యం పంపిణీపై సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పేద కుటుంబాలకు చెందిన వారు కూడా నాణ్యమైన సన్నబియ్యంతో కూడిన భోజనం చేయాలనే బృహత్తర సంకల్పంతో ప్రభుత్వం ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా ఉచితంగా సన్నబియ్యం పంపిణీకి శ్రీకారం చుట్టిందని గుర్తు చేశారు. సుమారు 13వేల కోట్ల రూపాయల భారం పడుతున్నప్పటికీ, పేద కుటుంబాల కోసం ఈ పథకాన్ని చేపట్టిందని అన్నారు. ఈ పథకం ద్వారా 'ఆహార భద్రత'ను ఆచరణాత్మక రూపంలో కల్పించినట్లు అయ్యిందని, రాష్ట్రంలోని సుమారు 80 నుండి 84 శాతం మంది నిరుపేదలకు ఉచితంగా సన్నబియ్యం అందుతుందని మంత్రి ఉత్తమ్ కుమార్ స్పష్టం చేశారు. దీని ఔన్నత్యాన్ని గుర్తిస్తూ, అన్ని జిల్లాలలో ప్రతీనెలా సజావుగా సన్న బియ్యం పంపిణీ జరిగేలా అంకిత భావంతో కృషి చేయాలని హితవు పలికారు. ఇదివరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి 40 రూపాయలు పైగా కిలో బియ్యానికి వెచ్చించి ప్రజలకు ఉచితంగా బియ్యం సరఫరా చేశాయని, 70 నుంచి 80 శాతం వరకు ఆ బియ్యాన్ని ప్రజలు తినేవారు కాదని, రీసైక్లింగ్ ద్వారా కోళ్ల ఫారాలకు, ఇతర అవసరాలకు తరలి వెళ్లేదని మంత్రి అన్నారు. ప్రస్తుతం సన్న బియ్యం పంపిణీ విజయవంతం అవుతోందని, ప్రజలు సంతోషంతో స్వీకరిస్తున్నారని అన్నారు. కాగా, రేషన్ దుకాణాలకు బియ్యం నిల్వలు సకాలంలో చేరుకునేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని, రవాణాపరమైన ఇబ్బందులు తలెత్తకుండా సమన్వయంతో కూడిన చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రతి రేషన్ డీలర్ వద్ద ఆహార భద్రత కార్డులలోని సభ్యుల సంఖ్యకు అనుగుణంగా పూర్తి స్థాయిలో సన్న బియ్యం నిల్వలు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. సన్నబియ్యం పంపిణీ ప్రక్రియ పూర్తి పారదర్శకంగా జరగాలని, ఎక్కడైనా అవినీతి, అక్రమాలకు పాల్పడితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఏప్రిల్ 6న శ్రీరామ నవమి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భద్రాచలం పర్యటనకు హాజరు కానున్నారని, ఈ సందర్భంగా సన్నబియ్యం స్వీకరించిన దళిత గిరిజన కుటుంబాలతో కలిసి సీఎం భోజనం చేస్తారని మంత్రి తెలిపారు. ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న సన్నబియ్యం పథకం ప్రాముఖ్యతను చాటేలా జిల్లాలలో కూడా వీలైతే ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు ఇతర ప్రజాప్రతినిధులను ఆహ్వానించి, నిరుపేదల ఇళ్లలో, కాలనీల్లో వారితో కలిసి సన్నబియ్యంతో వండిన భోజనం చేయాలని, పండుగ వాతావరణంలో ఈ కార్యక్రమం నిర్వహించాలని కలెక్టర్లకు సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, డీఆర్డీఓ సాయాగౌడ్, డీఎస్ఓ అరవింద్ రెడ్డి, డీసీఓ శ్రీనివాస్, మెప్మా పీ.డీ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# బెట్టింగ్ ముఠా గుట్టురట్టు....

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)ఏప్రిల్:-4నిజామాబాద్ ముగ్గురు..ఆర్మూర్ లో నలుగురి అరెస్టురారీలో తొమ్మిది మందిమాస్టర్ మైండ్ లు మహారాష్ట్రలో..ఇక్కడి వారు ఏజెంట్లు, సబ్ ఏజెంట్లుముఠా గుట్టును పోలీసులు రట్టు చేశారు. యువకులను టార్గెట్ గా చేసుకొని బెట్టింగ్ యాప్ లు నడుపుతున్న వారు మహారాష్ట్ర కు చెందిన వారు కాగా, ఇక్కడి వారు ఏజెంట్లు, సబ్ ఏజెంట్లుగా పని చేస్తున్నారు. నిజామాబాద్, ఆర్మూర్ లో మొత్తం ఏడుగురిని పోలీసులు అరెస్టు చేయగా, తొమ్మిది మంది పరారీలో ఉన్నారు. బెట్టింగ్ ముఠా అరెస్టుకు సంబంధించిన వివరాలను సీపీ సాయి చైతన్య శుక్రవారం వెల్లడించారు. కేసు వివరాలు ఆయన మాటల్లో..నిజామాబాద్ నగరంలోని ఐదో టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న భారతీరాణి కాలనీలో ఆన్ లైన్ క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్నారనే సమాచారం మేరకు నార్త్ రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, టాస్క్ ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ అంజయ్య, ఐదో టౌన్ ఎస్సైలు గంగాధర్, లక్ష్మయ్య సిబ్బందితో కలిసి దాడి చేశారు. తన ఇంటి వద్దే సెల్ ఫోన్ లలో బెట్టింగ్ నిర్వహిస్తున్న షేక్ ముజీబ్ అహ్మద్ (ఏ-1)తోపాటు షేక్ నదీం (ఏ-3), షేక్ జునైద్ (ఏ-4), షేక్ రెహాన్(ఏ-5) ను అదుపులోకి తీసుకున్నారు. సాలూరాకు చెందిన షకీల్ (ఏ-2), నిజామాబాద్ ఆటోనగర్ కుచెందిన షేక్ నజీబ్ (ఏ-6), మహారాష్ట్రలోని ధర్మాబాద్ కు చెందిన సచిన్(ఏ-7), ఆరెంజ్ ట్రావెల్స్ లో పనిచేసే నిజామాబాద్ కు చెందిన రమేశ్ (ఏ-8) పరారీలో ఉన్నారు. ఏ-1గా ఉన్న షేక్ ముజీబ్ అహ్మద్ పై గతంలో గేమింగ్ చట్టం ప్రకారం కేసులున్నాయి.ఆర్మూర్ లో ఏసీపీ వెంకటేశ్వరెడ్డి, సీఐ సత్యనారాయణ, ఎస్సై మహేశ్ ఆధ్వర్యంలో సిబ్బంది దాడి చేసి బెట్టింగ్ ఆడుతున్న గట్టడి వడ్డ గౌతమ్ (ఎ1), దయాల్ సునీల్ (ఎ2), జాజు రంజిత్(ఎ3)ని అరెస్టు చేశారు. గట్టడి శ్రీకాంత్ (ఎ4) తోపాటు హర్యానాకు చెందిన విపుల్ మంగ్(ఏ5), మహారాష్ట్రకు చెందిన బంటు పలాస్ (ఏ6), బబ్లూ ఠాకూర్(ఏ7), వినాయక్(ఏ8) పరారీలో ఉన్నారు. నిజామాబాద్, ఆర్మూర్ లో



పట్టుబడిన వారి నుంచి పోలీసులు నగదు, సెల్ ఫోన్ లు, బ్యాంక్ పాస్ పుస్తకాలు, క్రెడిట్, డెబిట్ కార్డులు, ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు.

### మహారాష్ట్రలో మూలాలు...

నిజామాబాద్, ఆర్మూర్ లో పట్టుబడిన వారిని పోలీసులు విచారించగా బెట్టింగ్ మూలాలు మహారాష్ట్రలో ఉన్నట్లు తేలింది. అక్కడి వారే స్థానికులను ఏజెంట్లుగా, సబ్ ఏజెంట్లుగా నియమించుకుని యువతను బెట్టింగ్ ఊబిలోకి దింపుతున్నారని, ఇప్పటి వరకు 1200 మంది యువత యూజర్ ఐడీలు, పాస్ వర్డ్ లు పొందినట్లు తెలిసింది. నాందేడ్ జిల్లా ధర్మాబాద్ కు చెందిన సచిన్ అనే వ్యక్తి క్రికెట్ బెట్టింగ్ కు మాస్టర్గా ఉండగా, అతనిపైన మరోవ్యక్తి సూపర్ మాస్టర్ గా ఉన్నాడని, మాస్టర్ కింద బుకీ గా ( ఏజెంటు గా ) ఉండాలని నిజామాబాద్ నగరానికి చెందిన పలువురికి యూజర్ ఐడీలు పాస్ వర్డ్ లు చ్చారు. మాస్టర్ నుంచి ఏజెంటుకు 7 శాతం కమీషన్ వస్తుంది.

### డబ్బులు జమ.. విత్ డ్రా చేసేది వారే...

క్రికెట్ బెట్టింగ్ యాప్ కు సంబంధించి యూజర్ ఐడీ, పాస్ వర్డ్ పొందిన యువకులు తమ డబ్బులను ఏజెంట్లకు ఇస్తే వారే ఆన్ లైన్





లో జమ చేస్తారు. అలాగే విత్ డ్రా చేసుకోవాల్సి వస్తే వారే చేసి ఇస్తారు. యూజర్ ఐడీ, పాస్ వర్డ్ పొందిన వారు కేవలం బెట్టింగ్ ఖాయడం వరకే పరిమితం కావాల్సి ఉంటుంది.వంటి సైట్స్ ను ఏజెంట్ కు వివరించి అందులో నుంచి %ణఅఎవవఇఎష్ట.ఎశీఎ, ఖశ్రీశ్రీజూఖఅవశ్రీవఇఎష్ట% ఎంపిక చేసి బెట్టింగ్ కు సంబంధించి ఎంపికచేసిన వ్యక్తులకు యూజర్ ఐడీ పాస్ వర్డ్ లు ఇస్తారు. ఇలా నిజామాబాద్ కు చెందిన ఏజెంట్లు సుమారు వెయ్యి మందిని బెట్టింగ్ ఊబిలోకి దించారు.

### ఆర్మూర్ లో పట్టుబడిన వారు కథ నడిపించారిలా..

హర్యానకు చెందిన విపుల్ మంగ్ మహారాష్ట్రకు చెందిన బబ్లూ ఠాకూర్, వినాయక్ ఠాకూర్ ఆర్మూర్ కు చెందిన గట్టడి వడ్డ గౌతమ్, దయాళ్ సునీల్, జాజు రంజిత్, శ్రీకాంత్ కు యాప్ లను పంపించారు. ఆర్మూర్ కు చెందిన ఈ నలుగురు కొన్ని రోజుల నుండి క్రికెట్ బెట్టింగ్ ఆడుతూ డబ్బులు సంపాదిస్తున్నారు. అలా క్రికెటు బెట్టింగ్ లో లాభం వచ్చిన డబ్బులను దయాళ్ సునీల్ అమాయక ప్రజలకు అధిక వడ్డీలకు ఇచ్చి వారి ద్విచక్రవాహనాలను తాకట్టు పెట్టించుకుంటున్నాడు.

## ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరవేశ బాధ్యత అధికారులది అని ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)ఏప్రిల్:-4 శుక్రవారం నాడు ఎమ్మెల్యే కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు ఐదు మండలాల రెవెన్యూ, ఇరిగేషన్, మండల పరిషత్ అధికారులు, మున్సిపల్ కమిషనర్, ఆర్డీవో అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. పైలెట్ ప్రాజెక్టు కింద వివిధ మండలాల్లో ఇందిరమ్మ ఇండ్ల జాబితా మరియు వాటి నిర్మాణానికి ఎంచుకున్న గ్రామాలను ఎంతవరకు వచ్చాయని, వేసవికాలంలో త్రాగునీటికి కొరత లేకుండా చూడాలని, మున్సిపాలిటీ పరిధిలో నిర్మిస్తున్న ఇండ్లు మున్సిపల్ అనుమతితో నిర్మించాలని లేనిపక్షంలో ఇండ్ల నిర్మాణాన్ని అడ్డుకోవాలని, వెంచర్లు వేసిన ప్రభుత్వ నిబంధనలు ప్రకారం వేయాలని ఆర్మూర్ మున్సిపల్ లో ప్రభుత్వ భూములన్నీ గుర్తించి హద్దులు పెట్టాలని ఎక్కడైనా



ప్రభుత్వ భూములు గానీ, ఇరిగేషన్ భూములు గాని కబ్జా చేయడానికి ప్రయత్నిస్తే వారిపై క్రిమినల్ కేసులు పెట్టాలని సూచించారు. అధికారులు ప్రజలతో సత్సంబంధాలు ఉండే విధంగా మెలగాలని నాణ్యమైన సేవలు అధికారులు అందే విధంగా చూడాలని ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి కోరారు.

# కార్డులే ఇయ్యలేదు..బియ్యం ఎట్లా ఇస్తారు..??

**- బి ఆర్ ఎస్ వి రాష్ట్ర నాయకులు రాపర్తి అఖిల్ గౌడ్**
**- రేషన్ కార్డులు వెంటనే ఇవ్వాలని డిమాండ్..**



తెలంగాణ పత్రిక ప్రతినిధి, వీణవంక, ఏప్రిల్ 4.హుజూరాబాద్ నియోజకవర్గం వీణవంక మండల కేంద్రం లో నిర్వహించిన సమావేశం లో రాష్ట్ర నాయకులు రాపర్తి అఖిల్ గౌడ్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డు కూడా జారీ చేయలేని చేతకానికి కాంగ్రెస్ ప్రభుత్వం, ఈరోజు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని మాట్లాడడం విడ్డూరంగా ఉందని,మీరు రేషన్ కార్డులు ఇవ్వలేదు బియ్యం ఎట్లా ఇస్తారు?.ప్రజాపాలనని నాలుగు సార్లు ప్రజల్ని ముప్పు తిప్పలు పెట్టి కాగితాల మీద సంతకాలు తీసుకొని ఇందిరమ్మ ఇండ్లు ఇస్తాం, పింఛన్ ఇస్తాం, రేషన్ కార్డు ఇస్తామని చెప్పి ఈరోజు ఒకటి కూడా నెరవేర్చని చేతగాని ప్రభుత్వం.ఆరు గ్యారెంటీలలో అర గ్యారంటీ కూడా అమలు చేయలేదు. 420 హామీలను గాలికి వదిలేసి కేవలం ఫోటోలకు ఫోజులిస్తూ మేము సన్న బియ్యం వేస్తున్నామని చెప్పుకోవడం సిగ్గుచేటు అని అన్నారు.మార్చి 31 లోపు రైతు భరోసా మొత్తం ఎస్తా అని మాట తప్పిన రేవంత్ రెడ్డి తక్షణమే ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు రుణమాఫీ 2 లక్షల లోపు వచ్చిన 100 రోజులనే చేస్తానని రైతుల నెత్తిమీద గుండు సున్నా పెట్టిన మోసకారి.ఇప్పటికే రాష్ట్రంలో 450 పైగా రైతులు ఆత్మహత్య చేసుకుంట ఉంటే ఒక్క రైతు కుటుంబాన్ని కూడా రేవంత్ సర్కార్ పలకరించే పరిస్థితి లేకపోవడం దుర్మార్గం అని అన్నారు.తక్షణమే ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు రాము విజయ్ అనిల్ అరవింద్ కౌశిక్ తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర..





తంగళ్ళపల్లి తెలంగాణ పత్రిక ఏప్రిల్ 04తంగళ్ళపల్లి మండలం తాడూరు, గోపాలరావుపల్లె, పాపయపల్లె గ్రామాలలో రాజ్యాంగ పరిరక్షణలో భాగంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్ కుమార్ టోని ఆద్వర్యంలో శుక్రవారం కాంగ్రెస్ నాయకులు పాదయాత్ర చేపట్టారు. ఈ పాదయాత్రలో సిరిసిల్ల గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అనే నినాదంతో నాయకులతో కలిసి వాడ, వాడ తిరుగుతూ ప్రజలకు రాజ్యాంగం పై దేశంలోని కొన్ని శక్తులు చేస్తున్న కుట్రను వివరించారు. అనంతరం గోపాలరావుపల్లె లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సన్న బియ్యం పథకాన్ని నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాల పాలనలో ఒక్కటి కూడ కొత్త రేషన్ కార్డు ఇవ్వలేదని ఎద్దేవా చేశారు. సీఎం రేవంత్ రెడ్డి పాలనలో ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలతో తెలంగాణ ప్రజలు ఆనందంగా ఉన్నారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగం గౌడ్, మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆంజనేయ స్వామిని దర్శించుకుని అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే సత్యం

మల్యాల తెలంగాణ పత్రిక ఏప్రిల్ 4 జగిత్యాల జిల్లా మల్యాల మండలం కొండగట్టు లో ఈనెల 11 నుండి 13 వరకు మూడు రోజులపాటు జరిగే ఆంజనేయస్వామి చిన్న జయంతి ఉత్సవాల సందర్భంగా జిల్లా నుండి అన్ని శాఖల అధికారులతో పాటుగా వేములవాడ జగిత్యాల ఆర్టీసీ డిపో ల అధికారులతో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సమీక్ష సమావేశం నిర్వహించారు కోనేరు కళ్యాణకట్ట ప్రసాదాల తయారీ కేంద్రం వై జంక్షన్ లో పార్కింగ్ సౌకర్యం సీసీ కెమెరాలు పనితీరు మాల విరమణ మాల ధారణ కేంద్రాలు మంచినీటి సౌకర్యం అన్నిటిని సందర్శించి పరిశీలించి అవసరమైన చోట్ల పలు సూచనలు అధికారులకు సూచించారుఈ సందర్భంగా మేడిపల్లి సత్యం మాట్లాడుతూచిన్న జయంతి ఉత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో గతంలో కంటే రెట్టింపుగా చిన్న జయంతి ఉత్సవాల్లో పాలుపంచుకుంటారని మాల ధారణ మాలవిరమణ భక్తులకు ఇలాంటి అసౌకర్యాలు లేకుండా పూర్తిస్థాయిలో భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని చిన్న జయంతికి అవసరమయ్యే ప్రతి శాఖ నుండి ఇప్పుడున్న



సిబ్బందితో పాటు అదనపు సిబ్బందిని కూడా ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు పారిశుద్ధ్య సిబ్బంది వైద్య సిబ్బంది పోలీస్ సిబ్బంది అధికారులు భక్తులకు మెరుగైన సేవలు అందిస్తూ అందుబాటులో ఉండాలని సూచించారు అనంతరం వివిధ శాఖల అధికారులు వారి శాఖలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు సకాలంలో



పూర్తి చేసి భక్తులకు అందుబాటులో ఉంచుతామని తెలిపారు మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని మల్లేశ్వరి శ్రీనివాస్,గౌడ్ దారం ఆదిరెడ్డి, వెల్మ లక్ష్మారెడ్డి, మ్యాక లక్ష్మణ్. నేరెళ్ల సతీష్ రెడ్డి, బండి రవి,కనకట్ల జలంధర్,శనిగరం తిరుపతి ముద్ద శ్రీనివాస్, హరినాథ్, పలువురు పాల్గొన్నారు

# చల్లూరు లో ఘనంగా ప్రారంభమైన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమం

**- ర్యాలీలో పాల్గొన్న మండల కాంగ్రెస్ నాయకులు...**

వీణవంక మండలం చల్లూరు గ్రామంలో ఏఐసిసి ఆదేశాల మేరకు , గ్రామ గ్రామాన జై బాపు , జై భీమ్,జై సంవిధాన్ కార్యక్రమాన్ని నిర్వహించే కార్యక్రమంలో భాగంగా, కాంగ్రెస్ నాయకులు శుక్రవారం చల్లూరు గ్రామంలో గాంధీ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమం చల్లూరు, ఇప్పలపల్లి, ఎల్బాక, గంగారం గ్రామాలలో కన్నుల పండుగ గా నిర్వహించగా, ఈ కార్యక్రమానికి మండల ఇంచార్జ్ కల్వల రామచంద్రం, గోపు మల్లారెడ్డిలు హాజరై మాట్లాడుతూ... చల్లూరు గ్రామంలో ఈ కార్యక్రమాన్ని ఇంత ఘనంగా ప్రారంభించడం చాలా సంతోషదాయకమని, అమిత్ షా రాజ్యాంగాన్ని అపహస్యం చేస్తూ, మాట్లాడన్ని ఖండిస్తూ, దేశవ్యాప్తంగా గ్రామ గ్రామాన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని, గ్రామ గ్రామాన రాజ్యాంగ పరిరక్షణకై, కులమతాల అతీతంగా మన హక్కులను, భారతదేశానికి స్వాతంత్రం సాధించిన గాంధీజీని, రాజ్యాంగం



రచించిన అంబేద్కర్ ఆశయాలను దేశ ప్రజలందరం కాపాడుకోవాలని అన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు సంతోష సంబరాలతో బాణాసంచాను కాల్చారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రఘుపాల్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్లు శ్రీపతి రెడ్డి,సునీల్, సతీష్, రషీద్, మాజీ కాంగ్రెస్ అధ్యక్షులు సాహెబ్ హుస్సేన్, నల్ల కొండల్ రెడ్డి,మాజీ సర్పంచులు తిరుపతి రెడ్డి, ఐలయ్య, యువ నాయకులు కొమ్మిడి రాకేష్ రెడ్డి, పత్తి సమ్మిరెడ్డి,



జైపాల్ రెడ్డి,శ్రీనివాస్ యాదవ్, సతీష్ గౌడ్, ప్రశాంత్ పటేల్, జగన్ రెడ్డి, అనిల్ రెడ్డి, హరీష్ రెడ్డి, మధుకర్ రెడ్డి, రాంగోపాల్ రెడ్డి, మత్స్య సహకార సంఘం కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఎలవేణి సదయ్య,గ్రామ శాఖల అధ్యక్షులు ఏలే మధుసూదన్,ఎలవేణి రమేష్, సంపత్ రెడ్డి,యువ నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సిఐ చేతుల మీదుగా ప్రమాద బీమా చెక్కు పంపిణి...

**- గాయత్రి బ్యాంకు జమ్మికుంట ఆధ్వర్యంలో ప్రమాద బీమా చెక్కు అందజేత**

హుజురాబాద్ ఏప్రిల్ 04 (తెలంగాణ పత్రిక)గాయత్రి బ్యాంకు జమ్మికుంట శాఖ యందు జరిగిన ఒక కార్యక్రమంలో గాయత్రి బ్యాంకు యొక్క ఖాతాదారులైన పైడిపెల్లి సురేష్ (తణుగుల గ్రామం నివాసి) ప్రమాదవశాత్తు మరణించగా, మృతుడికి ది గాయత్రి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు యందు గల గాయత్రి నిర్భయ సేవింగ్ ఖాతాపై గల ప్రమాదభీమా సౌకర్యం ద్వారా నామిని పైడిపెల్లి సమ్మయ్య (తండ్రి) కు 1 లక్ష రూపాయల చెక్కును జమ్మికుంట పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ (సి.ఐ) వరంగంటి రవి చేతులమీదుగా అందజేశారు.ఈ సందర్భంగా వరంగంటి రవి మాట్లాడుతూ మధ్యతరగతి వ్యాపార, ఉద్యోగ వర్గ ప్రజలకు గాయత్రి బ్యాంకు వారు ఋణాలను ఇస్తున్నారని, నామమాత్రపు చార్జీలతో లక్ష రూపాయల ప్రమాద భీమా ద్వారా ఖాతాదారుల కుటుంబాలకు తమ వంతు బాధ్యతని నిర్వర్తించగలుగుతున్నారని అన్నారు.



వినియోగదారులకు 24 గంటలు ఏటిఎం లలో నగదు అందుబాటులో ఉంచడం ద్వారా జమ్మికుంట మరియు పరిసర ప్రాంత ప్రజల నగదు అవసరాలను తీరుస్తున్నామని అన్నారు.అనంతరం బ్రాంచి మేనేజర్ ఒడ్డుల మహేందర్ మాట్లాడుతూ మైక్రో ఏటీఎం , ఏఈపిఎస్ సేవల ద్వారా వినియోగదారులకు చెల్లింపులు చేయడం జరుగుతుంది. వినియోగదారులకు ఈ- కేవైసీద్వారా ఖాతాలను ఓపెన్ చేయడం జరుగుతుంది. కేవలం 0.88% సాలుసరి వడ్డీకే బంగారు ఆభరణాలపై గ్రాముకు అత్యధికంగా రూ॥ 5,500/- తో ఋణాలను అందిస్తున్నారని, అలాగే రైతులకు వ్యవసాయ రుణాలను కూడా అందిస్తున్నారని తెలియజేశారు మరియు బ్యాంకు యొక్క (కస్టమర్ సర్వీస్ పాయింట్) బ్యాంకింగ్ కరస్పాండెంట్ను నియమించి వినియోగదారుల చెంతకు బ్యాంకు సేవలను తీసుకువచ్చారని తెలియజేశారు. మరియు సేవింగ్ ఖాతాలు ప్రారంభించుటకు కావలసిన ఫోటో మరియు జిరాక్స్ లను బ్యాంకు యందే ఉచితంగా అందిస్తున్నామని, వ్యాపారస్తులకు వ్యాపార వృద్ధికై ఋణాలను అందిస్తున్నామని, అలాగే కిసాన్ వికాస్ పత్రాలు మరియు పోస్టుఆఫిస్ డిపాజిట్లపై కూడ కేవలం 0.83 పైసలకే అనగా 10%పి ఏ రేటుకి ఋణసౌకర్యం అందిస్తున్నామని వినియోగదారులు ఇట్టి సౌకర్యాన్ని వినియోగించుకోవలసిందిగా కోరారు.

# మంచినీటి కోసం ప్రధాన రహదారిపై నిరసన..



**- గంభీరావుపేట 9 10 వ వార్డు కాలనీవాసులు**

గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఏప్రిల్ 4రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని 9 10వ వార్డు కాలనీవాసులు త్రాగునీటి కోసం సిద్దిపేట కామారెడ్డి ప్రధాన రహదారిపై నిరసన కార్యక్రమం చేపట్టారు అనంతరం వారు మాట్లాడుతూ మంచినీటి కోసం రాత్రింబవళ్లు నిద్రలేని రోజులు గడుపుతున్నామని మిషన్ భగీరథ నీరు కానీ బోరు నీళ్లు కానీ ఇంటిలో ఉన్నటువంటి నల్లా నీళ్లు రాక అవస్థలు పడుతున్నామని అన్నారు ఈ నిరసన కార్యక్రమంలో పెద్ద ఎత్తున స్థానికులు రోడ్డుపైకి వచ్చి కాలి బిందెలతో నిరసన వ్యక్తం చేశారు సంఘటన స్థలానికి చేరుకున్న గ్రామపంచాయతీ అధికారి లక్ష్మణ్ వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు వారి యొక్క సమస్యలకు స్పందిస్తు మంచినీళ్ల సమస్య త్వరలోనే తీరుస్తానని వారికి హామీ ఇవ్వడంతో నిరసన కార్యక్రమాన్ని విరమించారు ఈ నిరసన కార్యక్రమంలో తొమ్మిది పదవ వార్డుకు సంబంధించిన ప్రజలు పాల్గొన్నారు.

# జిర్డ్స్ స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో తెలుగు విశ్వ వాసు నామ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

భీమరం-మేడిపల్లి తెలంగాణ పత్రిక ఏప్రిల్ 4. జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలం పోరుమల్ల గ్రామంలో జిర్డ్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో తెలుగు ఉగాది విశ్వ వాసు నామ సంవత్సర క్యాలెండరు వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ చేతుల మీదుగా ఆవిష్కరించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ జిర్డ్స్ స్వచ్ఛంద సేవ సంస్థ అధ్యక్షులు అంగడి ఆనంద్చేస్తున్న పలు సామజిక సేవ కార్యక్రమలను అభినదించారు.ముమ్ముందు కూడా ఇలాంటి సామజిక కార్యక్రమలు ఇంకా ఎన్నో చేయాలనీ కొనియాడారుఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ చైర్మన్ మాధం వినోద్ యాదవ్ మేడిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏనుగు రమేష్ రెడ్డి భీమారం మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి, యూత్ అధ్యక్షులు ఉమ్మడి రవి కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చేపూరి నాగరాజు,మాజీ జడ్పీటీసీ కుందారపు జలందర్, మాజీ సర్పంచులు బొంగోని రాజగౌడ్, తెలు నరేష్, కొంద్ర



గంగాధర్, ఊర్మట్ల నర్సయ్య, మారుతీ గౌడ్, ఎస్సి సెల్ అధ్యక్షులు మ్యాదరి లాజర్, రావు శ్రీనివాస్ రావు,సల్మాన్, దువాస గంగాధర్ బక్కూరి నరేష్, ఊర్మట్ల లక్ష్మణ్, బొమ్మేనా ప్రశాంత్, అజయ్ గౌడ్, సయ్యద్, చారి, తదితరులు మండల నాయకులు పాల్గొన్నారు

# ఆగని బియ్యం దందా..?

కుమ్రంభీం ఆసిఫాబాద్,:జిల్లాలో దాడులు జరుగుతున్నా రేషన్ బియ్యం అక్రమ దందా ఆగడం లేదు.పతి నెలా ప్రభుత్వం రేషన్ బియ్యాన్ని రేషన్ దుకాణాల ద్వారా లబ్ధిదారులకు పంపిణీ చేస్తున్నది. బియ్యం అక్రమ రవాణాపై నిఘా పెంచి పట్టుకున్న అధికారులు ఇటీవల అక్రమ రవాణాపై దృష్టి సారించకపోవడంతో అక్రమ వ్యాపారులు చెలరేగిపోతున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. జిల్లాలో రేషన్ బియ్యం అక్రమ రవాణా మాఫియాగా మారింది. కాగజ్‌నగర్ అడ్డాగా ఇటు మంచిర్యాల, బెల్లంపల్లి నుంచి, మరో వైపు ఆసిఫాబాద్ నుంచి సిర్పూర్-టీ మీదుగా చౌక బియ్యం పొరుగుకు రాష్ట్రానికి రవాణా అవుతున్నది. ఈ దందా ప్రతి నెలా రేషన్ దుకాణాల్లో లబ్ధిదారులకు బియ్యం ఇవ్వడం నుంచి మొదలవుతున్నది. కొంతమంది వ్యాపారులు ప్రత్యేకంగా రేషన్ బియ్యం కొని పక్కా సమాచారంతో టాస్క్ ఫోర్స్ అధికారులు దాడులు చేస్తున్నా అక్రమార్కుల్లో మార్పు రావడం లేదు. స్థానిక అధికారుల అండదండలు, రాజకీయ నాయకుల సహాయ సహకారాలతోనే బియ్యం దందా యథేచ్ఛగా కొనసాగుతున్నదనే అనుమానాలు కలుగుతున్నాయి.

# రైతులకు అన్ని రంగాల్లో రిజర్వేషన్లు కల్పించాలి



**- రైతు ప్రజాసంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు**

తెలంగాణ పత్రిక ప్రతినిధి, వీణవంక, ఏప్రిల్ 4దేశానికి అన్నం పెడుతున్న రైతన్నలకు గుర్తింపు దక్కడం లేదని సుప్రీం కోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ ఓ కార్యక్రమంలో వ్యక్తం చేసిన అభిప్రాయాల కనుగుణంగా జాతీయ స్థాయిలో త్వరలో హైదరాబాద్ లో రైతు సంఘాల నేతలు,మేధావులతో సదస్సు నిర్వహించి కార్యాచరణ ప్రణాళిక ప్రకటిస్తామని రైతు ప్రజాసంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పొలాడి రామారావు శుక్రవారం ఇక్కడ సమాఖ్య కార్యాలయంలో వెల్లడించారు.పారిశ్రామీకరణ పెరిగి వ్యవసాయం అంటరాని వృత్తిగా మారడం, రైతులకు చిన్న చూపు చూడడం దురదృష్టకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.రైతులకు, రైతు కూలీలకు న్యాయం జరగాలంటే వారికి అన్ని శాఖల్లో రిజర్వేషన్లు కల్పించాలని, లేకుంటే సంపన్నుల ఆధిపత్యంలోనే వ్యవస్థలు ఉండిపోయి కర్శకులకు న్యాయం జరగదని జస్టిస్ ఎన్వీ రమణ వ్యక్తం చేసిన అభిప్రాయాలతో దేశ వ్యాప్తంగా హర్షాతిరేకాలు వ్యక్తం అవుతూ చర్చలు జరుగుతున్నాయని ఇది శుభ పరిణామమని పోలాడి రామారావు పేర్కొన్నారు. జస్టిస్ ఎన్వీ రమణ వ్యక్తం చేసిన అభిప్రాయాలకు అనుగుణంగా రైతులకు అన్ని రంగాల్లో తగిన గుర్తింపు కోసం ప్రత్యేక రిజర్వేషన్ల అమలుకు రాజకీయాల కతీతంగా రైతు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో లక్ష్య సాధనకు దీర్ఘ కాలిక ఉద్యమాన్ని నిర్మిస్తామని పోలాడి రామారావు ప్రకటించారు.తాము చేపట్ట బోయే ఉద్యమ పంథా దేశ వ్యాప్తంగా రాజకీయాల్లో పెను ప్రకంపనలు సృష్టించబోతుందని ఇది రైతన్నలు, రైతు కూలీలు అభ్యున్నతి కి నవ శకానికి నాంది పలికుతుందని రామారావు విశ్వాసం వ్యక్తం చేశారు.

# ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ కి వినతిపత్రం ఇచ్చిన ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘం ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి



వేములవాడ,ఏప్రిల్,4, తెలంగాణ పత్రిక. ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ వేములవాడ పర్యటన నేపథ్యంలో వట్టెంల మాజీ సర్పంచ్ మరియు ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుడిసె విష్ణువర్ధన్ ఆధ్వర్యంలో కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యను కలిసి శాలువా తో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా వట్టెంల మరియు నమిలిగుండపల్లి గ్రామాల్లో దళితులకు సంబంధించిన భూములు విషయం గురించి వినతి పత్రం అందజేశారు. ఈ వినతి పత్రంలో వట్టెంల గ్రామ శివారులోని సర్వే నంబర్ 353 లో గతంలో వట్టెంల గ్రామ దళితులకు 12 ఎకరాలు భూమి కేటాయించి పట్టా పాస్ పుస్తకాలు ఇచ్చినారు. కానీ ఎవరికి మూఖ చూపించలేదు అదేవిధంగా సర్వే నంబర్ 314 లో నమిలి గుండపల్లి గ్రామ దళితులకు ఇళ్ల స్థలాల కోసం 4 ఎకరాల భూమి కేటాయించినారు. కానీ వారికి కూడా మూఖ చూపెట్టలేదు. కొందరికి పట్టాలు కూడా ఇవ్వలేదని విన్నవించడం జరిగింది. వెంటనే చైర్మన్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు ,కలెక్టర్, కి ఎండార్స చేయడం జరిగింది. ఈయన వెంట చొప్పదండి బిఆర్ఎస్ నాయకులు కొంకిటి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి పేద కుటుంబానికి రేషన్ కార్డు జారీ చేయాలి




**- అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్**

సిరిసిల్ల, ఏప్రిల్ 04,(తెలంగాణ పత్రిక)రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల అర్హులైన ప్రతి పేద కుటుంబానికి రేషన్ కార్డు జారీ చేయాలని అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ అన్నారు.శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ రేషన్ కార్డుల జారీ పై సంబంధిత అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ మాట్లాడుతూ, మన జిల్లాలో ప్రజాపాలన, మీ సేవా, ఇతర మార్గాల ద్వారా రేషన్ కార్డుల జారీ కోసం వచ్చిన 30 వేల 977 దరఖాస్తులను ఆన్ లైన్ లో ఎంటర్ చేయడం జరిగిందని అన్నారు.రేషన్ కార్డు దరఖాస్తుల పై క్షేత్ర స్థాయిలో విచారణ ప్రారంభించాలని అన్నారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ఆధారంగా తయారుచేసిన రేషన్ కార్డు లేని కుటుంబాల జాబితాను జిల్లా కలెక్టర్ లకు పంపారని, మనకు వచ్చిన దరఖాస్తులను స్క్రూటినీ చేసి అర్హులైన వారితో ముసాయిదా జాబితా రూపొందించాలని, గ్రామస్తుల నుంచి అభ్యంతరాలు తీసుకుని వాటిని పరిష్కరించి తుది జాబితా గ్రామసభల ద్వారా ఆమోదింప చేసుకుని రేషన్ కార్డు జారీ చేయాలని అన్నారు.అర్హులైన ప్రతి కుటుంబానికి ఆహార భద్రత కార్డు ఉండేలా చర్యలు తీసుకోవాలని, రేషన్ కార్డులో మార్పులు చేర్పులకు అవకాశం ఇవ్వాలని అదనపు కలెక్టర్ తెలిపారు.రేషన్ కార్డుల జారీ కోసం వచ్చిన దరఖాస్తుల ధ్రువీకరణ ప్రక్రియ వెంటనే ప్రారంభించాలని, ప్రభుత్వ మార్గదర్శకాలు ప్రకారం అర్హులను మాత్రమే ఎంపిక చేయాలని అనర్హులకు ఎట్టి పరిస్థితుల్లో రేషన్ కార్డు జారే కావద్దని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారి రాధా భాయి, డి.సి.ఎస్.ఓ. వసంత లక్ష్మి, అన్ని మండలాల తహసిల్దార్లు, సంబంధిత ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చేతివ్రత నైపుణ్యాన్ని మెరుగుపరచుకోవాలి




**- చేతి వ్రాత నిపుణులు.. రాంపల్లి విజయభాస్కర్..**

తెలంగాణ పత్రిక ప్రతినిధి, వీణవంక, ఏప్రిల్ 4.వీణవంక మండలలోని ఘన్ముక్ల పీఎం శ్రీ ఆదర్శ పాఠశాల లో శుక్రవారం విద్యార్థులలో నైపుణ్యాల అభివృద్ధి కొరకు నిర్వహించబడిన ఎక్సర్ట్ టాక్ కార్యక్రమంలో భాగంగా ప్రముఖ కాలిగ్రాఫర్, చేతివ్రాత నిపుణులు రాంపల్లి విజయభాస్కర్చే విద్యార్థులకు గుడ్ హ్యాండ్ రైటింగ్ మెరుగైన చేతిరాత నైపుణ్యం కొరకు ,పాఠశాల విద్యార్థులందరికీశిక్షణ తరగతిని శుక్రవారం ఉదయం9గం. నుండి12 గం.ల వరకు నిర్వహించడం జరిగింది . ఈకార్యక్రమంలో ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ మోయిజ్ బేగ్ మాట్లాడుతూ..విద్యార్థులు ఈఅవకాశాన్ని వినియోగించుకొని అభ్యాసం చేసి మెరుగైన చేతివ్రాతను పొందాలని,మంచి చేతివ్రాత వల్ల పరీక్షల్లో మంచిమార్కులతో పాటు మంచి వైఖరులు ,క్రమశిక్షణ ,భవిష్యత్తు లభిస్తుందని తెలిపారు . ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సద్దేశ్వరీ,సప్న,బాలయ్య,అరుణకిరణ్,రవి,వెంకటేష్, సందీప్ ,సతీష్,రవిందర్ , విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# యువత స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదగాలి



**-యాచారం సబ్ ఇన్స్పెక్టర్ ఉయ్యాల మధు**

**-మాల్ లో అర్బన్ బ్రాండ్స్ మెన్స్ వేర్ షాప్ ఓపెనింగ్**

యాచారం ఏప్రిల్ 04 (తెలంగాణ పత్రిక):-యువత స్వయం ఉపాధి మార్గాలను ఎంచుకొని ఆర్థికంగా ఎదగాలని యాచారం సబ్ ఇన్స్పెక్టర్ ఉయ్యాల మధు అన్నారు.శుక్రవారం యాచారం మండలం మాల్ గ్రామంలో సిద్ధగొని రామకృష్ణ,గొల్లపల్లి వరుణ్ ఏర్పాటు చేసిన అర్బన్ బ్రాండ్స్ మెన్స్ వేర్ షాప్ ని అయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోటీ ప్రపంచంలో యువత సమయాన్ని వృధా చేయకుండా ఆర్థికంగా ఎదగడానికి స్వయం ఉపాధి రంగాలను ఎంచుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు.ఈ యొక్క కార్యక్రమంలో రైటర్ మురళీ,తెలంగాణ పత్రిక రిపోర్టర్ పల్లపు విజయ్,చిన్నోళ్ళ శ్రీకాంత్,సీకిలమెట్ల కిరణ్,మించ రాజు తదితరులు పాల్గొన్నారు.

# రంగారెడ్డి అర్బన్ జిల్లా బీజేపీ పార్టీ కార్యాలయ ప్రార్బోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, రవికుమార్ యాదవ్..






రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఏప్రిల్ 04,(తెలంగాణ పత్రిక)భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు నియమితులైన వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి, కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాజీ పార్లమెంట్ సభ్యులు బూర నర్సయ్య గౌడ్, పేరాల శేఖర్ జి, సుభాష్ చందర్ జీ మరియు ఇతర రాష్ట్ర , జిల్లా, నియోజకవర్గ నాయకులతో కలిసి పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈరోజు నాయకులకు కార్యకర్తలకు అందుబాటులో ఉండేలా పార్టీ కార్యాలయ ప్రారంభించడం మంచి పరిణామం అని అన్నారు, రాష్ట్ర కార్యాలయం నుండి ఏ కార్యక్రమం ఇచ్చిన విజయవంతం చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని సూచించారు, రాబోయే రోజుల్లో ఏ ఎన్నికలు వచ్చినా ఎల్.బి నగర్ ,శేరిలింగంపల్లి నియోజవర్గాలలో విజయం సాధించే దిశగా కృషి చేయాలన్నారు, హెచ్.సి.యు భూముల విషయమై రాష్ట్ర నాయకులను అందరిని ఆహ్వానించి పెద్ద ఎత్తున కార్యక్రమం చేపడదాం అన్నారు,సమస్య ఏదైనా కావచ్చు ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ ప్రజలతో మమేకమై ఉండాలన్నారు,మీకు అండగా మేమున్నామని పోరాడి గెలుదామన్నారు, 8 వ తారీఖున జరగాబోయే జిల్లా అధ్యక్షుల వారి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి అందరూ పాల్గొని విజయవంతం చేయాలన్నారు, ఈ కార్యక్రమంలో జోగ్రిగల శ్రీకాంత్ ,కొత్త రవీందర్ గౌడ్ , ,కళ్ళెం బాల్ రెడ్డి ,చెన్నకేశవ రెడ్డి, కొప్పుల నరసింహ రెడ్డి, లచ్చి రెడ్డి ,బండారి భాస్కర్ ,కేశవ రావు, మహిళా మోర్చా నాయకులు గీతా రెడ్డి గారు, గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి , నరేందర్ రెడ్డి, కుమార్ యాదవ్, మనుభూషణ్, శివాసింగ్, అనిల్ గౌడ్,రాధాకృష్ణ యాదవ్, రామరాజు, ,హనుమంత నాయక్, నర్సింగ్ రావు, నరేంద్ర ముదిరాజ్,కమలాకర్ రెడ్డి, సంజీవ్ , అశోక్ ,నరసింహ చారి, విష్ణు, ఆంజనేయులు, మహిళా మోర్చా నాయకులు, బీజేవైఎం నాయకులు, ఎల్బీనగర్ మరియు శేరిలింగంపల్లి నియోజకవర్గ ముఖ్య నాయకులు పాల్గొనడం జరిగింది..

# రాచకొండ కమిషనర్ ను కలిసిన కాంగ్రెస్ నాయకులు



ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 04 (తెలంగాణ పత్రిక):-రాచకొండ పోలీస్ కమీషనర్ సుధీర్ బాబుని కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు.నగరంలోని కమిషనర్ కార్యాలయంలో శుక్రవారం ఆయన్ను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు.ఈ నెల 14వ తేదీన కుంట్లూరులో తమ కార్యాలయం ప్రారంభోత్సవానికి హాజరు కావాలని ఆహ్వానం పలికారు.రాచకొండ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం సిపి సుధీర్ బాబు చూపుతున్న చొరవను కొనియాడారు.రాచకొండ కమిషనర్ ను కలిసిన వారిలో కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు బర్రె రాజ్ కుమార్,పెద్ద అంబర్ పేట్ మున్సిపల్ ఆర్కె నగర్ 17వ వార్డు తాజా మాజీ కౌన్సిలర్ మండల కోటేశ్వర్ రావు,కాంగ్రెస్ ఎస్సీ సెల్ పెద్ద అంబర్ పేట అధ్యక్షులు బొర్ర శ్రీకాంత్,ఎల్బి నగర్ ఎస్సీ సెల్ అధ్యక్షులు బోడ రాజశేఖర్ లు ఉన్నారు.

# ఇందిరమ్మ రాజ్యంలో పేదలఇంటి సంబరం మొదలైంది



**-జిల్లా గ్రంథాలయ చైర్మన్ అర్జుమంద్ అలీ**

నిర్మల్ జిల్లా (ప్రతినిధి) తెలంగాణ పత్రిక ఏప్రిల్ 04:- సన్న బియ్యం పంపిణీ ద్వారా పేదలకు మరింత లాభం చేకూరుతుందని జిల్లా గ్రంథాలయ చైర్మన్ అర్జుమంద్ అలీ అన్నారు. శుక్రవారం పట్టణంలోని గుల్జార్ మార్కెట్ లోని రేషన్ దుకాణంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రభుత్వం పంపిణీ చేసే ఫోర్టిఫైడ్ రేషన్ బియ్యంలో అత్యధిక విలువ గల పోషకాలు, విటమిన్లు ఉంటాయని, వీటి ద్వారా రక్తహీనత, జీర్ణ సమస్యలు రావని చెప్పారు. లబ్ధిదారులు రేషన్ . ప్రభుత్వం ఒక్కో లబ్ధిదారుకు 6 కిలోల చొప్పున బియ్యం ఉచితంగా అందజేస్తుందన్నారు. తాజా మాజీ కౌన్సిలర్ తౌహీద్ ఉద్దీన్ రప్పు, లబ్ధిదారులు.నాయకులు అజర్ హుస్సేన్, నాజీమ్, అత్తర్, ముఖిత్, సల్మాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదిలాబాద్ లో ఎయిర్ ఫోర్స్ కు ఆనాడే బీజం పడింది... వాయుసేన ఆమోదం పట్ల హర్షం...



**- మాజీ ఎంపీ సోయం బాపురావు**

తెలంగాణ పత్రిక -బోథ్ ఆర్సి-ఏప్రిల్ 04:-పార్లమెంట్ సభ్యునిగా ఆదిలాబాద్ ఎయిర్ ఫోర్స్ ఏర్పాటు కోసం చేసిన కృషివల్లే ఈనాడు వాయు సేన ఆమోదం తెలిపిందని మాజీ పార్లమెంట్ సభ్యులు సోయం బాపురావు తెలిపారు. ఎంపీ గా ఉన్న హయం లో ప్రధాని మోడీ, కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తో పలువురు కేంద్ర మంత్రులను కలిసి స్వయంగా విన్నవించడం జరిగిందనీ అన్నారు. ఆదిలాబాద్ లో పౌర విమాన సేవలతో పాటు కేంద్ర రక్షణ శాఖ ఆధీనంలో ఉన్న ఎయిర్ పోర్టు స్థలంలో కేంద్ర రక్షణ శాఖ ఆధ్వర్యంలో ఎయిర్ ఫోర్స్ శిక్షణ కేంద్రం ఏర్పాటు చేయాలని రాతపూర్వకంగా వినతి పత్రాలు కూడా సమర్పించినట్లు తెలిపారు. గత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పెండింగ్ లో ఉన్న ఫైళ్ళకు ఎన్ఓసి ఇవ్వకపోవడం వల్లే ఇంతకాలం జాప్యం జరిగిందని ప్రస్తుత తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోనే పెండింగ్లో ఉన్న ఫైళ్ళకు పరిష్కారం లభిస్తుందని, కేంద్రానికి సీఎం స్వయంగా ఉత్తరాలు రాయడం జరిగింది.అన్నారు. కేంద్ర మంత్రులను కలిసి సమస్యను వివరించడం ద్వారానే ఆ సమయంలోనే సర్వేలు ప్రారంభించడం. జరిగిన విషయాన్ని సోయం బాబూరావు గుర్తు చేశారు .కాగ అధికారులు చేపట్టిన సర్వేలు పూర్తి కావడంతోనే పౌరావిమాన అధికారులు రన్ వే ప్రతిపాదనలు, టర్మినాల్, మౌలిక వసతుల ఏర్పాట్ల, శిక్షణా కేంద్రానికి అవసరమయ్యే ప్రతిపాదనలు ఇతర అభివృద్ధి పనులకు ఆమోదం తెలిపిందని మాజీ ఎంపీ సోయం బాపూరావు పేర్గొన్నారు. వాయుసేన ఏట్టకే లకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం పట్ల సోయం బాపూరావు హర్షం వ్యక్తం చేస్తూ ప్రత్యేక చొరవ చూపిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి సోయం కృతజ్ఞతలు తెలిపారు.

# జై బాపు, జై భీమ్, జై సవిధాన్



తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సి-ఏప్రిల్ 04:- పాదయాత్ర గురించి తెలంగాణ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ తెలంగాణ టీపీసీసీ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ బోథ్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆడే గజేందర్ ఆదేశానుసారం ఈ కార్యక్రమం జరపడం జరిగింది. శుక్రవారం రోజున ఇచ్చోడ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నాయకుల,కార్యకర్తల సమక్షంలో నిర్వహించె పాదయాత్ర ను శనివారం జామిడి గ్రామం నుంచి ప్రారంభం కానుంది. నేడు పార్టీ కార్యాలయంలో నిర్ణయించడం జరిగింది. కావున శనివారం పార్టీ కార్యాలయంలో అందరూ కార్యకర్తలు ఆరు గంటలకు రావాలని కోరుతున్నాం.ఈ కార్యక్రమంలో ఇచ్చోడ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


# సన్న బియ్యం పంపిణీ ప్రక్రియను పకడ్బందీగా కొనసాగించాలి

**-రాష్ట్ర పౌరసరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**- సన్న బియ్యం పంపిణీ పట్ల జిల్లా ప్రజల నుండి మంచి అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి**

**- పంపిణి ఏర్పాట్లను పక్కడ్బందీ పర్యవేక్షణలో ఉంటోందని తెలిపిన కలెక్టర్**

నిర్మల్ జిల్లా (ప్రతినిధి) తెలంగాణ పత్రిక ఏప్రిల్ 04:– శుక్రవారం హైదరాబాదులోని సచివాలయం నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారితో కలిసి, జిల్లాల కలెక్టర్లతో సన్న బియ్యం పంపిణీ ప్రక్రియపై మంత్రి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షిస్తూ, ఇప్పటివరకు జిల్లాల వారీగా పంపిణీ చేసిన సన్నబియానికి సంబంధించిన వివరాలను కలెక్టర్ల ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ, సన్న బియ్యం పంపిణీ ప్రక్రియను అత్యంత పకడ్బందీగా నిర్వహించాలన్నారు. పేద ప్రజలకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డులు ఉన్న పేద ప్రజలందరికీ ఉచిత సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించిందని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి నిరు పేద ప్రజలకు అందాలని సూచించారు. సన్నబియ్యం రవాణాకు సంబంధించి అదనపు లారీలను సమకూర్చుకోవాలన్నారు. ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కలెక్టర్లు, ఎస్పీలు, అధికారులు, ప్రజా ప్రతినిధులు సన్నబియ్యం లబ్ధిదారుల ఇంటికి వెళ్లి ప్రభుత్వం పంపిణీ చేసిన సన్న బియ్యంతో తయారుచేసిన ఆహారాన్ని వారితో కలిసి స్వీకరించాలని సూచించారు. జిల్లాలో ఇప్పటివరకు పంపిణీ చేసిన సన్నబియానికి సంబంధించిన వివరాలను మంత్రికి, సి ఎస్ కు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ వివరించారు. సన్న బియ్యం పంపిణీ పట్ల జిల్లా ప్రజల నుండి మంచి అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయని తెలిపారు. సన్న బియ్యం పంపిణీకి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పూర్తి ఏర్పాట్లను చేశామన్నారు. ప్రతి నెల సన్నబియ్యాన్ని సమయానికి ప్రజలకు పంపిణీ చేస్తామన్నారు. త్వరలోనే సన్న బియ్యం లబ్ధిదారుల ఇంటికి వెళ్లి ప్రభుత్వం పంపిణీ చేసిన సన్న బియ్యం తో తయారు చేసిన భోజనాన్ని స్వీకరిస్తామన్నాని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకల్యాణి, డి ఎం సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.





# ముస్లిం సమాజాన్ని రెండుగా చీల్చడమే వక్ఫ్ సవరణ చట్టం



బోథ్, ఏప్రిల్ 4,తెలంగాణ పత్రికధార్మిక సంస్థలపై కేంద్ర ప్రభుత్వ అజమాయిషితగ్గించుకోవాలికేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం సంస్కరణల పేరిట ముస్లిం సమాజాన్ని రెండుగా చీల్చి విభజించు పాలించు అనే సూత్రాన్ని అమలు చేస్తోందని బోథ్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆడే గజేందర్ అన్నారు.బోథ్ మండల కేంద్రంలో ఈద్గా వద్ద బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భోద్దు గంగారెడ్డి తో కలిసి 10 లక్షల రూపాయలతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి మాట్లాడుతూ, దేవుని పేరిట దానం చేసిన వక్ఫ్ బోర్డు భుములను ప్రభుత్వం పరిరక్షించాలి కానీ వాటిపై నియంత్రణ చేయకూడదని, అలాగే దాదాపు 12వ శతాబ్దం నుంచి ముస్లింలు తమ దేవుని పేరిట దానం చేసిన భూములను కొందరు ఆక్రమిస్తున్నారని ఆరోపిస్తు, వాటి ద్వారా వచ్చే సొమ్ము పూర్తి సమాజానికి అందే విధంగా చేస్తామని చెబుతూ వారి సమాజాన్ని రెండుగా చీల్చుతున్నారని, ముస్లింలకు వ్యతిరేకంగా ఇది మొదటి చట్టం కాదని మోడీ ప్రభుత్వం వచ్చిన తర్వాత అనేక చట్టాలు ముస్లింలకు ఇస్లాం మతానికి వ్యతిరేకంగా చేపడుతున్నారని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గొర్ల రాజు యాదవ్, షేక్ నాజర్ అహ్మద్, మహమ్మద్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మహమ్మద్ అబ్రార్, షేక్ షాకీర్, చట్ల ఉమేష్, మహేందర్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు బద్దం పోతారెడ్డి, పలు మసీదు కమిటీల పెద్దలు పాల్గొన్నారు

# ఫిర్యాదు అందిన 3 గంటల్లోనే కిడ్నాప్ కి గురైన వ్యక్తిని కాపాడిన నిర్మల్ టౌన్ పోలీసులు

**- వీసా ఇప్పిస్తానని చెప్పి 40 వేల రూపాయలను తిరిగి ఇవ్వనందుకు వ్యక్తి కిడ్నాప్**

నిర్మల్ జిల్లా (ప్రతినిధి) తెలంగాణ పత్రిక-ఏప్రిల్ 04:– వీసా ఇప్పిస్తానని చెప్పి 40 వేల రూపాయలను తీసుకున్నందుకు ఓ వ్యక్తి కిడ్నాప్ అయినా ఘటన నిర్మల్ పట్టణంలో చోటుచేసుకుంది. నిర్మల్ పట్టణ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నిర్మల్ పట్టణంలోని సాగర్ కాలనీలో ఉండే కొంపల్లి రవీందర్ వృత్తి రీత్యా ఫోటోగ్రాఫర్ గా పనిచేస్తుంటాడు. కొంతమంది వద్ద 40 వేల రూపాయలు తీసుకొని వీసా ఇప్పిస్తానని చెప్పడంతో నమ్మిన ఆ వ్యక్తులు 40 వేల రూపాయలను సమర్పించుకున్నారు. కానీ ఎలాంటి స్పందన లేకపోవడంతో ఈనెల రెండవ తేదీ సాయంత్రం 6:30 గంటలకు ఆటోలో వెళ్తున్న కొంపల్లి రవీందర్ కి మార్గమధ్యలో హెడ్ పోస్ట్ ఆఫీస్ నిర్మల్ దగ్గర నిజామాబాద్ జిల్లాకు చెందిన ఐదుగురు వ్యక్తులు కారులో వచ్చి అడ్డగించారు. అనంతరం కొంపల్లి రవీందర్ ను బలవంతంగా వారి కారులో ఎక్కించుకొని పడకల్ తాండ కి తీసుకెళ్లారు. అలా తీసుకెళ్తున్న సమయంలో రవీందర్ ని పిడికిలితో బలంగా మొహంపై కొట్టడం వల్ల గాయాలపాలయ్యాడు. మూడవ తేదీ రాత్రి 9:30 కి రవీందర్ తమ్ముడు, అతని తల్లి పట్టణ పోలీస్ స్టేషన్కు వచ్చి ఫిర్యాదు చేయడంతో వెంటనే స్పందించిన పోలీసులు నిర్మల్ జిల్లా ఎస్పీ జానకి షర్మిల ఆదేశాలతో టీం లను ఫామ్ చేసి కిడ్నాప్ కి గురైన వ్యక్తిని కాపాడి రవీందర్ ని తన తల్లికి




అప్పగించారు. అలా ప్రవర్తించిన వారిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

# అటవీ, రెవెన్యూ భూ వివాదాల పరిష్కారానికి చర్యలు చేపట్టండి





**-జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

నిర్మల్ జిల్లా (ప్రతినిధి) తెలంగాణ పత్రిక ఏప్రిల్ 04:– శుక్రవారంపకలెక్టరేట్ సమావేశ మందిరంలో అటవీ, రెవెన్యూ భూ వివాదాల పరిష్కారంపై అధికారులతో ఆమె జిల్లాస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అటవీ, రెవెన్యూ శాఖల భూ సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రతి ఎకరా భూమి విలువైనదని, అటవీ, రెవెన్యూ భూముల హద్దులను తక్షణమే గుర్తించి, రెగ్యులర్ సర్వేలు నిర్వహించాలన్నారు. అక్రమంగా ఆక్రమించిన ప్రాంతాలను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. భవిష్యత్తులో సమస్యలు తలెత్తకుండా సర్వే అధికారులు మ్యాప్ లను తయారు చేయాలని, అటవీ, రెవెన్యూ శాఖలలో ప్రజల భూ సమస్యలను సమన్వయంతో పరిష్కరించాలని ఆదేశించారు. కోర్టు కేసులతో ముడిపడి ఉన్న భూ సమస్యలకు సంబంధించి కోర్టుల ఆదేశాల ప్రకారం అటవీ, రెవెన్యూ భూవివాదాల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, జిల్లా అటవీశాఖ అధికారి నాగిని భాను, ఆర్డిఓ రత్నకళ్యాణి, ఆర్ అండ్ బి ఈఈ అశోక్ కుమార్, అటవీ, రెవెన్యూ శాఖల అధికారులు, తహసీల్దార్ లు, తదితరులు పాల్గొన్నారు.

# గుప్త నిధుల పేరిట హైదరాబాద్ వాసికి 4లక్షల 50 వేల రూపాయల టోకరా

**- మాయ మాటలు నమ్మి మోసపోయిన వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదుతో దుండగుల గుర్తింపు**

**- ఇలాంటి విషయాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసుల సూచన**

నిర్మల్ జిల్లా (ప్రతినిధి) తెలంగాణ పత్రిక ఏప్రిల్ 03:– గుప్త నిధులు ఉన్నాయని ఓ వ్యక్తిని నలుగురు దుండగులు నమ్మించి రూ. 4 లక్షల 50,000 వేలు కాజేసిన ఘటన నిర్మల్ జిల్లా కడెం మండలంలో చోటుచేసుకుంది. ఈ ఘటనపై నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణ కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో ఏఎస్పి రాజేష్ మీనా విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాద్ కి చెందిన మహమ్మద్ అగ్బర్ అనే వ్యక్తిని హైదరాబాద్ లో అక్కడే డ్రైవర్ గా విధులు నిర్వహిస్తున్న ఖానాపూర్ మండలంలోని గోసంపల్లి గ్రామానికి చెందిన నరేష్ అనే వ్యక్తి తమ గ్రామ సమీపంలో గుప్త నిధులు నుండి తీసిన అరకిలో బంగారం ఉందని నాలుగు లక్షల 20 వేలకు మొత్తం ఇస్తామని మాయమాటలు చెప్పి నమ్మించి తమ గ్రామానికి పిలిచి అక్కడే మరో నలుగురు స్నేహితులతో కలిసి కడెం మండలంలోని కొత్త మద్ది పడగ గ్రామ సమీపంలోని అటవీ ప్రాంతానికి తీసుకెళ్లారు. అగ్బర్ ను కొట్టి కత్తితో బెదిరించి రూ. 4, 50000 వేల నగదును ఎత్తుకొని పారిపోయారు. మోసపోయానని తేరుకున్న అగ్బర్ వెంటనే కడెం పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేశాడు. డ్రైవర్ నరేష్ అమ్మకు హెల్త్ బాగుండట్లేదని ఇంటి వద్ద బంగారం ఉందని బంగారంతో పాటు పొలం పేపర్లు పెట్టుకోని డబ్బులు ఇవ్వమని అగ్బర్ కి హైదరాబాదులో మాయమాటలు చెప్పి ఖానాపూర్ కు తీసుకొచ్చి డబ్బులు కాజేసినట్లు అగ్బర్ ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నాడు. దీంతో ఇచ్చిన పిర్యాదు మేరకు పోలీసులు విచారణ చేపట్టగా ఈ గుప్త నిధుల బంగారం కొరకే డబ్బులు ఇచ్చి మోసపోయిన విషయం వెలుగులోకి రావడంతో. పోలీసులు వెంటనే



స్పందించి నిందితులు ముగ్గురిని ఆదుపులోకి తీసుకోని వారి వద్ద నుండి 1,47000 స్వాధీనం చేసుకొన్నారు. మిగతా డబ్బులతో పరారైన నరేష్ కోసం పోలీసులు గాలిస్తున్నారు. పట్టుకున్న నిందితులు ముగ్గురు వంశీ, చింటూ, నితిన్ లను శుక్రవారం రిమాండ్ కి తరలించినట్లు ఖానాపూర్ సిఐ అజయ్ వెల్లడించారు.

# ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో



మందమర్రి టౌన్ ఏప్రిల్.04 (తెలంగాణ పత్రిక)బొడ్డు రవి వర్ధంతి సందర్భంగా నిరుపేదలైన అట్కపురం రాజాంరాజేశ్వరి దంపతులకుని నిత్యవసరకులు పంపిణీబొడ్డు రవి కుటుంబ సభ్యుల చేతుల మీదుగా రామకృష్ణాపూర్ లో ఏరియా హాస్పిటల్ దగ్గర నివసిస్తున్న రాజం దంపతులకు నిత్యవసర సరుకులు అందించడం జరిగింది.అనంతరం మందమర్రి పట్టణ అధ్యక్షుడు నంది పాట రాజకుమార్ మాట్లాడుతూమీ పెళ్లి రోజులు కానీ పుట్టిన రోజులు ఉన్నప్పుడు ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీకి సంప్రదించినట్లయితే మీ వంతుగా పేద ప్రజలకు సహాయం చేస్తామని అని చెప్పడం జరిగింది ఎంతోమంది ఆకలితో ఆలమటించిపోతున్నారు వారందరికీ మనమంతా కలిసి ఆహారం పెట్టి దేశంలోనే ఒక ఆకలి మరణం లేకుండా చేద్దాం అని ప్రతిజ్ఞ చేయడం జరిగింది.. ఈ కార్యక్రమానికి బొడ్డు రవి కుటుంబానికి ప్రత్యేక ధన్యవాదాలు..ఈ కార్యక్రమంలో. సొసైటీ సభ్యులు జావిద్ పాషా, ఖాజా భాయ్, ఈశ్వర్,తదితరులు పాల్గొన్నారు.

# అసలు బాసరలో ఏం జరుగుతోంది..!?

**- గోదావరి నది లో ఆత్మహత్యలు-మరోవైపు ఏకంగా వేద పాఠశాలలోనే విద్యార్థి అనుమానాస్పద మృతి..!?**

నిర్మల్ జిల్లా (ప్రతినిధి) తెలంగాణ పత్రిక ఏప్రిల్ 03:– బాసర అంటేనే శ్రీ జ్ఞాన సరస్వతి దేవి అమ్మవారు కొలువై ఉన్న పుణ్యక్షేత్రంగా భావిస్తూ ఉంటారు. కానీ నెలలో ఒకటైన బాసర బ్రిడ్జి వద్ద ఆత్మహత్యకు పాల్పడ్డ ఘటన వెలుగులోకి వస్తూనే ఉంటుంది అవి చాలా అన్నట్లు శుక్రవారం వేద పాఠశాలలో చదివే ఓ బాలుడు అనుమానాస్పద మృతికి కారణం ఎవరైతే కోణంలో దర్యాప్తు జరుగుతున్నట్లు తెలుస్తోంది కానీ బాసర మండల కేంద్రంలోని పలువురు సామాజిక మాధ్యమాలలో మాత్రం వారి వారి మనసులోని మాటను బయటకి చెప్పలేక ఆగలేకపోతున్నారు. ఇలాంటి ఘటనల వల్ల బాసరకి చెడ్డ పేరు రావడం ఎంత మాత్రం సబబు కాదని ఒకరంటుంటే మరి కొంతమంది చట్టం అన్ని గమనిస్తుందని న్యాయవ్యవస్థ తప్పకుండా న్యాయం చేస్తుందని మరికొంతమంది అంటున్నారు. బాసర వేద భారతి పీఠం పాఠశాలలో అసలు ఏం జరుగుతోంది అనే కోణంలో ఆలోచిస్తే గతంలో నియమ నిబంధనలు పాటించకుండానే ఓ వ్యక్తి చిన్నారులతో వెట్టి చాకిరి చేయిస్తున్నట్లు అక్షరాభ్యాసానికి బదులు నాలుకపై బీజాక్షరాలు రాయడం లాంటి





అంశాలు వీటివల్ల గతంలోనే ఎన్నో అనుమానాలకు దారితీసింది. గత నెలలో అదే పాఠశాలలో ఓ విద్యార్థి దాడికి గురవగా శుక్రవారం తాజాగా బాసర పుష్కర ఘాట్ వద్ద మరో విద్యార్థి అనుమానాస్పద మృతి అంటూ సోషల్ మీడియాలో ఈ వార్త కాస్త చక్కర్లు కొట్టింది. ఏదేమైనాప్పటికీ బాసర వాసులు మాత్రం కొంతమంది న్యాయవ్యవస్థపై నమ్మకముందని చట్టం అన్ని చూస్తూ ఊరుకోదని అంటున్నారు. అయినప్పటికీ ఆ పాఠశాలలో ఇప్పటికే అనుమతులు లేకుండానే పాఠశాలను నడిపిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఒక విద్యార్థిపై దాడి శుక్రవారం మరో విద్యార్థి అనుమానాస్పద మృతి ఇవన్నీ చూస్తుంటే అసలు వేద భారతి పీఠం పాఠశాల యజమాని వెనుక ఉన్నది ఎవరు అనే కోణంలో అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

# ప్రజలు చట్టాలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలి



బోథ్, ఏప్రిల్ 4,తెలంగాణ పత్రిక బోథ్ మండలం పట్నాపూర్ గ్రామంలో మండల న్యాయ సేవధికార సంస్థ బోథ్ ఆధ్వర్యంలో చట్టాల గురించి గ్రామస్తులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా ఏజిపి పంద్రం శంకర్ మాట్లాడుతూ ప్రజలు వారి నిజ జీవితంలో చట్టాల గురించి సంపూర్ణ అవగాహనా కలిగి ఉండాలని, ముఖ్యంగా బైక్ నడిపే వారు విధిగా లైసెన్స్ ఇన్సూరెన్స్ హెల్మెట్ పేపర్లు తప్పకుండ కలిగివుండాలని మందు తాగి వాహనం నడపకూడదని గ్రామస్తులకు తెలుపడం జరిగింది. ఈకార్యక్రమంలో గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ తోడషం గోపాల్ ,ఉప సర్పంచ్ కైలాష్ పటేల్, నిలకాంత్ రావ్ పూజారి కుంరం గంగారాం, పెస కోఆర్డినేటర్ సిడం జైతు,దుర్వ రాంచందర్ ఆత్రం, మోహన్ దశరథ్ గ్రామస్తులు పాల్గొన్నారు

# సీసీఐ ఫ్యాక్టరీ పునరుద్ధరణకు ఎన్ని పోరాటాలు చేసేందుకైనా మేము....సిద్ధమే....!!

**- మాజీ మంత్రి, బీ.ఆర్.ఎస్ ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు జోగురామన్న**

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సి-ఏప్రిల్ 04:-సిసీఐ పరిశ్రమ పునః ప్రారంభమైతే ఆదిలాబాద్ జిల్లా ముఖ చిత్రం మారనుందని, ఫ్యాక్టరీ పునరుద్ధరణకు ఎన్ని పోరాటాలు చేసేందుకైనా సిద్ధమని మాజీ మంత్రి, బీ.ఆర్.ఎస్ జిల్లా అధ్యక్షులు జోగురామన్న పునరుద్ఘాటించారు. సీసీఐ సాధన కమిటి ఆధ్వర్యంలో ఫ్యాక్టరీ పునరుద్ధరనే ధ్యేయంగా చేపడుతున్న రిలే నిరాహార దీక్షలు శుక్రవారంతో ముగిసాయి. గత పదిహేడు రోజులుగా రిలే నిరాహార దీక్షలను చేపట్టగా... గురువారం మాజీ మంత్రి జోగురామన్న నేతృత్వంలో సమితి సభ్యులు ఢిల్లీ లో కేంద్ర భారి పరిశ్రమల శాఖా మంత్రిని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఫ్యాక్టరీ ఆవశ్యకతను వివరించి... వెంటనే సీసీఐ ని పునః ప్రారంభించాలని కోరగా... అందుకు ఆయన సానుకూలంగా స్పందించారు. ఈ నేపథ్యంలో దీక్షల్లో పాల్గొన్న వారికి నిమ్మరసం అందించి విరమింపచేశారు. సీసీఐ సాధన కమిటి ద్వార చేపడుతున్న ఉద్యమాలను కమిటి కన్వినర్ దర్శనాల మల్లేష్, కో కన్వీనర్ విజ్జగిరి నారాయణ తదితరులు వెల్లడించారు. ఈమేరకు మాజీ మంత్రి, బీ.ఆర్.ఎస్ జిల్లా అధ్యక్షులు జోగురామన్న మాట్లాడుతూ... సీసీఐ పునః ప్రారంభానికి గత బీ.ఆర్.ఎస్ ప్రభుత్వ హయంలో అనేక మార్లు కేంద్ర మంత్రులను కలిశామని, రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో లేనప్పటికీ అన్ని విధాలా తమ వంతు సహకారం అందిస్తామని మాజీ మంత్రి కే.టీ.ర ప్రకటించిన విషయాన్నీ గుర్తు చేశారు. వందేళ్ళకు సరిపడా ముడిసరకు కలిగిన ఫ్యాక్టరీ ప్రారంభమైతే జిల్లా అభివృద్ధి పథాన నడుస్తుందని పేర్కొన్నారు. ఈ విషయమై సాధన సమితి సభ్యులతో కలిసి ఢిల్లీకి వెళ్లామని తెలిపారు. ఎంపీ గోడం నగేష్ కు ఫోన్ ద్వార సమాచారం అందించగా... అహంకారపూరితంగా సమాధానాలు ఇవ్వడం సరికాదన్నారు. కేంద్ర భారి పరిశ్రమల శాఖ మంత్రిని కలిసి ఫ్యాక్టరీ పునరుద్ధరణ ఆవశ్యకతను వివరిస్తే అయన సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఆరు నెలల్లో ఫ్యాక్టరీ పునరుద్ధరనపై స్పష్టత ఇస్తామని ఆయన హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. సీసీఐ పునరుద్ధరణ జరిగేంత వరకు విశ్రమించబోమని స్పష్టం చేశారు.



## మహనీయులను స్మరించుకోవడం-రాజ్యాంగాన్ని కాపాడుకోవడం మన బాధ్యత










**- నిర్మల్ జిల్లా డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావు**

నిర్మల్ జిల్లా (ప్రతినిధి) తెలంగాణ పత్రిక ఏప్రిల్ 03:- కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని మార్చే కుట్ర చేస్తోందని ముధోల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రావుల గంగారెడ్డి, నాయకులు ప్రేమనాథ్ రెడ్డి లు అన్నారు. ముధోల్ మండలంలోని గన్నోర, విట్టోలి, ఆష్ట గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జై బాపు..జై భీమ్..జై..సంవిధాన్ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్, అన్నబావు సాఠె విగ్రహాలకి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం రాజ్యాంగాన్ని పరిరక్షించుకుందామని ప్రతిజ్ఞ చేశారు. రాజ్యాంగాన్ని కాపాడుకునే బాధ్యత దేశంలోని ప్రతీ వ్యక్తిపై ఉందన్నారు. అందుకే ప్రజలను జాగృతం చేసేందుకు ప్రతీ గ్రామం, వార్డులో ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లడం ప్రతిఒక్కరి బాధ్యత అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పోతారెడ్డి, శ్రీనివాస్, మోహన్, కిషణపటేల్, భోజందేరరెడ్డి, నర్సింలు, దిగంబర్, గంగాధర్, భోజన్న, నర్సయ్య, శంకర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఇస్లామిక్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో వక్ఫ్ సవరణ బిల్లును ఖండిస్తూ... నిరసన తెలిపిన స్టూడెంట్స్

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సి-ఏప్రిల్ 04:- ఆదిలాబాద్ పట్టణం లోని పలు మసీదుల వద్ద శుక్రవారం నమాజ్ అనంతరం స్టూడెంట్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు వక్ఫ్ సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ నిరసన నినాదాలతో హెూరెత్తించారు. వక్ఫ్ సవరణ బిల్లుపై కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిని (ఎస్ఐవో )ప్రతినిధులు తీవ్రంగా ఖండించారు. వెంటనే బిల్లును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూ... ముస్లింల సంక్షేమాన్ని నష్టపరిస్తే ఊరుకునేది లేదన్నారు. వక్ఫ్ బిల్లు గురించి ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని, ఈ బిల్లు ద్వార కేవలం మైనార్టీలతో అన్యాయం జరుగుతుందని వివరించారు. వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా ప్రతి ఒక్కరు భాగ్యస్వాములై నిరసనలు తెలుపాలని పిలుపునిచ్చారు.




## ఇకనైనా బుద్ధొస్తుందా?

ఇళ్ళ కూల్చివేతపై భారత సర్వోన్నత న్యాయస్థానం ఈనెల 1వ తేదీన ఇచ్చిన తీర్పు ఉత్తరప్రదేశ్‌లోని బుల్డోజింగ్ ప్రభుత్వానికి గట్టి చెంపదెబ్బ. ప్రయాగరాజ్‌లో ఇళ్ళ కూల్చివేత బాధితులకు ఒక్కొక్కరికి రూ.10 లక్షల చొప్పున నష్టపరిహారం ఆరు వారాల్లో చెల్లించాలని సుప్రీంకోర్టు ఆదేశించటం మంచి పరిణామం. "ఈ దేశంలో చట్టాలు, నియమ నిబంధనలు ఉన్నాయి. వాటిని కాలదన్ని కూల్చివేతలకు పాల్పడడం అమానవీయం. నివాస గృహాలను కూల్చివేయడం ఒక ఫ్యాషన్‌గా మారకూడదు." అని జస్టిస్ అభయ్ ఓక్, జస్టిస్ ఉజ్జల్ భూయాన్ ధర్మాసనం చీవాట్లు పెట్టింది. యోగి ప్రభుత్వానికి సుప్రీంకోర్టు ఇలా తలంటడం ఇదే మొదటిసారి కాదుబీ బుల్డోజింగ్ అన్యాయాన్ని తలకెత్తుకున్న ప్రతిసారీ మొట్టికాయలు వేస్తూనే ఉంది. అయినా, బుద్ధి తెచ్చుకోని బిజెపి ప్రభుత్వం అదే అనాగరిక ధోరణిని తమ పార్టీ ఏలుబడిలో ఉన్న ఇతర రాష్ట్రాలకూ పాకించింది. దీనిపై గతంలో సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ప్రాథమిక హక్కులకు విఘాతం కలిగించే ప్రతీకార ధోరణికి స్వస్తి చెప్పాలని, అధికారులే న్యాయమూర్తుల పాత్ర పోషించటం సరైంది కాదని స్పష్టం చేసింది. అక్రమ నిర్మాణాల పట్ల వ్యవహరించాల్సిన విధివిధానాలను కూడా ప్రకటించి, అవి దేశం మొత్తానికి వర్తిస్తాయని చెప్పింది. బిజెపి పాలకులు వాటిని బేఖాతరు చేసి, ఇష్టారాజ్యంగా వ్యవహరించటం దారుణం.ఉత్తరప్రదేశ్‌లో యోగీ ఆదిత్యనాథ్ నేతృత్వాన ఉన్న కాషాయ ప్రభుత్వం తొలుత ఈ బుల్డోజింగ్ విధ్వంసానికి తెర లేపింది. రాజకీయ భిన్నాభిప్రాయం కలిగి ఉన్నవారిపైనా, తమకు వ్యతిరేకంగా నిరసనలు వ్యక్తం చేసిన వారిపైనా బుల్డోజర్‌ను ఒక అధికారిక ఆయుధంగా మార్చుకుంది. 'మీ ఇళ్లపైకి బుల్డోజర్లు పంపిస్తాం.. జాగ్రత్త!' అని పలువురు బిజెపి నాయకులు నిరసనకారులను బెదిరించటం రివాజుగా మారిపోయింది! ముఖ్యంగా ఒక మతాన్ని లక్ష్యంగా పెట్టుకొని కూల్చివేతల దుర్మార్గం ఉత్తరప్రదేశ్, హర్యానా, ఢిల్లీ, రాజస్థాన్, మధ్యప్రదేశ్, త్రిపుర, అస్సాం, మహారాష్ట్ర తదితర బిజెపి పాలిత రాష్ట్రాల్లో కొనసాగుతోంది.2021లో ప్రయాగరాజ్‌లో అతీక్ అహ్మద్ అనే గ్యాంగ్‌స్టర్‌ని ఎన్‌కౌంటర్ చేశారు. తరువాత అతడి ఆక్రమిత ఆస్తులంటూ ఒక స్థలంలో ఉన్న ఇళ్లను ఏకపక్షంగా బుల్డోజర్లతో కూల్చేశారు. బాధితులు అలహాబాద్ హైకోర్టును ఆశ్రయిస్తే, కూల్చివేత సరైందేనంటూ బుల్డోజింగ్‌ని సమర్థించింది. దీంతో, వారు సుప్రీంకోర్టు మెట్లెక్కారు. అక్కడి ధర్మాసనం కేసును సాకల్యంగా విచారించి, బాధితులకు బాసటగా నిలిచింది.చట్టవ్యతిరేకమైన, రాజ్యాంగ విరుద్ధమైన బుల్డోజింగ్‌ని ఒక సంస్కృతిగా మార్చే ప్రయత్నం చేస్తోంది బిజెపి.కండ కావరంతో బాధితులకు నిలువ నీడ లేకుండా చేయడమే కాదుబీ తన పరివార శక్తులతో ఆ బాధితులకు వ్యతిరేకంగా ద్వేషాన్ని రెచ్చగొడుతోంది. ఈ నీచ రాజకీయాన్ని విమర్శిస్తూ అనేక ప్రజాస్వామిక సంస్థలూ, పార్టీలూ నిరసన గళం వినిపిస్తున్నాయి. పార్లమెంటులో సిపిఎం సభ్యులూ, ఇతరులూ గట్టిగా మాట్లాడారు. అయినా, బిజెపి తన కక్షపూరిత విధానాన్ని వదులుకోలేదు. ఎన్ఆర్‌సి %-% సిఎఎ నిరసనల్లో పాల్గొన్న వారిని, వివిధ సందర్భాల్లో పాలకపక్షానికి వ్యతిరేకంగా ర్యాలీలు జరిపిన వారిని లక్ష్యంగా పెట్టుకొని వారి నివాసాలను కూల్చివేసింది. ఇటీవల స్టాండింగ్ కమెడియన్ కునాల్ కమ్రాపైనా కాషాయ శక్తులు ఇలాగే విరుచుకుపడ్డాయి. ఆయన కార్యక్రమాలు నిర్వహించే ముంబైలోని స్టూడియోను కూల్చివేశారు. అదే రాష్ట్రంలో ఫిబ్రవరి 23న ఒక బాలుడు తన ఇంట్లో క్రికెట్ మ్యాచ్ చూస్తూ, పాకిస్తాన్ అనుకూల నినాదాలు చేశాడంటూ స్థానికులు ఆరోపిస్తే, ఆగమేఘాల మీద ఆ బాలుడి తల్లిదండ్రులను పోలీసులు అరెస్టు చేశారు. వారు కస్టడీలో ఉండగానే, వారి ఇంటిని, దుకాణాన్ని కూల్చేశారు.

# స్థానిక సంస్థలను దెబ్బతీస్తున్న కూటమి ప్రభుత్వం

చంద్రబాబు నాయుడు ప్రతిపక్షంలో ఉండగా రాష్ట్రంలో స్థానిక సంస్థల పట్ల వైసిపి ప్రభుత్వం అనుసరించిన వివక్షాపూరిత ఆర్థిక దౌర్జన్యాన్ని తీవ్రంగా విమర్శించారు. నిధులు ఇవ్వకపోగా స్థానిక సంస్థల కొద్దిపాటి పన్నుల ఆదాయాన్ని, కేంద్ర ఆర్థిక సంఘం నిధులను బలవంతంగా తన ఖజానాకు తరలించుకొని స్థానిక సంస్థలను నిర్వీర్యం చేసిందని ప్రచారం చేశారు. టిడిపి-జనసేన కూటమి అధికారంలోకి వస్తే ఈ విధానాన్ని వీడి స్థానిక సంస్థల పరిధిలోని పన్ను, పన్నేతర ఆదాయాలను ఆ సంస్థలే వినియోగించుకునేలా చూస్తామని%ొ%అలాగే రాష్ట్ర బడ్జెట్ నుండి నిధులు, గ్రాంట్లు ఇచ్చి వాటిని బలోపేతం చేస్తామని వాగ్దానం చేశారు. కానీ ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానానికి తిలోదకాలిచ్చి స్థానిక సంస్థల ఎడల గత వైసిపి ప్రభుత్వం అనుసరించిన చర్యలనే కొనసాగించడం ఆందోళన కలిగిస్తున్నది. ఇటీవల స్థానిక సంస్థల పరిధిలో వున్న వృత్తి పన్నును కూటమి ప్రభుత్వం ఏకపక్షంగా రాష్ట్ర ఖజానాకు తరలించుకు పోయింది. ఇప్పటి వరకు విశాఖపట్నం, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్లు తమ పరిధిలో వృత్తి పన్నును అవే వసూలు చేసుకొని వినియోగించుకుంటున్నాయి. అలాగే ఇతర మున్సిపల్ నగరాలు, పట్టణాలు, గ్రామ పంచాయతీల పరిధిలోని వృత్తి పన్నును వాణిజ్య పన్నుల శాఖ వసూలు చేసి ఆ యా స్థానిక సంస్థలకు జమేస్తున్నాయి. గత వైసిపి ప్రభుత్వ కాలంలో విశాఖ, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్‌లు మినహా మిగిలిన స్థానిక సంస్థల్లో వసూలైన వృత్తి పన్నును ఆ యా సంస్థలకు తిరిగి ఇవ్వకుండా రాష్ట్ర ప్రభుత్వమే దౌర్జన్యంగా రాష్ట్ర అవసరాలకు వినియోగించుకుంది. ఈ చర్యను ప్రతిపక్షంలో ఉండగా టిడిపి తీవ్రంగా వ్యతిరేకించింది.గత వైసిపి ప్రభుత్వం దౌర్జన్యంగా గుంజుకున్న ఈ వృత్తి పన్నును%ొ%టిడిపి-జనసేన కూటమి ప్రభుత్వం ఇప్పుడు జీవో 63 ద్వారా చట్టబద్ధం చేసి%ొ%స్థానిక సంస్థల ఆదాయానికి గండి కొట్టింది. ముఖ్యంగా ఈ జీవోతో విశాఖ, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్‌లు వృత్తి పన్ను వసూలు చేసుకొని వినియోగించుకునే హక్కు కోల్పోతున్నాయి. దీనివల్ల విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ ఏడాదికి సుమారు రూ.60 కోట్లు, విజయవాడ రూ.15 కోట్లు ఆదాయాన్ని నష్టపోతున్నాయి. అలాగే ఇక శాశ్వతంగా స్థానిక సంస్థలకు చెందిన వృత్తి పన్ను రాష్ట్ర బడ్జెట్‌కు బదిలీ అయ్యి రాష్ట్ర ప్రభుత్వం తన అవసరాలకు వినియోగించుకుంటుంది.వాస్తవంగా స్థానిక సంస్థల పరిధిలో ఉండే ఉద్యోగులు, వృత్తి, వ్యాపార, వాణిజ్య, కాంట్రాక్టర్లుగా ఉండే వారి నుండి వృత్తి పన్నును స్థానిక సంస్థలు వసూలు చేసుకునేవి. అయితే స్థానిక సంస్థలు ఈ పన్నును స్వతంత్రంగా వసూలు చేసుకునేందుకు అవసరమైన యంత్రాంగం లేకపోవటం వల్ల వాణిజ్య పన్నుల శాఖ వసూలు చేసి ఆ సొమ్మును స్థానిక సంస్థలకు చెల్లించేలా చేస్తున్నారు. నెలకి రూ.15 వేల నుండి రూ.20 వేల మధ్య ఆదాయం వచ్చే ఉద్యోగులకు, వృత్తి చేసుకునే వారికి నెలకు రూ.150, రూ.20 వేలు పైబడి వచ్చే వారికి రూ.200 చొప్పున వృత్తి పన్ను వసూలు చేస్తారు. అలాగే ఏడాదికి రూ.25 లక్షలకు పైబడి వార్షిక టర్నోవర్ కలిగిన వ్యాపార, వాణిజ్య, ఇతర డాక్టర్లు, లాయర్లు వంటి వారికి నెలకి రూ.2500 వృత్తి పన్ను విధిస్తున్నారు. ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం దీనిని రాష్ట్ర పరిధిలోకి తీసుకెళ్లడంతో పాటు వృత్తి పన్నును పెంచటంతో పాటు దీనిని అన్ని తరగతులకు, చివరికి అసంఘటిత కార్మికులు, ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులను సైతం ఈ పన్ను పరిధిలోకి తీసుకు రావటానికి ప్రయత్నం చేస్తున్నది. దీని ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ఏడాదికి రూ.1000 కోట్లు పైగా ప్రజలపై భారం మోపి ఆ ఆదాయాన్ని తన అవసరాలకు వినియోగించుకోవాలన్నదే ప్రభుత్వ కుట్ర.గడిచిన పది నెలల కాలంలో కూడా మాటలే తప్ప స్థానిక సంస్థలకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు, గ్రాంట్లు ఇవ్వలేదు. గత ఆగస్టు 15 స్వాతంత్ర్య వేడుకలకు అయ్యే ఖర్చును చిన్న పంచాయతీలకు రూ.10 వేలకు, పెద్ద పంచాయతీలకు రూ.25 వేల వరకు పెంచుతూ జీవో ఇచ్చి ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఏదో స్థానిక సంస్థలకు నిధులిచ్చినట్లు ప్రచారం చేసుకున్నారు. పెంచిన సొమ్మును రాష్ట్ర ప్రభుత్వం నిధుల రూపంలో మంజూరు చేస్తుందని అన్ని పంచాయతీలు ఎదురుచూశాయి. కానీ రాష్ట్ర ప్రభుత్వం తన ఖజానా నుండి డబ్బు మంజూరు చేయలేదు. గ్రామ స్థానిక సంస్థల అకౌంట్లలో ఉండే సొంత సొమ్ములో ఈ వేడుకల నిర్వహణకు జీవోలో పేర్కొన్నట్లు ఉపయోగించుకోవచ్చని ఆదేశాలు జారీ చేశారు.కూటమి ప్రభుత్వ వచ్చిన తరువాత రాష్ట్ర ప్రభుత్వం దగ్గరున్న స్థానిక సంస్థల సొమ్మును తిరిగి ఇవ్వకుండా గత వైసిపి ప్రభుత్వం వలే వాడుకుంటున్నది. ఉదాహరణకు భూములు, భవనాలు అమ్మకాలు కొనుగోళ్లపై వసూలు చేసే స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ చార్జీలపై విధించే చార్జీలను స్థానిక సంస్థలకు ఇవ్వకుండా తీవ్ర ఇబ్బంది పెడుతున్నది. ఈ సర్ చార్జీ స్థానిక సంస్థలకు చెందినది. విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్‌కి చెందిన సర్‌చార్జీ సొమ్ము సుమారు రూ.85 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం గత ఏడాది వాడుకుంది. ఇలా అన్ని స్థానిక సంస్థలకు చెందిన సర్ చార్జీ సొమ్ము సుమారు రూ. 800 కోట్లు పైనే ఉంటుంది. అంతేగాక పెద్ద మున్సిపల్ కార్పొరేషన్‌ల వివిధ పన్ను ఆదాయాలు, కేంద్ర గ్రాంట్లు, పథకాల నిధులు ఈ రాష్ట్ర ప్రభుత్వం కూడా సకాలంలో ఇవ్వడంలేదు. విశాఖ మున్సిపల్ కార్పొరేషన్‌కి చెందిన స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ సర్‌చార్జీ, స్మార్ట్ సిటీ నిధులు, కేంద్ర ఆర్థిక సంఘం నిధులు, ఆస్తి పన్ను, బిల్డింగ్ లైసెన్స్ చార్జీలు వంటి ఆదాయాలు సుమారు 2024-25 ఆర్థిక సంవత్సరంలో సుమారు రూ.780 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం దగ్గర ఉన్నాయి. నేటికీ ఇవ్వలేదు. సి.ఎఫ్.ఎం.ఎస్ ని రద్దు చేశామని చెప్పినా స్థానిక సంస్థల ఆదాయాలను రాష్ట్ర ప్రభుత్వం బలవంతంగా వినియోగించుకోవడం ఆగలేదు. పైపెచ్చు 2024-25 బడ్జెట్‌లో గాని 2025-26 బడ్జెట్‌లో గాని స్థానిక సంస్థలకు తలసరి గ్రాంట్లు, అభివృద్ధి నిధులు, గ్రాంట్లు, గత రాష్ట్ర ఆర్థిక సంఘం సిఫార్సు చేసిన అరకొర నిధులను సైతం కేటాయించకుండా దుర్మార్గంగా వ్యవహరించింది.ఒకవైపు స్థానిక సంస్థల పన్ను, పన్నేతర ఆదాయాలను తన పరిధిలోకి ఏకపక్షంగా బదిలీ చేసుకుంటూ రెండో వైపు ఆస్తి పన్నుపై ఒత్తిడి చేస్తున్నది. ఆస్తి పన్నే ప్రధాన ఆదాయ వనరుగా స్థానిక సంస్థలను పరిమితం చేస్తున్నది. అందువల్లే గత ఎన్నికల్లో కూటమిని గెలిపిస్తే ఆస్తి విలువ ఆధారిత ఆస్తి పన్ను సమీక్ష చేసి మార్పు చేస్తామని, ప్రతి ఏడాది 15 శాతం ఆస్తి పన్ను పెంచే విధానాన్ని రద్దు చేస్తామని ప్రజలకు ఇచ్చిన వాగ్దానాన్ని వమ్ము చేసింది. వైసిపి ప్రభుత్వం తీసుకొచ్చిన ఆస్తి పన్ను విధానాన్నే కొనసాగిస్తూ ప్రజలపై తీవ్ర ఆస్తి పన్ను భారాన్ని మోపుతున్నది.స్థానిక సంస్థలకు కేంద్ర ఆర్థిక సంఘం నిధులతో పాటు రాష్ట్ర ఆర్థిక సంఘం ఇచ్చే నిధులు చాలా ముఖ్యమైనది. కాని మన రాష్ట్రంలో గడిచిన 30 ఏళ్ళ నుండి పాలకులు రాష్ట్ర ఆర్థిక సంఘాన్ని సకాలంలో నియమించడంలేదు. కమిటీలు ఇచ్చిన రిపోర్టులను కూడా అమలు చేయడంలేదు. ఇదే పద్ధతిన జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం ఐదవ రాష్ట్ర ఆర్థిక సంఘాన్ని నియమించకుండా తీవ్ర నిర్లక్ష్యం చేసింది. నాల్గవ ఆర్థిక సంఘం ఇచ్చిన అరకొర సిఫార్సులను కూడా అమలు చేయకుండా నిరాకరించింది. హైకోర్టు జోక్యంతో ఐదవ ఆర్థిక సంఘాన్ని నియమించాల్సి వచ్చింది. ఈ కమిటీ కాల పరిమితి 2024 సెప్టెంబర్ 30 నాటికి రిపోర్టు ఇవ్వాలి. కానీ నేటికీ సిఫార్సులు చేయలేదు. కొత్తగా వచ్చిన కూటమి ప్రభుత్వం కూడా గత ప్రభుత్వం మాదిరిగా ఆర్థిక సంఘాన్ని నిర్లక్ష్యం చేస్తున్నది. అందుకే రాష్ట్ర ఆర్థిక సంఘం కమిటీ కాలపరిమితి ముగిసినప్పటికీ రిపోర్టు ఇవ్వమని కోరటంలేదు. వాస్తవంగా 2025-26 రాష్ట్ర బడ్జెట్‌లో స్థానిక సంస్థలకు ఐదవ ఆర్థిక సంఘం సిఫార్సులు అమలు చేయాలి. ఐదవ ఆర్థిక సంఘం సిఫార్సులు నేటికీ ఇవ్వకపోవడంతో స్థానిక సంస్థలు తీవ్రంగా నష్టపోతున్నాయి.నేడు రాష్ట్రంలో 13,371 గ్రామ పంచాయతీలు, 660 మండల ప్రజా పరిషత్తులు, 13 జిల్లా పరిషత్తులతోపాటు 17 మున్సిపల్ కార్పొరేషన్లు, 77 మున్సిపాలిటీలు, 29 నగర పంచాయతీలు ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ నుండి నిధులు, గ్రాంట్లు ఇవ్వకపోవడం, ఈ సంస్థల ఆదాయాలను కూడా రాష్ట్ర పరిధిలోకి తీసుకెళ్లి వినియోగించుకోవడంతో స్థానిక సంస్థలు తీవ్ర ఆర్థిక సమస్యలతో సతమతం అవుతున్నాయి. రోజురోజుకీ వీటి ఆర్థిక పరిస్థితి దిగజారిపోతున్నది. ప్రజల కనీస సౌకర్యాలు కూడా నెరవేర్చలేని ఉత్సవ విగ్రహాలుగా మారిపోతున్నాయి.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఈ సమస్యలకు పరిష్కారం చూపకపోగా కేంద్ర బిజెపి స్థానిక సంస్థల్లో ప్రవేశపెట్టిన హానికర సంస్కరణలన్నింటిని రాష్ట్రంలో వేగంగా అమలు చేసేందుకు పూనుకున్నది. పెద్దపెద్ద నగరాలను వివిధ ప్రాజెక్టుల పేర అప్పుల ఊబిలోకి దించబోతున్నది. అలాగే పౌర సేవలకు రకరకాల యూజర్ చార్జీలు విధించటానికి సిద్ధమవుతున్నది. వయబుల్ ఫండ్ గ్యాప్ పథకం పేర మంచినీరు, పారిశుధ్యం, పార్కులు, కళ్యాణ మండపాలు, రోడ్లు, క్రీడా మైదానాలు, ఖాళీ స్థలాలు తదితర వాటిని ప్రైవేట్‌పరం చేయబోతున్నారు. వైసిపిని విమర్శిస్తూనే ఈ ప్రమాదకర విధానాలను రాష్ట్ర కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్నది. వీటిని అడ్డుకోకపోతే స్థానిక సంస్థలు, రాష్ట్ర ప్రజల ప్రయోజనాలు, పౌరసేవలను కాపాడుకోలేం. కనుక స్థానిక సంస్థలను బలహీనపర్చి ప్రైవేట్ శక్తుల గుత్తాధిపత్యాన్ని పెంచే ఈ విధానాలకు వ్యతిరేకంగా ఐక్యంగా పోరాడటమే ప్రజల ముందున్న కర్తవ్యం.కూటమి ప్రభుత్వ వచ్చిన తరువాత రాష్ట్ర ప్రభుత్వం దగ్గరున్న స్థానిక సంస్థల సొమ్మును తిరిగి ఇవ్వకుండా గత వైసిపి ప్రభుత్వం వలే వాడుకుంటున్నది. ఉదాహరణకు భూములు, భవనాలు అమ్మకాలు కొనుగోళ్లపై వసూలు చేసే స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ చార్జీలపై విధించే చార్జీలను స్థానిక సంస్థలకు ఇవ్వకుండా తీవ్ర ఇబ్బంది పెడుతున్నది. ఈ సర్ చార్జీ స్థానిక సంస్థలకు చెందినది. విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్‌కి చెందిన సర్‌చార్జీ సొమ్ము సుమారు రూ.85 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం గత ఏడాది వాడుకుంది. ఇలా అన్ని స్థానిక సంస్థలకు చెందిన సర్ చార్జీ సొమ్ము సుమారు రూ. 800 కోట్లు పైనే ఉంటుంది. అంతేగాక పెద్ద మున్సిపల్ కార్పొరేషన్‌ల వివిధ పన్ను ఆదాయాలు, కేంద్ర గ్రాంట్లు, పథకాల నిధులు ఈ రాష్ట్ర ప్రభుత్వం కూడా సకాలంలో ఇవ్వడంలేదు. విశాఖ మున్సిపల్ కార్పొరేషన్‌కి చెందిన స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ సర్‌చార్జీ, స్మార్ట్ సిటీ నిధులు, కేంద్ర ఆర్థిక సంఘం నిధులు, ఆస్తి పన్ను, బిల్డింగ్ లైసెన్స్ చార్జీలు వంటి ఆదాయాలు సుమారు 2024-25 ఆర్థిక సంవత్సరంలో సుమారు రూ.780 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం దగ్గర ఉన్నాయి. నేటికీ ఇవ్వలేదు. సి.ఎఫ్.ఎం.ఎస్ ని రద్దు చేశామని చెప్పినా స్థానిక సంస్థల ఆదాయాలను రాష్ట్ర ప్రభుత్వం బలవంతంగా వినియోగించుకోవడం ఆగలేదు. పైపెచ్చు 2024-25 బడ్జెట్‌లో గాని 2025-26 బడ్జెట్‌లో గాని స్థానిక సంస్థలకు తలసరి గ్రాంట్లు, అభివృద్ధి నిధులు, గ్రాంట్లు, గత రాష్ట్ర ఆర్థిక సంఘం సిఫార్సు చేసిన అరకొర నిధులను సైతం కేటాయించకుండా దుర్మార్గంగా వ్యవహరించింది. ఒకవైపు స్థానిక సంస్థల పన్ను, పన్నేతర ఆదాయాలను తన పరిధిలోకి ఏకపక్షంగా బదిలీ చేసుకుంటూ రెండో వైపు ఆస్తి పన్నుపై ఒత్తిడి చేస్తున్నది. ఆస్తి పన్నే ప్రధాన ఆదాయ వనరుగా స్థానిక సంస్థలను పరిమితం చేస్తున్నది. అందువల్లే గత ఎన్నికల్లో కూటమిని గెలిపిస్తే ఆస్తి విలువ ఆధారిత ఆస్తి పన్ను సమీక్ష చేసి మార్పు చేస్తామని, ప్రతి ఏడాది 15 శాతం ఆస్తి పన్ను పెంచే విధానాన్ని రద్దు చేస్తామని ప్రజలకు ఇచ్చిన

## అకాల వర్షం. పంట నష్టాన్ని

# పరిశీలించిన మంత్రి సీతక్క

ఏటూరునాగారం(ములుగు) ఏప్రిల్4 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్: ములుగు జిల్లాలోని గోవిందరావుపేట మండలంలోని కర్లపల్లి రెవెన్యూ గ్రామంలోనీ అమృతండా, చంద్రు తండా, కర్లపల్లి, లక్ష్మీపురం, మోద్దులగూడెం గ్రామాలలో అకాల వర్షం వలన పంట నష్టం జరిగినటువంటి పంట క్షేత్రాలను శుక్రవారం రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క పర్యటించి పంట నష్టం జరిగినటువంటి రైతుల వివరాలు సేకరించమని వ్యవసాయ శాఖను ఆదేశించడం జరిగినది. ఈరోజు నుండి సంబంధిత పంట నష్టం జరిగినటువంటి గ్రామాలలోటీం పర్యటించి పంట నష్టం వివరాలను సేకరించి జిల్లా కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి నివేదిక సమర్పించడం జరుగుతుంది. ప్రాథమిక నివేదిక ప్రకారం 650 ఎకరాలు నష్టం జరిగినట్లు నివేదించటం జరిగింది. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా వ్యవసాయ అధికారి సురేష్ కుమార్, మండల వ్యవసాయ



అధికారి, వ్యవసాయ సహాయ సంచాలకులు ఏటూరు నాగారం, తహసిల్దారు, ఎంపీడీవో, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు గొల్లపెల్లి రాజేంధర్ గౌడ్, వ్యవసాయ విస్తీర్ణ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# -పేదల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం

## - కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు నల్ల లింగారెడ్డి- సీనియర్ నాయకులు చర్లపల్లి శ్రీధర్ గౌడ్

జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్,4 (తెలంగాణ పత్రిక) పేదల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయంగా పని చేస్తుందని, ఇచ్చిన మాట నెరవేర్చేందుకు నిరంతరం శ్రమిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలోని ప్రజా ప్రభుత్వం పేద ప్రజలను అభివృద్ధి పథంలోకి తీసుకురావడమే లక్ష్యంగా పనిచేస్తుందని గ్రామ శాఖ అధ్యక్షులు నల్ల లింగారెడ్డి అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని ఎల్లారెడ్డిపల్లి గ్రామ రేషన్ షాప్ డీలర్ మండల అధ్యక్షులు, జిల్లా ప్రధాన కార్యదర్శి నిమ్మల భద్రయ్య అధ్యక్షతన ఏర్పాటుచేసిన సన్నబియ్యం కార్యక్రమాన్ని ముఖ్యఅతిథిగా తాహసిల్దార్ జాలి సునీత హాజరై సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం గ్రామ సీనియర్ నాయకులు నల్ల లింగారెడ్డి మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఇచ్చిన మాట ప్రకారం ప్రతి నిరుపేద కుటుంబానికి ఉగాది రోజు నుంచి సన్న బియ్యం పంపిణీ చేస్తుందని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ..సంవత్సరంన్నర కాలంలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తుందన్నారు. గతంలో దొడ్డు బియ్యం ఎవరు తినకపోయేదని అట్టి బియ్యాన్ని దళారులకు అమ్ముకునే వారిని తెలిపారు ఇప్పుడు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి సన్నబియ్యం ప్రతి ఒక్కరు కూడా సద్వినియోగం చేసుకుంటారని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల గిరిదారు శివరామకృష్ణ గ్రామ కార్యదర్శి శ్రీకాంత్ చర్లపల్లి శ్రీధర్ మాజీ ఉపసర్పంచ్ నాగరాజు సిపిఐ మండల కార్యదర్శి నిమ్మల రాజయ్య. ఏ ఐ టి యు సి మండల కార్యదర్శి చంద్రమౌళి డాక్టర్ చారి కలపెల్లి స్వామి. వనపర్తి ముండయ్య కల్లపల్లి కొమురయ్య. రేషన్ కార్డు హోల్డర్లు తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయతి వర్కర్స్ యూనియన్ 2వ రాష్ట్ర మహాసభను జయప్రదం చేయండి

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- ఏప్రిల్ 4. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాబాద్ జిల్లా, తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్, రెండవ మహాసభను జయప్రదం చేయాలని కొత్తగూడ, గంగారం సంయుక్త ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు మిడతపల్లి రవి పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలో మహాసభ పోస్టర్లను ఆవిష్కరించారు.. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ.. అన్ని జిల్లాల లోని గ్రామపంచాయతీలలో పనిచేస్తున్న సిబ్బంది సమస్యలను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. పెండింగ్ లో ఉన్న సిబ్బందికి ఇవ్వబడే వేతనాలను వెంటనే విడుదల చేయాలని, ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. నిత్యం గ్రామపంచాయతీ పరిసర ప్రాంతాలను శుభ్రపరుస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తున్న సిబ్బందిపై గత ప్రభుత్వం, నేటి ప్రభుత్వం కూడా వివక్షత చూపుతూ సరిపడా జీతాలు ఇవ్వడం లేదని ఆయన ఆరోపించారు. మహబూబ్ నగర్ జిల్లాలో శనివారం ప్రారంభం కానున్న, రాష్ట్ర మహాసభలను గ్రామపంచాయతీ సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ



మహాసభలకు ముఖ్యఅతిథిగా టి యు సి ఐ రాష్ట్ర కార్యదర్శి సూర్యం, టియుసిఐ ఉపాధ్యక్షుడు ఏం. హన్మేష్ తో పాటు తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కొత్తపల్లి రవి, అరుణ్ కుమార్ తదితరులు పాల్గొని ప్రసంగిస్తారని ఆయన అన్నారు, గోడ పత్రిక ఆవిష్కరణ కార్యక్రమం లో నాయకులు శంకర్, రాకేష్, ప్రభాకర్ పాపన్న తదితరులు పాల్గొన్నారు.

## నూతన రేషన్ కార్డు దరఖాస్తుల

# స్క్రూటిని వేగవంతం చేయాలి

### సన్న బియ్యం సరఫరాపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి ఉత్తమ్, సి.ఎస్.




ఏటూరునాగారం(ములుగు) ఏప్రిల్4 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్: రేషన్ షాపులకు సన్న బియ్యం రవాణా వేగవంతం చేయాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి మంత్రి, సన్న బియ్యం సరఫరాపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారితో కలిసి జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి తో కలిసి కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ 40 రూపాయలు పైగా కిలో బియ్యానికి వెచ్చించి ప్రజలకు ఉచితంగా దొడ్డు బియ్యం సరఫరా చేశామని, చాలా పెద్ద మొత్తంలో నిధులు ఖర్చు చేసి ప్రజలకు బియ్యం సరఫరా చేస్తున్నప్పటికీ 70 నుంచి 80 శాతం వరకు ఆ బియ్యాన్ని ప్రజలు తినేవారు కాదని, రీసైక్లింగ్ ద్వారా కోళ్ల ఫారాలకు, ఇతర అవసరాలకు తరలి వెళ్లేదని తెలిపారు. మన రాష్ట్రంలో అత్యధిక జనాభా దొడ్డు బియ్యం తినడం ఆపేసారని, దీనిని గమనించి రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం ఉచితంగా సరఫరా చేసే కార్యక్రమం చేపట్టామని అన్నారు. సన్న బియ్యం సరఫరా పంపిణీ విజయవంతం అవుతుందని, పేదలు, ప్రజలు సన్న బియ్యం సంతోషంతో స్వీకరిస్తున్నారని అన్నారు. రేషన్ షాపులకు సన్న బియ్యం సరఫరా రవాణా వేగవంతం చేయాలని మంత్రి అధికారులకు సూచించారు. రవాణా కాంట్రాక్టర్లతో సమావేశం నిర్వహించి సన్న బియ్యం రవాణాపై కలెక్టర్ లు ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. 13 వేల కోట్లు ఖర్చు చేసి 30 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని రేషన్ కార్డుదారులకు ఉచితంగా పంపిణీ చేస్తున్నామని, ప్రభుత్వానికి మంచి పేరు వచ్చేలా చూడాలని అన్నారు. ఈ సందర్భంగా సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ, సన్న బియ్యం సరఫరా కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా విజయవంతంగా లాంచ్ చేయడం జరిగిందని, దీనికి కృషి చేసిన అధికారులకు, సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. సన్న బియ్యం పంపిణీ కారణంగా రేషన్ షాపుల వద్ద ఒకేసారి డిమాండ్ పెరిగి పోతున్నందున బియ్యం రవాణా వేగవంతం చేయాలని, రేషన్ షాపుల వద్ద అవసరమైన మేర బియ్యం అందుబాటులో పెట్టాలని అన్నారు. పేదల ఇంటికి సన్న బియ్యం సరఫరా అతి గొప్ప విజయమని అన్నారు. నూతన రేషన్ కార్డుల దరఖాస్తుల స్క్రూటిని వేగవంతం చేయాలని అన్నారు. జిల్లాలో 1702.096 మెట్రిక్ టన్నుల పంపిణీలి జిల్లాలో మొత్తం 222 రేషన్ దుకాణాలు ఉన్నాయని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తెలిపారు. మొత్తం 91563 రేషన్ కార్డులు ఉండగా, 257841 మంది లబ్ధిదారులు ఉన్నారని వివరించారు. వీరందరికీ మొత్తం 1702.096 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం పంపిణీ చేస్తున్నట్లు వెల్లడించారు. బియ్యం పంపిణీ పై ప్రత్యేక శ్రద్ధ పెట్టామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి షా ఫైజల్ హుస్సేని, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ రాంపతి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కుల బహిష్కరణ జరిగిందని

# కావాలనే దుష్ప్రచారం చేస్తున్నారు

### - మౌటం మురళి క్రిష్ణ



కమలాపూర్ తెలంగాణ పత్రిక ప్రతినిధి ( ఏప్రిల్ 04 ) కమలాపూర్ మం డల మత్స్య పారిశ్రామిక సహకార సంఘం నుండి ఎవ్వరిని కుల బహిష్కరణ ఆ సంఘ అధ్యక్షులు మౌటం మురళీకృష్ణ అన్నారు. కమలాపూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన కమలాపూర్ మత్స్య పారిశ్రామిక సహకార సంఘంలో సుమారు వెయ్యి మందికి పైగా సభ్యులు ఉన్నారని కులంలో ఏమైనా సమస్యలు ఉంటే కులంలోనే పరిష్కారం చేసుకుంటామని కావాలనే కొంతమంది కుల బహిష్కరణ చేశారని అబద్దపు ప్రచారం చేస్తున్నారని ఆయన అన్నారు. మత్స్య పారిశ్రామిక సహకార సంఘం లో ఉన్న ఏ సభ్యుడు అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడరని ముదిరాజ్ కులంలో ఒకరు ఇద్దరు వ్యక్తులు అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతూ కావాలనే దుష్ప్రచారం చేశారని తగిన చర్యలు తీసుకోవాలని పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశామని ఆయన అన్నారు.

# సైబర్ నేరాలు పట్ల అప్రమత్తంగా ఉండాలి

### - అపరిచిత వ్యక్తుల వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలి - ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు పాటించి వాహనాలు నడపాలి - మైనర్ డ్రైవింగ్ ప్రమాదకరము మరియు చట్ట ప్రకారం నేరం - సీఐ లు సైదా, మురళి

గజ్వేల్ ప్రతినిధి, ఏప్రిల్ 04,(తెలంగాణ పత్రిక):సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గజ్వేల్ సీఐ బానోతు సైదా అన్నారు.శుక్రవారం మంజీరా కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థిని, విద్యార్థులకు మహిళల రక్షణ గురించి అవగాహనా కల్పించారు. ఈ సందర్భంగా సీఐ సైదా మాట్లాడుతూ షీటీమ్ దాని యొక్క ప్రాముఖ్యత నిర్వహించే విధుల గురించి, సైబర్ నేరాల గురించి, ఫోక్సో చట్టాలు బాల్య వివాహాలు దాని యొక్క పరిణామాల గురించి, ఈవ్టీజింగ్, గుడ్ టచ్, బాడ్ టచ్ తదితర అంశాల గురించి, సోషల్ మీడియా దాని యొక్క పరిణామాల గురించి, సైబర్ సెక్యూరిటీ, మైనర్ డ్రైవింగ్, డయల్ 100 ప్రాముఖ్యత, సమాజంలో జరుగుతున్న నేరాలు వాటి నుండి ఎలా రక్షణ పొందాలి అనే అంశాల గురించి, సెల్ఫ్ కాన్ఫిడెన్స్, సెల్ఫ్ డిఫెన్స్, మహిళల పిల్లల రక్షణకు ఉన్న చట్టాల గురించి, సోషల్ మీడియా వల్ల జరుగుతున్న నష్టాలు లాభాల గురించి ఆయన మాట్లాడారు. గతంలో జరిగిన నేరాల గురించి నేరాల బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తల ఆయన పేర్కొన్నారు. ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మురళి మాట్లాడుతూ ఒక రోడ్డు ప్రమాదం కుటుంబాన్ని చిన్నాభిన్నం చేస్తుందన్నారు. మైనర్లు ఎట్టి పరిస్థితుల్లో కూడా వాహనాలు నడపవద్దని, రాంగ్ రూట్ లో వాహనాలు నడపవద్దని సూచించారు. మోటార్ సైకిల్ వాహనదారుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలని తెలిపారు. హెల్మెట్ ధరించడం వల్ల ఎంతోమంది ప్రాణాలు కాపాడుకున్నారని హెల్మెట్ భారంగా కాకుండా బాధ్యతగా ధరించాలని తెలిపారు. ప్రతి వాహనదారుడు రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించి వాహనాలు నడిపి ప్రమాదాల నివారణకు కృషి చేయాలని తెలిపారు. రోడ్డు ప్రమాదం జరిగి కాళ్లు చేతులు విరిగిన వారి



పరిస్థితి చూస్తే అగమ్య గోచరంగా ఉంటుందన్నారు. రోడ్డు ప్రమాదం మానసికంగా శారీరకంగా ఆర్థికంగా మనిషిని కృంగదీస్తుందని తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు పాటించి వాహనాలు నడిపితే ప్రమాదం జరిగే అవకాశం ఉండదని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ అంబదాస్, మెట్టయ్య చౌదరి, కరస్పాండెంట్ అంబదాస్, అధ్యాపకులలు, గజ్వేల్ షీటీమ్ సిబ్బంది ఏఎస్సై శ్రీరాములు,కానిస్టేబుల్ లావణ్య, కానిస్టేబుల్ మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# రైతు సత్యాగ్రహ దీక్షలో పాల్గొని రైతాంగ సమస్యలపై మాట్లాడినడాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి

నర్సంపేట ఏప్రిల్ 04 (తెలంగాణ పత్రిక) ఉమ్మడి జిల్లా రైతు సత్యాగ్రహ దీక్షకు ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి , గొలి మధుసూదన్ రెడ్డి , రాష్ట్ర నాయకురాలు రావు పద్మ ,వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ , హన్మకొండ జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి , మాజీ ఎంపీ సీతారాం నాయక్ , పరకాల కాంటెస్ట్ అభ్యర్థి డాక్టర్ కాళీ ప్రసాద్ , ములుగు జిల్లా అధ్యక్షులు బలరాం , జనగామ జిల్లా అధ్యక్షులు రమేష్ , రాష్ట్ర నాయకులు రావు అమరేంద్ర రెడ్డి మాజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ బాబు, రత్నం సతీష్ షా ,జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లాడి తిరుపతిరెడ్డి ,జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లాడి తిరుపతిరెడ్డి ,కృష్ణవేణి, స్వరూప పాల్గొని ఈ సందర్భంగా వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాపరెడ్డి మాట్లాడుతూ....... ధరణిలోని సమస్యలను లేవనెత్తి ఎన్నో లక్షల రైతుల కుటుంబాలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య ఈ సదా బైనామా చాలా సంవత్సరాల నుండి చాలా మంది రైతులు భూముల క్రయవిక్రయాలు జరిపినప్పుడు రిజిస్ట్రీ ద్వారా కొంతమంది రైతులకు ఆర్ఓఆర్ ద్వారా వారి పేరు మీదికి ఎక్కియడం జరిగింది. ఏదైతే లక్షల మంది రైతులకు ఇంకా వారి పేరు మీదకి ఇంకా భూమి మారడం లేదు ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వారి ఎలక్షన్ హామీలలో వారి ప్రభుత్వం వచ్చాక మూడు నెలల లోపల నామ అప్లికేషన్ పెట్టుకున్న రైతులకి వారి భూమి ఎక్కియడం జరుగుతుందని హామీ ఇవ్వడం జరుగుతుంది ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం దాటిన ఏ ఒక్క సదాబైనామ పెట్టుకున్న రైతుకు సాయం జరగను లేదు ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం కళ్ళు తెరచి ఈ సాదా బైనావ అప్లై చేసుకున్న రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేయడం జరిగింది.పిఓబి టీఎం33 సమస్యలు 1954 రెవెన్యూ ప్రక్రియ ప్రారంభమైనప్పటి నుండి మొదటగా ఖాస్ర్త పాహాని లో పట్టా ఉన్న భూములు తర్వాత సాత్వార్ 1974 ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ చట్ట ప్రకారం పట్టా ఉన్న భూములు ఎన్నో సంవత్సరాల నుండి ఖయావిక్రయాలు జరిగి సంబంధించిన ఆంధ్రప్రదేశ్ రెవిన్యూ సంస్థకు సంబంధించిన పాసుబుక్కులు ఉండి రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ ఉండి అన్ని రకాల లోన్లు వచ్చి ఎంతోమంది చేతులు మారి ఉన్న భూములు 2019-20 సంవత్సరంలో ధరణి



ఏర్పడినప్పుడు ఆనాటి కెసిఆర్ ప్రభుత్వం ఆ భూములను తీసుకువచ్చి పి ఓ బి లో పెట్టి రైతులకు నరకయాతన చూపిస్తున్నారు పొరపాటున ఈ భూములు పి ఓ బి లో పడి ఉంటే వాటిని సరిచేయడానికి ఎమ్మార్వో కి గాని ఆర్డీఓ కి గాని ఎలాంటి సదుపాయం ఇవ్వకుండా హైదరాబాదులోని ఉన్నటువంటి సిసిఎల్ఏ ఆఫీసు కి ముడిపెట్టినారు. కలెక్టర్ ఆఫీస్ కి వెళ్లలేని రైతులు ఎలా హైదరాబాదులో ఉన్నటువంటి సీసీఎల్ఏ ఆఫీసుకు ఎలా వెళ్ళగలరు! గాను ఆర్డీవో కి ఎలాంటి సమస్య నైనా పరిష్కరించే సదుపాయాలను కల్పించాలని డిమాండ్ చేశారు నరేంద్ర మోడీ ప్రభుత్వం అన్ని భూములను రీ సర్వే చేసి ఆ సర్వే నెంబర్ ప్రకారం రైతుల భూములన్ని ఉండేటట్టు జిపిఎస్ ద్వారా చేర్చడానికి బడ్జెట్ కేటాయిస్తే వాటిని దారి మళ్లించి వేరే ప్రభుత్వ అవసరాలకు వాడిన అప్పటి బి ఆర్ ఎస్ ప్రభుత్వం అది ఈనాటికీ రైతుల పాలిట పెద్ద శాపంగా మారింది ఒక సర్వే నెంబర్ లో కొంత భూమి కోర్టు కేసులో ఉన్నా గాని లాక్ చేయడం దురదృష్టకరం. ఈ పైన ఉన్న సమస్యలన్నిటిని తొలగించకుండా ఈ రేవంత్ రెడ్డి ప్రభుత్వం కనీసం ఏ ఒక్క సమస్య పరిష్కారం చేయకుండా కాలయాపన చేస్తున్నారని వెంటనే ఈ రెవిన్యూ శాఖ లో ఉన్న అన్ని రకాల భూ సమస్యలన్నిటిని తక్షణమే నెరవేర్చాల్సిందిగా డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి డిమాండ్ చేశారు ఇట్టి కార్యక్రమం లో.... రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మండల నాయకులు, వివిధ మోర్చా నాయకులు, పార్టీ సినీయర్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## గ్రామీణ ప్రాంతాలలో

# డ్రగ్స్ మహమ్మారిని తరిమికొట్టాలి

### అనుముల శ్రీనివాస్ సిఐ

### ఏటూరు నాగారం

ఏటూరునాగారం(ములుగు) ఏప్రిల్4 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్ గ్రామీణ ప్రాంతాలలో డ్రగ్స్ మహమ్మారిని తరిమికొట్టాలినీ యువత విద్యార్థిని విద్యార్థులు మత్తు కు బానిసలుగా మారి తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దునీ ఏటూరు నాగారం ఎస్సై తాజుద్దీన్ అన్నారు. ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శభరిష్ ఐపీఎస్ ఏటూరు నాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ ఐపీఎస్ ఆదేశాల మేరకు ఏటూరు నాగారం సిఐ అనుముల శ్రీనివాస్ సూచనల మేరకు శంకరాజు పల్లి గ్రామంలో శుక్రవారం ప్రత్యేక శిక్షణ పొందిన స్నిఫర్ డాగ్ స్కాడ్ తొ స్థానిక ఎస్సై తాజుద్దీన్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది ఇంటింటి తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా పోలీస్ వారు తగు సూచనలు చేశారు. డ్రగ్స్ వల్ల జరిగే నష్టాలు డ్రగ్స్ (మత్తు పదార్థాలు) వాడటం వల్ల ఆరోగ్యంపై, కుటుంబంపై, సామాజిక జీవితంపై, ఆర్థిక పరిస్థితులపై భారీ నష్టాలు జరిగే అవకాశం ఉంది. కొన్ని ముఖ్యమైన నష్టాలు ఇవీ ఆరోగ్య నష్టం మత్తు పదార్థాలు శరీరంపై అనేక విధాలుగా దుష్ప్రభావం చూపిస్తాయి. ఉదాహరణకు, మానసిక ఆరోగ్యం (జ్ఞాపకశక్తి కోల్పోవడం, ఆందోళన, డిప్రెషన్) మరియు శారీరక ఆరోగ్యం (లివర్ డ్యామేజ్, కిడ్నీ ఫెయిల్యూర్, కంటి సమస్యలు) ప్రభావితం కావచ్చు.

సామాజిక నష్టం: డ్రగ్స్ వాడటం వల్ల వ్యక్తి సామాజిక సంబంధాలు పతనమవుతాయి. కుటుంబం, స్నేహితులు, సహచరులు ఇబ్బంది పడతారు. ఉద్యోగాలు కోల్పోవడం, మానవ సంబంధాలలో మనోభావాలు అవమానంగా మారడం కూడా సంభవిస్తుంది

ఆర్థిక నష్టం: డ్రగ్స్ తీసుకునే వ్యక్తులు తరచూ ఎక్కువ ఖర్చు చేయాల్సి వస్తుంది. ఇది ఆర్థికంగా భారంగా మారుతుంది. ఈ అలవాటు కొనసాగిస్తే ఆర్థిక పరిస్థితి దుర్గమై కుటుంబం కూడా దుస్థితిలో పడుతుంది.

చట్టపరమైన నష్టం:డ్రగ్స్ వాడటం పర్యవేక్షణ లేకుండా అయితే చట్టం ప్రకారం శిక్షలు పడవచ్చు. మరికొన్ని సందర్భాల్లో, డ్రగ్స్ సరఫరా చేయడం కూడా నేరం.

ఆత్మహత్య వాంఛ:ఎక్కువగా మత్తు పదార్థాలను వాడే వ్యక్తులు మానసిక ఒత్తిడి, కంగారు, నిరాశ కారణంగా ఆత్మహత్య ఆలోచనలను చేయవచ్చు. డ్రగ్స్ నుంచి బయటపడటానికి నెమ్మదిగా ఒక మెరుగైన మార్గం తీసుకోవడం, మద్దతు కోరుకోవడం అత్యంత అవసరం. అన్నారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగాన్ని రక్షించుకుందాం.ఎమ్మెల్యే మురళి నాయక్

(తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి ఏప్రిల్ 4: మోడీ ఆధ్వర్యంలోని బిజెపి ప్రభుత్వం నుంచి రాజ్యాంగాన్ని రక్షించుకుందామని ఎమ్మెల్యే డా.భూక్య మురళి నాయక్ ప్రజలకు పిలుపునిచ్చారు. మండలంలోని కోమటిపల్లి లో శుక్రవారం నిర్వహించిన జై బాపు,జై భీం,జై సంవిధాన్ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ..డా.బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తిని,మహాత్మా గాంధీ ఆశయాల ను భావితరాలకు అందించడానికి జై బాపు జై భీమ్ జై సంవిధాన్ యాత్రను ప్రతి గ్రామపంచాయతీలో నిర్వహించాలన్నారు.నేడు పేదల ఆకాంక్షలు నెరవేరటం లేదని, ప్రధాని మోదీకి పేద ల కంటే బడా బాబులు ముఖ్యమన్నారు.కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను ఒక్కొకటి గా అమలు చేస్తున్నామన్నారు.బిఆర్ఎస్, పింక్ మీడియా ఓర్వలేక సోషల్ మీడియా ద్వారా విష ప్రచారం చేస్తున్నారన్నారు.కార్యక్రమంలో స్థానిక గ్రామ శాఖ అధ్యక్షులు రావుల



మల్లేశం గౌడ్, నాయకులు కె.సతీష్,కవిత,అశోక్ గౌడ్,రాము, మహేందర్,శ్రీనివాస్ రెడ్డి,సతీష్ చారి, జనార్ధన్,శ్యామ్,వెంకన్న,చందు,భద్రు, శివాజీ వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు పాల్గొన్నారు

## మృతుల కుటుంబాలకు అల్లం బాల కిషోర్ రెడ్డి ఆర్థిక సహాయం అందచేసిన కాంగ్రెస్ నాయకులు





పరకాల ఏప్రిల్ 04 (తెలంగాణ పత్రిక) వంచనగిరి లో ఇటీవల కాలంలో మరణించిన బొమ్మ గాని రాజు చనిపోయిన విషయం తెలుసుకొన్న ప్రజా సేవకులు అల్లం బాలకిషోర్ రెడ్డి ఆర్థిక సహాయం 5,000 వేల రూపాయలు అందజేత అలాగే గీసుగొండ లో ఇటీవల కాలంలో మరణించిన వీరగోని కుమారస్వామి చనిపోయిన విషయం తెలుసుకున్న ప్రజా సేవకులు అల్లం బాలకిషోర్ రెడ్డి ఆర్థిక సహాయం 5000 రూ,, .అల్లం మర్రెడ్డి వీరగోని రాజ్ కుమార్ రడం భరత్ ఆధ్వర్యంలో అందజేత ఈకార్యక్రమంలో దౌడు బాబు దౌడు సునీల్ కొండా వెంకన్న బొమ్మగాని శ్రీను కురిమిల్ల వేణు తదితరులు పాల్గొన్నారు

## కొమ్మాల శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలోఈవో కి చిరు సన్మానం



పరకాల ఏప్రిల్ 04 (తెలంగాణ పత్రిక) వరంగల్ జిల్లా గీసుకొండ మండలం కొమ్మాల లక్ష్మీనరసింహస్వామి జాతరకు లక్షలాది మంది భక్తులు పోటెత్తిన ప్రశాంత వాతావరణంలో విజయవంతం మార్చి 25 వరకే 50 లక్షల జాతర ఆదాయం వచ్చింది గతం కంటే ఎక్కువ ఆదాయం రావడం జాతర టెంపుల్ లో పలు మంచి మార్పులు చేసిన ఈవో నాగేశ్వరరావు కి ప్రధాన పూజారి రామాచారి కి వంశపారపర్యం ధర్మకర్త శ్రీనివాసచార్యులు పూజారులు పని విష్ణు కి జిల్లా కాంగ్రెస్ నాయకుడు సాయిలి. ప్రభాకర్ మాజీ చైర్మన్ వీరాటి. రవీందర్ రెడ్డి స్థానికులు కలిసి దేవదాయ అధికారికి అర్చకులకు చిరు సన్మానం చేయడం జరిగింది. భక్తిశ్రద్ధలతో లక్షలాదిమంది భక్తులతో 20 రోజులుగా ప్రశాంత వాతావరణంలో జరిగింది ఈ యొక్క జాతర విజయవంతం చేసిన పోలీసు అధికారులకు ఎలక్ట్రిసిటీ అధికారులకు పంచాయతీరాజ్ అధికారులకు ఆర్డబ్ల్యూఎస్ అధికారులకు హెల్త్ డిపార్ట్మెంట్ వారికి ఎండోమెంట్ అధికారులకు విజయవంతం చేసిన అధికారులందరికీ పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదములు తెలిపిన స్థానిక జిల్లా కాంగ్రెస్ నాయకుడు సాయిలి. ప్రభాకర్

## ఘనంగా లచ్చయ్య కళమ్మ షష్టిపూర్తి వేడుక



(తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి ఏప్రిల్ 4: మండలంలోని చిన్ననాగారం గ్రామానికి చెందిన బొమ్మెర లచ్చయ్య కళమ్మ దంపతుల షష్టిపూర్తి మహోత్సవ వేడుక తోపాటు వీరి మనుమడు సుశాంత్ బర్త్ డే శనివారం అన్నారంలో ఘనంగా నిర్వహించారు.కుమారులు కోడళ్ళు సంతోష్ రాధిక,సతీష్ శిరీష దంపతులు పాద పూజ చేశారు.కూతుళ్లు అల్లుండ్రు సునీత మోహన్,సంధ్య యాకాంబ్రం తో పాటు బంధుమిత్రులు వేడుకలో దంపతులను సన్మానించారు.గ్రామస్తులు పంజాల సోమ నరసయ్య,బైరు అశోక్ గౌడ్, బండారి శ్రీనివాస్ రెడ్డి, బైరు శ్రీనివాస్ గౌడ్, కొయ్యడి యాకాంతం, పెదగోని రాజు గౌడ్,పంజాల నాగరాజు తదితరులు షష్టిపూర్తి దంపతులకు శుభాకాంక్షలు తెలిపి చిరంజీవిని ఆశీర్వదించారు.

## దేశ్య తండాలో ఎల్లమ్మ గుడి భూమి పూజ

డోర్నకల్ ఏప్రిల్ 04(తెలంగాణ పత్రిక)మరిపెడ మండలం మున్సిపాలిటీ దిష్య తండ లో తండ గ్రామస్తులు అందరూ కలిసి ఎల్లమ్మ గుడి భూమి పూజ కార్యక్రమం చేశారు. ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు దేశ్యా తండ గ్రామస్తులు లందరికీ ఎప్పుడూ ఉండాలి. అని 10లక్షల వ్యయంతో తండ గ్రామస్తులు అందరూ సొంత ఖర్చులతో నిర్మించుకుంటున్నారు .



## మెరుగైన వైద్య సేవలు అందించాలి

# వైద్యులు దేవుళ్ళతో సమానం:మంత్రి సీతక్క



ఏటూరునాగారం(ములుగు) ఏప్రిల్4 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్: పలు రకాల వ్యాధులతో బాధపడుతూ ప్రభుత్వ ఆసుపత్రికి వైద్యం కోసం వస్తున్న రోగులకు వైద్యం అందిస్తున్న డాక్టర్లపై నమ్మకం కలిగే విధంగా వైద్య సేవలు అందించాలని, మెరుగైన వైద్య సేవలు అందించడానికి వైద్య సిబ్బంది కృషి చేయాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. శుక్రవారం జిల్లా ప్రధాన ఆసుపత్రి సమావేశ మందిరంలో జిల్లా లో పనిచేస్తున్న జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, ప్రోగ్రాం ఆఫీసర్స్ , మెడికల్ ఆఫీసర్స్, ప్రధానఆసుపత్రిసూపరిండెంట్, జిల్లా వైద్య నిపుణులు , మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్, సిబ్బందితో రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో కలసి అత్యవసర సమావేశం ఏర్పాటు చేసిజిల్లా లో రోగులకు అందిస్తున్న వైద్యం పై పి హెచ్ సి ల వారిగా సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ సాధారణ ప్రజలే మనకు దేవుళ్ళుగా భావించి మానవీయ కోణంలో, జనంతో మమేకమై ప్రజలు గుర్తించుకునేటట్లు, ప్రేమ ఆప్యాయతలతో మెరుగైన వైద్య సేవలు అందించాలని అప్పుడే సాధారణ ప్రజలకు వైద్య ఆరోగ్యశాఖ పట్ల నమ్మకం కలుగుతుందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలు డాక్టర్లను దేవుళ్ళుగా భావిస్తారని తెలిపారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి వైద్య సేవలు అందిస్తున్న వైద్యులు దేవుళ్ళతో సమానమని, వైద్యులు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రైవేట్ ఆస్పత్రులకు దీటుగా వైద్య సేవలు అందించిన పక్షంలో రోగులు ప్రైవేట్ ఆస్పత్రులను ఆశ్రయించరనీ, రోగులు ప్రైవేట్ ఆస్పత్రులు పోకుండా సేవలందించాలని అన్నారు. జిల్లాలో ములుగు, ఏటూరు నాగారంలో ప్రధాన ఆస్పత్రిలో ఉన్నాయని, ప్రధాన ఆస్పత్రులతో పాటు ఇతర ఆసుపత్రులలో యువ వైద్యులు ఉన్నారని మానవతా దృక్పథంతో వైద్య సేవలు అందించాలని అన్నారు. ఆస్పత్రిలో పనిచేస్తున్న వైద్య సిబ్బంది 24 గంటల పాటు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలని, సీజనల్ వ్యాధులపై గ్రామాలలో అవగాహన సదస్సు నిర్వహించాలని ఆదేశించారు. వైద్య సిబ్బంది జవాబు తనంగా ఉంటూ వైద్య సేవలను కొనసాగించాలని, ప్రతి మండల కేంద్రంలో 108 వాహనాన్ని ఏర్పాటు చేసుకోవాలనే అన్నారు. అత్యవసర సమయాలలో మెరుగైన వైద్య సేవలు అందించడానికి 108 సిబ్బంది 15 నిమిషాలలో ప్రభుత్వ ఆసుపత్రికి చేర్పించాలని అన్నారు. ఎండాకాలంలో వచ్చే ఆరోగ్య సమస్యల పట్ల తీసుకునే జాగ్రత్తల పట్ల ఆరోగ్యశాఖ అవగాహన కార్యక్రమాలను చేయాలని , ఆరోగ్య సిబ్బందికి ఎప్పటికప్పుడు సమీక్ష సమావేశాలను నిర్వహించుకుని జిల్లాలో చేయవలసిన సేవలను సమీక్షించుకోవాలని జిల్లా అధికారులను సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సమకూర్చవాల్సిన మౌలిక సదుపాయాల పై నివేదిక సమర్పించాలని, నిధులను మంజూరు చేస్తానని మంత్రి తెలిపారు. జిల్లా పేరును వైద్య సేవలో రాష్ట్రంలో ముందంజలో ఉంచాలని మంత్రి కోరారు. జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. మాట్లాడుతూ ఎండాకాలంలో ఏర్పడే ఆరోగ్య సమస్యలకు తగినన్ని మందులను అందుబాటులో ఉంచుకోవాలని, మందుల కొరత ఉన్నట్లయితే నా దృష్టికి తీసుకురావాలని నిధులను మంజూరు చేసి మందులను సమకూరుస్తామని అధికారులకు తెలిపారు. జిల్లా ప్రధాన ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల ఆప్యాయతతో పలకరించి, మెరుగైన వైద్య సేవలను అందించాలని, సమస్యల పట్ల వారికి ఓపికతో అవగాహన కల్పించి తదుపరి వైద్య సేవల పట్ల వివరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాలరావు జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరిండెంట్ జగదీశ్వర్ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ మోహన్ లాల్, జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ చంద్రకాంత్ డాక్టర్ పవన్ కుమార్ డాక్టర్ రణధీర్ జిల్లా ప్రధాన ఆస్పత్రి వైద్య నిపుణులు డాక్టర్ కిషోర్ డాక్టర్ ప్రేమ్ సింగ్ గైనకాలజిస్టులు ఆర్థోపెడిక్స్ జనరల్ మెడిసిన్ ఛాతి వైద్య నిపుణులు కంటి వైద్య నిపుణులు చర్మ వైద్య నిపుణులు మరియు డెమో సంపత్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్, పూర్ణ సంపత్ రావు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు పాల్గొన్నారు.

## వెల్దుర్తి, ధర్మారం గ్రామాలలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు

వెల్దుర్తి, ఏప్రిల్ 04, (తెలంగాణ పత్రిక):మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం లో వెల్దుర్తి ధర్మారం గ్రామాలలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో భాగంగా ధర్మారం గ్రామంలో రేషన్ షాప్ వద్ద మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నర్సింహారెడ్డి ప్రారంభించగావెల్దుర్తి మండల కేంద్రంలో రేషన్ షాప్ వద్ద సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మహేష్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు నిరుపేదలకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నారని తెలిపారు. సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. నిరుపేదలు ధనవంతుడితో సమానంగా సన్నబియ్యం తినాలని ఉద్దేశంతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు హనుమన్న గారి నరేందర్ రెడ్డి, వెల్దుర్తి మండల పార్టీ అధ్యక్షులు



మహేష్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్ రాష్ట్ర ఫిషర్ మాన్ కార్యదర్శి తలారి మల్లేష్ వెల్దుర్తి టౌన్ అధ్యక్షుడు హౌస్ల మల్లేష్ సొసైటీ డైరెక్టర్ కృష్ణ గౌడ్ ముత్తబాయ్ శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## భాష్యం విద్యా మందిర్ లో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు



వెల్దుర్తి, ఏప్రిల్ 04, (తెలంగాణ పత్రిక):మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలోని భాష్యం విద్యా మందిర్ లో శుక్రవారం గ్రాడ్యుయేషన్ డేవేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రాడ్యుకేషన్ డే కార్యక్రమానికి పెద్ద ఎత్తున విద్యార్థుల తల్లిదండ్రులు హాజరయ్యారు. గతంలో డిగ్రీ పూర్తి చేసిన వారికి మాత్రమే గ్రాడ్యుయేషన్ డే నిర్వహించేవారు అని కానీ ఇప్పుడు ప్రైమరీ పూర్తి చేసుకొని ఒకటో తరగతిలో ప్రవేశిస్తున్న నేపథ్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థులు ఎంతగానో ఆకట్టుకున్నారు ఉత్తమ ప్రతిభ ఘనపరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఎంఈఓ యాదగిరి, హై స్కూల్ ప్రిన్సిపాల్ సాంబయ్య,కోపరేటివ్ సొసైటీ చైర్మన్ అనంతరెడ్డి,జిల్లా నాయకుడు నరేందర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్, రాష్ట్ర ఫిషర్మెంట్ కార్యదర్శి తలారి మల్లేష్, మాజీ అధ్యక్షుడు నరసింహారెడ్డి, వెల్దుర్తి టౌన్ అధ్యక్షుడు హౌస్ల మల్లేష్, కిష్టా గౌడ్, సీతయ్య గారి కృష్ణ, శేఖర్ గౌడ్, జిల్లా మహిళ అధ్యక్షురాలు ముత్తబాయ్,వెల్దుర్తి మండల అధ్యక్షుడు భూపాల్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కోదండ కృష్ణ గౌడ్, మాజీ ఎంపిటిసి అశోక్ గౌడ్, సొసైటీ డైరెక్టర్ వెంకట్ రెడ్డి, జగ్గ శంకరయ్య, మాజీ సర్పంచ్ శంకర్ రెడ్డి,మరియు భాష్యం విద్యా మందిర్ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు

## శ్రీశ్రీశ్రీ పోచమ్మ తల్లి ఆలయ తృతీయ వార్షికోత్సవంలో పాల్గొన్న మెదక్ మాజీ ఎమ్మెల్యే యం. పద్మ దేవేందర్ రెడ్డి...



మెదక్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 4,,(తెలంగాణ పత్రిక)పాపన్నపేట మండల పరిధిలోని కోడుపాక గ్రామంలో శుక్రవారం శ్రీశ్రీశ్రీ పోచమ్మ తల్లి దేవాలయం తృతీయ వార్షికోత్సవంలో మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం. పద్మ దేవేందర్ రెడ్డి. పాల్గొని అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరికి ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలు అందజేసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా పద్మ దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ పోచమ్మ తల్లి ఆశీస్సులతో గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో ఏడుపాయల దేవస్థానం మాజీ చైర్మన్ బాల గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వెంకట్ రెడ్డి మాజీ సర్పంచ్ లు సంగప్ప గురుమూర్తి గౌడ్, లింగ రెడ్డి,కిష్టయ్య, రాజయ్య,నవీన్ గౌడ్, మల్లేశం మాజీ ఎంపీటీసీ రాములు చారి,నాయకులు కాశినాథ్ రావు శంకర్ దత్తు, వెంకటేశం భూషణం విఠలేశ్వర్ మహేందర్ గౌడ్,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## దామరవంచ గురుకులం ఆకస్మిక తనిఖీ ఆదివాసి కాంగ్రెస్ జిల్లా వైస్ చైర్మన్ భూక్య పద్మ






పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:– ఏప్రిల్ 4. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):– మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రం పరిధిలోని, దామరవంచ గురుకుల పాఠశాలను ఆదివాసి కాంగ్రెస్ మానుకోట జిల్లా వైస్ ఛైర్మెన్ భూక్య పద్మ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గురుకులంలోని వంటశాలను, వంట చేస్తున్న పనితీరును, కూరగాయలను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడి, ఉపాధ్యాయులు పాఠాలు బోధిస్తున్న తీరును, సమయపాలన పాటిస్తున్నారా లేదా అని వాకబ్ చేశారు. అదేవిధంగా విద్యార్థులతో మాట్లాడుతూ.. తల్లిదండ్రులు కష్టపడి పిల్లలు ఉన్నత స్థితిలోకి ఎదగాలని ఉద్దేశంతో, వారికి కష్టమైనప్పటికీ చదివిస్తున్నారని వారి ఆశయాలను నిలబెట్టేందుకు విద్యార్థులు కృషి చేయాలని అన్నారు. అదేవిధంగా పేరు నిలబెట్టే విధంగా విద్యార్థులు బాగా చదివి ఉపాధ్యాయులకు, తమకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం విద్యార్థుల మేలు కోసం సన్న బియ్యంతో పాటు, మీల్స్ చార్జీలు పెంచి ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజనలు ఇబ్బంది పడుతున్నారని, వారికి నాణ్యమైన భోజనం ఇచ్చే ఉద్దేశంతో సన్నబియ్యం ఇవ్వడం జరుగుతుందని ఆమె తెలిపారు. స్కూల్ పరిసరాలను పరిశీలించి యాజమాన్యాన్ని ప్రిన్సిపల్ ని ఆమె అభినందించారు.

## ఆరోగ్యమే మహాభాగ్యమంటూ సాయికృప విద్యార్థుల అవగాహన కార్యక్రమం

కొండపాక, ఏప్రిల్ 04,(తెలంగాణ పత్రిక): కొండపాక మండలం దుద్దెడ గ్రామంలోని సాయికృప విద్యాలయం ప్రిన్సిపల్ వనజ ఆధ్వర్యంలో ఐదవతరగతి నుండి ఎనిమిదవ తరగతులకు చెందిన విద్యార్థుల చేత పాలిథిన్ పేపర్ తో తయారు చేసిన ప్లేట్స్ వాడడం వలన కలిగే ఆరోగ్య సమస్యల్ని, జంక్ ఫుడ్ ఆహారంగా తీసుకోవడం వలన కలిగే నష్టాలపై శుక్రవారం అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా తమ పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులు దుద్దెడ, అంకిరెడ్డిపల్లితో సహా పలు గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి పేపర్ ప్లేట్స్ వాడకం పూర్తిగా ఆపివేయాలని చెప్పారు. వాటిని వాడడం వల్ల ప్రజల ఆరోగ్యానికి, పర్యావరణానికి ఎలా నష్టం కలగజేస్తున్నాయో వివరించామని ప్రిన్సిపల్ వనజ తెలిపారు. అదేవిధంగా పర్యావరణహిత ప్లేట్లు వాడాలని సూచించారు. పిల్లల్లో కలిగే అనేక చీదర, ఇతర సమస్యలకు చిప్స్ వంటి జంక్ ఫుడ్ తీసుకోవడం ప్రధాన కారణమని వాటిని తినడం మానేసి బదులుగా ఆరోగ్యకరమైన పల్లి, నువ్వులు, బెల్లం వంటి పదార్థాలను ఆహారంగా తీసుకోవాలని కోరారు. ఆరోగ్యమే మహాభాగ్యమని అందరూ ఆరోగ్యంగా జీవించాలని అభిలాషించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అడ్మినిస్ట్రేటివ్ ఇన్చార్జి పంజా రమేష్ యాదవ్, ఉపాధ్యాయ బృందం నాగరాజ్, అమర్, శైలజ, స్వాతి, రమ్య తదితరులు పాల్గొన్నారు.



### ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చడంలో

# ప్రభుత్వం విఫలం

### - ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ఆగ్రహం



వెల్దుర్తి, ఏప్రిల్ 04, (తెలంగాణ పత్రిక): కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి విమర్శించారు. మెదక్ జిల్లా మాసాయిపేట మండలం రామంతపూర్ లో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి శంకుస్థాపన చేశారు. అనంతరం మాసాయిపేటలో ఆమె మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు రుణమాఫీ చేస్తామని ప్రకటించిన నేటికీ ఎక్కడ పూర్తిస్థాయిలో రుణమాఫీ జరగలేదని, ఎకరాకు 15వేలు రైతు భరోసా ఇస్తామని ఐదు ఎకరాల లోపు వారికి కేవలం 12000వేలు మాత్రమే ఇచ్చారని అన్నారు. మహిళలకు రూ.2500 జీవనభృతి చెల్లిస్తామని నేటికీ అది ప్రారంభించలేదని, ఉచిత గ్యాస్ సిలిండర్ సరఫరా ఎక్కడ అమలు కావడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. నర్సాపూర్ నియోజకవర్గంలో కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీలో నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి మాసాయిపేట మండలాల టిఆర్ఎస్ అధ్యక్షులు భూపాల్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి ,మాజీ సర్పంచ్ నాగరాజు, వేణుగోపాల్ రెడ్డి, పడిగ నరసింహులు, బాలేష్, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

### చపాట మిర్చికి జియోగ్రఫీకల్ ఇండెక్స్ ట్యాగ్

# జియో సర్టిఫికెట్ లభించడం గర్వించదగ్గ విషయం...

**-చాపాట మిర్చికి అంతర్జాతీయ స్థాయి గుర్తింపు జియో సర్టిఫికెట్ తీసుకు వచ్చిన నర్సంపేట మాజీ శాసన సభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి - పెద్దిని సన్మానించిన చిల్లి ఫార్మర్స్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ కంపెనీ లిమిటెడ్ సంఘం ఎఫ్ పి ఓ డైరెక్టర్లు సభ్యులు..-ఎఫ్ పి ఓ సంఘ సభ్యులకు,అధికారులకు నియోజకవర్గ రైతులకు కృతజ్ఞతలు తెలియజేసిన నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి**

నర్సంపేట ఏప్రిల్ 04 (తెలంగాణ పత్రిక) చపాట మిరపకు జిఐ ట్యాగింగ్ కోసం దుగ్గొండి మండలం తిమ్మంపేట 2019 లో ఏర్పాటు చేసిన మిర్చి ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ వారు రెండేళ్ల క్రితం దరఖాస్తు చేయగా ఐపిఓ ఇండియన్ పేటెంట్ ఆఫీస్ వారు తాజాగా జియో సర్టిఫికెట్ ను జారీచేయడం జరిగింది. నర్సంపేట నియోజకవర్గం లోని నర్సంపేట రూరల్ మండలం, నల్లబెల్లి, దుగ్గొండి మండలాలలో చపాటారకం మిర్చిని ప్రత్యేక పంటగా పండిస్తున్నారు .మన ప్రాంతంలో పండించిన చపాట రకం మిర్చికి అంతర్జాతీయ స్థాయిలో ప్రామాణికం కలిగినదిగా , అధిక ధర లభిస్తూ ఉంటుంది గతంలో మిర్చి పంటకు నల్లి పురుగు ఇతర వ్యాధులు వచ్చినప్పుడు ముంబాయి బెంగళూరు నుంచి సైంటిస్ట్ లను పిలిపించి నేషనల్ ల్యాబ్స్ ద్వారా పరీక్షలు చేపించడం జరిగింది .2019 నుండి నర్సంపేట ప్రాంతంలో ఎఫ్ పి ఓ లను ఏర్పాటు చేసి మిర్చి రైతులు యూనిట్ గా అనేక పరిశోధన సంస్థలను సంప్రదించి నర్సంపేట ప్రాంతంలో పండిస్తున్న ఈ చపాట రకం మిర్చి కి జియో గుర్తింపు లభించడం కోసం ప్రయత్నించేయడం జరిగింది .తాజాగా జి ఐ ట్యాగ్ సర్టిఫికెట్ తో ఈ రకం మిర్చి ప్రత్యేక గుర్తింపు సాధించినట్లు అయ్యింది . తెలంగాణ నుంచి జిఐ ట్యాంక్ సాధించిన 18 ఉత్పత్తిగా చపాట వరంగల్ నర్సంపేట మిర్చి నిలిచింది 2019 సంవత్సరంలో ఆలోచించినటువంటి ఆలోచనల ఫలితం అప్పటి ఆలోచనలు ఇప్పుడు ఫలితాలు ఇచ్చాయి .అప్పటి వ్యవసాయ శాఖ అధికారులతో పాటు వ్యవసాయ నిపుణులను, ఇతర బ్యాంకు అధికారుల యొక్క అనుభవాలను పరిశీలించిన తర్వాత సమీక్షించి ఆనాడు నర్సంపేట నియోజకవర్గ%శీ% లొ రాష్ట్రంలోనే అత్యధికంగా 89 ఎఫ్ పి ఓ లను ఏర్పారు చేశాము పార్టీలకు అతీతంగా 24 ఎఫ్ పి ఓ లకి ప్యాడి కొనుగోలు కేంద్రాలు ప్రత్యేక జీవో ద్వారా అనుమతులు తీసుకురావడం జరిగింది.మిర్చి ,టర్మరిక్ , వెజిటేబుల్, ప్యాడి తో పాటు ఇతర పంటల సంబంధించి ప్రత్యేక ఎఫ్ పి ఓ లు ఏర్పాటు చేసాము,దళిత రైతుల సంబందించిన, గిరిజన రైతులకు సంబంధించిన ఎఫ్ పి ఓ ఇలా అనేక రకాలైన ఎఫ్ పి ఓ లు భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఆనాడు అన్నీ పరిశీలించి రైతులను ఈ ఎఫ్ పి ఓ సంగాల కిందికి తీసుకురావడం జరిగింది .నర్సంపేట నియోజకవర్గం లో 32,000 మంది రైతులను 89 ఎఫ్ పి ఓ ల ద్వారా ఏకం చేసాము.అందులో నకిలీ పురుగు మందులు , బెడద లేకుండా, వాళ్ళే బిజినెస్ నిర్వహించుకోవడం నకిలీ విత్తనాల బెడద లేకుండా, వారే విత్తనాల వ్యాపారం చేసుకోవడం, విత్తనాలు తయారు చేయడం జరుగుతుంది. 2 రెండు ప్లాంట్లను 60 లక్షల రూపాయలతో ఉచితంగానే ప్రభుత్వ సొమ్ముతో బుధరావుపేట గ్రామంలో ఒకటి, నర్సంపేట పట్టణంలో ఒకటి ఏర్పాటు చేయడం జరిగింది.అందులో ప్రత్యేకంగా మిర్చి ఎఫ్ పి ఓ తిమ్మంపేట, ప్రత్యేకంగా ఇవాళ దేశంలో నీ గుర్తింపు పొందే అటువంటి ఎఫ్ పి ఓ గా మన ముందు కనిపిస్తుంది.మన ప్రాంతంలో ముఖ్యంగా పూర్వపు వరంగల్ జిల్లాలో ముఖ్యంగా భూపాలపల్లి జిల్లా, ములుగు జిల్లా, మహబుబాద్ జిల్లా తో పాటు, వరంగల్, హన్మకొండ జిల్లాలలో కూడా ఎక్కువగా, రైతులు పండిస్తున్నారు.ప్రత్యేకదృష్టి పెట్టి చపట మిర్చికి, భౌగోళిక గుర్తింపు కోసం ఆనాడే మూడు సంవత్సరాల ఆడిటి పూర్తి చేసిన తిమ్మంపేట మిర్చి ఎఫ్ పి ఓ ద్వారా హార్టికల్చరర్ యూ నివర్సిటీ శాస్త్రవేత్తల ద్వారా చెన్నైలో ఉన్నటువంటి సంస్థకు అప్లికేషన్ పెట్టించము ,దానికి సంబంధించిన అన్ని రకాల వివరాలు , సమావేశాలు, సమీక్షలు, పేపర్ వర్క్ గత మూడు సంవత్సర కృషి జరిగింది,ఇవాళ ఆ కృషి ఫలితాన్ని ఇచ్చింది, చాలా సంతోషంగా, ఆనందంగా ఉంది .ఇవాళ జియాలజీలకల్ ఇండికేషన్ భౌగోళిక గుర్తింపు అనేది ఇవాళ వరంగల్



చపాట మిర్చికి రావడం అందులో కృషి ఫలించడం చాలా సంతోషంగా ఉంది.కాబట్టి అయొక్క ఎఫ్ పి వో కి అభినందనలు తెలియజేస్తున్నాను,కేరళ లోని అఖిలభారత స్పైసిస్ బోర్డ్ కేరళలోని కొచ్చిన్ లొ ఉంది హెడ్ క్వార్ .ఆ కొచ్చి కుడా నేను వెళ్ళడం జరిగింది.దానితో పాటు ఇవాళ స్పైసిస్ బోర్డు ద్వారా మిర్చి రైతులకు హార్టికల్చరర్ ద్వారా పంటలు పండించే హార్టికల్చరర్ పంటల రైతులకి , సంబంధించి అనేక రకాల సబ్సిడీలు, హక్కులు, అనుభవాలు, శాస్త్రవేత్తల సలహాలు , సూచనలు అన్నీ అన్ని కూడా అందుబాటులోకి తీసుకురావడం సంబంధించి ఈ యొక్క మిర్చి అసోసియేషన్ ను స్పైసిస్ బోర్డు కు సంబంధించినటువంటి , సేవలను సద్వినియోగం పంచుకోవడానికి కృషి చేస్తాం..ఈ స్థాయికి రావడానికి సంబంధించి అనేక మంది అధికారులు, చాలా మంది సహకరించారు వారందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను రైతులకు శుభాకాంక్షలు...ఈ కార్యక్రమంలో సంగం అధ్యక్షులు నరహరి రాజ్ కుమార్ రెడ్డి చౌడారపు శోభన్ బాబు జట్టబోయిన అశోక్ బోదే కర్ణాకర్ రెడ్డి ఈదుల అశోక్ పొదిల రాజేందర్, ఒద్దుల కర్ణాకర్ రెడ్డి,కోమండ్ల రమణారెడ్డి,తిమ్మంపేట మిర్చి ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ డైరెక్టర్లు సభ్యులు, పాల్గొన్నారు

# ప్రశాంత వాతావరణంలో శ్రీరామ నవమి వేడుకలు నిర్వహించుకోవాలి

**- శాంతిభద్రతలకు విఘాతం కల్గించొద్దు - ప్రజలందరూ సోదరభావంతో మెలగాలి - తొగుట సీఐ లతీఫ్, కుకునూరుపల్లి ఎస్సై శ్రీనివాస్**

కుకునూరుపల్లి, ఏప్రిల్ 04,(తెలంగాణ పత్రిక): ప్రశాంత వాతావరణంలో శ్రీరామ నవమి వేడుకలు జరుపుకోవాలని తొగుట సీఐ లతీఫ్ అన్నారు. శుక్రవారం కుకునూరుపల్లి పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన పీస్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ సోదరభావంతో మెలగాలన్నారు. ఒకరి పండుగకు ఒకరు సంహరించుకోవాలన్నారు. కుకునూరుపల్లి ఎస్సై శ్రీనివాస్ మాట్లాడుతూ పండుగల సమయంలో ప్రజలందరూ సంయమనంతో ఉండాలన్నారు. శాంతి భద్రత పరిరక్షణ విషయంలో ప్రజలందరూ పోలీసులకు సహకరించాలన్నారు. పోలీసుల అనుమతి లేనిదే ర్యాలీలలో డీజే పెట్టరాదన్నారు. ఈ కార్యక్రమంలో తొగుట సీఐ లతీఫ్, కుకునూరుపల్లి ఎస్సై శ్రీనివాస్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు విరుపాక శ్రీనివాస్ రెడ్డి, బీజేపీ అధ్యక్షులు సంపత్ రెడ్డి, కాంగ్రెస్ మైనారిటీ అధ్యక్షులు అబేద్ అలీ , మండల మాజీ కోఆప్షన్ సభ్యులు



అజిమొద్దీన్ ,నాయకులు కొంతం కరుణాకర్, ఉప్పల రాజు, బోనాల రాజు, రాం రెడ్డి, కిషోర్ పంతులు, మైనారిటీ నాయకులు, విశ్వ హిందూ పరిషత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగాన్ని మార్చే కుట్ర చేస్తున్న బిజెపి

**- కేంద్రంలో బిజెపి ప్రభుత్వం పడిపోవడం ఖాయం**

**- కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మీసం మహేందర్ యాదవ్**

చిన్నకోదూర్, ఏప్రిల్, 4,( తెలంగాణ పత్రిక): జై భీమ్ జై బాపు జైసమ్ విధాన్ నినాదంతో రాజ్యాంగ పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న పాదయాత్ర 2వ రోజు చిన్నకోదూరు మండలంలోని కస్తూరి పల్లి, సికిందలాపూర్, మల్లారం గ్రామాల్లో చిన్నకోదూర్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్ ఆధ్వర్యంలో కొనసాగించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మండల కోఆర్డినేటర్లుగా నియమించినటువంటి సిద్దిపేట కౌన్సిలర్ సాకి ఆనంద్, జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ షాబుద్దీన్ లతో కలిసి మాట్లాడుతూ ప్రపంచ దేశాలు అన్నింటిలో కన్నా అతి పెద్ద రాజ్యాంగాన్ని నిర్మించిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని అంబేద్కర్ పార్లమెంటులో బిజెపి ఎంపీ అమిత్ షా అవమానించి రాజ్యాంగాన్ని మార్చుతామని కుట్ర చేస్తున్న బిజెపి పార్టీని గ్రామస్థాయిలోనే బొంద పెట్టాలని ఈ పాదయాత్ర సందర్భంగా పిలుపునిచ్చారు. అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి పేద మధ్యతరగతి కుటుంబాలు సన్న బియ్యం తినాలనే సంకల్పంతో రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి గారు సన్న బియ్యం పథకం తీసుకువచ్చి పేద ప్రజల కడుపు నింపుతుంటే గ్రామస్థాయిలో కాంగ్రెస్ పార్టీకి వస్తున్న ఆదరణను ఓర్వలేక బిజెపి నాయకులు సోషల్ మీడియాలో సన్న బియ్యం కేంద్ర ప్రభుత్వమే ఇస్తుందని గ్లోబల్స్ ప్రచారం చేయడాన్ని ఖండించారు. మీ బీజేపీ ప్రభుత్వం అధికారంలో ఉన్న రాష్ట్రాలలో సన్నబియ్యం ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు అంతేకాకుండా అన్ని మతాలకు సమానమైనటువంటి భారతదేశంలో కులాల మధ్య మతాల మధ్య చిచ్చులు పెట్టుకుంటూ రాజకీయ పబ్బం గడుపుతున్న బిజెపి పార్టీని రాబోయే స్థానిక ఎన్నికల్లో ప్రజలు బొంద పెడతారని తెలియజేశారు. ఇతర పార్టీల మద్దతుతో



కేంద్రంలో అధికారంలో కొనసాగుతున్న బిజెపి ప్రభుత్వం త్వరలోనే కూలడం ఖాయమని జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు సంద బోయిన పరశురాం, వికలాంగుల విభాగం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సింగరాల రాజు, ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ పొన్నాల రాజేష్, మండల కన్వీనర్ కొమ్ము ప్రశాంత్, కిసాన్ సెల్ జిల్లా కార్యదర్శి పాకాల భూపతిరెడ్డి, ఫిషర్మెన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకట్, మైనారిటీ సెల్ జిల్లా కార్యదర్శి యూసఫ్, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు ఉడుత ప్రశాంత్, యూత్ కాంగ్రెస్ చిన్నకోదూర్ మండల మాజీ అధ్యక్షులు ఉడుత జయంత్, నాయకులు నముండ్ల వినోద్, ఉడుత వేణు, మాసం శేషు, మీసం రాకేష్, నాగరాజు, తిరుపతి రెడ్డి, తాళ్లపల్లి రాజు, నక్క రాజు, దేవరాయ శేఖర్, సంపత్, రాములు, మహేందర్ రెడ్డి, భాస్కర్, బాలెపు రాజిరెడ్డి, దామోదర్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ చింతల దత్తు, కొమ్ము ఎల్లయ్య, రాజ వర్ధన్ రెడ్డి, ఎగుర్ల రాములు, పంతం శ్రీనివాస్, శ్రీకాంత్, అనిల్, మోహన్, కాంగ్రెస్ పార్టీ వివిధ అనుబంధాల సంఘాల నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

# విద్యార్థులతో కలిసి భోజనం చేసిన మంత్రి దామోదర్ రాజనర్సింహ..

మెదక్ జిల్లా ప్రతినిధి.. ఏప్రిల్ 4,, (తెలంగాణ పత్రిక):: ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన గుణాత్మక విద్య, సమపాళ్లలో మెనూ అందించి విద్యా వ్యవస్థను బలోపేతం చేయడం లక్ష్యంగా ముందుకు పోతున్నట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మాత్యులు దామోదర్ రాజనర్సింహ అన్నారు. తూప్రాన్ టోల్గేట్ దగ్గర ఉన్న తెలంగాణ రెసిడెన్షియల్ సొసైటీ బాలుర పాఠశాలలో శుక్రవారం మంత్రి దామోదర్ రాజనర్సింహ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, సంబంధిత ప్రజాప్రతినిధులు, ప్రభుత్వాధికారులు విద్యార్థులతో కలిసి భోజనం చేసి మెనూ పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడుతూ విద్యాసామర్థ్యాలను, ప్రశ్నలతో జవాబులతో పరీక్షించి, మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా, పాఠశాలల్లో వసతులు సరిగా ఉన్నాయా సంబంధిత విషయాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల నుంచి సానుకూల సమాధానం రావడంతో సంతృప్తి వ్యక్తం చేశారు. మంచిగా చదువుకుని వృద్ధిలోకి వచ్చి ఇటు చదువు చెప్పిన ఉపాధ్యాయులకు, తల్లితండ్రులు , సమాజం గర్వించే విధంగా ఉన్నత స్థానాల్లో స్థిరపడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాధా కిషన్ ప్రిన్సిపల్ మురళి,ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు...

# శేరిపల్లిలో సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు

నార్సింగి ఏప్రిల్ 04 తెలంగాణ పత్రిక మెదక్ జిల్లా నార్సింగి మండలం శేరిపల్లి గ్రామంలో ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు పర్యటించి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం పథకాన్ని ప్రారంభించారు. అనంతరము శేరిపల్లి గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ అభియాన్,ర్యాలీ నిర్వహించారు.సన్న బియ్యం పథకం ప్రారంభోత్సవానికి వచ్చిన ఎమ్మెల్యే డాక్టర్ రోహిత్ కు స్థానిక తహశీల్దార్ షేక్ కరీం పుష్పగుచ్ఛం అందజేసే స్వాగతం పలికారు.ఎమ్మెల్యేను స్థానిక నాయకులు అభిమానులు శాలువాలతో ఘనంగా సన్మానించారు.గ్రామంలోని పలు సమస్యలపై ఆయనకు ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షులు గోవర్ధన్ వినతిపత్రం అందజేశారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ మాట్లాడుతూ బీఆర్ఎస్ 10 సంవత్సరాల పాలనలో రాష్ట్ర మొత్తం ఆగమైపోయిందని పేదల కోసం పంపిణీ చేసే దొడ్డు బియ్యం పూర్తిగా పురుగులు పట్టిన బియ్యం పంపిణీ చేశారని,ఆర్థికంగా ఉన్నవారు ఏ బియ్యమైతే తింటున్నారో పేదవారు కూడా అదే బియ్యం తినాలని దృఢ సంకల్పంతోని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సన్నబియ్యం పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని ఆయన అన్నారు.మెదక్ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరచడం జరుగుతుందని మెదక్ నియోజకవర్గంలోని రామాయంపేట మండల కేంద్రంలో 200 కోట్ల రూపాయల నిధులు కేటాయించి ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మించడం





జరుగుతుందని భవిష్యత్ తరాలు బాగుండాలని ఉద్దేశంతో ఈ పాఠశాల నిర్మాణం చేపడం జరుగుతుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ షేక్ కరీం,రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీధర్,ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు గోవర్ధన్,చిన్న శంకరంపేట మాజీ ఎంపీపీ అరుణ ప్రభాకర్,మాజీ సర్పంచ్ లు తాళ్ల కృష్ణ గౌడ్,రాజిరెడ్డి,మాజీ టెలికం బోర్డు మెంబర్ అంచనూరి రాజేష్,మాజీ ఉపసర్పంచ్ చెప్యాల బాలాజీ,కాంగ్రెస్ నాయకులు లక్ష్మి నర్సింలు, శ్రీరామ్ భరత్,రుక్ముద్దీన్,చందు యాదవ్, బిక్షపతి,పెంటయ్య యాదవ్, ఏ ఏ పి స్వప్న,వెంకట్ గౌడ్,చిన్న బాబు,భాను ప్రసాద్, సాయికుమార్, పాల్గొన్నారు.

# ఐక్యమత్యంగా సాగితేనే గుర్తింపు..

**- రాజకీయ చైతన్యంతోనే జాతి మనుగడ.. - ముదిరాజ్ ల సంక్షేమానికి కాంగ్రెస్ కట్టుబడి ఉంది.. - బీసీ కులగణన తో మనకు మంచి రోజులు.. - స్థానిక సంస్థల ఎన్నికల్లో పెరగనున్న రాజకీయ ప్రాతినిధ్యం.. - సబ్బండ వర్గాలు, మన జాతి అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తా... - నీలం మధు ముదిరాజ్...**

మెదక్ జిల్లా ప్రతినిధి,, ఏప్రిల్ 4,, (తెలంగాణ పత్రిక):: మనమంతా కలిసికట్టుగా ఐక్యమత్యంతో ముందుకు సాగితేనే గుర్తింపు సాధ్యమని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. శుక్రవారం రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలోని మాతృశ్రీ గార్డెన్స్ లో ముదిరాజ్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముదిరాజ్ ఆత్మీయ సమ్మేళన సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పట్టణంలోని మహనీయుల విగ్రహాలకు పూలమాలలు వేస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో నీలం మధు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు రాజకీయ చైతన్యం అలవర్చుకోవాలన్నారు. రాజకీయ చైతన్యంతోనే జాతి మనుగడ సాధ్యమని వివరించారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం ముదిరాజ్ ల సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన బీసీ కుల గణనతో ముదిరాజులకు మంచి రోజులు రానున్నాయని జోస్యం చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో రాజకీయ ప్రాతినిధ్యం పెరుగుతుందని స్పష్టం చేశారు. ముదిరాజుల సుదీర్ఘ డిమాండ్ అయిన బీసీ డీ నుంచి బీసీ ఏ లోకి మార్చే విషయంతో పాటు మత్స్యకార సంఘాలకు వడ్డీ లేని ఋణాలు, చేపల మార్కెటింగ్ వ్యవస్థను బలోపేతం చేయడంతో పాటు మరికొన్ని అంశాలను ఇప్పటికే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొని వెళ్లి వినతి పత్రం ఇవ్వడం జరిగిందన్నారు. దశలవారీగా మన హక్కులను సాధించుకుందామని అన్నారు. సబ్బండ వర్గాలు, ముదిరాజ్ జాతి అభివృద్ధికి శక్తివంచనా లేకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. క్షేత్రస్థాయిలో సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకొని వస్తే పెద్దలందరం కలిసి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి ఆ సమస్యల పరిష్కార సాధనకు కృషి చేద్దామన్నారు. తనమీద ప్రేమతో





నన్ను ఈ బృహత్తర ఆత్మీయ సమ్మేళనానికి ఆహ్వానించిన నిర్వాహకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సభాధ్యక్షులు మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు పిట్ల రాంగోపాల్, రాష్ట్ర ముదిరాజ్ సంక్షేమ సంఘం అధ్యక్షులు జగన్మోహన్, మాజీ రాష్ట్ర ఫిషరీస్ చైర్మన్ పిట్టల రవీందర్, డీఎల్ పాండు, చేన్నవేని రాములు, సిరిసిల్ల జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు చొక్కాల రాములు, చొప్పరి రామచంద్రం రెడ్డబోయిన గోపి హనుమండ్లు వెంకటస్వామి, ముత్యాల శ్రీనివాస్, దేవరాజు పెద్ద సంఖ్యలో ముదిరాజ్ సోదర సోదరీమణులు తదితరులు పాల్గొన్నారు.

# టీబీకి చికిత్స ఉంది సోకిన వారు ఆందోళన చెందవద్దు -వైద్యారోగ్య అధికారి రేఖ



నార్సింగి ఏప్రిల్ 04 తెలంగాణ పత్రిక మెదక్ జిల్లా నార్సింగి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు శుక్రవారం ప్రధాన మంత్రి టిబి ముక్త్ భారత్ అభియాన్ లో భాగంగా పోషకాహార కిట్ల ను వైద్యాధికారులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల వైద్యారోగ్య అధికారి రేఖ మాట్లాడుతూ వైద్య అధికారుల చేత గుర్తించ బడిన రోగులకు నిశ్చయ పోషణ అభియాన్ పథకం వర్తిస్తుందని అన్నారు. టీబీ శాశ్వత నిర్మూలన లక్ష్యంగా భారత ప్రభుత్వం టీబీ ముక్త్ భారత్ అభియాన్ ను ప్రవేశ పెట్టిందని తెలిపారు. టీబీ కు చికిత్స ఉందని, సోకిన వారు ఆందోళన చెందవద్దని, సరైన సమయంలో సరైన చికిత్స పొందుతూ పూర్తిగా నయం చేసుకోవచ్చని అన్నారు. ఎక్కువ కాలం నుంచి దగ్గు తగ్గకుండా ఉంటే దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కల్లు తెమడ పరీక్ష చేయించుకోవాలని సూచించారు. టీబీ సోకిన వారు ధూమపానం, పొగ, గాలి కాలుష్యం లాంటి వాటికి దూరంగా ఉండాలని, వైద్యులు సూచించిన విధంగా మందులు తీసుకోవాలని అన్నారు. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో, సబ్ సెంటర్ లలో టీబీ మందులు ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తుందని, నిర్దేశించిన ప్రకారం కోర్సును పూర్తి చేసుకుని రోగాన్ని నయం చేసుకోవాలని అన్నారు.వైద్యాధికారి డాక్టర్ రవి కుమార్, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# ఫేయిలైపోయింది...రేవంత్ రెడ్డి పాలన..!

## - మూగ జీవాలు కూడా రేవంత్ రెడ్డిని క్షమించవు - రేవంత్ రెడ్డి తిట్టని ఊరు లేదు... - గులాబీ జెండా పుట్టిందే సిద్దిపేట లో.. - పల్లె పల్లె నా గులాబీ జెండా పండుగ. - మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే హరీష్ రావు





సిద్దిపేట జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 04 (తెలంగాణ పత్రిక): సిద్దిపేటకు 25 ఏళ్ల కీర్తి ఉందని గులాబీ జెండా పుట్టిన గడ్డ సిద్దిపేట అని... నేడు రేవంత్ రెడ్డి పాలన పై పసి పిల్ల నుండి పండు ముసలి దాక.. చివరికి మూగ జీవాలు కూడ క్షమించని పరిస్థితిలో పాలన పెయిల్ అయిందని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. ఈ నెల 27 న వరంగల్ లో జరిగే పార్టీ ఆవిర్భావ రజతోత్సవ బహిరంగ సభ సందర్బంగా శుక్రవారం సిద్దిపేట క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గ ముఖ్య నాయకులతో సభ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిద్దిపేటకు 25 ఏళ్ల గులాబీ జెండా కీర్తి ఉందని.. పార్టీ పెట్టి లక్ష్యం సాదించి.. అలక్ష్యం తో అద్భుతమైన అభివృద్ధి సాధించి దేశానికి ఆదర్శం గా నిల్పిన పార్టీ బి ఆర్ ఎస్ పార్టీ.. బి ఆర్ ఎస్ జెండా.. నాడు 2001 లో సిద్దిపేట కొనాయ్ పల్లి వెంకటేశ్వర స్వామి ఆశీర్వాదం.. సిద్దిపేట ప్రజల ఆశీస్సులు తీసుకోని గులాబీ జెండా ఎగరేసిండు కెసిఆర్ అని అన్నారు. సిద్దిపేటకు అంత కీర్తి ఉందని చెప్పారు.. సిద్దిపేట వాళ్ళు లేని బహిరంగ సభ లేదు.. ఎక్కడ సభ అయినా.. ఎక్కడ ఎన్నికలు అయిన ఆదిలాబాద్ నుండి అలంపూర్ వరకు సిద్దిపేట నాయకులు పని చేసినారని గుర్తు చేశారు. రేవంత్ రెడ్డి పాలన పెయిల్ అయిందని హరీష్ రావు గారు అన్నారు. హైడ్రా పేరుతొ పేద ప్రజల జీవితాలు నాశనం చేసిండు అని, భూముల అమ్మకాల పేరుతొ మూగ జీవాల గోస పోసుకున్నాడని మూగ జీవాలు రేవంత్ రెడ్డిని క్షమించవు అని అన్నారు. రుణ మాఫీ చేస్తా అని సగం రుణ మాఫీ చేసి చేతులు ఎత్తే సిండన్నాడు. వాన కాలం రైతు బంధు ఎగొట్టిన డబ్బులు 13 వేల కోట్లు. రుణ మాఫీ చేసింది 14 వేల కోట్లు అంటే రైతు బంధు ఎగొట్టి రుణ మాఫీ సగం చేసిండు. ఈగ గింతే రుణ మాఫీ అని అసెంబ్లీ లోనే చెప్పి చేతులు దులుపుకున్నాడన్నాడు. 2 లక్షలు పై ఉన్న వారిని బ్యాంక్ లో కట్టుండ్రి వచ్చిన వేంటనే చేస్తా అన్నాడు... రుణ మాఫీ అయినా వాళ్లు ఆరు గ్యారంటీ అమలు చేయలేక పోతుండు..

రేవంత్ రెడ్డి కి పాలన చేయొస్తలేదని చెప్పాడు.. రేవంత్ రెడ్డి ని తిట్టని ఊరు లేదు.. అన్ని బోగస్ మాటలే.. కెసిఆర్ గారు కరోన ఉన్న కష్టం ఉన్న రైతు లను ఆదుకున్నాం.. పంటల బోనస్ బోగస్, రుణ మాఫీ బోగస్, ఇన్ పుడ్ సబ్సిడీ బోగస్ అని ఏద్దేవా చేశారు.. ప్రభుత్వం వైఫల్యం వలన చేర్యాల, మద్దూరు, బచ్చన్న పేట జనగాం లో 50వేల ఎకరాలు ఎండి పోయింది.. ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చి రంగనాయక సాగర్ లో 1టి ఎం సి నీళ్లు తెప్పించిన కాబట్టి మన సిద్దిపేట నియోజకవర్గం లో ఒక్క ఎకరం ఎండి పోలేదు.. ప్రభుత్వం వైఫల్యాలు ప్రజా వ్యతిరేకత వరంగల్ సభ లో ఏండగట్టాలన్నారు.

సిద్దిపేట నియోజకవర్గం నుండి 20వేలకు పైన జన సమీకరణ ఉండాలని పెద్ద ఎత్తున తరలి రావాలని నాయకులకు దిశా నిర్దేశం చేశారు. సిద్దిపేట కీర్తిని మరో సారి చాటలని చెప్పారు. అందుకు మండలాల వారికి అగు జన సమీకరణ పై ఆరా తీశారు.. సిద్దిపేట నుండి వరంగల్ సభకు పెద్ద ఎత్తున తరలి రావాలని చెప్పారు.. విద్యార్థి యువత ఆధ్వర్యంలో వెయ్యి మందితో పాదయాత్ర, 100 ట్రాక్టర్ లతో ర్యాలీ నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు.. పార్టీ సీనియర్ నాయకులు నంగునూర్ మండలం ప్యాక్ చైర్మన్ మహిపాల్ రెడ్డి వరంగల్ సభ ఖర్చు లకు పార్టీ కి తన వంతుగా 25 వేలు ప్రకటించారు..అదేవిదంగా మందపల్లి గ్రామస్తులం కూలి పని చేసే మేమే స్వచ్చందంగా సభ కు వస్తామని ప్రకటించారు. 27 న పార్టీ ఆవిర్భావ రజతోత్సవ వేడుకల సందర్బంగా ప్రతి పల్లె లో పట్టణం లో గులాబీ జెండా ఎగరేయాలని హరీష్ రావు పిలుపునిచ్చారు.. 25 ఏళ్ల ఆవిర్భావ వేడుకలు ఒక పండగ వెల్లి విరియాలని కోరారు.. కొనయ్ పల్లి వెంకటేశ్వర స్వామి దేవాలయం లో పూజలు ఘనంగా చేయాలాన్నారు.. పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని జెండా పండుగ ను విజయవంతం చేయాలనీ సూచించారు. 2001 లో పార్టీ ఆవిర్భావ సందర్బంగా జెండా ను, కరీంనగర్ సింహ గర్జన సభ సిద్దిపేట నాయకుల కరపత్రాలు, విద్యా ఉద్యోగ సదస్సు రైతు నాగలి గుర్తు తో ఉన్న కరపత్రం, 2004 లో హరీష్ రావు మంత్రి గా ఏడాది సిద్దిపేట అభివృద్ధి పై చేసిన కరపత్రం పార్టీ లో సిద్దిపేట నాటి జ్ఞాపకాలు నాయకుల తో కలసి నెమరు వేసుకున్నారు. ఈ కార్యక్రమం లో నియోజకవర్గం ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ఎల్ బంజార్ పల్లిలో సన్న బియ్యం పంపిణీ - మాజీ ఎంపీపీ గంధారి లత నరేందర్ రెడ్డి



దుబ్బాక ప్రతినిధి, ఏప్రిల్04 (తెలంగాణ పత్రిక): దుబ్బాక నియోజకవర్గం తొగుట మండలం ఎల్ బంజార్ పల్లి గ్రామంలో శుక్రవారం తోగుట మాజీ ఎంపీపీ గంధరి లత నరేందర్ రెడ్డి సన్న బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ గత పాలకులు రేషన్ కార్డుదారులకు ఇచ్చిన దొడ్డు బియ్యం పురుగులు, తుట్టేలతో నిండి ఉండేవని ప్రజలు ఆ బియ్యం తినలేకపోయారన్నారు. నిరుపేదలకు కడుపునింపాలనే ఉద్దేశంతోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సన్నబియ్యం కార్యక్రమాన్ని ప్రారంభించారన్నారు. రేషన్ కార్డు గల లబ్దిదారులు ఆకలితో అలమటించకుండ చూడడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ స్పెషల్ అధికారి అమూత్తుల్, పంచాయతీ కార్యదర్శి బాలమణి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు అక్కం స్వామి, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సాయి, కాన్గల్ సోసైటి డైరెక్టర్ కృష్ణ గౌడ్, సత్యం, భాస్కర్, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## పేదోళ్ల కడుపు నింపడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం ..

### మైనంపల్లి రోహిత్ రావు..

మెదక్ జిల్లా ప్రతినిధి.. ఏప్రిల్ 4,, (తెలంగాణ పత్రిక):: నిజాంపేట మండల కేంద్రం లో సన్నబియ్యం పథకం ప్రారంభించిన ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ అనంతరం ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమమే లక్ష్యంగా, ప్రతి నిరుపేదకు కడుపునిండా నాణ్యమైన సన్న బియ్యం బువ్వను అందించాలనే సంకల్పంతో ఈ పథకాన్ని అమలు చేస్తోందని వివరించారుఎటువంటి అవినీతి, అక్రమాలకు తావులేకుండా అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని, ప్రతి ఒక్క లబ్ధిదారులు ఈ సన్న బియ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఆర్డీవో రమాదేవి, తాసిల్దార్ ,సంబంధిత ప్రజా ప్రతినిధులు, రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు...

## శ్రీరామనవమి, హనుమాన్ జయంతి పండుగలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి : డి.ఎస్.పి సత్తయ్య గౌడ్



సదాశివపేట,ఏప్రిల్ 4, (తెలంగాణ పత్రిక) సదాశివపేటలోని పోలీస్ స్టేషన్ ఆవరణలో డి.ఎస్.పి సత్తయ్య గౌడ్ ఆధ్వర్యంలో పట్టణ సీఐ మహేష్ గౌడ్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. డీఎస్పీ సత్తయ్య గౌడ్ మాట్లాడుతూ శ్రీరామనవమి హనుమాన్ జయంతి పండుగలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, ప్రతి ఒక్కరూ సోదర భావంతో పండుగలను జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## రాజ్యాంగాన్ని రక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత :కాంగ్రెస్

నంగునూరు ఏప్రిల్ 4 (తెలంగాణ పత్రిక): భారత రాజ్యాంగాన్ని రక్షించుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణ అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరుగుతున్న రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రను శుక్రవారం సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెట గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పూజల హరికృష్ణ మాట్లాడుతూ భారత రాజ్యాంగం పట్ల, రాజ్యాంగాన్ని రచించిన అంబేద్కర్ పట్ల, జాతిపిత మహాత్మ గాంధీ పట్ల బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న తీరును విమర్శించారు. అంబేద్కర్, మహాత్మా గాంధి, కాంగ్రెస్ పార్టీల ఐడియాలజీ ఒక్కటేనని అందుకే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని సవరించాలని చూస్తున్నదని చెప్పారు. దీనిని అందరు ఖండించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీసీసీ కార్యదర్శి దేవులపల్లి యాదగిరి, , నంగునూర్ మండల అధ్యక్షుడు తప్పుట శంకర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాపోలు రాజబహదూర్ రెడ్డి, ఎండి ఇమ్రాన్, బొమ్మల యాదగిరి, ఎల్లం యాదవ్, లక్ష్మి, అచ్చిన సత్తయ్య, సాదుల పవన్, ముస్త్యాల యాదగిరి, గాండ్ల రమేష్, తిప్పని రాజేశ్వర్, కొమ్మూరి రాజి రెడ్డి, తిరుపతి, రాములు రాజు యాదవ్, గడ్డం కరుణాకర్ రెడ్డి, మోతేకాని కనకయ్య, చిక్కుడు వెంకటేష్, పిల్లి నర్సిములు, చేర్యాల బాలయ్య, ముక్కెర లింగం, బంగారు నర్సింలు, గట్టు కిరణ్, పంగ శేఖర్ రెడ్డి, ఘనపూర్ రమేష్, జైపాల్ రెడ్డి, మోతెకాని అశోక్,మల్లేశం, శశిధర్ రెడ్డి, కృష్ణ, రాజు, కరుణాకర్, మహేష్, శ్రీనివాస్ రెడ్డి, ముత్యం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆవుల రాజిరెడ్డిని కలిసిన ఆత్మ కమిటీ డైరెక్టర్ ..

మెదక్ జిల్లా ప్రతినిధి:: ఏప్రిల్ 4,, (తెలంగాణ పత్రిక):: అందోల్ డివిజన్ ఆత్మ కమిటీ డైరెక్టర్గా నియమితులైన ఎండి ఆసిఫ్ హుస్సేన్ నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి తనను ఆత్మ కమిటీ డైరెక్టర్గా నియమించినందుకు కృతజ్ఞతలు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఆత్మ కమిటీ డైరెక్టర్గా నియమించినందుకు జిల్లా మంత్రివర్యులు దామోదర రాజనర్సింహ నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి గారికి డి సీసీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ గారికి గ్రంథాలయ చైర్మన్ సుహాసిని రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో టిపిసిసి మైనారిటీ విభాగం రాష్ట్ర కార్యదర్శి ఎం ఏ హకీమ్ కొల్చారం మండల పార్టీ అధ్యక్షులు మల్లేశం గౌడ్ మణిదీప్ సిరిపురం గ్రామ అధ్యక్షులు బిక్షపతి గౌడ్ తదితరులు ఉన్నారు..

## ఎన్నికలలో రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్న తీరు పట్ల ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరిక

నార్సింగి ఏప్రిల్ 04 తెలంగాణ పత్రిక మెదక్ జిల్లా నార్సింగి మండల కేంద్రంలో దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి పర్యటించారు. అనంతరం వివిధ పార్టీల నుంచి వచ్చినటువంటి బాబాగౌడ్,దాయం వెంకటేశ్ లకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలకు ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం బ్రహ్మాండంగా పరిపాలన చేస్తుందన్నారు. గత ఐదు సంవత్సరాల క్రితం పార్టీ వెనుకబడి పోయిందని విషయాన్ని గుర్తు చేశారు. గత ప్రభుత్వం రైతుబంధు తెచ్చి ప్రజలతో ఓట్లు వేయించుకొని పరిపాలన చేసిన సంగతి అందరికీ తెలిసిందే అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన ఆరు పథకాలను 100 శాతం త్వరలో అమలు చేస్తుందన్నారు. గతంలో పెన్షన్ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణాలు చేపట్టడానికి 10 సంవత్సరాల కాలం పట్టిందన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగానే కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీలన్నీ తప్పకుండా కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుందిని మాటలలో కాకుండా అభివృద్ధిని చేతలలో చేసి చూపిస్తామని అయన అన్నారు. ఈ సందర్భంగా బాబా గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన పట్ల, ఎన్నికలలో రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్న తీరు పట్ల ఆకర్షితులై నియోజకవర్గ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ లో చేరామని అన్నారు. భవిష్యత్తు లో ఈ ప్రభుత్వం ఇంకా బాగా పని చేస్తుందన్న నమ్మకం కలిగిందని, రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యమని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన అన్ని హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుందిని, మాటలలో కాకుండా అభివృద్ధిని చేతలలో చేసి చూపిస్తున్న రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు.



## అంకితభావంతో పనిచేస్తే గుర్తింపు వస్తుంది ...

### -సిద్దిపేట జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాసరెడ్డి




నంగునూరు, ఏప్రిల్ 4 (తెలంగాణ పత్రిక):ఉద్యోగ ధర్మాన్ని అంకితభావంతో నిర్వహించిన వారు విద్యార్థుల హృదయాల్లో నిలిచిపోతారని సిద్దిపేట జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్లంకి శ్రీనివాసరెడ్డి అన్నారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయుడు రొడ్డ సత్యనారాయణ రెడ్డి ఉద్యోగ విరమణ వీడ్కోలు సమావేశం శుక్రవారం జరిగింది. కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు గొట్టిపర్తి రామస్వామి గౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్లంకి శ్రీనివాసరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ కూర రఘోత్తమరెడ్డి, మండల విద్యాశాఖ అధికారి తగిరెడ్డి దేశిరెడ్డి, బీ జే పీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సొప్పదండి విద్యాసాగర్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీఈవో శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ విధి నిర్వహణలో సత్యనారాయణ రెడ్డి క్రమశిక్షణతో వ్యవహరించారని చెప్పారు. ఉపాధ్యాయులు విద్యాబోధన చేయడంలో ఆదర్శంగా ఉండాలని సూచించారు. మాజీ ఎమ్మెల్సీ కూర రఘోత్తమరెడ్డి మాట్లాడుతూ సత్యనారాయణ రెడ్డి విధి నిర్వహణలో ఆదర్శంగా నిలిచారని చెప్పారు. కుటుంబ బాధ్యతలతో పాటు ఉద్యోగ బాధ్యతలను సమన్వయం చేసుకొని విద్యార్థుల ఉన్నతికి కృషి చేశారని చెప్పారు. బీ జే పీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సొప్పదండి విద్యాసాగర్ మాట్లాడుతూ డిగ్రీ చదివేటప్పుడు తన సహాధ్యాయి అయిన సత్యనారాయణ రెడ్డి క్రమశిక్షణతో చదువుకుని ఉపాధ్యాయునిగా ఉద్యోగం చేస్తూ తమకు ఆదర్శంగా నిలిచాడని చెప్పారు. మండల విద్యాశాఖ అధికారి తగిరెడ్డి దేశి రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగ విరమణ పొందుతున్న సత్యనారాయణ రెడ్డి విద్యార్థుల్లో క్రమశిక్షణను పెంపొందించేందుకు కృషి చేశారని చెప్పారు. కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు గొట్టిపర్తి రామస్వామి గౌడ్ మాట్లాడుతూ సత్యనారాయణ రెడ్డి విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేశారని చెప్పారు. ఈ సమావేశంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు నాగార్జున రెడ్డి, ప్రభాకర్ రావు, సుధాకర్, రమేశ్, ఎల్ ఎఫ్ ఎల్ ప్రధానోపాధ్యాయులు ఎనగందుల మనీష్ కుమార్, బండారు ప్రసాదరెడ్డి, ఉపాధ్యాయ సంఘాల నేతలు పార్థసారథి, జయపాల్ యాదవ్, హరికృష్ణ, దేవులపల్లి నర్సింలు, బిక్షపతి, రాంగోపాల్ రెడ్డి, బాల కిషన్ తదితరులు పాల్గొని సత్యనారాయణ రెడ్డి దంపతులను సన్మానించారు.

## మాదక ద్రవ్యాలు, గంజాయి, మత్తు పదార్థాలను పూర్తిగా రూపుమాపాలి..

### . ఎస్పి శ్రీ. ఉదయ్ కుమార్ రెడ్డి ఐపీఎస్

మెదక్ జిల్లా ప్రతినిధి::ఏప్రిల్ 4,,(తెలంగాణ పత్రిక)::గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ లో జరిగిన యాన్వల్ డే ప్రోగ్రాం లో జిల్లా ఎస్పి గారు మాట్లాడుతూ.. మాదకద్రవ్యాలకు విద్యార్థులు, ప్రతి ఒక్కరూ దూరంగా ఉండాలని, యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి బంగారు భవిష్యత్తు వైపు ముందుకు సాగాలన్నారు. యువత మాదకద్రవ్యాలకు అలవాటు పడడం వలన క్రమేపి ఆరోగ్యం క్షీణించడంతో పాటు అది ఒక వ్యసనంగా మారుతుందని, నేర ప్రవృత్తి వైపు దారితీస్తుందన్న విషయం గమనించాలని పేర్కొన్నారు. తద్వారా కుటుంబ సభ్యుల సత్సంబంధాలుకు దూరమవుతారని అన్నారు. చెడు అలవాట్లకు బానిసై, యువత చెడిపోవద్దని ఆయన సూచించారు. అదేవిధంగా పోలీస్ కళాబృందం ద్వారా మాదకద్రవ్యాల వాడకం వల్ల కలిగి నష్టాలను ప్రజలకు తెలియజేసి వారిలో అవగాహన తీసుకురావాలని మాదక ద్రవ్యాలకు బానిస కాకుండా దాని నుండి ఆదిలోనే తుంచి వేయాలని కోరారు. ఎవరైనా నిషేధిత మాదక ద్రవ్యాల యొక్క సమాచారాని తెలియజేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచి అట్టి వ్యక్తులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. డ్రగ్స్ సమాచారం తెలిస్తే టోల్ ఫ్రీ నెంబర్ 1908 కి లేదా డయల్ 100 కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. డ్రగ్స్, గంజాయి మత్తు పదార్థాలు విక్రయించిన, తీసుకున్న వారికి కఠిన శిక్షలు తప్పవు అని ఎస్పీ గారు తెలిపారు.అదేవిదంగా మెదక్ జిల్లాలో గత సంవత్సరం ప్రాపర్టీ ఆఫెన్సెస్ లో పోయిన డబ్బు కంటే కూడా సైబర్ నేరల వల్లన పోయిన డబ్బే ఎక్కువ అని అన్నారు. ఇందులో ఎక్కువ చదువుకున్న వ్యక్తులు కూడా ఉన్నారని కాబ్బటి సైబర్ నేరల పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగివుండి అప్రమతంగా ఉండాలన్నారు. విద్యార్థుల వారి కుటుంబ సభ్యులకు మరియు వారి బంధువులకు సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించాలని అన్నారు. ఆన్లైన్ మోసాలకు గురి అయినట్లైతే మొదటి 1 గంట (Golden Hour)లో 1930కు కాల్ చేసి లేదా యన్.సి.అర్.పి. %https://www.cybercrime.gov.in%/ పోర్టల్ నందు ఫిర్యాదు నమోదు చేయాలని అన్నారు.




## ఫీజు రియంబర్స్మెంట్ కోసం దరఖాస్తు చేసుకోగలరు- ప్రొఫెసర్ అనిత అబ్రహం



గజ్వేల్ టౌన్, ఏప్రిల్ 04, (తెలంగాణ పత్రిక): ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదివే విద్యార్థులందరు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ అనిత అబ్రహం అన్నారు. 2017 -18 నుండి 2020 - 21 విద్యా సంవత్సరం వరకు డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థినిలు ఫీజు రియంబర్స్మెంట్ కు సంబంధించిన దరఖాస్తుతో పాటు ఈ కింద తెలిపిన ఫారంలు జతచేసి ఇవ్వగలరని పేర్కొన్నారు. 1.స్కాలర్షిప్ స్టేటస్ ఫామ్, 2.ఆధార్ కార్డు జిరాక్స్, 3.బ్యాంక్ పాస్ బుక్ జిరాక్స్, 4.కళాశాల మొదటి, రెండవ, మూడవ సంవత్సరంకు సంబంధించిన అడ్మిషన్ ఫీ రిసిప్టులు జతచేసి కళాశాల నందు స్కాలర్షిప్ విభాగం అధికారికి ఇవ్వలన్నారు. విద్యార్థినిలు ఆఖరి దరఖాస్తు తేదీ. 11.04.2025. వరకు కళాశాలలో ఇవ్వగలరని అన్నారు. తక్షణమే (ఫీజు రియంబర్స్మెంట్) డబ్బులు బ్యాంకు ఖాతాలోకి జమ చేయడం జరుగుతుందని కళాశాల ప్రధానాచార్యులు ప్రొఫెసర్ అనిత అబ్రహం తెలియజేశారు.

## భవిష్యత్తులో సాగునీటి సమస్యలు రాకుండా చూడాలి:ఎమ్మెల్యే హరీష్ రావు



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 04 (తెలంగాణ పత్రిక): సిద్దిపేట నియోజకవర్గంలో ప్రస్తుత యాసంగికి తలెత్తిన సమస్యలు వచ్చే వానాకాలం, యాసంగి పంటలకు తలెత్తకుండా చూడాలని మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. సిద్దిపేట క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం నీటిపారుదల శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత యాసంగి పంటకు సాగు నీటి ఇబ్బందులు తలెత్తాయని చెప్పారు.

అధికారుల సమన్వయంతో తాత్కాలిక కాలువలు ఏర్పాటు చేయడం వల్ల ఇబ్బందులు తగ్గాయని తెలిపారు. వచ్చే యాసంగి పంట వరకు శాశ్వత కాలువలు ఏర్పాటు కావాలని, అందుకు ప్రణాళికలు చేపట్టాలన్నారు. ప్రస్తుత సీజన్ లో 50వేల ఎకరాలకు సాగు నీరు ఇచ్చామని పెరిగిన ఆయకట్ట దృష్ట్యా ఆర్డీ-7, ఆర్డీ-8, ఆర్డీ- 9 కాలువలు త్వరితగతిన పూర్తి చేసి రంగనాయక సాగర్ మల్లన్న సాగర్ లకు అనుసంధానం చేయాలని కోరారు. నియోజకవర్గంలోని పెండింగ్ పనులు, పెండింగ్ కాలువలు వెంటనే పూర్తి చేయాలన్నారు. ఇర్కోడ్ లిఫ్ట్ పనులు వేగవంతం చేయాలని కోరారు. చంద్లాపూర్ లిఫ్ట్ పనులు, కస్తూరి పల్లి, గోపులాపూర్ చెక్ డ్యాంల పనులు ప్రారంభం చేయాలని చెప్పారు. ఘనపురం పంప్ హౌస్ ను ప్రారంభానికి సిద్ధం చేయాలని కోరారు. సిద్దిపేట నియోజకవర్గం లో పలు గ్రామాల సాగు నీటి సమస్యల అడిగి తెలుసుకున్నారు. రైతులకు సాగు నీటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అధికారులకు సూచించారు.

## డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఉత్సవాలు విజయవంతం చేయాలి..

మెదక్ జిల్లా ప్రతినిధి:: ఏప్రిల్ 4,, (తెలంగాణ పత్రిక):: డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గారి 118 వ జయంతి ఉత్సవాలు తేదీ 05-04-2025 రోజున ఉదయం 9 గంటలకు మెదక్ పట్టణంలోని వెల్కమ్ బోర్డు చౌరస్తా యందు నిర్వహించబడును. డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గారి విగ్రహమునకు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, . డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు శాసన సభ్యులు మెదక్ గార్ల ఆధ్వర్యంలో పుష్పమాలంకారణ మరియు ఐ డి ఓ సి మెదక్ కార్యాలయంలో సభ నిర్వహించబడును. జిల్లాలోని ప్రజా ప్రతినిధులు, కుల సంఘాల నాయకులు మరియు ప్రజలు హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి శ్రీమతి . శశికళ ఒక ప్రకటనలో పేర్కొన్నారు...

## విద్యార్థులతో కలిసి భోజనం చేసిన మంత్రి దామోదర రాజనర్సింహ





ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో, ఏప్రిల్ 04, (తెలంగాణ పత్రిక):గజ్వేల్ నియోజకవర్గంలోని తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలో గల బాలల గురుకుల పాఠశాల విద్యార్థులతో కలిసి శుక్రవారం రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డిలు భోజనం చేశారు. గురుకుల పాఠశాలల విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడమే లక్ష్యంగా తమ కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని ఈ సందర్భంగా మంత్రి దామోదర రాజనర్సింహ పేర్కొన్నారు. విద్యార్థులకు భోజనం అందించడంలో నిర్లక్ష్యం వహించే సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని మంత్రి హెచ్చరించారు. విద్యార్థులకు అందుతున్న భోజనంపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనంపై మంత్రి దామోదర రాజనర్సింహతో పాటు గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే సంతృప్తిని వ్యక్తం చేశారు.

## పల్లె దవాఖానల ఏర్పాటుతో ప్రజల చెంతకే వైద్యం...మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు..

మెదక్ జిల్లా ప్రతినిధి:: ఏప్రిల్ 4,, (తెలంగాణ పత్రిక):: నిజాంపేట మండలంలో పల్లె దావకానను ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు సంబంధిత ప్రజా ప్రతినిధులు వైద్యాధికారులు, సిబ్బందితో కలిసి ప్రారంభించారు. ముందుగా ఆరోగ్య కేంద్రంలో బీపీ మిషన్ తో పరీక్ష చేయించుకుని అందరికీ ఆదర్శంగా నిలిచారు. ప్రభుత్వ ఆస్పత్రులలో నాణ్యమైన వైద్య సేవలు అందుతాయి అనేదానికి నిదర్శనం అని చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 20 లక్షల రూపాయల వ్యయంతో పల్లె ధావకాన నిర్మాణం జరిగినట్లు పేర్కొన్నారు నగరాలకు వెళ్లి కార్పొరేట్ ఆస్పత్రుల్లో వైద్యం కోసం లక్షలు ఖర్చుపెట్టే భారం ప్రజలకు తగ్గుతుందని తెలిపారు. ఉచితంగా వైద్య పరీక్షలు, మందులు పంపిణీ చేస్తారన్నారు. పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ హరిప్రియ, సంబంధిత ప్రజా ప్రతినిధులు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## రేషన్ షాప్ ల్లో సన్న బియ్యం, పేరు తో రీసైక్లింగ్ బియ్యం పంపిణీ



కొత్తగూడెం ఆర్ సి ఏప్రిల్ 4 (తెలంగాణ పత్రిక) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. పాల్వంచ టౌన్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్భాటంగా ప్రకటించిన సన్న బియ్యం పంపిణీ అభాసు పాలైంది. రేవంత్ రెడ్డి నాయకత్వం లో నీ కాంగ్రెస్ ప్రభుత్వం ఉగాది పండుగ రోజున రేషన్ షాపు ల ద్వారా సన్న బియ్యం కార్యక్రమానికి శ్రీ కారం చుట్టింది. ఈ పథకం పట్ల రాష్ట్రం లో తెల్ల రేషన్ కార్డు లు కలిగిన పేదలు ఎంతో సంతోషించారు. కానీ క్షేత్ర స్థాయి లో సన్న బియ్యం పేరు తో రీసైక్లింగ్ చేసిన రేషన్ బియ్యం పంపిణీ జరుగుతుంది. అందుకు నిదర్శనం ఈరోజు మా ఇంట్లో వండిన న బియ్యం. బియ్యం వండేటప్పుడు తక్కువ ఎసరు తో వండి నారు. అన్నం ముద్ద గా తయారు అయింది. నేను అన్నం రుచి చూస్తే ఏమంత రుచి గా లేదు. చప్ప గా ఉంది. రేషన్ బియ్యం వాసన వండేటప్పుడు వచ్చింది. ఇచ్చిన బియ్యం లో నాణ్యత లోపించిందా అన్న అనుమానం కలుగుతుంది. లేదంటే ఎక్కడో సన్న బియ్యం పంపిణీ లో గోల్ మాల్ జరుగుతున్నట్లు అనుమానం కలుగుతుంది. కావున ఇప్పుడు పంపిణీ చేసిన బియ్యం ని అధికారులు పరీక్షల కు పంపి నిజాలు నిగ్గు తేల్చాలని ప్రజలు కోరుతున్నారు . లేదంటే ప్రభుత్వానికి ఈ పథకం వల్ల వచ్చే పేరు కన్నా చెడ్డ పేరు అప్రతిష్ట పాలయ్యే అవకాశం ఉంది.

# పేదవాడి కడుపు నింపడమే ప్రభుత్వ ధ్యేయం..

# అర్హులైన లబ్ధిదారులకు సన్న బియ్యం అందించాలి..

### - కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకం - పెదంటి ఆడపిల్లల పాలిటవరం మంత్రి..- రాష్ట్రం లో 7,500 ట్రామా కేంద్రాల ఏర్పాటు- రాష్ట్ర వైద్య ఆరోగ్యం లో నూతన పాలసీని తీసుకొస్తున్నము:మంత్రి డా. దామోదర రాజనర్సింహా..



మెదక్ జిల్లా ప్రతినిధి:: ఏప్రిల్ 4,, (తెలంగాణ పత్రిక):: నర్సాపూర్ నియోజక వర్గ కేంద్రం లోని సాయికృష్ణ ఫంక్షన్ హాల్ లో జరిగిన కళ్యాణలక్ష్మి, షాదిముబారాక్. సన్నబియ్యం పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రివర్యులు డా. దామోదర రాజనర్సింహ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు ముందుగా రేషన్ కార్డు కలిగిన లబ్ధిదారులకుసన్న బియ్యం పంపిణీ చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ దారిద్య రేఖకు దిగునున్న రేషన్ కార్డు కలిగిన పేదవారికి సన్న బియ్యం పంపిణీ చేసి వారి కడుపు నింపడమే ధ్యేయంగా ముందుకు పోతున్నామన్నారు, మెదక్ జిల్లాలో 520 రేషన్ షాపుల ద్వారా 2,13,828 రేషన్ కార్డ్ దారులకు ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా సన్న బియ్యం 4430.496 మెట్రిక్ టన్నులు పంపిణీ చేయడం జరుగుతుందని దీని ద్వారా 6 లక్షల 96 వేల 043 మంది సభ్యులకు సన్న బియ్యం పంపిణీ ద్వారా లబ్ధి చేకూరనుందని తెలిపారు. నర్సాపూర్ నియోజకవర్గ అభివృద్ధిని కాంక్షిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తరపున అన్ని చర్యలుతీసుకుం టున్నామన్నారు రహదారులపై ప్రతి 35-40 కిలో మీటర్ల దూరం లోపు ట్రామ కేంద్రాన్ని నెలకొల్పబోతున్నామని చెప్పారు. రాష్ట్రం లో 7,500 ట్రామా కేంద్రాల ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాల్లో అంబులెన్స్ కూడా ఏర్పాటు చేస్తాం అనిచెప్పారు. రాజకీయాల్లో గెలుపు ఓటముల తో పాటు క్యారక్టర్ ముఖ్యంగా అభివర్ణించారు. రాబోయే కాలం లో ప్రతి వ్యక్తి విద్య వంతుడు, సంస్కార వంతుడు కావాలన్నదే ధ్యేయంగా పేర్కొన్నారు. బాలికలు నైపుణ్య అభివృద్ధి చెంది,మహిళా సాధికారత సాధించాలన్నారు. ప్రమాదాలకు కారణం యువత చెడు వ్యసనాలు సమాజాన్ని ,పిల్లల్ని వ్యసనాల నుంచి కాపాడుకోవాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉన్నదన్నారు. నర్సాపూర్ కు, ట్రామా సీ టి,స్కాన్ సెంటర్,ఇంటిగ్రేటెడ్ స్కూల్ ను త్వరలో ప్రారంభం చేసుకుందాం అని చెప్పారు. పార్టీలకు అతీతంగా సేవ చేసినప్పుడే ప్రజల్లో మంచి గుర్తింపు లభిస్తుంది అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నది మార్పును కోరుకుంటూ తెలంగాణ సమాజానికి జవాబుదారీతనంతో సంక్షేమ పథకాల అందించడం లక్ష్యంగా ముందుకు పోవాలని పేర్కొన్నారు. మహిళా సాధికారతే ధ్యేయంగా బాలిక విద్యను ప్రోత్సహిస్తూ తెలంగాణలో ప్రతి ఆడబిడ్డ ఉన్నత చదువులు చదువుకుని స్వతహాగా బ్రతికే విధంగా తీర్చిదిద్దాలన్నారు రాజకీయాల్లో ఉన్నప్పుడు విమర్శలు సహజమని మన క్యారెక్టర్ చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. గెలుపు ఓటములు సహజం మన ప్రాంతం మన గ్రామం అభివృద్ధి పదంలో నడవాలంటే అందరి సమన్వయంతో సంక్షేమ పథకాలు ప్రజలకు అందించడం చాలా అవసరంగా చెప్పారు యువత కుటుంబాలకు బాధ్యతగా బాసటగా నిలవాలని పేద విద్యార్థులందరూ డాక్టర్లు కావాలని ఆకాంక్షించారు. నైపుణ్య శిక్షణ నాణ్యమైన విద్య తెలంగాణ సమాజానికి మూల స్తంభాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు ఈ సందర్భంగా నర్సాపూర్ శాసనసభ్యులు సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ నర్సాపూర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందు వరుసలో ఉంచేందుకు మంత్రివర్యులు సహకారం చాలా అవసరమని పేర్కొన్నారు. ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు రాజకీయాలలో అపార అనుభవిజ్ఞులైన వ్యక్తి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ



మాత్యులు శ్రీ దామోదర్ రాజనర్సింహ అని అన్నారు. జక్కపల్లిలో 25 ఎకరాల స్థలంలో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్ మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు, చిల్పిచేడు మాసాయిపేట నూతన మండలాల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రమాదాల నివారించేందుకు రహదారి నిబంధనలు,ట్రాఫిక్ సమస్యలపై మంత్రివర్యులు దృష్టికి తీసుకువచ్చారు కొండ్యాల-చౌటపల్లి రోడ్డుకు సంబంధించి శాసనసభ్యులు మాట్లాడారు. నర్సాపూర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పరచడం మౌలిక వసతులు కల్పించడంలో సహాయ సహకారాలు అందించాలని మంత్రివర్యులు దృష్టికి తీసుకువచ్చారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూరేషన్ కార్డు కలిగిన ప్రతి లబ్ధిదారుడికి సన్న బియ్యాన్ని అందించాలన్న చారిత్రాత్మక పథకానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. సన్న బియ్యంతో పాటు ప్రభుత్వం అందిస్తోన్న అన్ని సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ ఉపయోగించుకొని, అభివృద్ధి సాధించాలని తెలిపారు. అదనపు కలెక్టర్ నగేష్ నర్సాపూర్ ఆర్డిఓ మహిపాల్ రెడ్డి, మెదక్ గ్రంథాలయ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి, తాసిల్దార్ శ్రీనివాస్ మార్కెట్ కమిటీ చైర్మన్ లు నర్సాపూర్ నియోజకవర్గ తాసిల్దారులు,రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

# ప్రజాస్వామ్య రక్షణే జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ లక్ష్యం..

### - రాజ్యాంగం ను కాపాడుకుందాం..- టిపిసిసి సోషల్ మీడియా, టి జి టి ఎస్ చైర్మన్ మన్నె సతీష్..- జై బాపు జై భీమ్ జై సమ్మిదాన్ కొత్తగూడెం కోఆర్డినేటర్ మహమ్మద్ ఖాన్..

కొత్త గూడెం ఆర్ సి ఏప్రిల్ 4 (తెలంగాణ పత్రిక ) కొత్తగూడెం:- రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యమని, ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవడానికి రాహుల్ గాంధీ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదానికి పిలుపునిచ్చినట్లు టీపీసీసీ సోషల్ మీడియా, టీజీటీఎస్ చైర్మన్ మన్నె సతీష్ అన్నారు. జై బాపు జై భీమ్ జై సంవి ధాన్ కొత్తగూడెం కో ఆర్డినేటర్%ఁ% డీసీసీ మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షులు మహమ్మద్ ఖాన్, నియోజకవర్గ మైనారిటీ సెల్ అధ్యక్షులు, కొత్తగూడెం టౌన్ కన్వీనర్ మహమ్మద్ గౌస్ మొయినుద్దీన్ ఆధ్వర్యంలో టీపీసీసీ సభ్యులు - పిసిసి సభ్యులు జెబి శౌరి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఆళ్ళ మురళి పర్యవేక్షణలో జరిగిన ర్యాలీలో పాల్గొన్న మన్నే సతీష్ కుమార్ ముందుగా స్థానిక రైల్వే స్టేషన్ వద్ద నున్న మహాత్మ గాంధీకి విగ్రహానికి పూల మాల వేసి నివాళు లర్పించారు. అనంతరం సూపర్ బజార్, బస్టాండ్ మీదుగా పోస్ట్ ఆఫీస్ సెంటర్ అంబేద్కర్ విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు గత పది సంవత్సరాలుగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాజ్యాంగానికి తూట్లు పొడుస్తూ, ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తుందని, దేశంలో రాజ్యాంగం అమలులోకి వచ్చి 75సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. నేడు పేద, బలహీన వర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవేరటం లేదని, ప్రధానికి పేద ప్రజల కంటే బడాబాబులు ముఖ్యమన్నారు. రాజ్యాంగం కేవలం ఒక పుస్తకం కాదని, అంబేడ్కర్, గాంధీ, పూలే లాంటి గొప్ప వాళ్ళ ఆలోచనలతో కూడిన ఒక పవిత్ర గ్రంథమన్నారు. పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగాన్ని బీజేపీ పార్టీ అనగదొక్కాలని చూస్తుందన్నారు. అమిత్ షా అంబెద్కర్ ను పార్లమెంట్ సాక్షిగా అవమానించారన్నారు. గ్రామ, మండల స్థాయిలో ఈ




కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కోరారు. గాంధీ అంబెడ్కర్ ఆశయాలను సిద్ధాంతాలను దేశంలో అమలు చేయాల్సిన సమయం వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న, డీసీఎంస్.డైరెక్టర్. కొత్వాల. శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీకటి కార్తీక్,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కోనేరు సత్యనారాయణ, తూము చౌదరి, ఓబీసీ జిల్లా అధ్యక్షులు అల్లాడి నర్సింహారావు, ఏనుగుల అర్చనరావు, మోతుకూరి ధర్మారావు, సోషల్ మీడియా రాష్ట్ర నాయకులు రామ్ లక్ష్మణ్, సుజాతనగర్ మండల అధ్యక్షులు చింతలపూడి రాజశేఖర్ , కొత్తగూడెం సొసైటీ డైరెక్టర్ హనుమంతరావు,మైనార్టీ ఉపాధ్యక్షులు ఎండి. కరీంపాషా, జనరల్ సెక్రెటరీ గౌస్ బాయ్, ఎన్ ఎస్ యు ఐ. సురేష్ , చూచుపల్లి మండల అధ్యక్షుడు.పాల్ ,నాయకులు పెదబాబు, రైల్వే బోర్డు నెంబర్ వై .శ్రీనివాస్ రెడ్డి, ఎంఏ రజాక్, కాసుల వెంకట్, పాషా, పూనెం శీను, పురేటి నరేష్, కసన పోయిన భద్రం, మైనార్టీ నాయకులు జానీ పాషా, ఖామర్ బాయ్, గోరే బాయ్, అక్బర్ బాయ్, మడిపల్లి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ అనుబంధ సంఘ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీఎస్పీ పార్టీ నియోజకవర్గ అధ్యక్షుడిగా ఎన్నికైన కురుమళ్ళ శంకర్ కి అభినందనలు తెలియజేసిన.జాతీయ బీసీ సంక్షేమ సంఘం. జిల్లా ఉపాధ్యక్షుడు. సత్తి నాగేశ్వరరావు.

కొత్తగూడెం ఆర్ సి. ఏప్రిల్ 4 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. చుంచుపల్లి మండల పరిధిలోని. జాతీయ బీసీ సంక్షేమ సంగం ఆఫీసు నందు. కొత్తగూడెం నియోజకవర్గ బీఎస్పీ పార్టీ అధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా. బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు. సత్తి నాగేశ్వరరావు. మాట్లాడుతూ. బీసీ సంఘానికి వన్నెతెచ్చిన వ్యక్తి. వెనకబడిన బీసీ కులాలను ముందుకు తీసుకువచ్చిన వ్యక్తి. నాయి బ్రాహ్మణ సంఘం లో పుట్టి. ఈ నియోజకవర్గంలో బీసీ సంఘాన్ని బలోపేతం చేయటంలో ముందుండి నడిచిన వ్యక్తి. మన కురుమేల శంకర్. అలాంటి వ్యక్తిని మన గౌరవించుకోవడంలో. మన బీసీ సామాజిక వర్గం అంతా. ఆయన ముందుని నడిపియాలని. అని ఆయన అన్నారు. తీన్మార్ మల్లన్న స్ఫూర్తితో. ఆర్ కృష్ణయ్య అండదండలతో. ముందుకి నడుస్తున్న వ్యక్తి అట్టడుగు వర్గాల నుంచి వెనకబడిన కులాల్లో ముందుకి తీసుకుపోయే దాంట్లో ముందున్న నడిచిన వ్యక్తి మన కురుమల్లె శంకర్ ఈరోజు బీసీ సంఘం ఆధ్వర్యంలో




ఘనంగా సన్మానించిన. మన సత్తి నాగేశ్వరరావు. వారి మిత్రబృందం. చాలా సత్కరించి స్వీట్లు తినిపించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో. బీసీ సంఘం నాయకులు పుచ్చకాయల సాంబశివరావు. పాల్గొన్నారు.

## తుడుందెబ్బ రాష్ట్ర మహాసభల కరపత్రం ఆవిష్కరణ



కొత్తగూడెం ఆర్ సి ఏప్రిల్ 4 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండల కేంద్రంలో. కరపత్రాల ఆవిష్కరించడం జరిగింది . ఈ యొక్క కరపత్ర ఆవిష్కరణ తుడుం దెబ్బ జిల్లా ఉపాధ్యక్షులు వట్టం కార్తిక్. అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సనప కోటేశ్వరరావు. పాల్గొని మాట్లాడుతూ ఈనెల 12 ,13 ,14 తేదీలలో తుడుందెబ్బ రాష్ట్ర మహాసభలను కొమరం భీం పోరాట పురిటి గడ్డ అయిన జోడెన్ ఘాట్ లో నిర్వహించడం జరుగుతుందని. ఈ సందర్భంగా తెలియజేశారు, ఈ యొక్క సభలను జిల్లాలోని ఆదివాసీలు విద్యార్థి సంఘం నాయకులు తుడుం దెబ్బ నాయకులు మహిళా నాయకులు మేధావులు పాల్గొని విజయవంతం చేయాలని, ఈ మహాసభల ద్వారా పోరాటాల ఫలితం అలాగే ముందు ముందు చేయాల్సిన కార్యాచరణ ప్రకటించడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు . ఈ యొక్క కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు దారబోయిన రమేష్ , జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తంబళ్ల రవి, జిల్లా కార్యదర్శి పాయం నరసింహారావు, కొత్తగూడెం డివిజన్ అధ్యక్షులు పాయం లక్ష్మీనరసు , చుంచుపల్లి మండల అధ్యక్షులు కోరం కృష్ణ కీసర వెంకటేశ్వర్లు ,కొండ్రు రామకృష్ణ ,కొండ్రు రాములు ,దాది చంటి, సున్నం మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## దొడ్డి కొమరయ్య చిత్రపటానికి నివాళు లర్పించిన.ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు.



కొత్తగూడెం ఆర్ సి ఏప్రిల్ 4 (తెలంగాణ పత్రిక) కొత్తగూడెం:- తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటయోధుడు, తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అని టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు అన్నారు. ఢిల్లీ తెలంగాణ భవన్ లో నిర్వహించిన దొడ్డి కొమురయ్య జయంతి వేడుకల్లో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య తో కలిసి పాల్గొన్న నాగా సీతారాములు మాట్లాడుతూ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా దొరలు, భూస్వాములు రైతులపై చేస్తున్న దౌర్జన్యానికి ఎదురునిలిచి, భూమి, భుక్తి, విముక్తి కోసం పోరాడిన మహనీయుడు అని కొనియాడారు. నేటి యువత కొమురయ్య ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని అన్యాయంపై పోరాడాలని పిలుపునిచ్చారు తెలంగాణలో దొరలు, భూస్వాముల దౌర్జన్యానికి ఎదురునిలిచి ప్రాణాలను అర్పించారన్నారు. తెలంగాణ సమాజంలో అన్యాయాన్ని ఎదిరించే ధైర్యం మహనీయుల స్ఫూర్తితోనే వచ్చిందన్నారు.

## జై బాపు జై భీమ్ జై సంవిధాన్ అభియాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర ప్రోగ్రాంలో పాల్గొన్న.. మన్నే సతీష్



కొత్తగూడెం ఆర్ సి మార్చి 4 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. రాజ్యసభ సభ్యురాలు మాజీ కేంద్ర మంత్రివర్యులు రేణుక చౌదరి ఆదేశానుసారం. జై బాపు జై భీమ్ జై సవిధాన్ అభియాన్ రాజ్యంగ పరిరక్షణ పాదయాత్రలో పాల్గొన్న. జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ పసుపులేటి వీరబాబు. మరియు వారి బృందం. ఈ సందర్భంగా వీరబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో దళితుల మీద మరియు బహుజనుల మీద జరుగుతున్న దాడులు మరియు రాజ్యాంగం మీద బిజెపి ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను ప్రజలకు వివరించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ప్రజలందరూ మమేకం కావాలని అన్నారు.

## పాల్వంచ మున్సిపాలిటీ అధికారుల నిర్లక్ష్యం వల్ల నిండు ప్రాణం బలి..



కొత్తగూడెం ఆర్ సి ) ఏప్రిల్ 4 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని. సంజయ్ నగర్ గ్రామాన్ని చెందిన. యాష్ వెంకన్న. అతను నిన్న రాత్రి సుమారు 10 గంటల సమయం లో నవభారత్ వైన్స్ వద్ద గల డ్రైనేజీ ఓపెన్ చేసి ఉండటంవల్ల, చీకట్లో కనిపించక దానిలో పడి నవభారత్ బ్యాంకు వద్ద బయటకు తేలాడు. స్థానికులంతా చేరి బయటకు లాగి ప్రథమ చికిత్స చేయడానికి ప్రయత్నించగా అతను మరణించాడు,అని తెలుసుకొని కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు.. పాల్వంచ మున్సిపాలిటీ అధికారుల నిర్లక్ష్యం వల్ల ఈ యొక్క నిండు ప్రాణం బలే అయిందని స్థానికులంతా గుసగుసలాడుకుంటున్నారు.. ఇప్పటికైనా మున్సిపాలిటీ అధికారులు స్పందించి ఎక్కడైతే ఓపెన్ డ్రైన్లు ఉన్నాయో వాటిని క్లోజ్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు..

# బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయం

## పాల్వంచలో రేవంత్ రెడ్డి, మంత్రుల ఫ్లెక్సీకి పాలాభిషేకంలో పాల్గొన్న కొత్వాల. శ్రీనివాస రావు

కొత్తగూడెం ఆర్ సి మార్చి 4 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని. టీచర్స్ కాలనీ.లో గల చౌక దుకాణాన్ని.కొత్వాల. సందర్శించారు. తెల్ల రేషన్ కార్డు దారులకు పంపిణి చేస్తున్న సన్న బియ్యంను .కొత్వాల. పరిశీలించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు, కాంగ్రెస్ కార్యకర్తలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, పౌరసరఫరాల శాఖా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి.ల ఫ్లెక్సీకి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో,కొత్వాల, మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని వర్గాల బాగోగుల కోసం ప్రభుత్వం తోపాటు,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కృషి చేస్తున్నారన్నారు.,గతంలో రేషన్ కార్డుదారులకు దొడ్డు బియ్యం పంపిణి చేసేవారని, గత ఎన్నికల వాగ్దానాల్లో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీకి శ్రీకారంలి చుట్టిందని,కొత్వాల, అన్నారు. ప్రజలు సన్న బియ్యం పంపిణి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని,కొత్వాల, కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎస్ వి ఆర్ కె. ఆచార్యులు, కాల్వ భాస్కరరావు,



దేవి లాల్, బాలినేని నాగేశ్వరరావు, చింతా నాగరాజు, పైడిపల్లి మనోహర్, వై.వెంకటేశ్వర్లు, కాపర్తి వెంకటాచారి, ఎస్.కె. చాంద్ పాషా, పైడిపల్లి మహేష్, నల్లమల్ల సత్యం, పులి సత్యనారాయణ, వాసుమల్ల సుందర్ రావు, సందు ప్రభాకర్, ఉండేటి శాంతివర్ధన్, షేక్ బాషా, రాములు నాయక్, గండమల్ల రాము, లింగ్య నాయక్, కటుకూరి శేఖర్, కొత్తపల్లి రవి, ఎండీ.షఫి, ఆర్. శ్రీనివాస్. తదితరులుహాపాల్గొన్నారు.

# నేలకొండపల్లి మండల పర్యటనలో ప్రసంగించిన మంత్రి పొంగులేటి

నేలకొండపల్లి తెలంగాణ పత్రిక ప్రతినిధి నేలకొండపల్లి మండల పర్యటనలో తెలంగాణరాష్ట్రం రెవెన్యూ , గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి కామెంట్స్ రాష్ట్రవ్యాప్తంగా రైతుల విషయంలో అధికారులు నిర్లక్ష్యం వహించవద్దు రాష్ట్రంలో ఏ మిల్లర్ అయినా రైతుల వద్ద ధాన్యం కటింగ్ పెడితే చట్టపరంగా చర్యలు తీసుకోవాలి అనీ అధికారుల కు సూచించారు.మిల్లుల యజమాన్యాలు, రైతుల వద్ద నుండి అరకేజీ ధాన్యం తరుగు తీసినా కేసులు పెట్టి జైలుకు పంపిస్తాం అని హెచ్చరించారు, పేదల సమస్యలు పరిష్కారం కోసం ఇందిరమ్మ ప్రభుత్వాన్ని తెచ్చుకున్నాం. కానీ ఆనాటి ప్రభుత్వ పెద్దమనిషి ఏడు లక్షల ప%శీ%దోమిది వేల కోట్ల అప్పులు చేసి పోయాడు. కానీ ఇందిరమ్మ రాజ్యంలో రైతును రాజుచేయలనే ఉదేశ్యంతో ప్రభుత్వం రైతుల కోసం ఇప్పుడు అనేక పథకాలు ప్రవేశపెట్టింది.-రూ.20వేల 600 ల కోట్ల రూపాయలు,25లక్షల65వేల మంది రైతులకు రుణమాఫీ చేసిన ప్రభుత్వం ఇందిరమ్మ ప్రభుత్వం. మాత్రమే ఎన్నికల ముందు గత ప్రభుత్వం రైతు బంధు రూ.పదివేలు ఇస్తానని ఇవ్వలేక పోయారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత రైతులకు 12 వేలు రైతు భరోసా ఇస్తున్నాది కూడా వరి వేస్తే రైతులకు ఊరే అని గత



ప్రభుత్వ పెద్దమనిషి హెచ్చరించారు.కానీ ఇందిరమ్మ ప్రభుత్వం రైతుల పండించిన ధాన్యానికి మద్దతు ధర తో పాటు రూ.500 బోనస్ ఇస్తుంది. ఇలా ఇవ్వటం ఒక్క కాంగ్రెస్ ప్రభుత్వంలో మాత్రమే సాధ్యమవుతుంది కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న శ్రీరామనవమి తర్వాత ఇందిరమ్మ ఇళ్లను పార్టీలకతీతంగా కట్టించి తీరుతాం. మా ప్రభుత్వంలో , గత ప్రభుత్వం చేసిన అప్పులను వడ్డీలు కట్టుకుంటూ మరొక పక్క అభివృద్ధి, సంక్షేమం వెనుక పడకుండా చేస్తున్నాం. మా పరిపాలనలో అంటూ ప్రసంగించ సాగారు

# చంద్రుపట్లలో సన్నబియ్యం కార్యక్రమం ప్రారంభం

కల్లూరు, ఏప్రిల్ 04, తెలంగాణ పత్రిక:కల్లూరు మండలం చంద్రుపట్ల గ్రామంలో శుక్రవారం గ్రామంలోని రేషన్ దుకాణం వద్ద కల్లూరు ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, కల్లూరు ఎమ్మార్వో పులి సాంబశివుడు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏఎంసి చైర్మన్ మాట్లాడుతూ సన్న బియ్యం పంపిణీ రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ఇస్తున్న గొప్ప అవకాశం అని, ప్రతి ఒక్కరూ ఉపయోగించుకొని అలాగే ప్రతి కార్యకర్త ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను పెద్ద ఎత్తున ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఎమ్మార్వో పులి సాంబశివుడు మాట్లాడుతూ సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ప్రభుత్వం పేదలకు ఇస్తున్న మంచి అవకాశం అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కాటమనేని బాబురావు, తూము నరసింహారావు, ఏఎంసీ డైరెక్టర్ లింగనబోయిన పుల్లారావు, సొసైటీ డైరెక్టర్ పరిగడుపు వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి లక్ష్మణ్, సిబ్బంది రాజశేఖర్, రమేష్, రేషన్ డీలర్లు తాటి వెంకటేశ్వర్లు, పరిగెడుపు రామారావు, పరిగెడుపు బాబురావు, రాయి నాగేశ్వరరావు,



కొమ్మినేని శ్రీను, తిప్పారెడ్డి రామ నరసింహారావు, మాగంటి ప్రభాకర్, దుగ్గిరాల సీతారాములు, నెల్లూరు జగదీష్, ఇనపనూరి ముత్తయ్య, ఆముదాల శ్రీను, పైళ పుల్లారావు, గోసు కృష్ణారావు, జినుగు విజయదాస్, పరిగడుపు వెంకటేశ్వర్లు (కాటా మేస్త్రి), మహేష్, బర్రె భారతి, రాజా, పాగా బాబురావు, యాదాల ముత్తయ్య, బాబు, షేక్ గుమ్ షావలి, టిఆర్ఎస్ నాయకులు వల్లపునేని రవి తదితరులు పాల్గొన్నారు.

# పివి ప్రాజెక్ట్ ఆశ్రమ పాఠశాలను గాలికి వదిలేసిన హెచ్ఎం, పాఠశాల సిబ్బంది

**-మెనూ ఉండదు, టీచర్లు ఉండరు పివి ప్రాజెక్ట్ ఆశ్రమ పాఠశాలను గాలికి వదిలేసిన హెచ్ఎం,సిబ్బంది- ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు రామ్ చరణ్,సాయి**



కొత్తగూడెం టౌన్ మార్చి 04( తెలంగాణ పత్రిక): స్థానిక అశ్వరావుపేట మండలం సున్నంబట్టి ఆశ్రమ పాఠశాల ప్రాంతంలో ఉన్నటువంటి పివి ప్రాజెక్ట్ ఆశ్రమ పాఠశాలను ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్ రామ్ చరణ్, బొడెబోయిన సాయి శుక్రవారం సందర్శించి ఆశ్రమ పాఠశాలలో మూలుగుతున్న సమస్యలను వెలికి తీశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నాయకులు రామ్ చరణ్, సాయి మాట్లాడుతూ స్థానిక హెచ్ఎం, టీచర్లు, వర్కర్లు, వాచ్మెన్ ఎవరూ లేకుండా విద్యార్థులను పట్టించుకోకుండా భోజనం మెనూ ప్రకారం లేకుండా నామమాత్రం పెట్టి ఆడుకోమని ఆశ్రమ పాఠశాలను మధ్యాహ్నం ఒకటి దాటితే గాలికి వదిలేస్తున్నారు అన్నారు. పిల్లలకు అందిస్తున్న ఆహారం కూడా మెనూ ప్రకారం అందించడం లేదన్నారు. విద్యార్థులకు వాష్ రూమ్స్ కూడా వాడటానికి అనుగుణంగా లేవన్నారు. టాయిలెట్ వాష్ రూమ్ లకు వెళ్లాలంటే డబ్బా పట్టుకొని పిల్లలు వెనక నుండి ఆశ్రమ పాఠశాల గోడ దూకి వెళ్తున్నారన్నారు. అడగడానికి సదరు ప్రధానోపాధ్యాయులు, వార్డెన్, ఉపాధ్యాయ సిబ్బంది, వర్కర్లు, కనీసం వాచ్మెన్ కూడా మధ్యాహ్నం 1 దాటితే అందుబాటులో ఉండడం లేదన్నారు. ఏ ఉపాధ్యాయులు కూడా కోటర్స్ లో ఉండడం లేదన్నారు. విద్యార్థులను మధ్యాహ్నం సమయంలో మండుటెండలో గ్రౌండ్ లోను, ఆశ్రమ పాఠశాల ప్రాంగణంలో పిల్లలు ఇష్టానుసారంగా బయట తిరుగుతూ గొడవలు పడుతున్నారన్నారు . కనీసం వాచ్మెన్ కూడా కాపలాకి ఉండకపోవడం చాలా దుర్మార్గం అన్నారు. కావున ప్రధానోపాధ్యాయులు, సదరు నిర్వహణ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# అణగారిన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన సంఘసంస్కర్త జగ్జీవన్ రామ్ - మాజీ ఎంపీ నామ

(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా ఏప్రిల్ 4): ఖమ్మం: మాజీ ఉపప్రధాని, అణగారిన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన సంఘసంస్కర్త డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ జయంతిని పురస్కరించుకుని, ఆయనను స్మరించుకుంటూ ఘన నివాళులు అర్పిస్తున్నట్లు బిఆర్ఎస్ మాజీ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు శుక్రవారం మీడియాకు ప్రకటన విడుదల చేసారు. జగ్జీవన్ రామ్ దళిత, బహుజన వర్గాల హక్కుల పరిరక్షణకు అహర్నిశలు కృషి చేసిన మహనీయుడని నామ కొనియాడారు. ఆయన నిస్వార్థ సేవా భావం, ప్రజలకు చేసిన అనేక సంక్షేమ కార్యక్రమాలు దేశ అభివృద్ధిలో ముఖ్యపాత్ర పోషించాయని అన్నారు. భారత స్వాతంత్ర్య ఉద్యమంలో చురుగ్గా పాల్గొనటంతో పాటు, తన సుదీర్ఘ రాజకీయ జీవితంలో, ఆయన వివిధ మంత్రిత్వ శాఖలను నిర్వహించారన్నారు. అందరికీ సమా న అవకాశాలు కల్పించేందుకు, కులమత భేదాలకు అతీతంగా సమాజాన్ని నిర్మించేందుకు ఆయన చేసిన కృషిని కొనియాడారు. డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను నేటి తరం యువత



స్మరించుకుంటూ, సమాజంలో సమానత్వాన్ని, సమగ్ర అభివృద్ధిని స్థాపించేందుకు కృషి చేయాల న్నారు. దేశ సుస్థిర అభివృద్ధి కి, సామాజిక న్యాయ సాధనకు ఆయన చూపిన మార్గంలో నడవడం మన బాధ్యతగా నామ పేర్కొన్నారు.

# గురుకులంలో 60 సీట్లు సాధించిన సాయి ఎక్సలెంట్ స్కూల్ విద్యార్థులు..

**సాయి ఎక్స్లెస్ స్కూల్ యాజమాన్యానికి అభినందనలు తెలిపిన. తల్లిదండ్రులు.**

కొత్తగూడెం ఆర్ సి ఏప్రిల్ 4 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండల కేంద్రంలోని, ఐదో తరగతి ప్రవేశానికి గురుకుల పరీక్షలలో అత్యధిక సీట్లు సాధించిన 60 మంది ఎక్సలెంట్ స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు కరస్పాండెంట్ ఆరబోయిన హుస్సేన్ వారికి అభినందనలు తెలియజేశారు. సాయి ఎక్సలెంట్ విద్యాలయం నందు ఫిబ్రవరి 23 న గురుకుల ఎంట్రెన్స్ ఎగ్జామ్ నిర్వహించారు ఈ ఎంట్రన్స్ పరీక్ష నందు 60 మంది విద్యార్థులకు పైగా సీట్లు సాధించారు ఈ సందర్భంగా కరస్పాండెంట్ హుస్సేన్ మాట్లాడుతూ జూలూరుపాడు మండల కేంద్రం నందు సాయి ఎక్సలెంట్ విద్యాలయం ప్రతి సంవత్సరం నవోదయ గురుకులంలో సాయి ఎక్సలెంట్ విద్యాలయం సీట్లు సాధించడం ఎంతో గర్వకారణంగా ఉందన్నారు. అదేవిధంగా మా సంస్థ నందు ప్రతి విద్యార్థికి ప్రత్యేక శిక్షణతో పాటు గ్రామస్థాయిలో కార్పొరేట్ స్థాయి విద్యను అందిస్తున్నామన్నారు కాంపిటేటివ్ ఎగ్జాంలో సీట్లు సాధించి జిల్లా స్థాయిలో మంచి గుర్తింపు ఇచ్చిన విద్యార్థులకు ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అంతేకాకుండా తక్కువ ఫీజు తో నాణ్యమైన విద్యను అందిస్తున్న ఘనత మా సాయి ఎక్సలెంట్ స్కూల్ లో మాత్రమే సాధ్యం అని గర్వంగా తెలియజేస్తున్నాము 2025..26నుండి విద్యా




సంవత్సరానికి గాను సీబీఎస్ఈ. కేరళ టీచర్స్ తో విద్యా బోధన సాగిస్తున్నామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాము.ఈ కార్యక్రమంలో డైరెక్టర్ జై శివకుమార్ , ఎకడమిక్ డైరెక్టర్ బి సరిత, ఉపాధ్యాయుని .ఉపాధ్యాయులు రాంబాబు ,మృదుల్, అనిత, %ూ%. సరిత, నవీన ,భాను, పావని, కళ్యాణి ,దుర్గ భవాని ,నవ్య ,ప్రశాంతి, రజిత ,నందిని, పద్మ ,సత్యవతి ,జమున ,అరుణ ,యోగా టీచర్ ప్రమీల ,మరియు తల్లిదండ్రులు నవీన్ రెడ్డి ,విద్యార్థి ,విద్యార్థినులు పాల్గొన్నారు.

# సొమ్మొ ఒకరిది సోకు మరొకరిది !

**- అమ్మవారి జాతర పేరుతో విద్యుత్ చోరీ ?- జాతర సమయంలో ఒక్క బలుపుకి వంద వసూళ్లు!- చోద్యం చూస్తున్న వినాయకపురం విద్యుత్ శాఖ ?**





అశ్వారావుపేట ఏప్రిల్ 4 (తెలంగాణ పత్రిక) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం వినాయకపురం గ్రామ సమీపంలో వెలిసిన శ్రీ శ్రీ శ్రీ చిలకల గండి ముత్యాలమ్మ ఆలయం వద్ద అమ్మవారి ఉత్సవాలు ఈనెల 26వ తారీకు నుండి ప్రారంభించి రంగ రంగ వైభవంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలకు వేలాదిమంది భక్తులు తరలిరావడం మే కాకుండా ఉత్సవాలకు వివిధ రకాల చిరు వ్యాపారస్తుల షాపుల నిర్మించుకొని వస్తువులను విక్రయించుకునేందుకు రాత్రి సమయంలో కాంతులు విరజల్లందుకు వీలుగా ఆలయ కమిటీ మరియు ప్రభుత్వ ఉద్యోగి ఈవో సూర్య ప్రకాశం విద్యుత్ ను రహస్యంగా దొంగిలించి షాపులకు సరఫరా చేసి వేల లక్షల రూపాయలను దండుకున్నారు.

ప్రభుత్వ నిబంధన ప్రకారం ఏ గ్రామం లోని ఉత్సవాలు జరిగిన సందర్భంలో విద్యుత్ శాఖ వారు విద్యుత్ వినియోగం కొరకు ఓ ప్రత్యేకమైన విద్యుత్ మీటర్ ను అమర్చి తద్వారా విద్యుత్ సరఫరా చేయటం ఆనవాయితీగా వస్తున్న మాట. కానీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలంలోని వినాయకపురం గ్రామం నందు వెలిసిన శ్రీ శ్రీ శ్రీ చిలకల గండి ముత్యాలమ్మ ఆలయం ఉత్సవాలలో చిరు వ్యాపారస్తులకు కమిటీ వారు సుమారు 400 నుండి 500 షాపులు నిర్మించుకునేందుకు స్థలాలను కేటాయించటం వాటికి విద్యుత్తు బల్బులను ఏర్పాట్లు చేయించడం జరిగింది. ఇటువంటి బలుపులకు ఐదు రోజులు ఉత్సవాలలో భాగంగా ఒక్కొక్క షాపు నుండి యజమాని బట్టి భారీ మొత్తంలో వసూలు చేశారే తప్ప ఆలయానికి సంబంధించిన రసీదు కానీ బిల్లు గాని ఇచ్చిన దాఖలాలు లేవంటూ సాక్షాత్తు చిరు వ్యాపారస్తులే చెబుతున్న మాట. ఐదు రోజుల్లో విద్యుత్ వినియోగంలో నెల రోజులు వినియోగించిన బిల్లు సమానంగా ఉంటుందని జాతర పేరుతో చిరు వ్యాపారస్తుల వద్ద అధికంగా దొండుకున్నారని వ్యాపారాలు మాత్రం అంతంతమాత్రంగా ఉన్నప్పటికీ కనికరించకుండానే వసూళ్లలో పీక్కుతింటున్నారని చిరు వ్యాపారస్తులు కమిటీ సభ్యులపై మండిపడుతున్నారు. ప్రభుత్వం నుండి విద్యుత్తును ఉచితంగా తీసుకొని మా వద్ద అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేయడం తగదని నిజానికి ఒక్కొక్క యూనిట్ కి ధర నిర్ణయిస్తే మంచిదే తప్ప ఐదు రోజుల వాడకంపై వెయ్యి రూపాయల నుండి 1500 రూపాయలు వసూలు చేయటం తగదని వాపోతున్నారు. ఇప్పటికైనా ఉన్నత స్థాయి అధికారులు స్పందించి ఇలాంటి విధానాన్ని అరికట్టే విధంగా చర్యలు చేపట్టాలని స్థానికంగా దేవాదాయ శాఖ అధికారులు ఈవో సూర్య ప్రకాష్ ఉన్నప్పటికీ ఇలాంటి వాటిపై పెదవి విపకపోవడం అంతర్గత రహస్యం ఏమిటో తెలియదని దీనిని అధికారి యంత్రాంగమే బయట పెట్టాలని ఏజెన్సీ ప్రాంతంలో వెలిసిన శ్రీశ్రీశ్రీ చిలకల గండి ముత్యాలమ్మ దేవాలయానికి సంబంధించిన ప్రతి పైసా ప్రజలకు లెక్క చూపించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కొందరు భక్తులు హుండీలో విదేశా డాలర్లను సైతం వేయడం జరుగుతుందని వాటిని లెక్కింపులోకి తీసుకురావడం లేదని అనేక మార్లు దేవాదాయ శాఖ జిల్లా అధికారికి విన్నవించుకున్న ప్రయత్నం శూన్యమే అవుతుందని ఇప్పటికైనా అధికార యంత్రం స్పందించి రహస్య వసుళ్ళ పర్వాన్ని అరికట్టే విధానాన్ని తీసివేయాలని వినాయక పురం గ్రామస్తులు ప్రభుత్వాన్ని కొరుకుంటూన్నారు.



# భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్ కార్యాలయం వద్ద ఏఐటీయూసీ ఆధ్వర్యంలో అంగన్వాడీ టీచర్స్ నిరశన



కొత్తగూడెం ఆర్ సి ఏప్రిల్ 4 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. తెలంగాణ రాష్టం లో ఐసీడియస్ లో మినీ అంగన్వాడీ కేంద్రాలు లో పని చేస్తున్న టీచర్స్ రెండు రకాల పనులు వర్కర్ పని, టీచర్స్ పనులు చేస్తున్న సందర్భంగా అనేక పోరాటాలు నేపథ్యంలో బి ఆర్ ఎస్ ప్రభుత్వం హయాంలో లో 24 రోజుల సమ్మె భాగంగా కెసిఆర్. మంత్రి సత్యవతి రాథోడ్ ముఖ్యమంత్రి 4వేల మినీ కేంద్రాలు మెయిన్ కేంద్రాలు గా ప్రమోట్ చేస్తూ కేంద్రం ప్రభుత్వం కి లేఖ ఇచ్చి అనుమతి పొందిన సమయం లో ఎన్నికలు కోడ్ రావటం ప్రభుత్వం మార్పు జరిగి నూతన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి రావటం తో ఐసీడియస్ శాఖ మంత్రి సీతక్క ప్రమాణం అనంతరం తొలి సంతకం మినీ అంగన్వాడీ కేంద్రాలు ని మెయిన్ సెంటర్ లగ ప్రమోట్ చెసి జీవో.ఇచ్చి అట్టి పదోన్నతి పొందిన వారికీ మంత్రులు, ఎమ్మెల్యే. లు చేతులు మీదుగా ప్రమోషన్ కాపీ లు అందించారు పెరిగిన వేతనం 4 నెలలు పాటు 7650 నుండి 13650 రూపాయలు పెంచి ఇచ్చారు అని ఆ తరువాత నుండి గత 10 నెలలు గా పెంచిన జీతం 13650 ఇవ్వకుండా మల్ల హాఫ్ జీతం 7650 రూపాయలు ఇస్తున్నారు అని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి నరాటి ప్రసాద్ ప్రభుత్వం తప్పడు చర్యల ను తప్పు బట్టారు. మంత్రి సీతక్క తోలి సంతకం కి ప్రభుత్వం లో విలువ లేదా అని ప్రశ్నించారు, తక్షణమే పెండింగ్ జీతాలు ఏరియర్స్ తో పాటు ప్రతి నెల నెల పెరిగిన గౌరవ వేతనం అమలు పర్చాలి అని ప్రభుత్వం కి విజ్ఞప్తి చేశారు. బిల్ ఓ డ్యూటీ రద్దు చేయాలి అని కేంద్ర. రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయాలు ని జి ఓ ను అమలు పర్చాలి అని, పెండింగ్ బిల్స్ తక్షణమే చెల్లించాలి అని కోరినారు. ఈ సందర్భంగా కలెక్టర్ గారికి. జిల్లా ఐసీడియస్ పిడి కి సమస్యలు పై వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షులు గోనే మణి. జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డి అరుణ, విజయ, సరస్వతి. భారతి, నీరజ, వినోద, లలిత, సరోజని, తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ కోదండ రామస్వామి దేవాలయ 60 వసంతాల వేడుక లో పాల్గొన్న చైర్మెన్ మువ్వా విజయబాబు,



సత్తుపల్లి కిష్టారం గ్రామం లో శ్రీ కోదండ రామస్వామి దేవాలయం స్థాపించి 60 వసంతాలు అవుతున్న సందర్భంగా జరుగుతున్న పూజా మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని, స్వామివారి ఆశీర్వచనములు తీసుకొన్న %ు+×ణజ% చైర్మెన్ మువ్వా విజయబాబు కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి మరియు మువ్వా అభిమానులు పాల్గొనడం జరిగింది.

## మెడిసిన్ విద్యార్థికి స్ఫూర్తి ఫౌండేషన్ చేయూత



కల్లూరు, ఏప్రిల్ 04,(తెలంగాణ పత్రిక)టేకులపల్లికి గ్రామానికి చెందిన శిరసాని ఇమ్మానియల్ ఖమ్మంలో బ్రేడ్ కంపెనీలో పని చేస్తారు. తల్లి గృహిణి. కూతురు ప్రీతి ఉస్మానియా యూనివర్సిటీ హైదరాబాద్ లో ఎంబిబిఎస్ రెండవ సంవత్సరం చదువుతు%శీ%ది. ప్రీతి మొదటి నుండి చదువులో చురుగ్గా ఉంటూ విద్యలో బాగా రాణిస్తూ ఉంది. మెడిసిన్ లో జాయిన్ అవడానికి తండ్రికి వచ్చే ఆదాయ%శీ%తో ఫీజు కట్టలేని ఆర్థిక పరిస్థితి, పిల్లల్ని చదివిస్తూ కుటుంబాన్ని పోషించడం ఇబ్బందిగా ఉన్నటువంటి సమయంలో స్ఫూర్తి ఫౌండేషన్ ప్రతినిధి వరక రామారావు ని సంప్రదించారు. వీరి ఆర్థిక పరిస్థితినీ గమనించి స్ఫూర్తి ఫౌండేషన్ దాతల ద్వారా విద్యార్థి చదువుకు అయ్యే ఖర్చు నిమిత్తం రూ 85,000/- చెక్ ను అందించారు. ఇంతటి గొప్ప సహాయం చేసిన ఫౌండేషన్ దాతలకు విద్యార్థి తల్లిదండ్రులు బందువులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## శ్రీ కోదండ రామస్వామి విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్న మంత్రి తుమ్మల ఎమ్మెల్యే జారె



దమ్మపేట తెలంగాణ పత్రిక ఏప్రిల్ 4దమ్మపేట మండలంగొర్రెగుట్ట గ్రామంలో కోదండ రామాలయంలో నూతనంగా కోదండ రామస్వామి విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవంలో ఆలయకమిటీ మరియు గ్రామస్తుల ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిలుగా రాష్ట్ర వ్యవసాయ శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వరరావు తో ప్రత్యేక పూజాకార్యక్రమంలో సతీసమేతంగా పాల్గొన్న ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు స్థానిక నాయకులు ప్రజాప్రతినిధులు గ్రామస్తులు పాల్గొన్నారు..

## పలు సమస్యలపై కలెక్టర్ ను కలిసిన ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్

కల్లూరు, ఏప్రిల్ 04, తెలంగాణ పత్రిక:ఖమ్మం కలెక్టర్ కార్యాలయం లో సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్. రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ శుక్రవారం ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ని కలుసుకొని ఎండాకాలం దృష్ట్యా సత్తుపల్లి నియోజకవర్గం లో నీటి సమస్య వున్న ప్రాంతాలను గుర్తించి ప్రజలు ఇబ్బందులు పడకుండా నూతన బోర్లు, రిపేర్ లు వున్న మోటర్లు గుర్తించి నీటి సమస్యలు వెంటనే పరిష్కరించాలని మరియు సత్తుపల్లి నియోజకవర్గం లో సత్తుపల్లి, కల్లూరు లో షాదీఖానా నిర్మాణ పనులు, ఖబరస్తాన్ చుట్టూ గోడ నిర్మాణాలు, పలు మసీద్ లో సమస్యలు గురించి మరియు సత్తుపల్లి నియోజకవర్గం లో పలు అభివృద్ధి, సమస్యలు గురించి ఖమ్మం కలెక్టర్ తో చర్చించారు.

## దేశానికి వెలుగు నింపిన దంపతులు అంబేద్కర్ రమాబాయికి పెళ్లిరోజు శుభాకాంక్షలు

(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా ఏప్రిల్ 4): అంబేద్కర్ రమాబాయి పెళ్లిరోజు సందర్భంగా సంఘ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు 1906 ఏప్రిల్ 4న అతి నిరాడంబరంగా వీరి వివాహం జరిగింది అంబేద్కర్ గారి 14వ వేట రమాబాయి గారికి 9వ సంవత్సరంలో పెద్దల సమక్షంలో మీరు వివాహం జరిగింది ఈ దంపతులు త్యాగఫలిమే ఈరోజు మనం అనుభవిస్తున్న ఫలాలు ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి ముదుసు జోకబ్ ప్రతాప్ జిల్లా అధ్యక్షుడు కొర్లపాటి చిరంజీవి జిల్లా ప్రధాన కార్యదర్శి పేరం మల్లయ్య జిల్లా గౌరవ సలహాదారుడు జెట్టి నవీన్ బాబు జిల్లా ఉపాధ్యక్షుడు కరాటే వేణు జిల్లా యువజన అధ్యక్షుడు పోతురాజు కమలాకర్ నగర కార్యదర్శి దోతుల వెంకన్న మర్సకట్ల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు



# ఈతలకు వెళుతున్నారా జాగ్రత్త- ఎస్ ఐ డి.హరిత

### - కనిపెట్టాల్సిన బాధ్యత తల్లిదండ్రులదే





కల్లూరు, మార్చి 04 (తెలంగాణ పత్రిక) వేసవి తాపం తో ఆగలేక కొందరు కాలువలు బావులు కుంటలు చెరువులలో ఈతకు వెళుతున్న సంఘటనలు చాలా ఉన్నాయి ఆ విధంగా వెళుతున్న తరుణంలో ఈతరాక ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు జరిగినాయి అందువలన జాగ్రత్త తీసుకోవాలని స్టేషన్ హౌస్ ఆఫీసర్ డి.హరిత తెలియజేసినారు. ఈ సంవత్సరం ఏప్రిల్ మొదటి వారం నుంచి ఎండలు మండుతున్న తరుణంలో అదేవిధంగా ఎన్ ఎస్ పి కాలువ నీరు నిరంతరం పారుతున్న తరుణంలో బావులు కుంటలు చెరువులు నిండుకుండలా ఉండటం వలన వాటిలోకి కొంతమంది వేసవి తాపం తీర్చుకొనుటకై ఈతకు వెళుతున్నారు అలా వెళ్లటం వలన కొంతమంది ఈతరాక మరిదైన ఇబ్బందితో నీటిలో మునిగి కార్యక్రమాలు కోల్పోవడానికి చాలా అవకాశాలు ఉన్నాయి అందువలన పెద్దలు పిల్లలను ఈతకు వెళ్లకుండా ఇంట్లోనే ఉంచి వారిని రక్షించుకోవాలి. మునుపటిలా కాకుండా ప్రస్తుతం వేసవి కాలంలోనూ చెరువులు, కుంటలు, బావులు నీటితో నిండుకుండల్లా మారాయి. దీంతో పల్లెలు, పట్టణాలు అనే తేడా లేకుండా పిల్లలు, యువకులు వాటివైపు పరుగులు పెడుతున్నారు. ఈతలు కొడుతూ కేరింతలు కొడుతున్నారు. వేసవి తాపం తీర్చుకోవడానికి కొందరు, ఈత నేర్చుకోవడానికి మరి కొందరు, సరదాగా గడిపేందుకు ఇంకొందరు.. నీళ్లలో దూకి తమ ఈత ముచ్చట తీర్చుకుంటున్నారు. ఇక పాఠశాలలకు సెలవులు ప్రకటించిన తర్వాతనైతే విద్యార్థుల ఆటపాటల్లో ఈత ఓ భాగమైపోయింది. అయితే, కొన్ని సందర్భాల్లో ఈత విహారం విషాదానికి దారితీస్తున్నది. వినోదాన్ని పంచిన ఆ నీరే.. చీకట్లోకి నెట్టివేస్తున్నది. నీటిలో చేపపిల్లలా ఈదుతూ గెంతులేసిన పిల్లలు.. అదే నీటిపై విగత జీవులుగా తేలియాడాల్సి వస్తున్నది. ఎన్నో ఆశలు పెట్టుకున్న వారి తల్లితండ్రులకు గర్భశోకాన్ని మిగులుస్తున్నారు. నీటి విషయంలో అవగాహన లేకపోవడం, తోటి వారు ఈత కొడుతుండగా ఉత్సాహాన్ని ఆపుకోలేక, ఈత రాకున్నా నీటిలోకి దిగడం, ప్రవాహ నీటిలో ఈత కొట్టడం, చెరువులు, బావులు, కాలువల్లో ఈత పేరుతో ప్రయోగాలు చేయడం, చేపలు పట్టేందుకు పెట్టిన వైర్లకు తగిలి విద్యుత్ షాక్‌కు గురికావడం వంటి కారణాల వల్ల ప్రతి సంవత్సరం పదుల సంఖ్యలో ప్రాణాలు కోల్పోతున్నారు. ఇలాంటివి జరగకుండా ఉండాలంటే జాగ్రత్తలు పాటించాల్సిన అవసరం ఉన్నది. ప్రాణాలు కాపాడుకుందాం. ఎవరైనా నీటిలో మునిగిన సమయాల్లో ఒడ్డున గమనిస్తే వెంటనే వారిని ఒడ్డుకు చేర్చి శ్వాస ప్రక్రియను గమనించాలి. బాధితుడు శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు ఎదుర్కొంటే నోటిలోంచి గాలిని పంపించే ఏర్పాట్లు చేయాలి. చాతిపై రెండు చేతులతో ఒత్తిడి చేస్తూ శ్వాసక్రియ సరిగ్గా జరిగేలా చూడాలి. నీళ్లు మింగితే వెల్లకిలా పడుకోబెట్టి పొట్టను నెమ్మదిగా ఒత్తిపడుతూ నీటిని నోటి ద్వారా బయటకు వెళ్లేలా చేయాలి. నీళ్లు కక్కించిన తర్వాత బాధితుడిని కుడివైపు తిప్పి పడుకోబెట్టాలి. శ్వాస తీసుకునే విధానాన్ని పరిశీలించాలి. శ్వాసతీసుకోవడంలో ఇబ్బందులు పడితే, స్పృహలో లేకున్నా వెంటనే సమీపం లోని దవాఖానకు తీసుకెళ్లి చికిత్స అందేలా చూడాలి. అని ఆమె తెలియజేసినారు .

## కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన

# సన్నబియ్యం ప్రజలకు పంపిని



### - బిజెపి జిల్లా అధ్యక్షులు దుప్పల్లి నారయణ

వనపర్తి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 04 తెలంగాణ పత్రిక: వనపర్తి మున్సిపాలిటీకి సంబంధించిన వివిధ వార్డులలో బిజెపి పట్టణ అధ్యక్షులు ఎ.రాజశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో బిజెపి పట్టణ నాయకులతో కలిసి ప్రతి చౌకధరల దుకాణలను (రేషన్ షాప్) వెళ్లి ప్రజలకు ఇస్తున్నటువంటి సన్నబియ్యం పంపిణీ ప్రతి ఒక్క పేద కుటుంబానికి అందాలి వారు కూడా కడుపునిండా తిని సంతోషంగా ఉండాలనే ఉద్దేశంతో కేవలం కేంద్ర ప్రభుత్వ సంక్షేమపథకాల నుండి మాత్రమే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అందిస్తున్నరనే విశ్యయాన్ని ప్రతి రేషన్ షాప్ దగ్గరుకు వెళ్లి ప్రజలకు తెలియజేయడం జరిగింది. దీనిని కూడా ఏదైతే మోసపూరిత 6 గ్యారెంటీ ల పేరుతో ప్రజలను మభ్యపెట్టి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి అవగాహన లేకుండా ఉన్నా ప్రజలకు ఏది చెప్పిన నమ్ముతారనే ఉద్దేశంతో కేవలం మా కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే ఈ సన్నబియ్యం ఇస్తుంది అని రేషన్ షాప్ ల దగ్గర పోస్టర్లు వెయ్యడం గాని వారి యొక్క లీడర్లు వచ్చి బియ్యం పంపిణీ చేస్తున్నట్టు ఫోటోలకు ఫోజులు ఇచ్చి వెళ్తున్నారు. కాబట్టి ప్రజలారా ఇంకా వీరి మోసపూరిత మాటలకూ మరొక్క సారి బలి కావొద్దు నిజ నిజాలు తెలుసుకొని కనులు తెరువండి. మీకు ఇస్తున్నటువంటి సన్న బియ్యం తీసుకున్న తరువాత రేషన్ దుకాణంలో మీ కుటుంబానికి ఎన్ని కిలోల బియ్యం ఇచ్చారో ఎక్కడి నుండి కూడా ఈ సన్న బియ్యం ఇస్తున్నారో తెలుసుకోవడానికి మీకు ఒక రశీదు కూడా ఇస్తారు తప్పని సరిగా తీసుకొని చుడండి కేవలం కేంద్ర ప్రభుత్వం నుండి మాత్రమే మీకు ఇవి వస్తున్నాయ్

అనే విషయాన్నీ గత బిఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ పార్టీలు ఈ రాశిదులు మీకు ఇవ్వకుండా కేవలం రాష్ట్ర ప్రభుత్వం మాత్రమే ఇస్తుందని ప్రజలను నమ్మిస్తూ రాష్ట్రాన్ని పాలిస్తున్నారని బిజెపి జిల్లా అధ్యక్షులు దుప్పల్లి నారాయణ, తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రామన్న, వెంకటేశ్వర రెడ్డి, సీతారాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి రామన్ గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి తిరుమలేష్, జిల్లా కౌన్సిల్ మెంబర్ గోపీనాథ్ యాదవ్, పట్టణ ప్రధాన కార్యదర్శి నవీన్ చారి, అరవింద్ గారు సుబ్రహ్మణ్యం, నారాయణ, పట్టణ యువమోర్చా అధ్యక్షులు రాజాబాయ్, బిస్తి శివ, చాణిక్య పుష్పక్ యాదవ్, యుగెంధర్ సాగర్, పీ.బాలరాజు, రవి సాగర్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## చిన్నారులను ఆశీర్వదించిన భూక్యా సురేష్ నాయక్



ఖమ్మం రూరల్ తెలంగాణ పత్రిక ప్రతినిధిశుక్రవారం ఖమ్మం రూరల్ మండలం,గొల్లపాడు గ్రామానికి చెందిన వెలుతురి.వెంకటేష్ మరియు భవాని గార్ల కుమార్తె , కుమారుడు చరిత్ర , ధృవ తారక్ ల నూతన వస్త్రాలంకరణ వేడుకలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్.ఈ కార్యక్రమంలో వారితో పాటు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు మద్ది.వీరా రెడ్డి,ఎదులాపురం మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు కందుకూరు.వెంకట నారాయణ,కళ్లెం.శేష్ రెడ్డి,నాగేశ్వరరావు, నవీన్,వీర కుమార్ తదితరులు పాల్గొన్నారు

## చిన్నారులను ఆశీర్వదించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్



(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా ఏప్రిల్ 4): రూరల్ మండలం,గొల్లపాడు గ్రామానికి చెందిన వెలుతురి.వెంకటేష్ %డ% భవాని కుమార్తె %డ% కుమారుడు చరిత్ర %డ% ధృవ తారక్ ల నూతన వస్త్రాలంకరణ వేడుకలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్.ఈ కార్యక్రమంలో వారితో పాటు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు మద్ది.వీరా రెడ్డి,ఎదులాపురం మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు కందుకూరు.వెంకట నారాయణ,కళ్లెం.శేష్ రెడ్డి,నాగేశ్వరరావు,నవీన్,వీర కుమార్ తదితరులు పాల్గొన్నారు

## జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ ఇంచార్జి మన్నే సతీష్ ను మర్యాదపూర్వకంగా కలిసిన. రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల



కొత్తగూడెం ఆర్ సి ఏప్రిల్ 4 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. అఖిల భారత కాంగ్రెస్ కమిటీ దేశవ్యాప్తంగా చేపట్టిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్, కార్యక్రమానికి కొత్తగూడెంకు వచ్చిన,కొత్తగూడెం నియోజకవర్గం ఇంచార్జి మన్నే సతీష్,ను,రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్,మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు. మర్యాదపూర్వకంగా కలిశారు. శుక్రవారం కొత్తగూడెం పట్టణంలో చేపట్టిన ర్యాలీలో,కొత్వాల, పాల్గొన్నారు. పోస్ట్ ఆఫీస్ సెంటర్ లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసే కార్యక్రమంలో,సతీష్, తో కలిసి,కొత్వాల,పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో,కొత్వాల, వెంట పాల్వంచ కాంగ్రెస్ నాయకులు వై,వెంకటేశ్వర్లు, పైడిపల్లి మహేష్, షేక్ చాంద్ పాషా, సందు ప్రభాకర్, ఉండేటి శాంతివర్ధన్, తదితరులుహొపాల్గొన్నారు.

# అయోధ్యలో వెలసిన రాముడు కంటే దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలంలో రాముడు నడయాడిన ప్రాంతం భారతదేశానికి తలమానికం

### రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత ,జోలి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ఏప్రిల్ 4 తెలంగాణ పత్రికభద్రాచలం : అయోధ్యలో వెలసిన రాముడు కంటే దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలంలో రాముడు నడయాడిన ప్రాంతం భారతదేశానికి తలమానికమని అటువంటి రాముడి కళ్యాణానికి దేశ విదేశాల నుంచి భక్తులు అధికంగా వచ్చే అవకాశం ఉన్నందున ఎలాంటి లోటుపాట్లు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించే విధంగా సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు అధికారులకు ఆదేశించారు. శుక్రవారం నాడు భద్రాచలంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణం, పట్టాభిషేకం మహోత్సవాల నిర్వహణపై ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాముల వారి కళ్యాణానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ప్రభుత్వం తరఫున పట్టు వస్త్రాలు ముత్యాల తలంబ్రాలు అందజేయడానికి వస్తున్నందున జిల్లా యంత్రాంగం సమన్వయంతో వారికి అప్పగించిన బాధ్యతలే కాకుండా తోటి అధికారుల బాధ్యతలు కూడా తీసుకొని వివిఐపీలకు, వీఐపీలకు,రామ భక్తులకు గాని, ప్రజలకు గాని ఎటువంటి ఇబ్బందులు కలగకుండా మర్యాదపూర్వకంగా ప్రవర్తించి అందరూ తనివి తీర కళ్యాణం తిలకించే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. స్వామి వారి కళ్యాణం వైభవపేతంగా జరిగేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని, భక్తుల రాకను దృష్టిలో పెట్టుకొని అందుకు తగ్గట్లు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని, ఈనెల 06 వ తేదీన స్వామివారి కళ్యాణం ఉదయం 10:30 నుండి 12 గంటల 30 నిమిషాల వరకు జరుగుతుందని అలాగే ఏడవ తేదీన జరిగే మహా పట్టాభిషేకం ఉదయం 10:30 గంటల నుండి 12:30 గంటల వరకు జరుగుతుందని అన్నారు. భక్తుల సౌకర్యార్థం స్వామి వారి కళ్యాణం టికెట్లు దేవస్థానం సి ఆర్ ఓ కార్యాలయం, భద్రాచలం ఆర్డీవో కార్యాలయంలో అందుబాటులో ఉంచామని, అలాగే ఆన్లైన్లో కొనుగోలు చేసుకోవడానికి ప్రత్యేకమైన యాప్ ద్వారా అవకాశం కల్పించడం జరిగిందని అన్నారు. స్వామివారి తలంబ్రాలు, ప్రసాదాలు పంపిణీకి ప్రత్యేక కౌంటర్లు, అత్యవసర చికిత్స కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఆయన అన్నారు. ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో 50 బెడ్లు, ప్రత్యేక వార్డు మరియు పర్ణశాలతో కలుపుకొని 13 మెడికల్ క్యాంపులు, మెడికల్ ఆఫీసర్లు సిబ్బంది సరిపడా మందులు అందుబాటులో ఉంచుకున్నామని అన్నారు. కళ్యాణం తిలకించడానికి మండపాన్ని 26 సెక్టార్లుగా ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రతి సెక్టార్కు ప్రత్యేక అధికారులను నియమించడం జరిగిందని, భక్తులకు మంచినీరు, మజ్జిగ పాకెట్లు, విఐపి సెక్టర్ మొదలుకొని భక్తులకు మంచినీళ్లు టాప్స్ ఏర్పాటు చేశామని మరియు పార్కింగ్ ప్రదేశాలతో పాటు ఏడు చోట్ల మరియు భద్రాచలం పట్టణంలో డ్రమ్ములు ఏర్పాటు చేసి గ్రామపంచాయతీ ద్వారా మంచినీటి సౌకర్యం కల్పిస్తున్నామని, అన్ని శాఖల అధికారులు సిబ్బంది సమన్వయంతో శానిటేషన్ పరంగా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటున్నామని, కరకట్ట ప్రదేశం నుండి కళ్యాణం జరుగు స్టేడియం, భద్రాచలం పట్టణం, దేవాలయం పరిసరాలలో ఎప్పటికప్పుడు శుభ్రం చేసే విధంగా 35 చోట్ల 350 మంది గ్రామపంచాయతీ లేబర్ ను అందుబాటులో ఉంచామని అన్నారు. స్వామివారి తలంబ్రాలు పంపిణీకి 80 కౌంటర్లు, లడ్డూలు సరఫరాకు 19 కౌంటర్లు, ప్రతిరోజు లక్షన్నర లడ్లు, భక్తులకు అందించేలా చర్యలు తీసుకున్నామని, ఈ సంవత్సరం భక్తులకు తలంబ్రాలు కొరత కాకుండా 200 క్వింటాళ్లు తయారుచేసి సిద్ధంగా ఉంచామని అన్నారు. కళ్యాణానికి తెలంగాణ సీఎం వస్తున్నందున బిపిఎల్ లో మూడు చోట్ల హెలిపాడ్లతోపాటు అదనంగా టొబాకో బోర్డులో కూడా హెలిప్యాడ్ సిద్ధంగా ఉంచుకోవాలని, భారీ కేడింగ్ తో పాటు సారపాక నుండి కళ్యాణ మండపం వరకు రోడ్డుకి ఏమైనా మరమ్మతులు ఉంటే వెంటనే చేయించుకోవాలని, గ్రామపంచాయతీ వారి సహకారంతో రోడ్డు శుభ్రంగా ఉండేలా చూసుకోవాలని ఆర్ అండ్ బి అధికారులకు ఆదేశించారు. కళ్యాణము మరియు పట్టాభిషేకం అయిపోయే వరకు విద్యుత్ సమస్య రాకుండా చూసుకోవాలని, అవసరమైతే 500 కెపాసిటీ గల కెవి టు జనరేటర్ అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. భక్తులు గోదావరి లోకి వెళ్లకుండా భారీ కేడింగ్ ఏర్పాటు చేయాలని, రిస్క్ బోట్లు, గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచుకోవాలని, స్త్రీలు బట్టలు మార్చుకునే షెల్టర్లు ఏర్పాటు చేయాలని, పర్ణశాలలో కూడా భద్రాచలంలో చేసిన విధంగా అన్ని ఏర్పాట్లు చేయాలని ఇరిగేషన్ శాఖ వారికి ఆదేశించారు. టిఎస్ఆర్టిసి ద్వారా భక్తులకు ఉదయం



నుంచే కళ్యాణమండపం వచ్చే విధంగా బస్సులు నడిపించాలని అన్నారు. కళ్యాణము పట్టాభిషేకం అయిపోయే వరకు భద్రాచలంతో పాటు సారపాక ఏటపాకలలో ఉన్న బార్ షాపులు అన్ని మూయించాలని, భద్రాచలం కు వచ్చే ప్రతి వాహనమును క్షుణ్ణంగా పరిశీలించాలని ఎక్సైజ్ శాఖ వారికి ఆదేశించారు. భద్రాచలంకు వచ్చే భక్తులు హోటల్లో కానీ రోడ్ల పైన గాని దొరికే తినుబండారాలు నాసిరకంగా ఉండకుండా చూడవలసిన బాధ్యత ఫుడ్ ఇన్ స్పెక్టర్ పై ఉన్నందున ప్రతిరోజు చెక్ చేస్తూ ఉండాలని అన్నారు. అగ్నిమాపక శాఖ ద్వారా ఫైర్ ఇంజన్లు కళ్యాణ మండపం మొదలుకొని ముఖ్యమైన కూడళ్లలో అందుబాటులో ఉంచి పట్టణం మొత్తం పహారా కాస్తూ ఉండాలని అన్నారు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు సరైన సమాచారం తెలిసే విధంగా సమాచార కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. అధికారులందరూ తమకు అప్పగించిన బాధ్యతలను కళ్యాణం తిలకించడానికి వచ్చే భక్తులు మన బంధువుల మాదిరిగా భావించి వారికి ఎటువంటి లోటుపాట్లు జరగకుండా శ్రద్ధ తీసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అటవీ అభివృద్ధి సహకార సంస్థ చైర్మన్ పోదాం వీరయ్య, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకటరావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఐటీడీఏ పీవో బి, రాహుల్, ఎస్పీ రోహిత్ రాజ్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, ఏ ఎస్ పి విక్రాంత్ కుమార్ సింగ్, ఆర్డీవో దామోదర్ రావు, ఈవో రమాదేవి వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చరిత్ర కలిగిన సిరిసినగండ్ల సీతారామచంద్రస్వామి ఆలయం

-బ్రహ్మోత్సవాలకి ముస్తాబైన ఆలయం-రెండో భద్రాద్రిగా పేరుగాల్సిన సిరినగండ్ల



నాగర్ కర్నూలు జిల్లా చారకొండ మండలంలోని శిరసనగండ్ల గ్రామంలో అయోధ్య నగరం గుట్ట ఏకశిలా కొండ పైన 300 ఫీట్ల ఎత్తులో సీతారామచంద్రస్వామి దేవస్థానం 60 ఎకరాల విస్తరణలో ఉంటుంది. క్రీస్తుపూర్వం 14వ శతాబ్దంలో రాచకొండ పద్మ నాయకుల కాలంలో వెలసిన శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయనికి చరిత్ర ఉన్నది. ఈ సీతారామచంద్ర దేవాలయానికి దక్షిణ రెండో అపర భద్రాద్రి అని పేరు ఉంది. శిరసనగండ్ల సీతారామచంద్ర స్వామి బ్రహ్మోత్సవాలు ఏప్రిల్ 5వ తారీఖు నుండి 12వ తారీకు వరకు జరుగుతాయి. శ్రీరామనవమి సందర్భంగా అంగరంగ వైభవంగా సిరిసినగండ్ల సీతారామచంద్రస్వామి దేవాలయం ముస్తాబ్ అయ్యింది.

శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయ చరిత్ర ప్రకారం

పూర్వం ఒకానొక సమయంలో దేవాలయం ఉన్నచోట పోచమ్మ అమ్మవారు ఉండేది. నిత్యం దేరం రామయ్య జి పూజలు చేస్తూ ఉండేవారు అప్పుడు సాక్షాత్తు సీతారామచంద్ర వారు స్వప్నంలో దర్శనమయ్యే ఖమ్మం జిల్లా పాల్వంచ గ్రామంలో కాకర చెట్టు కింద రాములవారు సీతమ్మ, లక్ష్మణ వారు అక్కడే ఉండేవారు. సీతారామచంద్ర స్వామిని శిరిసనగండ్ల తీసుకొచ్చి ప్రతిష్టమని చెప్పేసి స్వప్నలో చెప్తే ఇక్కడ ఉన్నటువంటి రామయ్య జి గ్రామంలో ఉన్న ఉంటున్నటువంటి ప్రజలందరికీ కూడా ఇదే విషయం చెప్తాడు. ప్రజలందరూ రామయ్య జి మాటల మీద నమ్మకం కలగలేదు. అప్పుడు సాక్షాత్తు రామేజీ ఎవరికైతే చెప్పారో వారి కలలోకి సీతారామచంద్రస్వామి వచ్చి నిజంగా ఇక్కడ సీతారామచంద్రస్వామి విగ్రహాలు ఉన్నాయి అవి తీసుకొచ్చి లో ప్రతిష్టించండి అని చెప్పడం జరిగిందని ప్రజల నమ్మకం. అప్పుడు ప్రజలందరూ నమ్మి ఎడ్లబండ్లు కట్టుకొని ఖమ్మం జిల్లాకు వెళ్లి అక్కడ ఒక బ్రాహ్మణి యొక్క గృహంలో తాకర చెట్టు కింద పొదలో బాయి లోతుగా తీస్తూ ఉంటే అప్పుడు



రాములవారు సీతమ్మవారు లక్షల వారు మూడు విగ్రహాలు మాత్రమే కనిపించాయి, ఎడ్లబండ్లో ఆ మూడు విగ్రహాలను తీసుకువస్తుంటే సిరిసినగండ్ల ఉన్నటువంటి పోచమ్మ వారు వారందరికీ కూడా భయభ్రాంతులను చేస్తూ ఉంటుంది. నేను ఉన్న చోట వారిని ఎందుకు తీసుకొస్తున్నారు అని ప్రశ్నిస్తుంది. అప్పుడు సాక్షాస్తు రాములవారు ఇక్కడి ప్రదేశం నాకు చాలా బాగా నచ్చింది నేను ఇక్కడ ఉండాలని అనుకుంటున్నా అని చెబితే పోచమ్మకు ఎంతకు వినిపించుకోలేదు అప్పుడు లక్ష్మణుడికి కోపం వచ్చి తన బాణంతో పోచమ్మ అమ్మవారిని ముక్కు కోస్తాడు, అప్పుడు రాములవారు పోచమ్మ తల్లిని, లక్ష్మణునికి శాంతపరచి రాములవారు పోచమ్మ తల్లి తో మీ దర్శనం తర్వాతే నా దర్శనం మీకు నైవేద్యం పెట్టిన తర్వాతే నాకు నైవేద్యం ఉంటుంది అని అబయం ఇస్తాడు. ఆభయం ఇచ్చిన తర్వాత పోచమ్మవారు శాంతి చేసుకుని నైరుతి భాగంలో ముక్కిడి పోచమ్మ విరాజుల్లుతోంది. సిరిసనగండ్ల గుట్టకి 60 ఎకరాల సువిశాల వైనటువంటి ఏకశిల కొండపైన సీతారామచంద్రస్వామి వెలవడం విశిష్టత సీతారామచంద్ర స్వామి వారు రాజులకు సంబంధించినటువంటి రాజవంశం కాబట్టి శీర్షణగండ్ల లో వెలిసిన శ్రీరాముడికి మీసం ఉండడం ఒక ప్రత్యేకత. సీతమ్మవారు శ్రీరాములు



వారి దిక్కు వార చూపులతో చూస్తూ ఉండటం అంటే హిందూ సాంప్రదాయ ప్రకారం వెనకటికి భర్త వైపు భార్య ఎదురుగా ఉండి చూడకపోవడం అలాంటి హిందూ సంప్రదాయానికి పతికంగా చెప్పినటువంటి విగ్రహంల సీతమ్మ వారు ప్రజలకు కనిపిస్తోంది. ఈ సిరిసినగండ్ల సీతారామచంద్ర స్వామి ఆలయానికి ఒక స్తంభం మీద ఉన్నటువంటి లిపిలో 14వ శతాబ్దం లో వెలిసినట్టుగా రాసి ఉంటుంది. ప్రతి శ్రీరామనవమికి వసంత ఉత్సవాలు అత్యంత ఘనంగా జరిగే అటువంటి ప్రదేశం తెలంగాణలో సిరిసిల్లగండ్ల రెండో భద్రాద్రిగా పేరుగాంచిన సీతారామచంద్రస్వామి ఆలయం అని చెప్పవచ్చు. అలాగే నిత్యం శ్రీరామనవమికి పతి ఎట ఉత్సవాలు అత్యంత వైభవంగా 16 రోజుల పాటు పెళ్లి వేడుకలు చేయడం జరుగుతుంది. చైత్ర శుద్ధ పాడేము నుండి చైత్ర శుద్ధమైన వరకు వసంత ఉత్సవాలు చైత్ర శుద్ధ అష్టమి నుండి చైత్ర బహుళ పంచమి వరకు సీతారామచంద్రస్వామి వివాహ వేడుకలు అత్యంత రమణీయ శోభయమానంగా జరగడం విశేషం.

## బిజెపి పార్టీ ఆవిర్భావ దినోత్సవం, అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించాలి

- బిజెపి రాష్ట్ర నాయకులు సిహెచ్. రాజేందర్ రెడ్డి



వనపర్తి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 04 తెలంగాణ పత్రిక: వనపర్తి జిల్లా కేంద్రంలోని లక్ష్మీ కృష్ణ గార్డెన్'లో బిజెపి జిల్లా అధ్యక్షులు దుప్పల్లి నారాయణ అధ్యక్షతన బిజెపి రాష్ట్ర నాయకులు సిహెచ్. రాజేందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా జిల్లా పదాధికారుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథి సిహెచ్.రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ఏప్రిల్ 6 నుంచి 13 వరకు బిజెపి ఆవిర్భావ దినోత్సవాలు, అటల్జీ శతజయంతి ఉత్సవాలు నిర్వహించాలని ఏప్రిల్ 14 నుండి 25 వరక డా.బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల నిర్వహణ మరియు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, పేద ముస్లింల అభ్యున్నతికై తీసుకొచ్చిన వక్ఫ్ సవరణ బిల్లుపై జన జాగరణ కార్యక్రమం, వన్ నేషన్ వన్ ఎలక్షన్ యోజనపై మేధావులతో సమావేశాలు నిర్వహించాలని తెలంగాణలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి అభ్యర్థులు పోటీలో ఉండేలాని,రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో వనపర్తి జిల్లా రైతాంగం, ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై బస్తీలు తండాలు గ్రామాలలో ప్రజలను సమీకరించి జనజాగరణ చేయాలని పేర్కొన్నారు. జిల్లా అధ్యక్షులు డి.నారాయణ మాట్లాడుతూ మండల స్థాయిలో 8,9 తేదీలలో క్రియాశీల సభ్యులతో సదస్సు నిర్వహణ ఎన్నికల పరంగా సంస్థాగతంగా బిజెపి అభివృద్ధి మరియు దేశ రాజకీయాల్లో తీసుకొచ్చిన పరివర్తన గత పదేళ్ళలో ప్రధాని నరేంద్ర మోడీ వికసిత్ భారత్ ప్రయాణాన్ని ప్రజలకు వివరించాలని ఏప్రిల్ 10 నుండి 12 వరకు మండల అధ్యక్షుడు నుండి రాష్ట్ర నాయకులు వరకు గావ్, బస్తీ చలో అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఆసుపత్రి లేదా దేవాలయాలలో స్వచ్ఛత అభియాన్ కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు లబ్ధిదారుల సమావేశం అంగన్వాడి, పాఠశాల సందర్శించాలని బస్తీ గ్రామ తండాలలో కుల పెద్దల పిల్లను సందర్శించాలని ఎమర్జెన్సీ కాలంలో మీసా/డిఐఆర్ కింద అరెస్ట్ అయిన, కర సేవకులకు సన్మానం చేయాలని ఆరోజు సాయంత్రం గ్రామస్తులు లేదా బస్తివాసులతో రచ్చబండ నిర్వహించాలని రచ్చబండ కార్యక్రమంలో బిజెపి జాతీయ రాష్ట్ర పార్టీల సూచన మేరకు ప్రతి బూత్ స్థాయి నుండి జిల్లా స్థాయి నాయకులందరూ విధిగా పాల్గొనాలని సూచించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు దుప్పల్లి నారాయణ ముఖ్యఅతిథి చదువు రాజేందర్ రెడ్డి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయ్య, ప్రభాకర్ రెడ్డి పురుషోత్తం రెడ్డి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీశైలం మాజీ జెడ్పీ చైర్మన్ లోకనాథ్ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి రామన్ గౌడ్ జిల్లా పదాధికారులు మండల అధ్యక్షులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వైభవంగా కస్తూర్బా గాంధీ పాఠశాల వార్షికోత్సవ వేడుకలు హాజరైన పెబ్బేరు మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్

పెబ్బేరు ఏప్రిల్ 04 తెలంగాణ పత్రిక: పెబ్బేరు మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో నేడు స్కూల్ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో విద్యార్థినులు వివిధ సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి అందరిని అలరింప చేశారు. ఈ కార్యక్రమంలో పెబ్బేరు మార్కెట్ చైర్మన్ ప్రమోదిని పాండేశ్వర్ రెడ్డి, పెబ్బేరు మార్కెట్ వైస్ చైర్మన్ ఎద్దుల విజయ వర్ధన్ రెడ్డి, ఎంఈఒ జయరాములు, పెబ్బేరు టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు కారుపాకుల వెంకట్ రాములు యాదవ్, పాఠశాల ప్రిన్సిపాల్ పద్మా, పాఠశాల సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు మరియు పాల్గొన్నారు.



## నూతన వనపర్తి న్యాయవాదుల సంఘం అధ్యక్షులుగా డి.కిరణ్ కుమార్ సన్మానించిన రాచల

వనపర్తి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 4 తెలంగాణ పత్రిక: వనపర్తి న్యాయవాదుల సంఘం అధ్యక్షులుగా నూతనంగా ఎన్నికైన డి.కిరణ్ కుమార్, కోశాధికారి గుర్రం రాజు గౌడ్, కార్యవర్గ సభ్యుడు శ్రీనివాస్ గౌడ్ లాను జిల్లా కోర్టులో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన బీసీ పొలిటికల్ జెఏసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఏసి జిల్లా అధ్యక్షుడు వనం తిరుపతయ్య యాదవ్, పట్టణ అధ్యక్షుడు దేవర శివ, రాష్ట్ర కార్యదర్శి వివి గౌడ్, జిల్లా కార్యదర్శి బత్తుల జితేందర్, కొత్తకోట మండల అధ్యక్షుడు అంజన్న యాదవ్, గుర్రం రాఘవేందర్ గౌడ్, గౌతమ్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## గోపాల్ పేట్ మండల కేంద్రంలో మంచినీటి ఎద్దడి లేకుండా బోర్లు వేయించినవనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి

వనపర్తి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 04 తెలంగాణ పత్రిక: గోపాల్ పేట్ మండల కేంద్రం హనుమాన్ల గడ్డ రామ్ నగర్ కాలనీలో గత కొంతకాలంగా ఏర్పడిన తాగునీటి సమస్యను పరిష్కరించారు వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి, ప్రజల ఇబ్బందులను గుర్తించిన ఎమ్మెల్యే తన సొంత నిధులతో బోరుబావిని తవ్వించి అందుకు సంబంధించిన మోటర్, విద్యుత్ కనెక్షన్లను ఏర్పాటు చేయించారు. ఈ క్రమంలో శుక్రవారం ఎమ్మెల్యే బోరు బావిని ప్రారంభించారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని కాలనీలో బోరుబావి తవ్వించి తాగునీటి సమస్యను పరిష్కరించారు, ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి సత్యశీలరెడ్డి, శివన్న, శివాలు, కొంకి వెంకటేష్, గంట వెంకట్ రెడ్డి, కొంకలి కృష్ణయ్య, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## 6 7 తరగతి విద్యార్థులకు వన దర్శిని

- నూతనంగా విస్తరిస్తున్న అడవి నాటిన మొక్కల గురించి అవగాహన

-వనపర్తి జిల్లా డిప్యూటీ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ రజినీకాంత్



వనపర్తి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 04 తెలంగాణ పత్రిక: వనపర్తి జిల్లా అటవీ శాఖ ఆధ్వర్యంలో వన దర్శిని అనే కార్యక్రమంలో భాగంగా వనపర్తి జిల్లా ఎఫ్ఆర్ఓ నిఖిల్ రెడ్డి ఆదేశానుసారం డిప్యూటీ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ రజినీకాంత్, ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చిట్యాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాజపేట ఆరు ఏడు తరగతుల విద్యార్థులను వారి వాహనాల్లో తీసుకెళ్లి వనపర్తి జిల్లాలోని నూతనంగా విస్తరిస్తున్న అడవిలో నాటిన మొక్కల గురించి, అక్కడి నర్సరీలను, ఎకో పార్కులోని అందమైన వన దృశ్యాలను చూపించారు, అలాగే ఏకో పార్కులోని బుద్ధ ధ్యాన మందిరంలో సుమారు 120 మంది విద్యార్థుల చేత వారు పర్యావరణ విద్యపై, ప్రకృతి పై చిత్రలేఖన కార్యక్రమాన్ని నిర్వహించి రెండు పాఠశాలలకు ప్రథమ, ద్వితీయ,తృతీయ బహుమతులు, ప్రేమ్ కుమార్, కిరణ్ కుమార్, విశాల్, ఇందూ,తీర్థ స్థాయి భవానీలకు అందజేశారు, అలాగే ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి విద్యార్థికి ఎగ్జామ్ ప్యాడ్ ఒక పెన్నును అందించారు, విద్యార్థులకు భోజన వసతి కల్పించారు, తిరిగి పాఠశాలలకు వారి వాహనాల్లో వదిలారు, విద్యార్థులు వన దర్శిని కార్యక్రమాన్ని మాకు చాలా ఆనందంగా ఉంది అని అన్నారు,ఈ కార్యక్రమాన్ని ఫారెస్ట్ బీట్ ఆఫీసర్స్ స్వాతి, విజయ్ కుమార్, బాలకృష్ణ , బాలస్వామి దగ్గరుండి పర్యవేక్షించారు, విద్యార్థులకు మొక్కల గురించి వివరించారు, ఈ కార్యక్రమంలో చిట్యాల తెలుగు భాషోపాధ్యాయుడు వ్యాఖ్యాతగా ఉన్నారు, ఉపాధ్యాయులు సిద్ధి సిద్ధి రవి సార్, రుద్రమదేవి, మనీషా పాల్గొన్నారు.



## శిరసనగండ్ల జాతర నేపథ్యంలో విస్తృతంగా ఎక్సైజ్ దాడులు 600 కేజీల నల్ల బెల్లం 20 లీటర్ల సారా స్వాధీనం ఇద్దరు అరెస్ట్



తెలంగాణ పత్రికచారకొండ మండలం పరిధిలో శుక్రవారం రోజున కల్వకుర్తి ఎక్సైజ్ టీం మరియు మహబూబ్నగర్ ఎన్ఫోర్స్మెంట్ టీం ఆధ్వర్యంలో చారకొండ, సిరిసనగండ్ల, అగ్రహారం తండాలో నాటుసార తయారీ నల్ల బెల్లం సరఫరా అక్రమం స్థానారాలపై విస్తృతంగా దాడులు నిర్వహించగా ఈ దాడుల్లో అగ్రహారం తండాలో అక్రమంగా నిల్వ ఉంచిన 20 బస్తాల నల్ల బెల్లం ఆరువందల కేజీలు మరియు 30 కేజీల పట్టిక స్వాధీనం చేసుకున్నారు. మరియు 20 లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకుని ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేశారు. సిరిసినగండ్ల జాతర సందర్భంగా గుడి సమీపంలో అక్రమంగా నాటు సారా మద్యం అమ్మితే కఠిన నిబంధనలు ఉంటాయి నిబంధనలు ఉల్లంఘిక కఠిన చర్యలు తీసుకోపడుతున్నాను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఫోర్స్మెంట్ సిఐ శారద, ఎస్సై వెంకట్ రెడ్డి, సిబ్బంది రామకృష్ణారెడ్డి, రఘు, మహేష్, బీమమ్మ, నార్యా పాల్గొన్నారు.